
వేదాంగాలు

# విశ్వకర్మ ప్రకాశిక - వాస్తు శాస్త్రము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుపు మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటీ కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# విశ్వకర్మప్రకాశిక.

## (వాస్తుశాస్త్రము.)

సాక్షాద్దేవశిల్పి విశ్వకర్మోక్తము.

## శ్రీరామచంద్రకృత తాత్పర్యముతో



ప్రకాశకులు:

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్స

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.

1941

[కాపీరైట్ రిజిష్టర్డు] [వెల :

# పీ ఠి క.

విశ్వకర్మప్రకాశికయను నీ వాస్తుగ్రంథము దేవశిల్పియగు విశ్వకర్మ ప్రోక్తము. ఇందు పదమూడధ్యాయములును 1425 శ్లోకములును గలవు. ఈగ్రంథమున పెక్కువిషయములగూర్చి చెప్పబడియున్నది. అందు గృహ నిర్మాణాదులగూర్చి గృహస్థుల కత్యంతోపయోగమగునటుల విపులముగా చెప్పబడియున్నది. పురనిర్మాణము, ప్రాసాదనిర్మాణము, దేవాలయనిర్మాణము, దుర్గనిర్మాణము ఇత్యాదివిషయములు కొన్ని ప్రకృతోపయోగకరములు గానివి, సంక్షేపముగ జెప్పబడినవి. విశేషముగ వానినిగూర్చి తెలియగోరువారు కాశ్యపశిల్పము, మయమతము, సమరాంగణము, ఇత్యాది వాస్తుగ్రంథముల పరిశీలింపవలయును.

ఇయ్యది నాటకముకాదు, నవలగాదు, శాస్త్రము. ఇందలి శ్లోకములకు తాత్పర్యము వ్రాయబూనుట సాహసకార్యమే యగును. శాస్త్రజ్ఞానము అనుభవము కలిగినగాని యీ పని సాధ్యముకాదు. క్లుప్తముగ వ్రాయుటచే విస్తరింపవలసిన విషయములు విస్తరించుటకు అవకాశము చాలదయ్యెను. కాని గురుముఖమున వాస్తువిద్యనభ్యసించినవారలకు, వాస్తుశాస్త్ర పరిభాష తెలిసినవారలకు విషయములు సుబోధకములేయగునని నాయూహ.

"విద్వానేవవిజానాతి విద్వజ్జనపరిశ్రమ" యను సూక్తిలో ను ... బడినట్లు యీశాస్త్రమునకు సులభమగురీతిని తాత్పర్యమువ్రాసి గు ... గు శాస్త్రవిషయములు జనసామాన్యమునకు సుబోధకములగ చేయుటలోగల శ్రమ విద్వాంసులు గ్రహింపగలరు. తదితరుల ... దన వంధ్యకు తెలియనట్లు యిందలి కష్టము గ్రహింపలేకపోవు

ఈశాస్త్రగ్రంథము పఠించినమాత్రమున అనుభవములేక గృహనిర్మాణాదులలో పూనుకొనుట కడుంగడుసాహసము. గృహనిర్మాణాదులొనర్చుటకు ముందు మహాకవి కాళిదాసు చెప్పినరీతిని—

శ్లో. గణకం బహుశాస్త్ర భేదదక్షం కృతహస్తం, సదయక్షమం సుశీలం
పరిపృచ్ఛ్య సమారభేదాగారం, గతలోభం ప్రతిఘాభిమానముక్తమ్.

ఇట్టి విద్యా సుగుణసంపన్నుడగు దైవజ్ఞుని యోచించి నిర్మించుట క్షేమకరము.

ఆంధ్రభాషలో యిట్టి వాస్తుగ్రంథము ఈ శతాబ్దమున మరొక్కటి యింతదనుక ప్రకాశితము కాలేదు. కావున నియ్యది తచ్ఛాస్త్రాభిరుచిగల వారెల్లరకును మిగుల నుపయోగకారి కాగలదు.

ఇంకను ఎన్నియో ఆంధ్రభాషలో ముద్రితములు కావలసిన వాస్తుగ్రంథములు గలవు. శాస్త్రాభిమానులు భాషాభిమానులు వాని ప్రకటనమునకు పూనుకొని సారస్వతాభివృద్ధి చేయుదురుగాక !

కాకినాడ.
విక్రమమాఘ బ ౧౧ భృగువారము
20—2—41.

తాత్పర్యకర్త.

# విషయసూచిక.


1 మంగళాచరణము 1
2 వాస్తుపురుషోత్పత్తి వివరణం 2
3 వాస్తుపురుషుని పూజించనిచో కలుగుఫలం 4
4 వాస్తుపూజాకాలనిర్ణయము ,,
5 భూలక్షణము 6
6 భూమ్యాకృతులు ,,
7 బ్రాహ్మణాదిజాతులకు యోగ్యమగు భూనిర్ణయము 7
8 గృహనిర్మాణమునకు యోగ్యముకాని భూలక్షణములు 8
9 భూఫలములు 9
10 భూపరీక్షావిధానములు 14
11 భూపరీక్షలు ,,
12 గృహముకట్టబోవుస్థలములో పరీక్షార్థము 15
13 సుశకునములు 17
14 దుశ్శకునములు 18
15 అపశకునములు ,,
16 ఖననవిధి 19
17 వాస్తుశయనక్రమం 23
18 ఖననస్థాననిరూపణము ,,
19 చతుశ్శాలాది నిర్మాణమునందలి విశేషము 24
20 ఖాతారంభయోగ్యనక్షత్రములు ,,
21 రాహుముఖన్యాసాదికము 25
22 దుస్థానఖననఫలము ,,
23 సుస్థానఖననఫలము 26
24 పృష్ఠాగ్రచంద్రనిర్ణయారజ్జుసప్తశలాకన్యాసము ,,
25 పృష్ఠాగ్రచంద్రములఫలము ,,
26 లోహదండపూజాదికవిధి 27
27 మరియొకవిధము 30
28 దిక్సాధనవిధానము 32
29 అష్టదిక్ప్లవఫలములు ,,
30 గృహనిర్మాణమునకు శుభకాలము 33
31 సౌరమాసవశమునగు ఫలములు ,,
32 గృహనిర్మాణమునకు మాసదోషరాహిత్యము 34
33 గృహనిర్మాణమునకు సూర్యచంద్రబలప్రాముఖ్యత 35
34 నిర్మాణలగ్నాత్ సూర్యస్థితివశమున నగుఫలము 36
35 హస్తభేదములు 37
36 హస్తప్రమాణము ,,
37 గృహప్రమాణలక్షణము 38
38 గృహనిర్మాణమునందు వర్జింపవలసినకాలము ,,

39 [illegible]తమును గణితముచేయు వి[illegible]ము 39
40 ఆ[illegible]యముల నామములు ,,
41 ఆయములకు దిఙ్నిర్ణయము 40
42 ఆయముల శుభాశుభములు ,,
43 ఆయములప్రయోజనములు 41
44 బ్రాహ్మణ దిజాతుల కనువగు ఆయనిర్ణయము 42
45 ఆయములఫలములు 43
46 నవవర్గసాధనము—తత్ఫ్లలములు ,,
47 అంశనుకనిష్టవిధము—తత్త్ఫలములు 44
48 రాశికూటము—తత్ఫలములు 45
49 నక్షత్రరాశి విభాగమునందలి శేషము 46
50 వారశుద్ధి ,,
51 తారాఫలములు ,,
52 దుష్టతిధియోగాదులఫలము 48
53 క్షేత్రీకృతపదసాధనక్రమము 49
54 ఆయాదులు చూడవలసిన గృహముల ప్రమాణము 50
55 షోడశగృహనిర్ణయము ,,
56 సూతికాగృహనిర్మాణము 51
57 గురులఘుప్రస్తారక్రమము ,,
58 ధృవాదిగృహవివేకము—తత్త్ఫలములు 52
59 అళిందవిషయము 53
60 ఏక, ద్వితీయాతిశాలాప్రమాణాదికము 55
61 రాశిద్వారనిర్ణయము 58
62 నృపసచివసేనాపత్యాదుల గృహప్రమాణములు 59
63 వీధికాలక్షణం 64
64 స్తంభలక్షణము 66
65 స్తంభవిభాగములు—తన్నామములు 67
66 ద్విశాలాగృహిణీ—(ద్విశాల గృహభేదములు) ,,
67 ద్విశాలాగృహములు ,,
68 త్రిశాలాగృహములు 71
69 చతుశ్శాలాగృహములు 72
70 గృహనిర్మాణయోగ్యకాలం 74
71 నిర్మాణయోగ్యనక్షత్రములు ,,
72 వారములు—తిథులు 75
73 నిర్మాణవాస్తుచక్రఫలము 76
74 అధయోగాః 78
75 కుయోగాః-దుర్యోగములు 81
76 అధభావఫలాని 84
77 చతుర్దశగృహభేదము 88
78 శయ్యామానలక్షణం ,,
79 మానవిర్ణయము 93
80 అంగుళభేదములు 94
81 హస్తమానము 95

82 శంకువుకొరకు దారువు గ్రహించవలసినవిధము 96

83 శిలానామములు— చిహ్నములు 97

84 శిలాన్యాసాది విధానము 98

85 వాస్తుదేహలక్షణము 100

86 ఏకాశీతి పదవిభాగ విధానము 104

87 రేఖానామములు ,,

88 చతుఃషష్టిపదవిన్యాసమున రేఖానామములు 105

89 శిరావదానము 106

90 వాస్తుమర్మములు ,,

91 మర్మస్థానములు పీడించుటచే నగు ఫలములు ,,

92 వంశవివరణము 107

93 వాస్తుపూజార్థము రేఖాకరణ విధానము-తత్ఫలము 108

94 శల్యస్థాననిరూపణవిధానము 110

95 వాస్తుపూజావిధానము 110

96 వాస్తుదేహస్థితదేవతానిరూపణము 111

97 వాస్తుబాహ్యస్థితదేవతలు — వారినిపూజించుమంత్రములు 118

98 వాస్తుదేవతలబలివిధానము 121

99 ఆవాహనచేయవలసిన దేవతలు—తన్మంత్రములు 129

100 శిలాస్థాపనసమయమున సూత్రభేదనాదులకుఫలము 135

101 సూత్రప్రస్తారసమయశకునములు ,,

102 నందాదిశిలాపూజనము — తన్మంత్రములు 138

103 చతుఃషష్టి పదవాస్తువిన్యాసమునందలిభేదము 151

104 ప్రసాదారంభకాలమున శిలాన్యాసవిధి ,,

105 శిలాచిహ్నములు 152

106 ప్రసాదవిభాగవిధి 158

107 లింగపీఠికాలక్షణము 160

108 వింశతిప్రాసాదవివరణము 163

109 మేర్వాదిప్రాసాదలక్షణములు 164

110 లింగలక్షణము 168

111 గర్భగేహలక్షణము ,,

112 పీఠికాలక్షణము 169

113 మండపలక్షణము 172

114 పంచదశద్వారలక్షణభేదములు 174

115 ద్వారచక్రలక్షణము 182

116 స్తంభారోపవిధానము 185

117 ద్వాత్రింశద్బహిర్ద్వికోష్ఠస్థిత ద్వారఫలములు 187

118 ద్వారవేధలక్షణము 191

119 తరువేధాలక్షణము ,,

120 తరువేధాఫలము 191
121 ద్వారాగ్రజలస్రావఫలం ,,
122 దేవాలయవేధాఫలం 192
123 నిషిద్ధద్వారవివరణము ,,
124 స్తంభవేధాఫలము 193
125 ద్వారప్రమాణము 197
126 వాపీకూపక్రియావిధి 199
127 వాపీకూపనిర్మాణవిధి ,,
128 జలాశయకృతులు 200
129 మానవశమున కూపనిర్మాణ ఫలములు ,,
130 కూపనిర్మాణ మరోయోగములు ,,
131 వారఫలములు 201
132 తిథిఫలములు ,,
133 శుభగ్రహ యోగములు ,,
134 జలాశయప్రతిష్ఠాకాలము 206
135 వృక్షచ్ఛేదనవిధి 207
136 దారుకాష్టసంచయమునకు శుభకాలము ,,
137 గృహనిర్మాణమునకు కూడని వృక్షములు 208
138 వృక్షమును ఛేదించవలసిన విధానము 211
139 నూతనగృహప్రవేశవిధి 215
140 తిథిద్వారనిర్ణయము 220
141 గురుశుక్రమౌఢ్యము దోష ములేనికార్యములు 222
142 గృహప్రవేశమునకు శుభ గ్రహయోగములు 223
143 భార్యానాశనయోగము 225
144 వామార్కలక్షణం 226
145 శయనదిక్ఫలం ,,
146 అందువిశేషము ,,
147 అథశయ్యాశయనానాం లక్షణమ్ శయ్యాదిలక్షణం 227
148 శయ్యాశయనలక్షణం 228
149 గృహప్రవేశఘటచక్రము 236
150 గృహప్రవేశయాత్రా విధానము ,,
151 దుర్గవిధి 239
152 దుర్గభేదములు 240
153 శల్యజ్ఞానవిధి 250
154 ప్రశ్నవశమున శల్యనిరూప ణము 252
155 మంత్రాశ్చ 254
156 శల్యోద్ధారవిధి ,,
157 దశవిధ బహిర్వేధలు 265
158 శూద్రాదులపురలక్షణం 273

*

శ్రీ ర స్తు.
శ్రీగణేశాయనమః.

# విశ్వకర్మప్రకాశిక.

మంగళాచరణం.

శ్లో. జయతి వరదమూర్తిర్మంగళం మంగళానాం
జయతి సకలవంద్యా భారతీ బ్రహ్మరూపా
జయతి భువనమాతా చిన్మయీ మోక్షరూపా
దిశతుమమ మహేశో వాఙ్మయః శబ్దరూపం. 1

1. సకలమంగళముల నొసగునట్టియు, సకలవరముల నిచ్చునట్టియు లక్ష్మీదేవికి నమస్కారమొనర్చెదను. సకలలోకములవారివలనను నమస్కరింపబడుటయు, బ్రహ్మస్వరూపురాలునగు సరస్వతీదేవికి నతివెుునర్తును. సకలలోకమాతయు, చిన్మయియు, మోక్షస్వరూపురాలునగు పార్వతికి దోయిలింతు. ఇట్టిదేవతలందు భక్తిగల నాకు పరమేశ్వరుడు శబ్దరూపమగు వాఙ్మయమును విశేషముగా ప్రసాదించుగాక !

ఆబ్రహ్మభువనాల్లోకాగృహస్థాశ్రమమాశ్రితాః
యత స్తస్మాద్గృహారంభ ప్రవేశసమయంబ్రూహమ్. 2
ప్రవక్ష్యామి మునిశ్రేష్ఠశృణుష్వైకాగ్రమానసః
యదుక్తం శంభు నాపూర్వం వాస్తుశాస్త్రం పురాతనమ్. 3

2-3 ఓమునితిలకా ! బ్రహ్మలోకము మొదలు మనుష్యలోకము వరకుగల గృహస్థాశ్రమమందున్న ఎల్లరకు గృహారంభ ప్రవేశయోగ్య కాలముల తెలుపు వాస్తుశాస్త్రమును—పూర్వము పరమేశ్వరుడు చెప్పిన దానిని—నీకు తెలిపెదను. ఏకాగ్రచిత్తుడవై వినుము.

పరాశరః ప్రాహబృహద్రధాయ, బృహద్రధః ప్రాహచవిశ్వకర్మణే
సవిశ్వకర్మాజగతాంహితాయప్రోదాచశాస్త్రంబహుభేదయుక్తమ్.

4. పూర్వము వాస్తుశాస్త్రము బృహద్రధునకు పరాశరుడు చెప్పెను. బృహద్రధుడు విశ్వకర్మ కుపదేశించెను. విశ్వకర్మలోకశ్రేయమునకై, పెక్కుభేదములతోఁగూడిన యీశాస్త్రమును వచించెను.

విశ్వకర్మోవాచ. వాస్తుశాస్త్రంప్రవక్ష్యామిలోకానాంహితకామ్యయా.

5. విశ్వకర్మ చెప్పుచున్నాడు. "లోకశ్రేయమునకై వాస్తుశాస్త్రమును చెప్పుచున్నాను."

## వాస్తుపురుషోత్పత్తివివరణం.

శ్లో. పురాత్రేతాయుగేహ్యాసీన్మహాభూతం వ్యవస్థితమ్
స్వాప్యమానం శరీరేణ సకలం భువనం తతః. 6

6. పూర్వము త్రేతాయుగమునందు మిగుల గొప్పదియు, సర్వలోకభయంకరమైనదియు, తన కళేబరముసకలలోకములను వ్యాపించినట్టిదియు, నిద్రబొందుచున్నదియు నగు నొక మహాభూతముండెను.

శ్లో. తం దృష్ట్వావిస్మయందేవాగతాస్సేన్ద్రా భయావృతాః
నతస్థేభయమాపన్నా బ్రహ్మాణం శరణం యయుః. 7

7. ఆ భూతమునుజూచి ఇంద్రుడు మొదలగు దేవతలందరును భయవిస్మయములను బొంది బ్రహ్మయొద్దకు బోయి శరణుజొచ్చి బ్రహ్మతో నిట్లనిరి.

భూతభావనభూతేశ మహద్భయ ముపస్థితమ్
కథాస్యామః క్వగచ్ఛామోవయం లోకపితామహ. 8

8. "సర్వభూతములను భావనచేయువాడవు, సకలభూతములకు అధిపతివి. ఓ లోకపితామహా! మాకందరకు మిగుల భయమగు

చున్నది. మేమెచ్చటకుఁబోవుదుము ? ఏమిచేయుదుము ? మాకేదియు తోఁచుటలేదు. ”

మాకుర్వన్తు భయందేవావిగృహ్యైతమహాబలమ్
నిపాత్యథోముఖంభూమౌ నిర్విశంకాభవిష్యథ. 9

9. దేవతల దీనావస్థగాంచి దయామయుడగు బ్రహ్మ యిట్లాన తిచ్చెను. “ఓ దేవతలారా! జడియకుడు. ఈ మహాభూతమునుబట్టి అధోముఖముగా క్రిందపడవేయుడు. దీనివలన మీభయము తొలగును. మీకట్టిశంకయు వలదు.

తతస్తైః క్రోధసంప్రాప్తైర్గృహీత్వాతం మహాబలం
వినిక్షిప్తమధోవక్త్రం స్థితాతత్రైవ తేసురాః. 10

10. పిమ్మట దేవతలందరును ధైర్యమవలంబించి, క్రోధచేతస్కులై మిక్కిలి బలిష్ఠమగు ఆ భూతమునుబట్టి యధోముఖముగా క్రిందబడవైచి దానిపై గూర్చుండిరి.

తమేవవాస్తుపురుషంబ్రహ్మా సమసృజత్ప్రభుః
కృష్ణపక్షే తృతీయాయాం మాసిభాద్రపదేతథా. 11
శనివారేభవజ్జన్మ నక్షత్రేకృత్తికాసుచ
యోగస్తస్యవ్యతీపాతః కరణం విష్టిసంజ్ఞకమ్. 12
భద్రాంతరే భవజ్జన్మకులికేతుతథైవచ
క్రోశమానం మహాశబ్దం బ్రహ్మాణం సమపద్యత. 13

11-12-13. అంతట బ్రహ్మదేవుడా భూతమునే వాస్తుపురుషునిగా సృజించెను. ఆ వాస్తుపురుషుడు భాద్రపద బహుళ తృతీయాశనివారమున, కృత్తికానక్షత్ర, వ్యతీపాతయోగ, విష్టికరణ, భద్రాకరణ, గుళికలనువానితో గూడిన కాలమునందు జన్మించెను. అతడు పుట్టినతోడనే గొప్పధ్వనితో రోదనమొనర్చుచు బ్రహ్మదేవుని సమీపించి యిట్లనెను.

శ్లో. చరాచరమిదం సర్వం త్వయాసృష్టం జగత్ప్రభో
వినాపరాధేన చ మాం పీడయనతిసురాభృశమ్. 14

14. "సర్వలోకాధీశుడవును, సకల చరాచరములకు సృష్టికర్తవు నగు నోదేవా! నిరపరాధినగు నన్ను దేవత లన్యాయముగ పీడించు చున్నారుగావున నన్ను వారిబాధనుండి రక్షింపుము."

పరం తస్మై దదాప్రీతో బ్రహ్మలోకపితామహః
గ్రామేవానగరేవాపి దుర్గేవాపత్తనేపివా. 15
ప్రాసాదేచ ప్రపాయాంచ జలోద్యానేతథైవచ
యస్త్వాం నపూజయేన్మర్త్యో మోహాద్వాస్తునరం ప్రభో, 16

వాస్తుపురుషుని పూజించనిచో కలుగు ఫలము.

అశ్రియం, మృత్యుమాప్నోతి విఘ్నస్తస్యపదేపదే
వాస్తుపూజామకుర్వాణ స్తవాహారోభవిష్యతి. 17

15-16-17. అందులకు బ్రహ్మదేవుడు ప్రీతుడై యా వాస్తుపురుషు నకు వరము లొసంగదలచి యిట్లనెను. "ఓ వాస్తునరప్రభూ, గ్రామము లందును, పట్టణములందును, దుర్గములందును, నగరములందును, ప్రాసా దములందును, చలిపందిళ్ళను, జలఉద్యానములందును బుద్ధిహీనుడై నిన్ను యెవ్వడు పూజింపడో, అట్టి మనుష్యుడు అమంగళములను, మృత్యువును పొందును. అట్టివానికి మాటిమాటికిని అనేకవిధములగు విఘ్నములు కలుగుచుండును. అట్లు వాస్తుపూజ యొనర్పనివాడు నీ కాహారము కాగలడు" అని ఆనతిచ్చి బ్రహ్మదేవు డంతర్ధాన మొందెను. వాస్తుపురుషుడు బ్రహ్మవలన వరములనొందెను.

వాస్తుపూజాకాల నిర్ణయము.

ఇత్యుక్త్వాంతర్దధో సద్యోదేవోబ్రహ్మవిదాంవరః.
వాస్తుపూజాం ప్రకుర్వీతగృహారంభే ప్రవేశనే. 18

ద్వారాభివ ర్తనే చై వ త్రివిధే చ ప్రవేశనే
ప్రతివర్షే చయజ్ఞాదౌ తదాప త్రస్యజన్మని. 19
వ్రతబంధే వివాహేచ తథై వ చ మహోత్సవే
జీర్ణోద్ధారే తథాశల్యన్యనే చై వవిశేషతః. 20
వజ్రాగ్నిదూషితే భగ్నే సర్పచాండాలవేష్టితే
ఉలూకవాసితే స ప్తరాత్రౌ కాకాధవాసితే. 21

18-19-20-21. కాబట్టి గృహారంభకాలమునను, "అపూర్వ, సుపూర్వ ద్వంద్వభయాది త్రివిధగృహప్రవేశ సమయములందును, ద్వారాభివ ర్తనమునందును, ప్రతి సంవత్సరారంభమునను, యజ్ఞాదియందును, పుత్రజన్మమునందును, ఉపనయనకాలమునందును, వివాహసమయమునను, మహోత్సవాదులందును, జీర్ణోద్ధారమునందును, శల్యవిన్యాస సమయమునను, పిడుగుపడునప్పుడును, అగ్నిదగ్ధమైనను, పడిపోయినను సర్పచండాలదూషితమైనను,

శ్లో. మృగాధివాసితేరాత్రౌ గోమార్జారాభినాదితే
వారణాశ్వాదివిరుతేస్త్రీణాం యుద్ధాభిదూషితే. 22
కపోతకగృహావాసే మధూనాం నిలయేతథా
అన్యైశ్చైవ మహోత్పాతై ర్దూషితే శాంతిమాచరేత్. 23

22-23. గుడ్లగూబ ప్రవేశించినయెడలను, యేడురాత్రులు కాకి నివసించియున్నను, మృగములు గృహమున నివసించినను, గోమార్జాలాదుల ధ్వనిగల గృహమునను, ఏనుగులు, గుఱ్ఱములు విరుద్ధమగురుత మొనర్చినచోటను, స్త్రీలయుద్ధముచేత దూషితమైన యింటను, పావురములు చేరినయింటను, తేనెపట్టు పట్టినగృహమునను, మరేట్టి ఉత్పాతములైన పుట్టినయింటను, తచ్ఛాంతికొరకు వాస్తుపురుషుని పూజింపవలెను.

## అథ భూమిలక్షణమ్.

అథాతస్సం ప్రవక్ష్యామి లోకేనాం హితకామ్యయా
శ్వేత, రక్తా, దథాపీతా, కృష్ణావర్ణానుపూర్వతః. 24

## భూలక్షణము.

24. లోకశ్రేయము కొరకిక భూలక్షణము చెప్పెదను. భూమి తెలుపు, ఎరుపు, పచ్చన, నలుపు అను నాలుగువర్ణములుగలది. ఆనాల్గు వర్ణములును వరుసను నాలుగు జాతులకును యోగ్యమును.

సుగంధా బ్రాహ్మణీభూమి, రక్తగంధాతుక్షత్రియా
మధుగంధా భవేద్వైశ్యా, మద్యగంధాచశూద్రికా. 25

25. సుగంధముగల భూమి బ్రాహ్మణభూమియనియు, రక్తగంధము గలభూమి క్షత్రియభూమియనియు, మధుగంధముగలభూమి వైశ్యభూమి యనియు, కల్లువాసనగలభూమి శూద్రభూమియనియు చెప్పబడును.

మధురాబ్రాహ్మణీభూమిః, కషాయాక్షత్రియామతా
ఆమ్లావైశ్యాభవేద్భూమిః, తిక్తాశూద్రాప్రకీర్తియ. 26

26. తియ్యని మన్నుగలది బ్రాహ్మణభూమి, కషాయమగు మన్ను గలది క్షాత్రభూమి, పుల్లనిమన్నుగలది వైశ్యభూమి, చేదుగలది శూద్ర భూమియనియు చెప్పబడును.

## భూమ్యాకృతులు.

చతురస్రాం, ద్విపాకారాం, సింహాక్షాశ్వేభరూపిణీమ్
వృత్తంచ, భద్రపీఠంచ, త్రిశూలం లింగసన్నిభమ్. 27
ప్రాసాదధ్వజకుంభాదిదేవానాపిమర్లభాం
త్రికోణాం, శకటాకారాం శూర్పవ్యజనసన్నిభామ్. 28
మురజాకారసదృశాం సర్పమండూకరూపిణీం
ఖరాజగరసంకాశాం బకాంచిపిటరూపిణీమ్. 29

ముద్గరాభాం తథోలూకాకాకసర్పనిభాంతథా 30
సూకరోష్ట్రాజసదృశాం ధనుః పరశురూపిణీమ్.
కృకలాసశవాకారాం దుర్గమ్యాంచవివర్జయేత్
మనోరమాచయాభూమిః పరిక్షేత్రప్రయత్నతః. 31

భూమి యొక్క ఆకృతులు

27-28-29-30-31 చతురస్రముగజకృతి,సింహ,అశ్వ,వృష,వృత్త,భద్ర, పీఠ-త్రిశూల- శివలింగ, ప్రాసాద-ధ్వజ - కుంభాద్యాకారములుగల భూమి దేవవతలకు సైతము మిక్కిలి శ్రేష్ఠమైనది. త్రికోణ, శకట, శూర్ప, వ్యజన, మురజ (మద్దెల) సర్ప- మండూక- ఖర- అజగర-బక-చిపిటాదులను పెక్కు ఆకారములు గలదియు, ముద్గర, ఉలూక- కాకసర్ప-సూకర- ఉష్ట్ర - అజ సదృశమైనదియు, ధనుః పరశు (గండ్రగొడ్డలి) రూపములుగలదియు, కృకలాసశవాకారమైనదియు, దుర్గమ్యమైనట్టియు భూమిని విడువవలెను.మనస్సునకు రమ్యముగానున్న భూమిని మాత్రమే భూపరీక్షాదులుచేసి యోగ్యముగానున్నచో, అందు గృహనిర్మాణము చేయవలెను.

బ్రాహ్మణాదిజాతులకు యోగ్యమగు భూనిర్ణయము.

ద్వితీయాదృఢభూమిశ్చ నిమ్నాచోత్తరపూర్వకే
గంభీరాబ్రాహ్మణీభూమి ర్నృపాణాం తుంగమాశ్రితా. 32
వైశ్యానాం సమభూమిశ్చ, శూద్రాణాం వికటాస్మృతా
సర్వేషాం చైనవర్ణానాం సమభూమి శ్శుభావహా. 33

32-33 గట్టియైనట్టియు, ఉత్తరదిశను తూర్పు దిశను పల్లముగానున్నట్టియు భూమి శ్రేష్ఠమైనది. గంభీరమైన భూమి బ్రాహ్మణులకును, క్షత్రియులకు ఉన్నతమైన భూమియు వైశ్యులకు సమము యైన భూమియు, శూద్రులకు వికటాకారములుగల భూమియు శ్రేష్ఠములైనవి. సర్వవర్ణములువారికిని సమమగుభూమి శుభప్రదమైనది.

శుక్లవర్ణాచ సర్వేషాం శుభభూమిరుదాహృతా
కుశశాకయుతాబ్రాహ్మీదూర్వాన్నృపతివర్గతా. 34

ఫలపుష్పలతావైశ్యా శూద్రాణాం తృణసంయుతా
నదీఘాతాశ్రితాం తద్వత్ మహాపాషాణసంయుతాం. 35

పర్వతాగ్రేషుసంలగ్నాం గర్తాం వివరసంయుతాం
వక్రాం సూర్యనిభాం తద్వల్లకుటాభాం కురూపిణీం. 36

34-36 తెల్లనిరంగుగలభూమి అందరకును శుభప్రదమైనది. తెల్లు దర్భలుగలభూమి బ్రాహ్మణులకు ప్రశస్తమైనదే గరికతోగూడిన భూమి క్షత్రియులకును,లతాఫలపుష్పయుతమైనభూమి వైశ్యులకును, తృణమైన భూమి శూద్రులకును ప్రశస్తమైనది. నదీఘాతముగలభూమియు, గొప్ప రాళ్ళతో కూడినదియు, పర్వతాగ్రములందున్నదియు, కన్నములు పగుళ్ళుగలదియు వంకరైనదియు, సూర్యాకారముగలదియు, లకుటాభమైనదియు, కుర్ూపిముగలదియు

గృహనిర్మాణమునకు యోగ్యముకాని భూలక్షణములు.

శ్లో. ముసలాభాం మహాఘోరాం, వాయునావాపిపీడితాం
భల్లభల్లూకసంయుక్తాం మధ్యే వికటరూపిణీం. 37

శృగాల, నిభాం రూక్షాం దంతకైఃపరివారితాం
చైత్య, శ్మశానవల్మీకధూర్తకాలయవర్జితాం. 38

37-38 ముసలాకారమైనదియు, ఘోరమైనదియు, వాయుపీడితమైనదియు భల్ల, భల్లూకయుతమైనదియు, మధ్య వికటాకారము గలదియు, కుక్క, నక్కలవంటి ఆకారముగలదియు, రూక్షమైనదియు దంతకములు గలదియు, పుట్టలుగలదియు, శ్మశానభూమియు ధూర్తులకు నివాసమైనదియునగు భూమి గృహనిర్మాణమునకు వర్జింపదగినది.—

చతుష్పథ మహావృక్షదేవమంత్రినివాసితాం
దూరాశ్రితాం చ, భూగర్తయుక్తాంచైవవివర్జయేత్. 39

ఇతి భూమిలక్షణమ్.

39 నాల్గువీధులమొగయు, గొప్పవృక్షములుగలదియు, దేవతలు, మంత్రులు నివసించినదియు, గ్రామమునకును పట్టణమునకును దూరము నందున్నదియు, భూగర్తములతో కూడినదియునగు భూమిలో గృహ నిర్మాణము చేయరాదు.

భూలక్షణము సమాప్తము.

భూ ఫ ల ము లు

అథఫలాని॥

శ్లో. స్వవర్ణగంధా, సురసా, ధనధాన్య శుభావహా
వ్యత్యయేవ్యత్యయఫలా అతఃకార్యంపరీక్షణమ్. 40

భూ ఫ ల ము లు.

40. తనజాతికి ఉచితమగు రంగు, వాసనగలభూమి ధనధాన్యసుఖ ముల నొసగును. యిందుకు వ్యతిరిక్తమైనభూమి వ్యతిరేకఫలము నొస గును కావున భూమిని పరీక్షింపవలెను.

చతురస్రా మహాధన్యాద్విపాభైధనదాయినీ
సింహాభా, సగుణాన్ వృత్త్రాన్ వృషాభాపశువృద్ధిదా. 41

41. చతురస్రాకారముగలభూమి మిగుల ధన్యమైనది. ఏనుగవంటి ఆకారముగలభూమి ఐశ్వర్యప్రదమైనది. సింహాకారమైనభూమి గుణవంతు లగు పుత్రులను, వృషభాకారమైనభూమి పశుసమృద్ధిని కలిగించును.

వృత్తా సద్విత్తదాభూమిర్భద్రపీఠనిఘాతదా
త్రిశూలరూపాపీరాణాముత్పత్తిర్ధనసౌఖ్యదా. 42

42. వర్తులాకారమైన భూమి (గుండ్రనిది) ధనమునొసగును. భద్ర పీఠాకారమగుభూమియు నష్టధనప్రదమైనది. త్రిశూలాకారమైనభూమి ధన, సుఖముల నొసగుటయేగాక శౌర్యవంతులగు పుత్రుల నొసగును.

శ్లో. లింగాభా, లింగిణం శ్రేష్టా ప్రాసాదధ్వజసన్నిభా
పదోన్నతిం ప్రకురుతే కుంభాభాధన వృద్ధినీ. 43

43. లింగాకారముగల భూమి లింగధారులకు శ్రేష్టమైనది. ప్రాసాద ధ్వజాకారములుగల భూమి ఉన్నతపదవి నొసగును. కుంభాకారముగల భూమి ధనవృద్ధి కలిగించును.

త్రికోణ, శకటాకారా, శూర్ప, వ్యజనసన్నిభా
క్రమేణ సుత, సౌఖ్యార్థ, ధర్మహాని, కరీస్మృతాః. 44

44. త్రికోణ—శకట (బండి) శూర్ప (చాట) వ్యజనా కారములు గలభూమి క్రమముగా సుతహాని, సౌఖ్యహాని, ధనహాని, ధర్మహాని యనువానిని కలిగించును.

మురజా వంశహా, సర్పమండూకాభా భయావహా
నైశ్వం ఖరాఖు కారాచ, మృత్యుదా అజగరాన్వితా. 45

45. మురజాకారముగల భూమి వంశహాని కలిగించును. సర్పమండూకాకృతులు గలది భయమును కలిగించును. ఖరాకారమైనది నైశ్వర్యమును, అజగరాకారమైనది మృత్యువును కలిగించును.

చిపిటాపౌరుషఘ్నీ, ముద్గరాభాతథైవచ
కాకోలూకనిభా తద్వద్దుఃఖశోకభయప్రదా. 46

46. చిపిటాకారము ముద్గరాకారము గల భూమి పౌరుషహీనులను జన్మింపజేయును. కాక, ఉలూకనిభమగుభూమియు అట్లే శోకభయములను కలుగజేయును.

సర్పాభా పుత్త్రపౌత్రఘ్నీ, వంశాభా వంశహా ? దా
శూకరోష్ట్రాజసదృశీ ధనుఃపరశురూపిణీ. 47

కుచైలాన్ మలినాన్ మూర్ఖాన్, బ్రహ్మఘ్నాన్ జనయేత్సుతాన్
కృకలాసశవాకారా మృతపుత్త్రాధనాప్రదా
దుర్గమ్యా పాపినాం వంశప్రజాభూమిం పరిత్యజేత్. 48

47-48. సర్పాకారమైనభూమి పుత్త్రపౌత్ర సంతతిని నశింపజేయును. వంశరూపమైన భూమి (వెదురువంటి యాకృతిగలది) నాశనము కలిగించును. పంది, ఒంటె, మేక సదృశాకారముగల భూమియు, ధనురాకారమైన భూమియు, గండ్రగొడ్డలివంటి యాకృతిగలదియు, మలినులు, మూర్ఖులు, బ్రాహ్మణహంతకులు, కుచేలురగు పుత్త్రులను కలుగజేయును.

మనోరమా సుతప్రదా దృఢా ధనప్రదా మతా
సుతార్థదా తథాప్యుదక్సురేశదిక్ప్లవా మహీ. 49

49. మనోహరమైనభూమి పుత్త్రులనొసగును, దృఢమగుభూమి ధనమునొసగును, తూర్పు, ఉత్తరములు పల్లముగానున్న భూమి సుతధనముల రెండింటి నొసగును.

గంభీరశబ్దా జనయేత్ పుత్రాన్ గంభీరనిస్వనాన్
తుంగాపదాన్వితాన్ కుర్యాత్ సమా సౌభాగ్యదాయిని. 50

50. గంభీరశబ్దముగలభూమి గంభీరశబ్దముగల సుతుల నుత్పత్తి జేయును. ఎత్తగుభూమిలో నివాసముజేయువారికి పదవి వృద్ధి కలిగించును. సమమగు భూమియందు నివసించుచో సౌభాగ్యము నొసగును.

వికటా శూద్రజాతీనాం తథా దుర్గనివాసినామ్
శుభదా నాపరేషాంచ తస్కరాణాం శుభావహా. 51

51. వికటాకారమైనభూమి శూద్రులకును, దుర్గములందు నివసించు వారికి సుఖము నొసగును. మరియును అట్టిభూమి తస్కరులకు (దొంగ లకు) శుభము జేయును. తదితరులకు యోగ్యమైనదికాదు.

స్వవర్ణవర్ణాస్స్వేన్ వర్ణాన్ వర్ణానామాధిపత్యదా
శుక్లవర్ణాచ సర్వేషాం పుత్రపౌత్రవివర్ధినీ. 52

52. వారివారి వర్గములను శుభప్రదమైనదిగా చెప్పబడిన భూమిలో నివసించు నాయా వర్గములవారు తమ తమ వర్ణములకు అధిపతులు లేక నాయకులు అయ్యెదరు. తెల్లనివర్ణముగల భూమి అన్ని వర్ణముల వారికిని పుత్రి పౌత్రాది సుఖముల నొసగును.

కుశకాశాన్వితా బ్రహ్మ వర్చసాన్ కురుతేసుతాన్
దూర్వాభిస్తౌ వీరజనిః ఫలాఢ్యాధనపుత్రదా. 53

53. రెల్లు, దర్భలుగల భూమిలో నివసించువారికి గలుగు సంతా నము బ్రహ్మవర్చస్సు కల్గియుండును. గరికగలభూమిలో నివసించువారికి శౌర్యముగల సంతానము గల్గును. ధనవంతమగు భూమిలో నివసించు వారికి ధన, పుత్ర లాభము కలుగును.

నదీఘాతాశ్రితామూర్ఖాన్ మృతవత్సాన్ తథైవచ
దరిద్రానశ్మమధ్యస్థాగర్తావస్థామృషాయుతాన్. 54

54. నదీఘాతముగల భూమిలో నివసించుచో మూర్ఖులగు పుత్రు లను గాని మృతులగు పుత్రులనుగాని కలుగజేయును. లేదా దరిద్రులు కలిగెదరు. గర్తలు రాళ్ళు గల భూమిలో నివాసముజేసినచో అసత్య ములు పలికెడి సంతతి కలుగును.

వివరోపశుపుత్రాదాయినీ సౌఖ్యహారిణీ
వక్రాతివక్రాజనయేత్ పుత్రాన్ విద్యావిహీనకాన్. 55

55. కన్నములు—బీటలుగలభూమి, పశువులకు-పుత్రులకు వ్యసనము-పీడకలుగజేయును, సౌఖ్యము నశింపజేయును. వక్రము అతివక్రము అయినభూమి విద్యావిహీనులగు పుత్రులను కలుగజేయును.

శూర్ప వర్గాకార లకుట నిభాభీతిసుతార్తిదా
ముసలాముసలాన్ పుత్రాన్ జనయేత్ వంశఘాతకాన్. 56

56. చాటవంటి ఆకారముగలభూమియు, లకుటమార్గాలాకారములు గలభూమియు భయమును కలిగించును. సుతులకు పీడకలిగించును. ముసలాకారమైనభూమి వంశఘాతుకులు, బుద్ధిహీనులునగు సుతులను కలుగజేయును.

ఘోరాఘోరప్రదా, వాయుపీడితా వాయుభీతిదా
భల్లభిల్లకసంయుక్తా పశుహానిప్రదాసదా. 57

57. ఘోరాకారమగుభూమి భయమును కలిగించును, వాయుపీడిత మగు భూమివాయుభీతిని కలిగించును. భల్ల భిల్లకమగుభూమి పశువులకు హాని కలుగజేయును.

వికటావికటాన్ పుత్రాన్ ఖశ్వగాలనిభాం స్తథా
దదాతిరూక్షా రుషా దుర్వచాన్ జనయేత్ సుతాన్. 58

58. వికటాకారమునభూమి వికటస్వభావమగు పుత్రులను కలిగించును కుక్క, నక్కలయాకృతిగలభూమికూడ వికటస్వభావముగు సుతులనే కలిగించును. రూక్షమగుభూమి దుర్వాక్యముల నల్కువారిని దుష్టులగు వారిని జన్మింపజేయును.

గృహస్వామి భయంచైత్యే వల్మీకేవి పదః స్మృతాః
ధూర్తాలయసమీపేతు పుత్రస్యమరణం ధృవం. 59

59. చైత్యభూమి గృహయజమానునకు భయము కలిగించును. పుట్ట నుగలభూమి ఆపదలు కలుగజేయును. దొంగల నివాసమునకు దరినుండు భూమి నిశ్చయముగా పుత్రులకు మరణము కలిగించును.

చతుష్పథేత్వకీర్తాస్స్యాదూద్వేనో దేరసద్మని
అర్థహానిశ్చ సచివే శ్వభ్రేవిపదఉత్కటాః. 60

60. చతుష్పథ, అపక్ర్తిని; దేవతలకు ఉనికి పట్టుచోటు ఉద్వేగ మును, మంత్రులకు నివాసమగు స్థానము, ధననాశమును, గుంటలుగల భూమి పెక్కువిధములగు ఆపదలుకలిగించును.

గర్తాయాంతుపిపాస్యాత్కూర్మా భేధననాశనం
అధభూమిపరీక్షా 61

61. గర్తముగలభూమిలో నివసించు నెడల పిపాస కలుగును. కూర్మా కారముగలభూమి ధననాశనము చేయును.

భూ ప రీ క్షా వి ధా న ము లు.

విఖనేద్ధస్తమాత్రేణాపునః స్తైనై వపురయేత్
పాంశునాధికమధ్యాన శ్రేష్టామధ్యాథమాక్రమాంత్. 62

భూ ప రీ క్ష లు

62. స్థలపరీక్షకుగాను గృహానిర్మాణము చేయదలచిన భూమిలో ఒకహస్తము పొడవు అంతియే వెడల్పు, అంతియలోతుగల ఒకగోతిని త్రవ్వి, ఆమన్నుతోనే తిరుగాగోతిని నింపగా మన్ను మిగిలినయెడల శ్రేష్ఠము, సరిగా సరిపడిన యెడల మధ్యమము, తక్కువైనయెడల అధమఫలము నొసగును.

జలేనాపూరయేచ్ఛ్వభ్రం శీఘ్రంగత్వావద్దై శ్శతం
తద్దై వాగన్యవీక్షేతనహీనసలిలాశుభా
అరత్నిమాత్రేశ్వభ్రేవాహ్యానువిస్తీచసర్వదః. 63

63. ఆగోతిలో జలముపోసి నింపి, నూరడుగులు వడిగా నడచిపోయి, వెనుకకువచ్చి గోతిని పరీక్షింపగా జలము తగ్గకయుండినచో శుభప్రద మని తెలుసుకొనవలెను.

ఘృతమూరుశరావస్థం కృత్వావర్తిచతుష్టయం
జ్వాలయేచ్ఛ్వభ్రపరీక్షార్థం సంపూర్ణం సర్వదిజ్ముఖమ్. 64

గృహముకట్టబోవు స్థలములో పరీక్షార్థము

64 నేలనిబోసి నాల్గుదిక్కులకును నాల్గువత్తులనువేసి, వానిని వెలిగించగా అన్నిదిక్కులను సమముగా వెలిగినచో సంపూర్ణ ఫలము నొసగు నని తెలియవలెను.

దీప్తాపూర్వాదిగృష్ణాయాంత్ ద్వర్ణానామనుపూర్వశః
హలాకృష్టేతథాద్వేశేసర్వబీజానివాపయేత్. 65
త్రిపంచసప్తరాత్రేణాం నప్రరోహంతి తాన్యపి
ఉప్తబీజాత్రిరాత్రిసాంకురాశోభనామహీ. 66

మధ్యమాపంచరాత్రేణాం సప్తరాత్రేణనిందితా
తిలాన్వావాపయేత్తత్రాయతాం శ్చాపిచసర్షపాః. 67

65-66-67 తూర్పుముఖముగానున్న భూమి అధికముగా వెలిగినచో బ్రాహ్మణుల కనుకూలమైన భూమియనియును, దక్షిణాభిముఖమగువత్తి అధికముగా వెలిగినచో క్షత్రియులకు వాసయోగ్యమగుభూమియనియును పశ్చిమాభిముఖమగువత్తి యధికముగా వెలిగినచో వైశ్యులకు అనుకూలమగు భూమియనియును ఉత్తరాభిముఖమగువత్తి అధికముగా వెల్గినచో శూద్రులకు శ్రేయస్కరమగు భూమియునని గ్రహించవలెను. గృహనిర్మాణమొనర్పదలచిన భూమిని నాగలిచే సమముగా దున్ని అందు సర్వబీజములును నాటవలెను. ఆబీజములు మూడురాత్రులలో మొలకలెత్తిన ఉత్తమభూమియనియు, ఐదురాత్రులలో మొలకలెత్తిన అధిమ ఫలప్రదమైనదియునిందితమైనదియునగు భూమియనియును తెలియవలెను భూపరీక్షార్థము తిలలుగాని, యవలుగాని, సర్షపములుగాని,

శ్లో. అథవాసర్వధాన్యానివాపయేచసరుస్తతః
యత్రనైవప్రదాహంతి, తాంప్రయత్నేన వర్జయేత్. 68

68. సర్వధాన్యములుగాని జల్లవలయును. ఎచట బీజములు మొలక లెత్తవో అట్టిభూమి వాసయోగ్యము గానిదని తెలుసుకొని అందు గృహనిర్మాణప్రయత్నము విడువవలెను.

వ్రీహయః శాలయోముద్గాగోధూమాః సర్షప్రాస్తిలాః
యవాశ్చౌషధయః సప్తసర్వబీజానిచైవహి. 69

69. సర్వబీజములనగా :—వ్రీహి (వడ్లు) శాలి (శాలిధాన్యములు) ముద్గ (పెసలు) గోధుమ సర్షప, తిల, యనలను ఏడు విధములగు ధాన్యవిశేషములు. దీనినే సర్వౌషధములనియు, సర్వబీజములనియు వ్యవహరింతుము.

సువర్ణతామ్రపుష్పాణి శ్వభ్రమధగతానిచ
యస్యనామ్ని సమాయాంతి, సాభూమిస్తస్యశోభనా. 70

70. శ్వభ్రమధ్యమును పొందిన సువర్ణతామ్ర పుష్పములు యెవనినామమునందు చేరుచున్నవో యాభూమి అతనికి శ్రేష్ఠమైనది.

పాంసవోరేణుతాం నీత్వా, పరిక్షీదంతరిక్షగాః
అధోమధ్యోర్ధ్వగాన్నృణాంగతి తుల్యఫలప్రదాః 71

71. తాను నివసింపదలచినభూమి రేణువులుగాజేసి అంతరిక్షమున కెగురవేయగా అధోభాగమున పడిన అధమఫలము. మధ్యభాగమున నిల్చిన మధ్యమఫలము. పైకిపోయిన ఉత్తమఫలము కలుగునని తెలియవలెను.

కృష్టాంప్రరూఢబీజాం, గోధ్యుషితాం బ్రాహ్మణై స్తథా
గత్వామహీంగృహపతిః కాలేసాంవత్సరాదితే. 72

72 దున్నబడిన తరువాత మొలకలెత్తుబీజములు కలదియు, గోవులు సంచరించునదియును, బ్రాహ్మణులు నివసించునదియును అగు భూమిని పొందిన గృహపతి సర్వకాలములయందు సౌఖ్యములను పొందును.

అథశకునాని.

సు శ కు న ము లు

పుణ్యాహశంఖాధ్యయనాం బుకుంభావిప్రశ్చ, వీణాపటహస్వనాని
పుత్రాన్వితాస్త్రీ, గురవోమృదంగా, కాద్యానిభేరీనినదాఃప్రశస్తాః73

సు శ కు న ము లు

73. పుణ్యాహము—శంఖము, అధ్యయనము-ఉదకుంభములు—బ్రహ్మణులు- వీణధ్వని- పుత్రయుతయగుస్త్రీ- గురువు- మృదంగవాద్యము- భేరీనినదములు యిత్యాదులు ప్రశస్తమునవి.

కన్యాసుధౌతాంబరవాసకారీ మృదః సురస్యాస్సురభిః స్సుగంధా
పుష్పాణిచామీరాకరరేప్యముక్తాప్రవాళభక్ష్యాణిశుభావహాని. 74

74. కన్య-చలువవస్త్రముల తెచ్చువాడు, పరిమళమగు మృత్తులు- పరిమళించుచున్న గంధము—పుష్పములును— వింజామరములు- వెండి—ముత్యములు పగడములు- భక్ష్యములు యిత్యాదులు శుభప్రదమైనవి.

మృగారాంజనబద్ధైవపశుశ్చాచ్ఛిన్నమచందనమ్
ఆదర్శవ్యజనం వర్ధమానాశ్చాపిశుభావహాః. 75

75. పశువులు- మృగము- తలగుడ్డ-చందనము- అద్దము- వ్యజనము అనునవి మిగుల శుభము కలుగజేయును.

ఆమిషం దధిదుగ్ధంచ స్వయాథం చత్రమేవచ
మీనాని మిథునం పుంసాం ఆయురారోగ్యవృద్ధిదమ్. 76

76. మాంసము-పెరుగు పాలు-రాజవాహనము- ఛత్రము- చేపలు-దంపతులు- ఇరువురు పురుషులు- వీనిదర్శనము ఆయురారోగ్యవృద్ధికరములు.

కమలమమలంగీతారాతాః షమిూక్షమ్మృగాద్విజాగమన
సమయేపుంసాం ధన్యాగ్ృహాద్యధికాసితౌ
గజహాయసువాసిన్యస్థధాప్రవరాంగనా ధనసుఖారోగ్యం యుష్ట్రిధా
గృహాకరణి.

గణికా చాంకుశం దీపం మాలా సుభూహితాం
తధావృష్టిర్గృహారంభే నికేశేసమభీష్టధా. 77

77. గృహప్రవేశప్రయాణమునందును- గమనకాలమునందును, కమలములు- గీతాధ్వని, తెల్లనివృషభము- బ్రాహ్మణులును గజములు- హాయములు- సువాసిని; గురుని దర్శనము ధన, సుఖ, ఆయురారోగ్య పుత్రప్రదమగును.

గృహారంభ గృహప్రవేశకాలములందు వేశ్య-అంకుశము- దీపము- పుష్పమాల, అలంకరింపబడిన బాలికలు- వర్షము యిత్యాదులు అభీష్టముల నొసగును.

దు శ్శ కు న ము లు,

అ థాపశకునాని.

దుర్వాణి శత్రువాణి చ మద్యం చర్మాస్థిరేవచ
తృణం తుషం తథా సర్ప చర్మచాంగారమేవచ. 78

అ ప శ కు న ము లు

78. దుర్వాక్యశ్రవణము, శత్రువాక్కును వినుట, కల్లు, చర్మములు ఎముకలు, గడ్డి, తుమ, సర్పములు, అంగారము వీనిదర్శనము దుశ్శకునముగా తెలియవలెను.

కార్పాసలవణం పంకక్లిబత్తై లౌషధానిచ
పురీషం కృష్ణధాన్యాని వ్యాళితాభ్య క్తమేవచ. 79
పతితో జటిలా న్మత్తొ ముండి లగ్నశిరః స్తధా

వాస్తు శయనక్రమం—గృహనిర్మాణయోగ్యదిఙ్నిర్ణయము.

త్రిషుత్రిషుచమాసేషునభస్యాదిషుచక్రమాత్
యద్దిఙ్ముఖోవాస్తునర స్తన్ముఖం సదనం శుభమ్. 101

వా స్తు శ య న క్ర మ ం

101 భాద్రపదము మొదలు మూడునెలలు తూర్పుదిక్శిరముతోడను మార్గశీర్షము మొదలు మూడునెలలు దక్షిణదిక్శిరముతోడను, ఫాల్గుణాది మూడుమాసములు పశ్చిమశిరస్సుగాను జ్యేష్ఠాదిమాసత్రయము ఉత్తరశిరస్సుగాను (ఎడమప్రక్కను) వాస్తుపురుషుడు శయనించును. వాస్తుపురుషుడేదిక్కు మోమిడి పవ్వళించునో ఆదిఙ్ముఖముగల యిల్లు నిర్మించుట శుభప్రదము.

అన్యదిఙ్ముఖగేహంతు దుఃఖశోకభయప్రదం
వృషార్కాదిత్రికం వేద్యాం సింహాదిగణయేద్గృహే. 102

102 యితరదిఙ్ముఖములగు యిండ్లను కట్టినచో దుఃఖశోకభయములు కలుగును.

వేదీ—గృహ—దేవాలయ—తటాకాదులకు సౌరమాసవశమున ఖననస్థాన నిరూపణము.

దేవాలయే చ మీనాదితడాగేమకరాదిజం
పూర్వాదిషుశిరః కృత్వానాగశ్శేతేత్రిభిస్త్రిభిః. 103

103. వేద్యాదులకు వృషభము మొదలు 3 మాసములును, గృహాదులకు సింహము మొదలు 3 మాసములును, దేవాలయాదులకు మీనాది 3 మాసములును, తటాకాదులకు మకరాది 3 నెలలును వరుసగా తూర్పు మొదలుగాగల నాల్గుదిక్కులను, ఒక్కొక్కదిక్కున మూడేసినెలలు శిరస్సునుంచి నాగవాస్తు శయనించును.

భాద్రాద్యావామపార్శ్వేచ, తస్యాక్రోడేగృహంశుభమ్
ఈశానతః కాలసర్పః సంహారేణప్రసర్పతి, 104

104. భాద్రపదాది మూడేసిమాసములు ఈశాన్య, వాయు, నైరుతి ఆగ్నేయాది నాల్గుదిక్కులను వరుసగా ఒక్కొక్కదిక్కున మూడేసి నెలలు శిరమిడి ఎడమప్రక్కగా (వాస్తు) శయనించును. ఆ వాస్తుపురుషుని వామపార్శ్వక్రోడమునందు ఖననమొనర్పవలెను.

విదిక్షుశేషహాస్తోర్చ్చముఖంత్యాజ్యంచతుర్థకమ్
ఖనేచ్చసౌరమానేన వ్యత్యయం చానుభంభవేత్. 105

105. విదిక్కులందున్న శేషవాస్తు ముఖమును త్యజించి, నాలుగవ విదిక్కుజ సౌరమానక్రమమున ఖననము చేయవలెను. యిందుకు వ్యత్యయముగా నొనర్చినచో అశుభము కలుగును.

(ఈ విషయమగు వివరములు తెలుసుకొనగోరువారు నాచే రచియింపబడిన వాస్తుకల్పద్రుమ మను విమర్శగ్రంథమును చదివినచో తెలుసుకొననగును.)

చతుశ్శాలాదినిర్మాణమునందలి విశేషము

చతుస్త్రికాదిశాలానామేషదోషోనవిద్యతే
ఏవంనాగోదసంశుద్ధ్యామందిరారంభణంశుభమ్. 106

106. చతుశ్శాల, త్రిశాల, ద్విశాలలకు యిట్టిదోషము లేదు. ఈ రీతి నాగోన్ సంశుద్ధిగల కాలమున గృహారంభము చేయుట శుభము.

ఖాతారంభయోగ్య నక్షత్రములు

అధోముఖేచ నక్షత్రేశుభేఽహ్ని శుభవాసరే
చంద్రతారానుకూల్యేచ ఖననారంభణంశుభమ్. 107

107. అధోముఖ నక్షత్రములందు (అనగా భరణి, కృత్తిక, ఆశ్లేష, మఖ, పుబ్బ, విశాఖ, మూల, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, శుభ

వారమున, పగటివేళ, చంద్రాతారాబలము లనుకూలముగా నుండగా ఖననారంభము చేసిన మేలుకలుగును. (ఖననారంభ మనగా పునాదులు త్రవ్వుట మొదలుపెట్టుటయని తెలియవలెను.)

రాహుముఖ న్యాసాదికము

త్రిషుత్రిషుచమాసేషుమార్గశీర్షాదిషుక్రమాత్
పూర్వదక్షిణతోయేశపౌలస్త్యాశాక్రమాదగుః 108

108. మార్గశీర్షము మొదలు మూడేసినెల లొక్కొక్క దిక్కున ప్రాగాది నాల్గుదిక్కులను వరుసగా రాహువు నివసించియుండును.

స్తంభేవంశవినాశః స్యాద్ద్వారేవహ్నిభయంభవేత్
గమనేకార్యహానిస్స్యాత్ గృహారంభేకులక్షయః 109

109. రాహువున్నదిక్కునందు ఆయామాసములను స్తంభము నిల్పిన వంశనాశనము కలుగును. ద్వారము పెట్టిన అగ్నిభయము కలుగును. ప్రయాణముచేసిన కార్యహాని కలుగును. గృహారంభ మొనర్చిన కులక్షయమగును.

రక్షఃకుబేరాగ్నిజలేశయామ్యవాయవ్యకాహేసుచ సూర్యవారాత్
వసేదగుశ్చాష్టసు దిగ్భచక్రేముఖేవిదిగ్భ్యోగమనం గృహంచ. 110

110. ఆదివారము మొదలు నైరుతి, ఉత్తర, అగ్ని, పశ్చిము, ఈశాన్య, దక్షిణ, వాయువ్యదిశలను, ఒక్కొక్కవారమునా యొకదిశ యందు రాహువు వసియించును. ఈదిక్క్రమునందు

దుస్థానఖననఫలము.

శిరః ఖనే వినాశః స్యాన్మాతా పిత్రోశ్చ పృష్ఠకే
స్త్రీపుత్రనాశః, పుచ్ఛేతు గాత్రే పుత్రవినాశనమ్. 111

111. శిరస్సునందు త్రవ్వినయెడల నాశముకలుగును. పృష్ఠభాగము నందైన మాతాపితరులకు హానికలుగును. పుచ్ఛమునందైన భార్యా పుత్రులకు నాశము సంభవించును. గాత్రమందైన పుత్రనాశము కల్గును.

సుస్థాన ఖనన ఫలము.

కుక్షౌ సర్వసమృద్ధిః స్యాద్ధనధాన్య సుతాగమః
సింహాదిషుచ మాసేషు ఆగ్నేయ్యాం కుక్షిమాశ్రితః. 112

112. కుక్షియందు త్రవ్వినయెడల సర్వసమృద్ధికలుగును. ధనధాన్య సుతలాభము కలుగును. సింహాది మూడుమాసములందును కుక్షి ఆగ్నేయదిశయందుండును.

వృశ్చికాదిషు ఈశాన్యాం కుంభాదిషుద వాయుదిక్
వృషాదిషుచ నైఋత్యేముఖం పుచ్ఛం న శోభనమ్. 113

113. వృశ్చికాది మూడుమాసములును ఈశాన్యమునందుండును. కుంభా దిమూడుమాసములందును వాయువ్యములందుండును. వృషాది మూడునెలలును నైరుతిదిశయందుండును. ముఖపుచ్ఛములందు త్రవ్వుట శ్రేయస్కరముకాదు. కుక్షియందే ఖననముచేయువలెను.

పృష్ఠాగ్రచంద్ర నిర్ణయారజ్జుసప్తశలాకచక్రన్యాసము.

కృత్తికాద్యాం సప్తపూర్వే మఖాద్యాం సప్తదక్షిణే
మైత్రాద్యాం పశ్చిమే సప్త ధనిష్ఠాద్యాం తథోత్తరే. 114

పృష్ఠాగ్రచంద్రుల ఫలము.

అగ్రే చంద్రే స్వామిభయం, కర్మకర్తా చ పృష్ఠకే,
దక్షిణేచ ధనం, దద్యార్వామే స్త్రీసుఖ సంపదః 115

గృహోపలబ్ధ ఋక్షేషు యత్ర ఋక్షేషు చంద్రమాః
శలాకాసప్తకే దేయం కృత్తికాది క్రమేణచ. 116

ఋక్షుచంద్రస్య వాస్తోశ్చ అగ్రే పృష్ఠేనశస్యతే
లగ్నాదృతౌద్విచార్యోఽసౌ, చంద్రః సద్యః ఫలప్రదః. 117

114-117 గ్రంథాకారుడు పృష్ఠాగ్రచంద్రనిర్ణయమును చెప్పుచున్నాడు. కృత్తికాదిగానేడునక్షత్రములను తూర్పుదిక్కునను, మఖాదిగా నేడు

నక్షత్రములను దక్షిణమునను, అనూరాధ మొదలు 7 నక్షత్రములను పశ్చిమమునను, ధనిష్ఠాది భరణి పర్యంత మేడునక్షత్రము లుత్తరదిక్కునను లిఖించవలెను.

చంద్రనక్షత్రమును గృహనక్షత్రమును పైనవ్రాసినరీతి సప్తశలాకా చక్రమునందు వ్రాయగా గృహనక్షత్రమునకు అగ్రభాగమున చంద్రనక్షత్రమున్నచో గృహకర్తకు భయముకలుగును. పృష్ఠభాగమునందున్న గృహకర్త కర్మమొనరించును. దక్షిణభాగమునందున్న ధనముకలుగును. వామభాగమందున్న స్త్రీసుఖసంపదలు లభియించును. కావున గృహారంభసమయమున యీప్రకారము పృష్ఠాగ్రచంద్రుల గ్రహించి పరిత్యజింపవలెను. లేనిచో అరిష్టములు కలుగును. (ఈవిషయమగు విశేషవివరములకును విమర్శనమునకును నాచేరచియింపబడిన వాస్తుకల్పద్రుమము చూడనగును.)

గృహచంద్రే సమ్ముఖస్థే పృష్ఠస్థే నశుభంగృహం
వామదక్షిణగః చంద్రః ప్రశస్తోవాస్తుకర్మణి. 118

118 గృహచంద్రులకు సమ్ముఖస్థితియు పృష్ఠస్థితియు గృహమునకు శుభముకలుగజేయదు. సర్వవిధములగు వాస్తుకర్మలందును వామదక్షిణగతచంద్రుడు ప్రశస్తమని తెలియవలెను.

### లోహదండపూజాదికవిధి.

శ్లో. లోహదండంచ సంపూజ్య భైరవంచ తథైవచ
తద్దిక్పాలం నమస్కృత్య పృథివీంచ తథైవచ. 119

119 లోహదండమును, భైరవుని, దిక్పాలురను, భూదేవిని, పూజయొనర్చి నమస్కరింపవలెను.

"శివోనామేతి" మంత్రేణ లోహదండం ప్రపూజయేత్
"నివర్తయామీత్యృచ"యాధ్యాయేదిశ ముమాపతిమ్. 120

120 "శివోనామాసి" అను మంత్రముచేలోహదండమును పూజింపవలెను. "నివర్తయామ్యాయుషే" అనుమంత్రముచే పార్వతీపతియగు ఈశ్వరుని ధ్యానము చేయవలెను.

బలేనలోహదండేన ఖనేద్వాస్తుపూరుషమ్
యావత్ప్రమాణాంభువనేతి తావత్తస్యస్థితిర్భవేత్. 121

121 బలమగు లోహదండముచే వాస్తుపురుషుని ఖననము చేయవలెను. ఎంతపరిమితిగలభూమిని త్రవ్వగలుగునో అంతభూమియు నాతనికి వాసయోగ్యమగును.

తం లోహదండం వస్త్రాక్తం బ్రాహ్మణాయనివేదయేత్
పుత్రాద్యం విషమేంగుళ్యే సమేంగుళ్యేతుకన్యకామ్. 122

122 ఆలోహదండమునకు పిమ్మట నూతనవస్త్రమును జుట్టి బ్రాహ్మణునకు దానము చేయవలెను. అయ్యది విషమాంగుళ్యము గలదియైనచో పుత్రప్రదము, సమాంగుళ్యమైనచో కన్యాలాభప్రదమునగును.

నిర్దిశేత్తు తయోర్మధ్యే లోహఖండాత్తిదంతథా
తస్మిన్కాలేశుభావాణీమ్మాంగళ్యంచారుదర్శనమ్. 123

123 సమవిషమములుగాక మధ్యరకముగానున్నచో ఆర్తినికలిగించును. (లోహదండమనగా గడ్డపార, లేక గునపమని గ్రహింపవలెను.)

వేదగీతధ్వనిం పుష్పఫలలాభం తథైవచ
వేణువీణామృదంగానాం శ్రవణం దర్శనం శుభమ్. 124

124 ఆఖననకాలమున శుభవాక్యమంగళ వస్తుదర్శనము, సుందర వస్తుదర్శనము, వేదగీతధ్వని, పుష్పములు ఫలములు, వీణావేణుమృదంగ దర్శనము తన్నాదశ్రవణము శుభము కలిగించును.

దధిదూర్వాంకుశాశ్చేతికల్యాణం ద్రవ్యదర్శనమ్
సువర్ణం రజతం తామ్ర శంఖమౌక్తిక విద్రుమాన్. 125

125 పెరుగు-దూర్వములు- కుశయిత్యాదులును ద్రవ్యదర్శనము సువర్ణము, వెండి, రాగి, శంఖము, ముత్తెములు, పువ్వులు వీనిని చూచుట

మణయోరత్నవైడూర్యస్ఫాటికం సుఖదామ్మృదః
గారుడంచఫలంపుష్పం మృన్మయేఃగుల్మమేవచ. 126

126. మణులు రత్నవైడూర్యస్ఫటికాదులు ఫలపుష్పములు కంద మూలాదులగు ఖాద్యములు వీనిదర్శనమువలన సుఖములు కలుగును.

ఖాద్యానికందమూలానిసాభూమిస్సుఖదాయినీ
కంటకంచతథాసర్పంఖర్జూరందర్ద్రిమేవచ. 127
వృశ్చికాశ్మకవజ్రంచవినరంలోహముద్గరమ్
కేశాంగారకభస్మంచ చర్మాస్థిలవణంతథా. 128
రుధిరంచతథామజ్జారసాక్తాతా, నశోభనాః
ఇతివాస్తుశాస్త్రే భూమ్యాదిపరీక్షా లక్షణవర్ణనం నామప్రథమా
ధ్యాయః 129

127-129 ముండ్లు, పాములు, ఖర్జూరము, లోహ, ముద్గర, కేశ, అంగారకములు, వృశ్చికము, అశ్మకము, భస్మము, చర్మములు; యెముకలు, లవణము, రుధిరము యిత్యాదులదర్శనము శోభనము కలుగ చేయదు. విశ్వకర్మవాస్తుశాస్త్రమున భూమ్యాదిలక్షణము, పరీక్షణము అను ప్రథమాధ్యాయము ముగిసెను.

అథస్వప్నవిధిః. (స్వప్నవిధానము.)

గణేశంలోకపాలాంశ్చ పృథివీంచవిశేషతః
గ్రహాంశ్చకలహేపూజ్య యథామంత్రం యథోదితమ్. 1

స్వప్నవిధి.

1 గణేశుని, లోకపాలురను, భూదేవిని, నవగ్రహములను కలశస్థాపన మొనర్చి అందావహించి ఆయామంత్రములచే విధ్యుక్తముగా పూజింపవలెను.

యథాకల్పముపస్పృత్యశుభాదేశేకుశాసనః
భూవకాశుద్ధేనవస్త్రేణశ్రీస్సంపూజయేచ్ఛ్రియం. 2

2 శుచియగుప్రదేశమున కుశలచేకల్పింపబడిన కుశాసనముపై శుభ్రమగువస్త్రముధరించి కూర్చుని లక్ష్మిని పూజింపవలెను.

శ్లో. పద్మాంచ భద్రకాళీంచ బలిందత్వాతథైవచ
సర్వబీజాన్వితాన్ కుంభాన్ సర్వరత్నౌషధైర్యుతాన్. 3
కృత్వోభయతటేరమ్యాన్నవాన్ శుద్ధోదకాన్వితాన్
కల్పయిత్వాసుమనసః కృత్వాస్వస్త్యయనాదికం. 4
సావధానశ్శుచిస్సూక్ష్మక్షౌమవాసాజితేంద్రియః
ప్రాఙ్ముఖోరుద్రరుద్రేతి హ్యాదిరుద్రవిధిం జపేత్. 5
షట్ఋచం రుద్రజాపంచ కారయే ప్రయతశ్శుచిః. 6

3-6. మఱియును పద్మకును భద్రకాళికిని బలి యొసగవలెను. సర్వబీజములతోడను, సర్వరత్నములతోడను, సర్వౌషధములతోడను కూడిన కుంభమును, శుద్ధోదకముతో నింపబడినదానిని గ్రహించి స్వస్తివాచకములు పఠించి సావధానుడును, శుచియును, జితేంద్రియుడునై గృహకర్మప్రాఙ్ముఖుడుగ దిరిగి "రుద్రేతి" యను ఆరుఋక్కులను జపించవలెను.

మరియొకవిధము.

ప్రకారాంతరం.

దుకూలముక్తామణిభృన్నరేంద్రః సమంత్రిదైవజ్ఞపురోహితః
స్వదేవతాగారమనుప్రవిశ్య నివేశయేత్తత్రదిగీశ్వరార్చాం. 7

ఇకనొకవిధము.

7 అంత నాగృహయజమానుడు చీనిచీనాంబరములను, మణిమయాభరణములను ధరించి మంత్రులతోడను, దైవజ్ఞులతోడను, పురోహితులతోడను, కూడుకున్నవాడై తనయిష్టదేవతాలయమునకుపోయి అచ్చట తనయిష్టదేవతకు తనకోర్కె నివేదించవలెను.

అభ్యర్చ్య మంత్రైస్తు పురోహితస్తామతశ్చతస్యాం భువిసంస్కృతా
యాం।దర్భైశ్చకృత్వాంతరమక్షతైస్తాన్కరేత్సమంత్రాత్సితసర్షపైశ్చ।

8 అంతట పురోహితుడు మంత్రములచే నచటభూమిని అభ్యర్చించి పూజించి, అలికి, ముగ్గుపెట్టి, మంత్రాక్షతలను సర్షపములును (తెల్లని ఆవాలు) చల్లవలెను.

బ్రాహ్మీంసదూర్వామదనాగయూథింకృత్వోపధానం శిరసిక్షితీశః
పూర్ణాన్ ఘటాన్ పుష్పఫలాన్వితాంస్తానాశాసుకుర్యాచ్చతుక్రమేణ.

శ్లో. యజ్ఞాగ్రతోదూరముదైతి నమావర్త్యమంత్రాన్ ప్రయతః స్వధైతాన్ । లఘ్వేకభుక్ దక్షిణపార్శ్వశాయీ స్వప్నంపరీక్షేతయథోపదేశం. 10

నమశ్శంభోత్రినేత్రాయ రుద్రాయవరదాయచ
వామనాయవిరూపా స్వప్నాధిపతయేనమః. 11

భగవన్ దేవదేవేశ శూలభృద్వృషవాహన
ఇష్టానిమే సమాచక్ష్వస్వప్నే సుప్తస్యశాశ్వతం. 12

ఏకవస్త్రఃకుశాస్తీర్ణే సుప్తఃప్రయత్నమానసః
నిశాంతేపశ్యతిస్వప్నంశుభం వాయదివాఽశుభం. 13

9-13 అంతను భూమ్యాధిపతి బ్రహ్మసముఖమైనదియు, దూర్వా సహితమైనదియును, అగు నాదాయూథిని ఉపధానముగాచేసి భూశిరస్సున పెట్టవలెను. ఫలపుష్పాన్వితములగు పూర్ణకలశములను నల్గుదిక్కులందును క్రమముగా నుంచవలెను. కలశపూజయొనర్చిన పిదప స్వప్నదాయకములగు మంత్రాదులను శాస్త్రోక్త రీతిని బంధనమొనర్పవలెను. పిదప లఘువుగా ఒక్కపూట భుజించి, దక్షిణ పార్శ్వమునకు దిరిగి అచ్చట స్వప్నపరీక్షార్థము గృహకర్తశయనించవలెను. కుశలపైనొక వస్త్రము పరచి అందుపై శయనించి "నమశ్శంభో"—శాశ్వతం అను

మంత్రములను చదివి ఈశ్వరుని ప్రార్థించి నిదురించగా నిశాంతమునందు కలిగిన స్వప్నమును బట్టి శుభాశుభ ఫలములు తెలుసుకొనవలెను.

దిక్సాధన విధానము

చతురస్రాం సమాంశుద్ధాంభూమింకృత్వాప్రయత్నతః
తస్మిన్ దిక్సాధనం కార్యం వృత్తమధ్యగతేదశి. 14

14 చతురస్రమైనట్టియు, సమమైనట్టియు, పరిశుద్ధమైనట్టియు భూమి యందు వృత్తమధ్యమునందు దిక్సాధనము చేయవలయును.

అష్టదిక్ప్లవ ఫలములు.

పూర్వప్లవేభవేల్లక్ష్మీ ఆగ్నేయాం శోకమాదిశేత్
యామ్యాంయాతియమద్వారనైరుతేచమహాభయం. 15
పశ్చిమేకలహం కుర్యాద్వాయవ్యామృత్యుమాదిశేత్
ఉత్తరేవంశవృద్ధిస్స్యాదీశానేరత్నసంచయః. 16

15-16 తూర్పుదిక్కు పల్లముగానున్న లక్ష్మీప్రదము; ఆగ్నేయమున పల్లమైనశోకము, దక్షిణదిశమరణము, నైరుతి మహాభయము, పశ్చిమము కలహము వాయువ్యము మృత్యువు, ఉత్తరము వంశవృద్ధి, ఈశాన్యము రత్నలాభము కలుగునని తెలియవలెను.

దిఙ్మాధ్యేకులనాశస్స్యాద్యక్షేత్రే దారిద్ర్యమాదిశేత్.
అదసమయశుద్ధిః.

చైత్రేవ్యాధిమవాప్నోతియోనరంకారయేద్గృహమ్.
వైశాఖేధనరత్నాని, జ్యేష్ఠే మృత్యుఃతథైవచ 17
ఆషాఢేభృత్యరత్నాని పశువర్గమవాప్నుయాత్
శ్రావణేమిత్రలాభంతు హానింభాద్రపదేతథా. 18
యుద్ధంచైవాశ్వినే మాసికార్తికే ధనధాన్యకం
ధనవృద్ధి మార్గశీర్షేపౌషేతస్కరతోభయం. 19
మాఘేత్వగ్నిభయంవింద్యాలక్ష్మీర్వృద్ధిశ్చఫాల్గునే

దిఙ్మూఢ దోషమువలన కులనాశము కలుగును. దిగ్వక్త్రిమను దోష ముచే దారిద్ర్యము కలుగును.

గృహనిర్మాణమునకు శుభకాలము.

17-19. చైత్రమున గృహము నిర్మించినచో వ్యాధిభయము కలుగును. వైశాఖమున ధనము రత్నములు లభించును. జ్యేష్ఠమాసమున మరణము సంభవించును. ఆషాఢమునందున భృత్యులు రత్నములు సిద్ధించును కాని పశులాభము కలుగనేరదు. శ్రావణమాసమునందు మిత్రలాభమును, భాద్రపదమున హానియును, ఆశ్వీయుజమున యుద్ధ భయమును, కార్తీకమున ధనధాన్యములును, మార్గశీర్షమునధనవృద్ధియు పుష్యమున దొంగల భయమును, మాఘమాసమునందగ్నిభయమును, ఫాల్గుణమునందు లక్ష్మీవృద్ధియును కలుగును.

సౌరమాసపక్షమున సత్ఫలములు

గృహసంస్థాపనే సూర్యేమేషస్థేశుభదంభవేత్ 20
వృషస్థేధనవృద్ధిస్స్యా, న్మిథునేమరణంభవేత్
కర్కటేశుభదం ప్రోక్తంసింహేంభృత్యు వివర్ధనమ్ 21
కన్యారోగం, తులాసౌఖ్యంవృశ్చికేధనధాన్యకమ్

20-21. మేషరాశియందు సూర్యుడుండగా గృహనిర్మాణము శుభము చేయును. వృషభమున ధనవృద్ధి, మిథునమున మరణము. కర్కాటక మున శుభము. సింహమున భృత్యలాభము, కన్యయందు రోగము, తులలో సౌఖ్యము, వృశ్చికమున ధనధాన్యములును కలుగజేయును.

శ్లో. కార్ముకేచమహాహాని ర్మకరేస్యా ద్ధనాగమః 22
కుంభేతురత్నలాభో స్స్యాన్మీనే స్వప్నభయానహామ్
చాపమీనాన్వయు కన్యామాసా దోషావహాః స్మృతాః. 23

22-23 ధనురాశియందు రవియుండగా గృహనిర్మాణమొనర్చినచో గొప్పహాని కలుగును. మకరమాసమందైన ధనలాభమును, కుంభమాసమున రత్నలాభమును, మీనమాసమున స్వప్నభయమును కలుగును. ధనుర్మిథున, కన్యా, మీనమాసములందు గృహనిర్మాణము నింద్యము.

జ్యేష్ఠోర్జమాఘసింహాఖ్యాః సౌరమానేతు శోభనాః
మాసే తపస్యే తపసి మాధవే నభసిత్విషే. 24
ఊర్జేచ గృహనిర్మాణం పుత్రపౌత్ర ధనప్రదమ్
నిషిద్ధేష్వపి కాలేషు స్వానుకూలేషు భేదినే. 25

గృహనిర్మాణమునకు మాసదోష రాహిత్యము.

తృణదారు గృహారంభే మాసదోషో నవిద్యతే
పాషాణేష్ట్యాది గేహాని నింద్యమాసే నకారయేత్. 26
నింద్యమాసేపి చంద్రస్య మాసేన శుభదం గృహం
గోచరాష్టకవర్గభ్యాం నానుదేధం విచింతయేత్. 27

24-27 జ్యేష్ఠ, కార్తీక, మాఘమాసములందును సౌరమానవశమున సింహమాసమునను గృహనిర్మాణము శుభప్రదమైనది. కార్తీకమాసమున గృహనిర్మాణము పుత్రపౌత్రధనలాభముల జేయును. మఱియును మాఘఫాల్గుణములు, వైశాఖము భాద్రపదముగూడ శుభప్రదమైనవి. నిషేధింపబడినకాలములందుగూడ గృహకర్త కనుకూలమగు శుభదినమున దృణదారు, గృహములనిర్మాణము చేయవచ్చువచ్చును. వీనికి మాసదోషముతో పనిలేదు. రాతితోడను, ఇటుకతోడను నిర్మించుయిండ్లు నింద్యములగుమాసములలో నిర్మింపరాదు. గృహనిర్మాణమునకు నింద్యమాసములైనను చంద్రమానజనితములగు మాసములలో గోచారము. అష్టకవర్గు, వామవేధవిచారించి గృహనిర్మాణము చేయవచ్చును.

గృహనిర్మాణమునకు వర్ణముల ననుసరించి గ్రహబలావశ్యకత.

దశాంతర దశాదీనాం విచార శ్చాత్రకర్మణి
గురుశుక్రబలే విప్రాణాం, సూర్యభూమిజయో స్తథా. 28
శశిసౌమ్యబలేసౌరే వర్ణానుక్రమపూర్వశః
గృహారంభం ప్రకుర్వీత వర్ణనాథలవేసతి. 29

28-29 గృహయజమానుని జాతకరీత్యానగు దశాంతర్దశల శుభాశుభములు గృహనిర్మాణకాలమున పరిశీలింపవలెను. గృహనిర్మాణమునకు బ్రాహ్మణులకు గురుశుక్రుల బలమును, క్షత్రియులకు రవిబలమును, చంద్రబుధులబలము వైశ్యులకును, శనిబలము శూద్రులకును ముఖ్యము. వర్ణాధిపతియగుగ్రహము బలీయుడై యుండగా ఆయావర్ణములవారు గృహనిర్మాణముచేయుట శుభప్రదము.

గృహనిర్మాణమునకు సూర్యచంద్రబలప్రాముఖ్యత.

సర్వేషామపివర్ణానాం సూర్యచంద్రబలం స్మృతం
విషమస్థే రవౌ స్వామీ పీడ్యతే గృహిణీవిధౌ. 30

30 సర్వవర్ణములవారికిని సూర్యచంద్రబలము ముఖ్యము. సూర్యుడు దుస్థానమందున్నచో గృహయజమానునకు పీడకలుగును. చంద్రుడు దుస్థానగతుడైనచో గృహయజమానునిభార్యకు పీడకలుగును.

శ్లో. శుక్రేణపీడ్యతే లక్ష్మీర్గురువేన సుఖసంపదః
బుధేన పుత్రపౌత్రశ్చ భౌమేనభ్రాతృబాంధవాః. 31

31 శుక్రుడు బలహీనుడైనను, దుస్థానస్థితుడైనను, గృహయజమానుని సంపదకు హానికలుగును. గురుడు బలహీనుడైనను, దుస్థానమందున్నను యజమానునికి ధనసంపదలకు లోపముకలుగును.

సౌరేణ దాసవర్గాశ్చ పీడ్యంతే నాత్రసంశయః
విశేషేణతుసూర్యస్యబలేప్రోక్తం గృహాంబుధైః. 32

32 శని దుర్బలుడైనను, దుష్టస్థానమందున్నను యజమానుని భృత్య వర్గమునకు నిస్సంశయముగా పీడకలుగును. బుద్ధిమంతులగు పెద్దలు సూర్యబలము ప్రాముఖ్యమని పదేపదే చెప్పియున్నారు.

సర్వేషామపివర్ణానాం రవిశుద్ధిర్విధీయతే
దశాపతేహీనబలేవర్ణనాధేతధైవచ. 33

33 సర్వవర్ణములవారికిని రవిశుద్ధి విధిగానుండవలెను. దశానాధుడును వర్ణనాధుడును దుర్బలులై యుండగాను, సూర్యుడు పీడిత నక్షత్రము నందున్నను, గృహనిర్మాణము చేయరాదు.

నిర్మాణలగ్నాత్ సూర్యస్థితి వశమునగుఫలము.

పీడితర్క్షగతే సూర్యేన విదద్యాత్కదాచన
ప్రథమే కోష్టరోగంచ ద్వితీయేచార్థనాశనం. 34
తృతీయే ధనలాభంచ చతుర్థే భయదోరవిః
పంచమే పుత్రనాశాయ శత్రునాశాయ శత్రుగే. 35

34-35 సూర్యుడు గృహనిర్మాణ లగ్నాదులయందుండి లగ్నమున రోగమును, 2 అర్థనాశము 3 ధనలాభము 4 భయము 5 పుత్రనాశనము 6 శత్రునాశనము 7 స్త్రీహాని 8 మృత్యువు 9 ధర్మనాశనము 10 కర్మ 11 లక్ష్మి 12 ధనక్షయముల కలుగజేయును.

స్త్రీకష్టం సప్తమే సూర్యే, మృత్యుశ్చాష్టమగేహగే
నవమే ధర్మనాశాయ దశమేకర్మసంయుతిః. 36

36 సప్తమమున రవియున్న స్త్రీ కష్టము; అష్టమమందైన మృత్యువు నవమమునందైన ధర్మనాశనము, దశమమునందైన కర్మసంయుతి; ఏకాదశమున లక్ష్మి, ద్వాదశమున ధనక్షయము అనుఫలములు కలుగును.

ఏకాదశే భవేల్లక్ష్మీ ర్ద్వాదశేభ ధనక్షయః
పుత్రేద్వితీయెద్యూనేచ ధర్మేమధ్యబలోరవిః. 37

37. సూర్యుడు 5 ట 2 ట 7 ట 9 ట నున్నచో మధ్యమబలుడగును.

ద్వితీయపుత్రాంకగతో విశ్వాహాత్పరతశ్శుభః
అస్తగానీచరాశిస్థాః పరరాశౌపరైర్జితాః 38
వృద్ధస్థాబాలభావాస్థావక్రగాశ్చాతిచారగాః
రిపుదృష్టివశంయాతా ఉల్కాపాతేనదూషతాః. 39
నఫలంతిగ్రహాగేహప్రారంభేతాన్ ప్రపూజయేత్

హస్తభేదములు

స్వామిహస్తప్రమాణేనజేష్ట పత్నీకరేణచ. 40

38-40.. 2-5-9 స్థానములందున సూర్యుడు శుభప్రదుడౌను.

అస్తంగతులు; నీచరాశిస్థులు, శత్రురాశి గతులు, యుద్ధమందు పరాజయులైనవారు, వృద్ధులు, బాలురు, అస్తంగతులు, వక్రగతులు, అతిచారమందున్నవారు, శత్రువీక్షితులు, ఉల్కాపాతాదిదూషితులు నగు గ్రహములు గృహారంభకాలమునందు గ్రహములను పూజింపవలెను.

జేష్టపుత్రకరేణాపి కర్మకారకరేణచ

హస్తప్రమాణము

అనామికాంతంహస్తఃస్యా దూర్ధ్వబాహోశ్శరాంశకః 41
కనిష్టికామధ్యమావాప్రమాణైనైసకారయేత్,
స్వామిహస్తప్రమాణేనజేష్ట పత్నీకరేణచ 42

41-42. గృహయజమానుని హస్తప్రమాణముచేనైనను, ఆతని జ్యేష్టభార్య నరప్రమాణముచేతనైనను, జ్యేష్టపుత్రుని హస్తప్రమాణము చేతనైనను, తుదకు శిల్పి కరప్రమాణముచేతనైనను గృహమునుకొలిచి గణితమువేయవలెను. చేతిని పైకెత్తి హస్తమూలమునుంచి అనామి

కాంగుళి కొనవరకుగాని లేక మధ్యమాంగుళి కొనవరకుగాని కొలువగా నొకహస్తమనిపించుకొనునని తెలుసుకొని గృహాయజమానుని హస్త ప్రమాణముచేగాని ఆతని జ్యేష్ఠసతి హస్తప్రమాణముచేగాని కొలత యొనర్చి గృహమును నిర్మించవలెను.

గృ హ ప్ర మా ణ ల క్ష ణ ము

గర్భమాత్రంభవేద్గేహన్నృణాం ప్రోక్తంపురాతనైః
స్వామిహస్తప్రమాణేన గృహంకుర్యాదతంద్రితః 43

43. గృహమనగా గర్భమాత్రము ప్రమాణము గలదియని పూర్వు లెల్లరిచేతను చెప్పబడినది. గర్భమాత్రమనగా భిత్యంతర్భాగము లేక ఉల్లోపుభూమియని గ్రహింపవలెను. గృహాయజమానుని హస్తప్రమా ణముచే నిర్మించుట ప్రశస్తమని చెప్పబడెను.

హస్తాదిరేణు పర్యంతమయుగ్మం యుగ్మమేవచ

గృహనిర్మాణమునందు వర్జింపవలసిన కాలము.

కృష్ణపక్షే తిథింషష్ఠీం గణ్డాంతేరవిసంక్రమే. 44

44 హస్తమునొదలు రేణువువరకును యుగ్మముగనైనను అయుగ్మ ముగానైన నుండవలెను. కృష్ణపక్షమందలి షష్ఠియు గండాంతకులము లును రవిసంక్రమనుదినమును, ఆదిమంగళవారములును,

రవిఘోమదినేవిష్టాం వ్యతీపాతేచవైధృతౌ
మాసదగ్ధం వారదగ్ధం తిథిం షష్టీం వివర్జయేత్. 45

45 విష్టికరణమును, వ్యతీపాతవైధృతియోగములును, మాసదగ్ధ, వారదగ్ధతిథులును, గృహనిర్మాణమునకు యోగ్యములుకావు. కనుక వానిని విడిచిపెట్టవలెను.

అనుక్తేష్వేవధిష్ణ్యేషు నకర్తవ్యం కదాచన
క్రకచం తిథిదగ్ధంచ యోగానాం వజ్రసంజ్ఞకమ్. 46

46 గృహనిర్మాణమునకు యోగ్యములైనవని చెప్పబడని నక్షత్రములందును క్రకచయోగమునందును, దగ్ధతిథులందును, వజ్రయోగమునందును గృహనిర్మాణము చేయకూడదు.

ఉత్పాతైర్దూషితఋక్షం నిసర్గం దర్శసంజ్ఞకం
వజ్రవ్యాఘాతశూలేషు వ్యతీపాతేఽతి గండయోః. 47

47 అతిగండ, వజ్ర, వ్యాఘాత, శూలలనుయోగములును, ఉత్పాతములచే దూషితమగునక్షత్రమును అమావాస్యయును గృహనిర్మాణమునకు యోగ్యములుకావు.

విష్కంభం గండ పరిఘం వర్జ్యం యోగేషు కారయేత్
స్వాతీమైత్రేథమాహేంద్రేగాం ధర్వేభగరోహిణీ. 48
స్తంభోచ్ఛ్రాయాదికర్తవ్యమన్యత్రపరివర్జయేత్.

ఆయమును గణితముచేయువిధము.

విస్తారేణహతందైర్ఘ్యం విభజేదష్టభిస్తతః. 49

48-49 యోగములలో విష్కంభము, గండము, పరిఘుఅనుయోగములు వర్జింపదగినవి. స్వాతి, అనురాధ, జ్యేష్ఠ, ధనిష్ఠ, పూర్వాషాఢ, రోహిని అను నక్షత్రములందు స్తంభప్రతిష్ఠచేయవలయును. తక్కిననక్షత్రములందుచేయరాదు.

ఆయముల నామములు.

యచ్ఛేషం సంభవేదాయోధ్వబాద్యాస్తేస్యురష్టధా
ధ్వజోధూమ్రోహరిః శ్వాగాః ఖరేభౌవాయసోష్టరుః. 50

50 ఇంటిపొడవును వెడల్పుచే గుణించగా నగుపదమును 8 చే భాగింపగా నిల్చుశేషము ఆయమగును. 1 నిలిచిన ధ్వజయము, 2 ధూమాయము, 3 సింహాయము, 4 శునకాయము, 5 వృషభాయము, 6 ఖరాయము, 7 గజాయము, 8 వేకాయము అని తెలిసికొనవలెను.

ఆయములకు దిఙ్నిర్ణయము.

పూర్వాదిదిక్షుచాష్టానాంధ్వజాదీనామపిస్థితిః
స్వస్థానాత్పంచమేస్థానే వైరత్వంచమహద్భవేత్. 51

51 తూర్పు మొదలుగాగల ఎనిమిది దిక్కులును ధ్వజాదులగు ఎనిమిది ఆయములకును స్వస్థానములగును. ఎట్లులనగా:—తూర్పు—ధ్వజము, ఆగ్నేయము- ధూమ్రాయము; దక్షిణము- సింహాయము; నైరుతి- శునకాయము పశ్చిమము- వృషభాయము; వాయువ్యము- ఖరాయము; ఉత్తరము- గజాయము- ఈశాన్యము కాకాయము. తన స్థానమునకు ఐదవది శత్రుస్థానమగును. ఉదా:—తూర్పుదిక్కు ధ్వజాయమునకు స్వస్థానము. దీనికి ఐదవదగు పశ్చిమదిక్కు శత్రుస్థానము ఇటులనే చూచుకొనవలెను.

ఆయముల శుభాశుభములు.

విషమాయశ్శుభఃప్రోక్తః సమాయశ్శోకదుఃఖదః
స్వస్థానగాలవిఖ్యాస్స్యుర్న చాన్యస్థానగాశ్శుభాః. 52

52 బేసియగు ఆయములు అనగా 1-3-5-7 శుభప్రదములు. సమసంఖ్యగల ఆయములు 2-4-6-8 శోకదుఃఖములను కలిగించును. ప్రతి ఆయమును తనస్వస్థానమగు దిక్కున బలము కలిగియుండును. యితర దిక్కులందు శుభమునొసగజాలదు.

ధ్వజస్సింహేతేచ గజేహ్యేతే గవిశుభప్రదాః
వృషోనపూజతోహ్యత్ర ధ్వజస్సర్వత్రపూజితః. 53

53 ధ్వజ-సింహ-గజ-వృషభాయములు శుభప్రదములు. వృషభాయము పూజింపదగినదికాదు. ధ్వజాయము సర్వత్రపూజింపదగినది.

వృషసింహగజాశ్చైవ ఖేటకర్వణకోటయోః
ద్విపఃపునఃప్రయోక్తవ్యోవాపీకూపసరస్సుచ. 54

54 వృషసింహ గజాయములు కోటలు కట్టునప్పుడును, డాలు మొదలగు వానికిని చేయవలెను. వాపీకూపసరస్సులకు గజాయము చేయవలెను.

ఆయముల ప్రయోజనములు.

మృగేంద్రమాసనేదద్యాచ్ఛయనేషు గజంపునః
వృషంభోజనపాత్రేషు భద్రాదిషుపు నర్ధ్వజమ్. 55

55 సింహాయము ఆసనములకును (పీటలు, కుర్చీలు మొదలైనవి) గజాయము శయనాదులకును మంచములు మొదలగునవి, భోజనపాత్రలకు వృషభాయమును, ఛత్రాదులకు ధ్వజాయమును చేయవలయును.

అగ్ని వేశ్మసుపర్వేషు గృహేంవస్త్రూపజీవినామ్
ధూమ్రం నియోజయేత్కేచిత్ శ్వానం మ్లేచ్ఛాదిజాతిషు. 56

56. అగ్నివుండు స్థలములకు సర్వదా అధవాధూమ్రాయమును మ్లేచ్ఛాదిజాతులయిండ్లకు శ్వానాయమును చేయవలెను.

ఖరోవై శ్యగృహేశస్తోధ్వాంక్షః శేషకుటీషుచ
వృషసింహధ్వజాశ్చాపి ప్రాసాదపురవేశ్మసు. 57

57 వైశ్యులయిండ్లకు ఖరాయము ప్రశస్తమైనది. వృషసింహధ్వజాయములు మేడలు- ఇండ్లు- పురములు మొదలగువానికి యేర్పరచవలయును.

శ్లో. గజాయేవాధ్వజాయేవాగజానాంసదనంశుభమ్
అశ్వాలయమ్ ధ్వజాయేచ ఖరాయేవృషభేపివా. 58

58. గజాయముగాని ధ్వజాయముగాని గజశాలలకు శుభము నిచ్చును. అశ్వశాలలకు ధ్వజాయ, ఖరాయ, వృషభాయములు ప్రశస్తములు.

ఉష్ట్రాణాంమందిరం కార్యంగజాయేవా వృషధ్వజే,
పశుసద్మవృషాయేచ ధ్వజాయేవాశుభప్రదమ్. 59

59. ఒంటెలశాలలకు గజ, వృష, ధ్వజాయములును, పశుశాలలకు వృషభాయ, ధ్వజాయములును శ్రేష్ఠములు.

శయ్యాసువృషభశ్శస్తః, పీఠేసింహాశుభప్రదః
అన్యంతచ్ఛత్రవస్త్రాణాం వృషాయేవాధ్వజేపివా. 60

60. మంచములకు వృషభాయమును, పీఠములకు సింహాయమును శుభప్రదములు. ఇతరములగు ఛత్ర, వస్త్రాదులకు వృషాయముగాని ధ్వజాయముగాని చేయవలయును.

పాదుకోపానహాకార్యేసి, హాయేప్యథవాధ్వజే
స్వర్ణరూప్యాదిధాతూనామన్యేషాంతుధ్వజఃస్మృతః 61

61. పాదుకాదులకు సింహాయముగాని ధ్వజాయముగాని వేయవలయును. బంగారు, వెండి మొదలగు ధాతురూపములగు యితర వస్తువులకు ధ్వజాయము శ్రేష్ఠము.

## బ్రాహ్మణాదిజాతుల కనువగు ఆయనిర్ణయము

బ్రాహ్మణేషుధ్వజశ్శస్తః ప్రతీచ్యాం కారయేన్ముఖమ్
సింహాశ్చభూభృతాంశస్తః ఉదీచ్యాంచముఖం శుభమ్. 62

62. బ్రాహ్మణులకు ధ్వజాయము, పశ్చిమ దిగ్ద్వారమును శుభము. అనగా ధ్వజాయమునకు స్వస్థానమును తూర్పుదిక్కున ఇల్లుకట్టి పశ్చిమముగ ముఖద్వార ముండవలెను. ఇటులనే క్షత్రియులకు సింహాయము ఉత్తర దిగ్ద్వారము శుభము.

విశాంవృషఃప్రాగ్వదనం, శూద్రాణాందక్షిణేగజః
సర్వేషామేవచాయానాం ధ్వజశ్రేష్టతమోమతః 63

63. వైశ్యులకు వృషభాయము తూర్పుదిక్కున్న ద్వారము శుభము. శూద్రులకు గజాయము దక్షిణ దిఙ్ముఖమును శుభము. ఆయములన్నిటిలోనను ధ్వజాయము శ్రేష్ఠతమమైనది.

ధ్వజాయః క్షత్రియవిశోః ప్రశస్తో గురురబ్రవీత్
సింహాయస్సర్వథాత్యాజ్యో బ్రాహ్మణేవృషేప్సునా. 64

64. ధ్వజాయము క్షత్రియులకును వైశ్యులకును శుభము నిచ్చును. సింహాయము సదా వర్జింపదగినది. బ్రాహ్మణులకు వృషభాయము ప్రశస్తము అని దేవగురువు వచియించెను.

అయముల ఫలములు.

సింహాయే చండతాగేహే అల్పాపత్యం ప్రజాయతే
ధ్వజాయే పూర్ణసిద్ధిస్స్యా ద్వృషాయః పశువృద్ధిదః. 65

65 గృహములకు సింహాయముచేసినచో ప్రచండత (తీవ్రత)యును, అల్పసంతానమును కలుగును. ధ్వజాయము సర్వసమృద్ధియు; వృషాయము పశువృద్ధిని కలిగించును.

గజాయే సంపదాం వృద్ధిః శేషాయాః శోకదుఃఖదాః

నవవర్గసాధనము తత్తత్ఫలములు.

పిండేనవాం కాంగజవహ్నినాదాష్టసాగరైః. 66

66 గజాయము సంపద్వృద్ధిచేయును. తక్కినఆయములు శోకమును దుఃఖమును కలుగజేయును. గృహపిండమును అనగా క్షేత్రీకృతపదమును వరుసగా 9, 9, 6, 8, 3, 8, 8, 4, 8 అను అంకెలచే గుణితము

నాగైశ్చ గుణితే భక్తే క్రమాదేతే పదార్థకాః
నాగాద్రినవసూర్యాష్టభూతి ద్వ్యృక్షఖభానుభిః, 67

ఆయోవారోంశ కో ద్రవ్యమృణమృక్షం తిథిర్యుతిః.
ఆయుశ్చాథగృహేశర్క్ష గృహార్క్షై క్యం మృతిప్రదమ్. 68

67-68 వరుసగా అట్లు గుణించగావచ్చిన అంకములను 8, 7, 9, 12, 8, 27 30, 27, 120 అనువానితో భాగింపగా నిలుచు శేషములు వరుసను గృహముయొక్క ఆయము, వారము, అంశ, ధనము, ఋణము నక్షత్రము, తిథియోగము, ఆయుస్సులగును. గృహనక్షత్రమును, గృహ యజమానుని నక్షత్రమును ఒక్కటిఅయినచో యజమానునకు మరణము కలుగును.

సంపూర్ణాశ్శుభనాహ్యేతేహ్యసంపూర్ణాస్త్వనిష్టదాః
ధిష్ణ్యేచ వసుభిర్భక్తే వ్యయస్స్యాచ్ఛేషకాంకకే. 69

69 పై ప్రకారము గుణకభాజ్యము లొనర్పగా నిలచెడి శేషాంక ములు పూర్ణాంకములయినచో శుభము నొసగును. భిన్నాంకములైనచో అరిష్టముకలుగజేయును. పై రీతిని గణితముచేయగా వచ్చెడినక్షత్రసం ఖ్యను 8 చే తిరుగాభాగింపగా నిలచెడి శేషము వ్యయమనిపించుకొనును.

ధనాధికం గృహం వృద్ధ్యైనిర్ధనాయఋణాధికం

అంశను కనిపెట్టువిధము తత్ఫలములు.

వ్యయాన్వితే క్షేత్రఫలేధ్రువాద్యక్షరసంయుతే, 70
త్రిభిశ్శేషేక్రమాదింద్రయమభూమ్యధిపాంశకాః
ఇంద్రాంశేపదవీవృద్ధిర్యమహాత్సేఖ్యుప్రజాయతే. 71

70-71 ధనసంఖ్య హెచ్చుగాగలగృహమువృద్ధినికలిగించును. ధనసంఖ్య తక్కువగానుండునెడల ఋణాధిక్యతకలుగజేయును. క్షేత్రీకృతపదము నకు పై రీతి గణితముచేయగావచ్చెడి వ్యయసంఖ్యయును, ధృవాదిగృహ నామాక్షరసంఖ్యయును గుణితముచేసి 3 తో భాగింపగా నిలిచెడి శేషము 1 అయినయెడల ఇంద్రాంశ, 2 యమాంశ, 3 భూపాంశ అని తెలుసు

కొనవలయును. ఇంద్రాంశకుఫలము పదవీవృద్ధియును, సౌఖ్యమును కలుగజేయును.

యమాంశేమరణం నూనం రోగశోకమనేకధా
రాజాంశేధనధాన్యాప్తిః పుత్రవృద్ధిశ్చజాయతే. 72

72 యమాంశమైనచో, అనేకవిధములగు దుఃఖములు, రోగములు తుదకు మరణము కలిగించును. రాజాంశమైనచో ధనధాన్యవృద్ధి పుత్రవృద్ధి కలుగజేయును.

రాశికూటము - తత్ఫలములు.

రాశికూటాదికం సర్వం దంపత్యోరివచింతయేత్
నైఃస్వంద్విర్ద్వాదశేనూనం త్రికోణేహ్యానపత్యతా. 73

73 రాశికూటము మొదలగునవి సర్వము గృహగృహాధిపతులకు దంపతులకువలెనే చూడవలెను. ద్విర్ద్వాదశములు (2-12లు) అయినచో నైస్వము త్రికోణములు (5-9)లు అయినచో సంతానరాహిత్యము కలుగును.

షడష్టకేనైధనం స్యాద్వ్యత్యయేనధనం స్మృతమ్
ద్యూనస్థితేపుత్రలాభం స్త్రీలాభంచ తథైవచ. 74

74 షష్టమము; అష్టమము అయినచో మరణము కలుగును. యిందుకు వ్యత్యయమైనచో ధనలాభము కల్గును. సప్తమమైన స్త్రీలాభము సుతలాభము కలుగును.

జన్మతృతీయేచతథా ధనధాన్యాగమోభవేత్
దశమైకాదశే చంద్రోధనాయుర్బహుపుత్రదః. 75

75 జన్మతృతీయములైనచో ధనధాన్యాదిలాభము కలుగును. జన్మరాశిమొదలు 10.11 రాసులయందైన ధనము- ఆయువుపుత్రులు కలిగెదరు.

చతుర్థాష్టమరిప్పస్థోమృత్యుపుత్రవినాశదః
త్రికోణౌత్వనపత్యం స్యాత్కేచిద్బంధుగృహేశుభం. 76
వదంతిచంద్రం మునయోనైతన్మరురుమతం స్మృతమ్

నక్షత్రరాశి విభాగమునందలి శేషము.

అస్విన్యాదిత్రయం మేషేసింహేప్రోక్తం మఘాత్రయమ్. 77
మూలాదిత్రితయంచాపే శేషరాశిద్వికేద్వికా

వారశుద్ధి.

సూర్యారవారరాశ్యంశాఃసదావహ్నిభయప్రదాః. 78

76-78జన్మరాశిమొదలు 4-8-12 రాసులయినచో మృతియును పుత్ర నాశమును కలుగును. త్రికోణములంద్రైన 5-9 రాసులు అనపత్యత కలుగును. కొందరు 4వ రాశియైన శుభమని చెప్పెదరు కాని అట్లు చెప్పెడి మునుల మతమునాకు అంగీకారముకాదు నక్షత్రరాశి విభాగ సందర్భమున అశ్వినీ, భరణీ కృత్తికా నక్షత్రములు మేషరాశియనియును మఖా-పుబ్బ ఉత్తరలు సింహరాశియనియును, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢలు ధనుస్సనియును, తక్కిన రాసులకు రెండేసి నక్షత్రముల చొప్పున గణించవలెననియును. తెలుసుకొనవలెను. ఆదివారము మంగళవారము, రవి కుజులరాసులు నవాంశలునుసదా అగ్నిభయము కలిగించునని తెలుసుకొని వానిని విడునవలెను.

శేషగ్రహాణాంవారాంశాః కర్తురిష్టార్థసిద్ధిదాః
గృహస్యాగతభంయత్తుతద్విరాశ్యాత్మకంయది 79
తన్నవాంశవశాత్తజ్ఞాతవ్యం సర్వదాగృహమ్

తారాఫలములు

విపత్ప్రదావిపత్తారాప్రత్యరీః ప్రతికూలదా. 80

నిధనాఖ్యాతుయాతారా సర్వదానిధనప్రదా
వివర్జ తారకాస్యైతన్ని ర్మాణమశుభప్రదమ్ 81

79-80-81. శేషించిన గ్రహసంబంధములగు వారములు అంశలు అనగా సోమ, బుధ, గురు, శుక్రవారములు, ఆయా గ్రహాంశలు గృహ యజమానునకు యిష్టసిద్ధిని కలుగజేయును. రాసులకు వ్యాపించినదైన యెడల (ద్విరాశ్యాత్మకము అనగా ఉదా:—హ స్త చిత్తార్ధము కన్య, యనుచోట చిత్తానక్షత్రము రెండుపాదములు కన్యరాశియును, తక్కిన రెండుపాదములును తులారాశియును అగునుకదా!) నవాంశనుబట్టి రాశిని సర్వదా గ్రహింపవలెను. విపత్తార యైనచో ఆపదలు కలుగ జేయును. ప్రత్యక్తార సర్వదా ప్రతికూలత గలిగించును. నై ధనతార ఎల్లప్పుడు మరణము కలుగజేయును. కావున అశుభమును కలిగించు యీ తారలు గృహనిర్మాణమువిషయమై ఎల్లపుడును విడిచిపెట్టవలెను.

ప్రత్యరిస్తూగ్రభయధాత్రివింశక్షేతో మృత్యుదా
నిధనాఖ్యాతుయాతారాస్త్రీ సుతార్తిప్రదాయినీ. 82

82. ప్రత్యక్తార మిగుల భయమును కలిగించును. యజమానుని నక్షత్రమునకు 22వ నక్షత్రమైనచో మృత్యువును కలుగ జేయును. నై ధనతార యయ్యెనేని యజమానుని భార్యాపుత్రులకు ఆర్తి కలుగ జేయును.

కుర్వన్నజ్ఞానతో మోహాద్దుఃఖభాగ్వ్యాధిభాగ్భవేత్
తిథౌరిక్తే దరిద్రత్వం దర్శేగర్భనిపాతనమ్. 83

83. అజ్ఞానముచేగాని, మోహావేశముచేగాని వీనిని గమనింపనిచో విశేషదుఃఖము, వ్యాధి కలుగును. గృహగణితము చేయగా వచ్చెడి తిథి రిక్త తిథియైనచో దారిద్ర్యము కలుగును. అమావాస్యయైనచో గర్భస్రావము కలుగును.

## దుష్టతిథియోగాదుల ఫలము.

కుయోగేధనధాన్యాదినాశఃపాతశ్చ మృదః
వైధృతిస్సర్వనాశాయ నక్షత్రైక్యేతథైవచ. 84

84. యోగము చెడ్డదైనచో ధనధాన్యములు నశించును. వ్యతీపాతాదులయినచో మృత్యువు కలుగజేయును. వైధృతియోగమైన సర్వనాశనము చేయును. గృహ, గృహయజమానుల నక్షత్ర మొక్కటైనను యిల్లే సర్వనాశనము జేయును.

ఆయుర్విహీనేగేహేతుదుర్భగత్వంప్రజాయతే
నాడీవేధోనశుభదస్తారారోగభయప్రదా. 85

85. ఆయుశ్శూన్యమైన గృహమున నివసించినచో దౌర్భాగ్యము కలుగును. నాడీవేధ అశుభమును కలిగించును. దుస్తారమైనచో రోగభయములను కలుగజేయును.

గణవైరే పుత్రహానిర్ధనహానిస్తథైవచ
యోనౌకలిర్మహాదుఃఖం యమాంశే మరణద్వయమ్. 86

86 గణవైరమువలన పుత్రహానియు, ధనహానియు కలుగును. యోని వైరమున్నచో (యోనికూటమున వైరమున్నయెడల) దుఃఖముకలుగును. యమాంశమైనచో రెండుమరణములు కలుగును.

నక్షత్రైక్యేస్వామిమృత్యుర్వర్ణేవంశవినాశనం
పాపవారేదరిద్రత్వం శిశూనామ్మరణంతథా. 87

87 గృహనక్షత్రము, గృహస్వామినక్షత్రము ఒక్కటైనచో యజమానునికి మృత్యుప్రదము. వర్ణకూటము చక్కగానుండనియెడల వంశనాశమగును. వారము పాపగ్రహసంబంధమైనదైనచో దరిద్రమును, శిశువులకు మరణమును కలుగును.

కేచిచ్ఛనింత్రిశం సంతిచౌరభీతిస్తుజాయతే

స్వామిహస్త ప్రమాణేన గృహం కుర్యాద్విశానవే
రేఖాదిహస్తపర్యంతమోజసంఖ్యాప్రశస్యతే. 88

88 కొందరు శనివారము స్థిరవారమని ఆమోదింతురుగాని శనివారము చోరభయముకలుగచేయును. గృహయజమానుని హస్తప్రమాణముచే గృహమునుకొలిచి నిర్మాణముచేయవలెను. హస్తమనగా రేఖలు మొదలు హస్తమువరకును బేసిసంఖ్యాకములగు హస్తములు ప్రశస్తము.

క్షేత్రీకృతపదసాధనక్రమము.

కరమానాదధికం చేత్తదాంగుళాని ప్రదాయహిత్వాచ
క్షేత్రఫలం గణితేన, ప్రసాధయేదిష్టసిద్ధ్యర్థమ్. 89

89 హస్తమానముచే యిష్టసిద్ధిని కలుగజేయు క్షేత్రీకృతపదము గణితాగతముకానిచో అంగుళములను తగ్గించిగాని, హెచ్చించిగాని గణితముచేసి కర్తకు అనుకూలమగు పిండమును వాస్తుశాస్త్రవేత్త సాధించవలెను.

కరమానాదధికం చేదంగుళాని ప్రసాదయేత్
దీర్ఘేదేయానివానూనం నవిస్తారేకదాచన. 90

90 హస్తమానమునుమించి అంగుళములనుకలిపి గణితముచేయునపుడు అనగా హస్తములపై అంగుళములుంచి గణితముచేయునప్పుడు యింటిపొడవులో అంగుళములు కలుపవలెనేగాని, వెడల్పులో నెన్నడును అంగుళు లుంచరాదు.

అంగుళైః కల్పితానాభిర్వర్ణీకృత్యపదం భవేత్
పాశ్చహస్తాదిమానం స్యాత్కుర్యాదానతినంతతః. 91

91 అంగుళములచేర్చినపిదప వర్ణించగా అనగా పొడవు వెడల్పుల గుణించగా నగు హస్తసంఖ్య (క్షేత్రీకృత) పదమగును. ఆపదమును పిదప ఆనతనముచేయవలెను.

ఆయాదులు చూడవలసిన గృహముల ప్రమాణము.

ఏకాదశకరాదూర్ధ్వం యావద్ద్వాత్రింశహస్తకమ్
తావదాయాదికం చింత్యంతదూర్ధ్వంనైవ చింతయేత్. 92

92 11హస్తములు మొదలు 31 హస్తముల ప్రమాణము మించని గృహముల ఆయాదులు యోచింపవలెను. 32 హస్తములకు మించిన యిండ్లకు ఆయాదులు కట్టనక్కరలేదు.

ఆయవ్యయౌ మాసశుద్ధిం నజీర్ణేచింతయేద్గృహే
శిలాన్యాసం ప్రకుర్వీతమధ్యేతస్య విధానతః. 93

93 ఆయవ్యయములు మాసశుద్ధి జీర్ణగృహమునకు చూడనవసరము లేదు. గృహమధ్యమున యథావిధిగా శిలాన్యాసము చేయవలెను.

షోడశగృహనిర్ణయము.

ఈశాన్యాన్ దేవతాగేహం పూర్వస్యాత్ స్నానమందిరమ్
ఆగ్నేయ్యాంపాకసదనం భాండారాగారముత్తరే. 94
ఆగ్నేయపూర్వయోర్మధ్యేదధిమన్థనమందిరమ్
అగ్నిప్రేతేశయోర్మధ్యే ఆజ్యగేహంప్రశస్యతే. 95

94 95 ఈశాన్యమున దేవతామందిరము, తూర్పునస్నానగృహమును ఆగ్నేయమున వంటిల్లును, ఉత్తరమున భాండాగారమును. ఆగ్నేయము తూర్పుదిక్కులనడుమ పెరుగుచిలుకు గృహమును,ఆగ్నేయ, దక్షిణము లకునడుమ ఆజ్యగేహమును నిర్మించుట ప్రశస్తము.

యామ్యనైరుత్యయోర్మధ్యే పురీషత్యాగమందిరమ్
నైఋత్యాంబుపయోర్మధ్యే విద్యాభ్యాసస్యమందిరమ్. 96
పశ్చిమానిలయోర్మధ్యేరోదనార్థం గృహంస్మృతమ్
వాయవ్యోత్తరయోర్మధ్యే రతిగేహం ప్రశస్యతే. 97

96-97 దక్షిణనైరుతి దిక్కులనడుమ మూత్రపురీషములవిడచు మందిరమును, నైరుతి పశ్చిమములనడుమ విద్యాభ్యాసమందిరమును, పశ్చిమవాయువ్యమున రోదనగృహమును వాయువ్యోత్తరములనడుమ శయనమందిరమును నిర్మించవలెను.

ఉత్తరేశానయోర్మధ్యే ఔషధార్థంతుకారయేత్

సూ తి కా గృ హ ని ర్మా ణ ము.

నైఋత్యాంసూతికాగేహన్నృపాణాంభూతి మిచ్ఛతామ్. 98

98 ఉత్తరేశాన్యదిక్కులనడుమ ఔషధగృహమును, నైరుతిదిక్కున ప్రసూతిగృహమును నిర్మించుట ఐశ్వర్యప్రదము.

ఆసన్నప్రసవేమాసికుర్యాచ్చైవవిశేషతః

తద్వత్ప్రసవకావేశ్యాదితి శాస్త్రేషునిశ్చయః. 99

99 సూతికాగృహము ప్రసవకాలము సమీపించునపుడు నిర్మించవలయునని శాస్త్రమునందు నిశ్చయముగా జెప్పబడినది.

మాసేతునవమేప్రాప్తేపూర్వపక్షేశుభేదినే

ప్రసూతిసంభవేకాలేగృహారంభణమిష్యతే. 100

100 తొమ్మిదవనెలలో శుక్లపక్షమున శుభదినమునందు ప్రసవకాలముసమీపించుచుండగా సూతికాగృహము నిర్మించవలయును.

గురులఘు ప్రస్తారక్రమము

గురోరధోలఘుస్థాప్యపురస్తాదూర్ధ్వవన్న్యసేత్

గురుభిః పశ్చిమేపూర్వేసర్వలఘ్వవధిర్విధిః. 101

101 ఈశ్లోకమున గురులఘుప్రస్తారవిషయము సూక్ష్మముగా చెప్పబడినది. ఛందశ్శాస్త్రమునందలి గురులఘుభేదమువలెనే వాస్తుశాస్త్ర పరిభాషలోగూడ గురులఘులను పదములు ప్రయుక్తములగుచున్నవి,

◡ యీ చిహ్నము గురువు; । యీ చిహ్నము లఘువు. మొదటి పంక్తియందు గురువు పిదప లఘువు; తిరుగా గురువు. అట్టిపై లఘువు; రెండవపంక్తి రెండుగురువులదిగువున రెండులఘువులు, 3 వ పంక్తి నాల్గు గురువులక్రిందగా 4 లఘువులు; 4 వ పంక్తి ఎనిమిదిగురువులుక్రిందుగా ఎనిమిదిలఘువులు యిట్లు సర్వలఘువులు అధికముగా ప్రస్తరింపజేయ వలెను.

స్యాదవిందో లఘుస్థానేనాళిందం గురుమాశ్రితమ్
ప్రదక్షిణైర్గృహద్వారాదళిందైర్దశషడ్విధాః. 102

102 ఇట్లు ప్రస్తరింపగా నగు లఘుస్థానములందు అళిందములు నిర్మించవలెను. గురుస్థానములందు అళిందములు కూడదు. ప్రదక్షిణ క్రమమున గృహద్వారముల నాశ్రయించిన అళిందములనుబట్టి పదునారు విధముల గృహములేర్పడుచున్నవి.

ధృవాదిగృహవివేకము-తత్ఫలములు.

ధృవసంజ్ఞం గృహంత్వాద్యంధనధాన్యసుఖప్రదమ్
ధాన్యంధాన్యప్రదంనృణాంజయంస్యాద్విజయప్రదమ్. 103
నందంస్త్రీప్రహానిదంనూనం ఖరంసంపద్వినాశనమ్
పుత్రపౌత్రప్రదంకాంతం శ్రీప్రదంస్యాన్మనోరమమ్. 104
సువక్త్రంభోగదం దుర్ముఖంవిముఖప్రదమ్
సర్వదుఃఖప్రదమ్ క్రూరం, విఫలం శత్రుభీతిదమ్ 105
ధనదంధనదంగేహంక్షయం సర్వక్షయావహమ్
ఆక్రందంశోకజనకం విపులం శ్రీయశఃప్రదమ్. 106
విపులం నామసదృశం ధనదం విజయాభిధమ్. 107

103-107 వీనిలో నొకటవది ధృవమనుపేరుగలది. ఇది ధనధాన్యసుఖ ముల నొసగును, రెండవది ధాన్యమనుపేరుగలది. యిది నరులకు ధాన్య

మునొసగును. మూడవదగు జయమనుగృహము విజయము కలిగించును. నందగృహము స్త్రీహానియును, ఖరమనునది సంపన్నాశమును, కాంత మనునది పుత్రపౌత్రులను, మనోరమమనునది లక్ష్మిని, సువక్త్రమనునది భోగమును, దుర్ముఖమనునది విముఖతయును, క్రూరమనునది అనేక విధములగు దుఃఖములను రిపునామకగృహము విఫలతయును, శత్రుభీతి యును, ధనమనునది లక్ష్మిని, క్షయమనునది నాశమును, ఆక్రందమను నది శోకమును, విపులమనునది యశస్సును, సంపదయును, విజయమను నది విపులమువలెనే యశోసంపదలను కలిగించును. ప్రదక్షిణముగా లఘుస్థానములందు అళిందనిర్మాణముచేయగా పదువిధములగు ముఖా ళిందము లేర్పడును.

ప్రదక్షిణేన స్తముఖాదళిందం విద్యాల్లఘుస్థానసమాశ్రితంచ
గృహస్య పూర్వాదిగతేష్వళిందేష్వేవం భవేయుర్దశషడ్భేదాః 108

108. శుభాళిందరహితమగు గృహమునకు కాపాలమని పేరు. పూర్వాదిదిక్కులందు నిర్మింపబడిన అళిందములలోని భేదముచే ధృడ వాదులగు పదునారువిధములగు గృహములేర్పడుచున్నవి.

అళిందవిషయము.

భవేయుర్న శుభాళిందంగృహం కాపాలసంజ్ఞకమ్
విస్తారాద్విగుణాగేహం గృహస్వామి వినాశనమ్. 109
నిరర్థకంతద్గృహం స్యాద్భయం వారాజసంభవమ్
కేచిదళిందకంద్వారం ప్రవదంతి మనీషిణః. 110

109-110. ద్విగుణమగు విస్తారముగలయిల్లు అనగా పొడవునకు రెట్టింపువెడల్పు గలయిల్లు గృహకర్తను నశింపజేయును. మఱియును అట్టియిల్లు నిరర్థకమైనదియు, రాజభయముకలిగినదియు నగును. కొం దఱు అళిందమనగా ద్వారమని చెప్పుదురు.

కేచిదళిందంశాలాంచ కేచిచ్ఛాళిందకంచతత్
గృహబాహ్యస్థితాఃకాష్ఠాగృహమత్యంతనిర్గతాః. 111

111. కొందరళిందమనగా శాలయనెదరు. మరికొందరు గృహము నుండి వెలుపలకు చొరుచుకువచ్చిన కష్టముల నళిందమనెదరు.

కాష్ఠాకాష్ఠస్యయద్గేహం తద్వాచాళింద సంజ్ఞకమ్
గృహాద్బహిశ్చయేకాష్ఠాగృహస్యాంతర్గతాశ్చయే. 112

112. కాష్టములతోగాని కాష్టములు లేకగాని గృహబహిఃభాగమున నిర్మింపబడిన దానిని కొందరళిందమనెదరు.

తేషాం కోష్టీకృతం తిర్యగ్గేహం చాళిందసంజ్ఞకం
స్తంభహీనం గృహాద్బాహ్యన్నిర్గతం కాష్ఠనిర్మితం. 113

113. గృహమునుండి బయటకు నిర్గమించిన కాష్టసముదాయమును కోష్టముగా నొనర్చి అడ్డముగా నిర్మించిన గేహము అళిందమనుపేరు గలది. మఱియు స్తంభములులేక గృహబాహ్యమునకు నిర్గమించిన కాష్టములు (వాసములతో) నిర్మించినదానిని అళిందమనెదరు.

మధ్యాదూర్ధ్వగతం గేహం తచ్చవాళిందసంజ్ఞకం
యత్రాళిందంచతత్రైవద్వారమార్గం ప్రశస్యతే. 114

114 గృహమధ్యమునుండి పైకిలేచిన గేహమునుగూడ అళిందమనెదరు ఎచ్చటళిందముండునో అచ్చట ద్వారమార్గముంచుట ప్రశస్తము.

అళిందం ద్వారహీనం చ గృహం కోటిసమం స్మృతం
యత్రాళిందం తత్రశాలాతత్రద్వారం చ శోభనం. 115

115 అళిందము-ద్వారములేని గృహము 'కోటి'సమమని చెప్పెదరు. 'కోటి' అనగా గోడీ లేక గొడవన్‌తో సమానమని తెలియవలెను. ఎచ్చట అళిందముండునో అక్కడ శాలయు, ద్వారమును ఉంచుట శుభప్రదము.

శాలాళిందం ద్వారహీనం నగృహం కారయేద్బుధః
యద్వాస్తునీచవిస్తారః సైవోచ్ఛ్రాయశ్శుభస్స్మృతః. 116

116 శాలాళిందద్వారములులేని యింటిని బుద్ధిమంతుడైనవాడు కట్టరాదు. విస్తారముతో సమమగు ఎత్తుకలిగినచో శుభమని చెప్పబడినది. లేనిచో నట్టివాస్తునీచమైనదగును.

శూకశాలో గృహః కార్యోవిస్తారాద్ద్విగుణోదశ
చతుశ్శాలగృహాస్త్వేవముచ్ఛ్రాయోవ్యాససమ్మితః. 117

117 శూకశాలానామక, గృహమునకు విస్తారమునకు ద్విగుణమగు ఉన్నతియుంచవలెను. దశశాల, చతుశ్శాలలకు వ్యాసము సమమగు ఉన్నతియుండవలెను.

ఏక, ద్వితీయాది శాలా ప్రమాణాదికము.

విస్తారాద్ద్విగుణం దైర్ఘ్యమేకశాలేప్రశస్యతే
విస్తీర్ణం యద్భహేద్దేహాంతదూర్ధ్వంతేకశాలకం. 118

118 ఏకశాలలకు వెడల్పునకు రెట్టింపుపొడవుంచుట ప్రశస్తముఅంతకంటే హెచ్చువిస్తీర్ణముగల ఏకశాలనిర్మింపరాదు.

ద్విశాలేద్విగుణం ప్రోక్తం త్రిశాలే త్రిగుణం తథా
చతుశ్శాలే పంచగుణం తదూర్ధ్వన్నైవకారయేత్. 119

119 ద్విశాలలకు విస్తారముకంటె రెండురెట్లును,త్రిశాలలకు మూడురెట్లును, చతుశ్శాలకైదురెట్లును దైర్ఘ్యముంచవలెను. ఈవిధానమునకు మించిన విస్తీర్ణముకూడదు.

శిఖా చైవత్రిభాగంతు గృహంచోన్నమసంజ్ఞకం
ఏకన్నాగోదుసంశుద్ధ్వాద్వేచదక్షిణపశ్చిమా. 120

120. మూడుభాగములు శిఖగల గృహము ఉత్తమమైనది. నాగోడు సంశుద్ధిగా ఏకశాలయును, దక్షిణ పశ్చిమములందు ద్విశాలానిర్మాణ మును శుభప్రదము.

త్రిశాలే పూర్వతోహీనం కార్యం వా సౌమ్యవర్జితః
ఊర్ధ్వభాగత్రయం త్యక్త్వా అధోభాగద్వయంతథా. 121

121. త్రిశాలను నిర్మించునెడల తూర్పుభాగమునుగాని, ఉత్తర భాగమునగాని విడిచి తక్కిన 3 దిక్కులను నిర్మాణము జేయవలెనని భావము.

మధ్యేనాభిం విజానీయాదితిప్రాహపరాశరః
పూర్వాదిషుచతుర్దిక్షువామమేకాదయోధ్రువాః. 122

122. ఊర్ధ్వమునందు మూడు భాగములును, క్రింద రెండుభాగము లును విడచి, తన్మధ్యస్థభాగమునందు నాభికలదని పరాశరుడు చెప్పెను. పూర్వాదిదిక్కులందు నాల్గింటియందును నామావర్తముగా ఒకటి మొదలు దిక్ధ్రువములని యెరుంగవలెను.

విస్తారస్యాథదైర్ఘ్యస్యతథైవైకైకసంయుతమ్
వామంవాతాదికోణేషుధ్రువంవిస్తారదైర్ఘ్యయోః. 123

123. విస్తార, దీర్ఘములందీ ప్రకారముగా నొకటొకటి కలుపగా వాతాదికోణములయందు విస్తార, దైర్ఘ్యధ్రువములు యేర్పడుచున్నవి.

ఏకాద్యాస్స్వేచ్ఛయాసర్వేకార్యావేదసమన్వితాః
అనేనైవప్రకారేణక్రియమాణేచవాస్తుని. 124

124. యీ రీతిగా ఏకశాల మొదలు చతుశ్శాలవరకు యథేచ్ఛగా నిర్మాణము చేయవలెను.

ఆయవ్యయాదిసంశుద్ధింనచింతయతిపూర్వజాః.
అస్యార్థః॥ యదివాస్తుని ఏకమేవగృహంక్రియతే

తదానాగోడుసుద్ధ్యా సౌమ్యవర్జితం, ఉత్తరశాలా
హీనం గృహంయదిద్విశాలకం గృహంక్రియతే—

తదాదక్షిణపశ్చిమే శాలాకార్యా త్రిశాలేపూర్వతోహీనం శీర్యం త్రిశాలేఉత్తరశాలాయాంవాహానం కార్యం, శాలావిభాగస్తు అనేనైవవిధానేనకార్యః, పూర్వేఊర్ధ్వభాగత్రయత్వక్త్వా పశ్చిమే భాగద్వయం త్యక్త్వాయోమధ్యమగతోభాగః సనాభిః, తత్రశాలాన విధేయా, అనేనైవప్రకారేణ పూర్వాదిదిక్షు యేకాదయో విస్తారదైర్ఘ్యస్య ఏకైకంభాగం సంయోజ్య వాతాదికోణేషు ఉత్తరశాలాహీనత్వాన్నదేయం సర్వేషకాద్యాః చతుశ్శాలాన్తావేదసమన్వితాఃకార్యం, అనేనైవప్రకారేణశాలాయుతేవస్తూని ఆయవ్యయాదిశుద్ధిం నచింతనీయ, ఏకశాలే ఆయవ్యయాది విచారఃకర్తవ్యః ద్విశాలే ఆయవ్యయాదిశుద్ధిర్నవిచారితే, యాయుతః, నిర్గమాళిందాని పూర్వాదీనియాని చతుర్దిశం వేశ్మాన్తరాని సంగ్రాహ్యాణి, నోతద్వాస్తు పరిగ్రహః. 125

125. ఆయవ్యయములశుద్ధి పూర్వోక్తజనితములకు ద్వి, త్రి, చతుశ్శాలలకు చూడనక్కరలేదు. ఏకశాలకుమాత్రము చూడవలయును.

ఉత్తర దిగ్వర్జితముగా నాగోడు సంశుద్ధగను ఏకశాలానిర్మాణము చేయవలెను. ఉత్తరశాలా విహీనముగా ద్విశాగృహము నిర్మించవలెను. అనగా దక్షిణ పశ్చిమములందు మాత్రమే శాలానిర్మాణమున నిలువవలెనని భావము. త్రిశాలమైన పూర్వదిక్కునందు డడచి తక్కిన మూడు దిక్కులను కట్టవచ్చును. త్రిశాలమైన ఉత్తరదిక్కునందు నిర్మించవచ్చును. తక్కుంగల వివరములు పై శ్లోకములందు వ్రాయబడిన తాత్పర్యమునందే కలదు. ఇందు సంస్కృతమున శ్లోకార్థము వివరమొనరింపబడినది కావున తిరుగా విస్తరింపబడలేదు.

బ్రాహ్మణానాం చతుశ్శాలం క్షత్రియాణాం త్రిశాంకమ్
ద్విశాలంస్యాత్తు వైశ్యానాం శూద్రాణామేకశాలకమ్. 126

136. బ్రాహ్మణులకు చతుశ్శాలయును, క్షత్రియులకు త్రిశాలయును వైశ్యులకు ద్విశాలయును, శూద్రుల కేకశాలయును తగును.

శ్లో. సర్వేషా మేవవర్ణానా మేకశాలం ప్రశస్యతే
ఏకశాలం ద్విశాలం వా త్రిశాలం తుర్యశాలకమ్. 127

127 లేదాసర్వవర్ణములవారికిని ఏకశాలప్రశస్తమునది. ఏకశాలయు, ద్విశాలయు, త్రిశాలయు, చతుశ్శాలయుగూడ కట్టవచ్చును.

యథాళిందం గృహం కుర్యాత్తాదృక్ శాలా ప్రశస్యతే
శాలాదిభిర్నకర్తవ్యం నకుర్యాత్తుంగనిమ్నకం. 128

128 గృహమునకేదిక్కు అళిందము నిర్మింతురో ఆదిక్కుననే శాలా నిర్మాణము శుభము. తుంగముగాగాని నిమ్నముగాగాని శాలాదులు నిర్మించరాదు.

సమాం శాలాం తతః కుర్యాత్సమం ప్రాకారమేవచ
కుళీరవృశ్చికౌ మీన ఉత్తరద్వార సంస్థితాః. 129

129 శాలాప్రాకారములు సమముగా నొనర్పవలెను. కర్కటక, వృశ్చిక, మీనరాసులు ఉత్తరద్వారస్థములుఅని చెప్పబడును.

రాశిద్వార నిర్ణయము.

మేషసింహధనుర్ధారీ పూర్వద్వారేషు సంస్థితాః
వృషభం మకరం కన్యాయామ్యద్వారే సమాశ్రితాః. 130

130 మేష, సింహ, ధనురాశులు తూర్పుద్వారస్థములు, వృషభ, మకరకన్యారాసులు దక్షిణద్వారాశ్రయములు అని చెప్పబడినవి.

మిథునం తుల కుంభే చ పశ్చిమద్వార మాశ్రితాః
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాః శూద్రాశ్చైవయథాక్రమం. 131

131 మిధున తులా కుంభ రాసులు పశ్చిమద్వారాశ్రయములు. బ్రాహ్మణాది నాల్గుజాతులకును వరుసగా నివి తగినవి.

యద్దిశా రాశయః ప్రోక్తాస్తస్మిన్ శాలా ప్రశస్యతే
అధవా పూర్వభాగేతు బ్రాహ్మణా ఉత్తరేనృపాః. 132

వైశ్యానాం దక్షిణేభాగే పశ్చిమే శూద్రకాస్తథా
ఆగ్నేయాది క్రమేణైవ అంత్యజావర్ణసంకరాః. 331

132-133 ఏదిక్కునం దేయేరాసులు చెప్పబడినవో, ఆయా రాసులు వారలకాయాదిక్కులలు ప్రశస్తములని చెప్పబడినవి. అట్లు కానియెడల బ్రాహ్మణులకుతూర్పు, క్షత్రియులకు ఉత్తరము, వైశ్యులకుదక్షిణము, శూద్రులకు పశ్చిమము శుభము. ఆగ్నేయాది విదిక్కులయందు సంకర జాతులవారికిని, మాలమాదిగ మొదలగు అంత్యజాతులవారికిని యోగ్యమైనవని చెప్పబడినది.

జాతిభ్రష్టాశ్చ చోరాశ్చ విదిక్ష్వా శోభనాస్మృతాః
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాః శూద్రాః ప్రాగాదిషు స్మృతాః 134

134 జాతిభ్రష్టులకు చోరులకు విదిక్కులు అనగా, ఆగ్నేయ, వాయువ్య, నైరుతి, ఈశాన్యములు శుభప్రదమైనవి. క్రమముగా బ్రాహ్మణులకు తూర్పు, క్షత్రియులకు దక్షిణము, వైశ్యులకు పశ్చిమము శూద్రులకు ఉత్తరము శ్రేష్ఠములు.

నృపసచివసేనాపత్యాదుల గృహప్రమాణములు.

అష్టోత్తరశతం హస్తవిస్తారాన్నృపమందిరం
కార్యంప్రధాన, మన్యానితథాష్టాష్టానితానితు. 135
విస్తారంపాదసంయుక్తం తేషాందైర్ఘ్యం ప్రకల్పయేత్. 136
ఏవం నృపాణాం పంచైవగృహాణి శుభదానిచ

135-136 ౧ జగృహములు 108హస్తముల వెడల్పు గలవిగా నిర్మించుట శ్రేష్ఠము. వాని దైర్ఘ్యము తత్పాదసంయుతముగా నుండవలెను. ఎనిమిదేసిహస్తములు తక్కువగాన నేర్పడు ఐదుగృహములు భూపతులకు ప్రశస్తములు. అనగా:— (1) పొ 135-వె108 (2) పొ 125 వె 100 (3) పొ 115 వె 92 (4) పొ 105 వె 84 (5) పొ 95 వె 76 హస్తములుగల ఐదుగృహములు రాజయోగ్యములు.

షడ్భిః షడ్భిర్విహీనాశ్చచతుః షష్టిమితస్యచ
పంచైవతస్యవిస్తారం దైర్ఘ్యం షడ్భాగసంయుతం. — 137

137 సేనాపతులకు (1) పొ 74-16- వె 64-0
(2) పొ 67-16- వె 58-0
(3) పొ 60-16- వె 52-0
(4) పొ 53-16- వె 46-0
(5) పొ 46-16- వె 40-0 లుగల ఐదు విధముల గృహములు వాసయోగ్యములు.

షష్టిశ్చతుర్విహీనాని వేశ్మాని సచివస్యచ
పంచ షష్ఠాంశసంయుక్తం దైర్ఘ్యం తస్యార్థమేవచ. 138
నృపాణాంమ్మహిషీచ ప్రశస్తం పంచధైవహి
షడ్భిఃషడ్భిశ్చవర్జ్యాని అశీత్యాశ్చతథైవచ. 139

138-139 మంత్రులగృహములుగూడ నిటులనే ఐదువిధములయోగ్యమైనవి.
(1) వెడ 60-0 పొ 70-0 రాజమహిషుల
(2) వెడ 56-0 పొ 65-8 (రాణులు)గృహ
(3) వెడ 52-0 పొ 60-16 ములుమంత్రుల
(4) వెడ 48-0 పొ 56-0 గృహములలో
(5) వెడ 44-0 పొ 51-8 నగపాలుపొడవు

వెడలుపు గలిగియుండుట ప్రశస్తము.

త్రింశయుతం తద్దైర్ఘ్యంచ యువరాజ గృహాణిచ. 140
పంచాశదూర్ధ్వం తస్యైదత్పృణాం ప్రభవంతిచ

140 ఇటులనే యువరాజులకు యోగ్యములగు గృహములు ఐదు విధములు.

| | పొడవు | | వెడల్పులు |
|---|---|---|---|
| 1 | 106హ | 16 అం | 80హస్తములు |
| 2 | 98 | 16 | 74 |
| 3 | 90 | 16 | 68 |
| 4 | 82 | 16 | 62 |
| 5 | 74 | 16 | 56 |

నృపమంత్రిగృహాణాంచ అంతరేయత్ప్రమాణకం
సామంతరాజపుత్రాణాం ప్రవరాణాం గృహాంస్మృతం 140

నృపమందిరములకును, సచివగృహములకునుగల అంతరములు ప్రమాణముగా సామంతులయొక్కయు, రాజపుత్రులయొక్కయు ప్రవీణులయొక్కయు గృహములు నిర్మింపవలెను.

నృపాణాం యువరాజస్యగృహాణామంతరేణయత్ 142
తద్గృహాకందుకేవేశ్యాకళాజ్ఞానంతథైవచ

142. నృపయువరాజగృహములకుగల అంతరములే ప్రమాణములుగా కందుక, వేశ్యా, కళజ్ఞుల గృహములు నిర్మించవలెను.

యువరాజమంత్రిణాంతుప్రభవేద్ధియదంతరం 143
అధ్యక్షదూతగేహాంతత్కర్మసుకుశలాశ్చయే

143. యువరాజ, మంత్రిగృహములకుగల అంతరములే ప్రమాణములుగా అధ్యక్షులయొక్క గృహములును, దూతగేహాదులును నిర్మించవలె.

అధ్యక్షాధికృతాం నాంచ రతికోశప్రమాణకం 144
చత్వారింశచ్చతుర్హస్తానాపంచగేహా భవంతిహి॥

144. అధ్యక్షులయొక్కయు, అధికృతులయొక్కయు గృహములు రతిగృహము, కోశగృహముల ప్రమాణము కలిగియుండవలెను. 36 హస్తములు ప్రత్యేక ప్రమాణముగా చెప్పబడినది. ఇట్లు ఐదువిధముల గృహములు యేర్పడును.

షడ్భాగసంయుతందైర్ఘ్యంద్దైవజ్ఞభిషజాంతథా
పురోహితానాంశుభదం సర్వేషాంకథయామ్యతః 145

145. దైవజ్ఞులయొక్కయు, వైద్యులయొక్కయు ఇండ్లు షడ్భాగసంయుత దైర్ఘ్యము కలిగియుండవలెను. యిటుపై పురోహితులకు శుభప్రదమగు గృహములనుగూర్చి తెలిపెదను.

హస్తద్వాత్రింశతాయుక్త విస్తారస్య ద్విజాలయం
విస్తారసదృశాంశేనుదైర్ఘ్యంతస్యప్రకల్పయేత్. 146

146. ద్విజాలయములు 32 హస్తముల వెడలుపుకలిగియుండవలెను. తదనుగుణ్యముగ దైర్ఘ్యము కల్పించవలెను.

త్రయాణాంక్షత్రియాదీనామాలయాయంపూర్వచోదిత
నృపసేనాపతిగ్రేహాస్యాంతరం యద్భవేదినా. 147

147. నృపసేనాపతుల గృహములకుగల అంతరము యెంతయో ఆ ప్రమాణమునకు సమముగా క్షత్రియాదివర్ణత్రయమువారి గృహములును నిర్మించవలెను.

తతోకోశగేహం భవతిరతిగేహం తథైవచ
సేనాపతి గృహాణాంచ అంతరేయత్ప్రమాణకం. 148

148 రతిగేహము, కోశగేహముగూడ అటులనే నృపసేనాపతుల గృహములకుగల యంతరమే ప్రమాణము కలవిగా నుండవలెను.

చాతుర్వర్ణస్య యద్గేహం తద్రాజ పురుషం మతం
అథపార శవాదీనాం మాతాపిత్రోర్యదంతరం. 149

149 రాజపురుషులకు చాతుర్వర్ణ్యములవారికి చెప్పబడిన గృహ ప్రమాణముల ననుసరించి గృహనిర్మాణముచేయవలెను. మతాపితృ గృహముల అంతరప్రమాణముచే పారశవాదిగృహముల నిర్మించవలెను.

బ్రాహ్మణస్యచ యన్మానం శూద్రేణ సహాయ ద్భవేత్
మూర్థావసిక్త క్షత్రాస్తు తద్ధై మృతకంటకః. 150

150 బ్రాహ్మణశూద్రగృహమానములుకలిపిన ప్రమాణముచే మూర్థాభిషిక్తులగు రాజన్యులయొక్కయు మృతకాటకులయొక్కయు గృహములు నిర్మించవలెను.

పశ్చిత్ అధిజనానాంచ యధేష్టం కారయేద్గృహం
శతహస్తోచ్ఛ్రితం కార్యంతు శ్శాలం గృహం భవేత్. 151

151 అనంతరమందు అవి జనులకును భృత్యులకును యధేష్టప్రమాణములుగా గృహనిర్మాణము చేయనగును. చతుశ్శాలాగృహము నూరు హస్తములుచ్చ్రాయము కలదిగా నిర్మించవలెను.

ప్రమితంత్వేకశాలంతు శుభదం తత్ప్రి స్తృతం
సేనాపతీ నృపాదీనాం సప్తత్యా సహితే కృతే. 152

152 సేనాపతులయొక్కయు, నృపులయొక్కయు గృహప్రమాణములకు 70 హస్తములు కలుపగానగు ప్రమాణపర్యంతము ఏకశాల శుభప్రదమని చెప్పబడినది.

వ్యాసే చతుర్దశహృతే శాలామానం వినిర్దిశేత్
పంచత్రింశద్ధృతేన్యత్రాళిందమానం భవేచ్ఛతత్. 153

153 వ్యాసమునందు పదునాల్గవభాగము శిలాప్రమాణమునియును, 35 వ భాగము అళిందప్రమాణమునియును తెలియవలెను.

## వీధికాలక్షణం.

శాలా త్రిభాగతుల్యాచ కర్తవ్యావీధికా బహిః
భవనాత్పూర్వతోష్ణీశం పశ్చాత్సాపాశ్రయం భవేత్. 154
సావష్టంభంపార్శ్వయోస్తుసర్వత్ర సుస్థితంభవేత్ 155
విస్తారషోడశాంశస్తు చతుర్హస్తయుతశ్చయః

154-145 శాలలో మూడవభాగమునకు సమముగా బహిర్వీధి(యింటి లోపలకాళీ) విడువవలెను. భవనమునకు తూర్పుభాగమున బహిర్వీధిక యున్నచో నట్టివాస్తునకు "ఉష్ణీష" మనియును, పశ్చిమమునందు వీధి యున్నచో స్వాపాశ్రయమనియు, ఉత్తర, దక్షిణపార్శ్వములందైన "సావష్టంభ" మనియును, అన్నిదిక్కుల వీధికనుంచినచో సుస్థితమనియు ను పేర్లుకలవు.

తదంతరస్యోచ్ఛ్రతరం ప్రమాణం ప్రవదేద్బుధః
ద్వాదశభాగేనోనంచ సమస్తానాం ప్రకల్పయేత్. 156

156 విస్తారమునందు పదునారవభాగమునకు నాల్గుహస్తములు కలుపగా నగు ప్రమాణముతో తుల్యమగు యెత్తుగా యిల్లు నిర్మించవలెనని బుద్ధిమంతులుచెప్పెదరు. సమస్తభవనములకును పండ్రెండవభాగము న్యూనముగా యెత్తుకల్పించవలెను.

యజంతేరాజసూయాద్యైః క్రతుభిర్భావనీశ్వరాః
నష్టైరర్ధాష్టమైస్తైషాంకారయేద్భవనోత్తమమ్. 157

157 రాజసూయాదియాగములను రాజులుచేయుచున్నారు. కావున వారలభవనములు ఉత్తమములుగా చేయవలెను. అయ్యవి హస్తములు 8 న్నర నళముగలవిగా నుండవలెను.

తథాచ సప్తమైరేతవిప్రాణాంకారయేద్గృహం
అర్ధషష్టైః క్షత్రియాణాం వైశ్యానామర్ధపంచమైః. 158

త్రిభిస్తార్తై శ్చశూద్రాణాం భవనం శుభదం స్మృతం
స్వగృహాణాం విభాగేన ప్రమాణ మిహాలక్షయేత్. 159

158-159 విప్రులకు సప్తహస్తములు నళమును 6 న్నర హస్తములు నళము క్షత్రియులకును, 5 న్నర హస్తములు నళము వైశ్యులకును, 3 న్నర హస్తముల నళము శూద్రులగృహములకును యుండుట శుభప్రదమని చెప్పబడినది. స్వగృహప్రమాణవిభాగమునం దీలక్షణములు గమనించవలెను.

విస్తారాయామగుణితం నళైః షోడశభిస్స్మృతం
విషమాశ్శుభదాహ్యేతే సమాదుఃఖప్రదాయకాః. 160

160 పాడవుచే వెడల్పును గుణించి పదునారుకలిపిన నళమనబడును. అయ్యది సమాంకమైన దుఃఖప్రదము. విషమాంకమైన శుభప్రదము.

వ్యాసాచ్ఛషోడశోభాగః సర్వేషాం మితయస్స్మృతాః.
పక్వేష్టకాకృతానాంచసదాదూణాంకదాచన 161

161 వ్యాసమునందు పదునారవభాగము సర్వదా గృహములకు మితియని చెప్పబడినది.

గృహనిర్మాణము సర్వదా పండిటుకలచే చేయవలెను. దారువుచే గృహనిర్మాణము చేయరాదు.

నృపసేనాపతి గృహయష్టాసీతిశతైర్యుతా
అంగుళానిద్వారమానం ప్రవదంతిమనీషిణః 162

162 నరపతులయొక్కయు సేనాపతులయొక్కయు యిండ్లను ద్వారోన్నతి 188 అంగుళము లుండవలెను.

విప్రాదీనాంతథాసప్తవింశతి స్త్వంగుళానిచ
ద్వారస్యమానం తత్రోక్తం త్రిగుణోచ్ఛ్రాయముచ్యతే 163

163 బ్రాహ్మణాదుల గృహములకు 27 అంగుళములు విశాలమును, దానికి మూడురెట్లు అనగా 81 అంగుళముల ఉన్నతియుగల ద్వారము చేయవలయును.

ఉచ్ఛ్రాయహస్తసంఖ్యాయాః పరిమాణాంన్యంగుళానిచ
శాఖాద్వయేపిబాహళ్యంకార్యంద్వాదశసంయుతం. 164

164 ద్వారముయొక్క యెత్తు ఎన్ని అంగుళములో దానికి 12 అంగుళములు కలిపిన మొత్తము ద్వారశాఖలరెండింటి ప్రమాణముగా గ్రహించవలెను. అనగా గుమ్మము ఎత్తునకు 12 అంగుళములు కలిపి 2 చే భాగింపగా వచ్చిన ద్విద్వారముయొక్క విస్తారమని గ్రహింపవలెను.

ఉచ్ఛ్రాయాత్సప్తగుణితాద్భశీతిపృథుతానుతా
భాగఃపునర్నవగుణాశీత్యం శస్తతయేనచ. 165

165 గృహోచ్ఛ్రాయమును 17 చే గుణించి 80 చే భాగింపగా నిల్చుదానిలో దశాంశహీనముచేయగా నిల్చునని స్తంభాగ్రప్రమాణముగాగ్రహించవలెను.

## స్తంభలక్షణము

దశాంశహీనస్తస్యాగ్రః స్తంభానాంపరిమాణకం
వేదాస్రోరుచకః స్తంభో, వజ్రోష్టాస్రము, తోనుతః. 166

166 స్తంభము నాల్గుకోణములు కలిగియున్న రుచకమనియు, అష్టాస్రయుతము (8 సమకోణములు) కలిగియున్న వజ్రమనియును అనెదరు.

ద్వివజ్రషోడశాఃస్రస్సాద్ద్విగుణాస్త్రిఃప్రవీనకః 167
సమంతస్సృక్తోస్సృత్తాఖ్యః స్తంభఃప్రోక్తోద్విజోత్తమః

167 మరియును 16 కోణములు లేక పలకలుగానున్న ద్వివజ్ర మనెదరు. 32 కోణములున్న ప్రలీనకమనియును, గుండ్రముగానున్న కృతమయును చెప్పెదరు.

స్తంభవిభాగములు తన్నామములు

విభజ్యనవధా స్తంభంకుర్యా, దుద్వహానం, ఘటం 168
పద్మంభ సో త్తరోష్ఠంచ, కుర్యాద్భాగేన భాగతః
స్తంభసమం బాహుల్యః భారతులానాముపర్యుపరియాసామ్
భవతితు లోపతులానామూనం పాదేనపాదేన 169

168-169 స్తంభమును తొమ్మిది భాగములుగా చేయగా "ఉద్వహానం" ఘటము-పద్మము-ఉత్తరోష్ఠము 'భారతుల' 'తుల,' 'ఉపతుల,' 'అప్రతిషిద్ధి' 'అళిందాది' నామములచే నొప్పును.

అప్రతిసిద్ధాళిందం శమంతతో వాస్తుసర్వతో భద్రం
నృపవిబుధసమూహానాంకార్యం ద్వారై శ్చతుర్భిరపి 170

170 నిషిద్ధాళిందములులేక, చతుర్దిగ్ద్వారయుతమగు గృహము యొక్క-వాస్తునకు సర్వతోభద్రమనిపేరు- నృపులకును విబుధులకును అట్టిగృహము నిర్మాణయోగ్యమైనది.

ద్విశాలాగృహిణీ-(ద్విశాలగృహభేదములు)

యామ్యశాలాన్య సేదాదౌద్వితీయాపశ్చిమేతతః
తృతీయాచో త్తరేస్థాప్యాచతుర్థీ పూర్వపశ్చిమా 171

ద్విశాలాగృహములు.

171 శాలానిర్మాణమునందు, మొదట దక్షిణదిక్కున శాలనిర్మించి పిమ్మట పశ్చిమదిక్కునను, ఆపిమ్మట ఉత్తరదిక్కునను, అటుపిమ్మట పూర్వ-పశ్చిమములను నిర్మాణముచేయవలెను. యీక్రమదప్పించి నిర్మించరాదు. ద్విశాలకైనను యీవిధానము గమనించవలయును.

దక్షిణేదుర్ముఖం కృత్వాపూర్వేచ ఖర సంజ్ఞకం
తద్వాతాఖ్యం భవేద్గేహంవాతరోగ ప్రదస్మృతం 172

172 దక్షిణదిశను 'దుర్ముఖ' గేహమును, తూర్పుదిశను 'ఖర' మను యింటినికట్టిన యెడల అట్టిద్విశాల 'వాతాఖ్య' మనబడును. అయ్యది వాతరోగములను కలిగించునని చెప్పబడినది. (దుర్ముఖమనగా ఉత్తర ముమాత్రము కలదక్షిణగృహము ఖరమనగా పశ్చిమద్వారముమాత్రము గల తూర్పుఇల్లు.

దక్షిణే దుర్ముఖం గేహం పశ్చిమేధాన్యసంజ్ఞకం
సిద్ధార్థాఖ్యం ద్విశాలంచ సర్వసిద్ధికరస్నృణాం 163

173 దక్షిణమున 'దుర్ముఖ' గేహమును, పశ్చిమపు పారున ధాన్య మను గృహమును నిర్మించగానగు ద్విశాలకు 'అర్థసిద్ధి'యనిపేరు. అట్టి గృహము నరులకు సర్వసిద్ధులను కలుగజేయును. (ధాన్యగేహమనగా తూర్పుద్వారము మాత్రముగల ద్విశాలలలోనెల్ల శ్రేష్ఠతమముగా నెం చబడెడిది దక్షిణపశ్చిమములందు నిర్మింపబడిన ద్విశాలయొక్కటియేనని ఎరుగవలెను దీనినే 'కమలాకర'మనిగూడ వాడెదరు.(గృ.వా.చూడుము)

పశ్చిమేధాన్యనామా సముత్తరేజయసంజ్ఞకం
యమసూర్యం ద్విశాలం తన్మృత్యురన్నాశదంస్మృతం 174

174 తూర్పుదక్షిణ ద్వారములుగల 'ధాన్య' 'జయనామక పశ్చి మోత్తరగృహముల నిర్మించినచోనది యమసూర్యమను ద్విశాలయగును దానిఫలము దారిద్ర్యము, మృత్యువునని తెలియవలెను.

పూర్వేతుఖరనామానాముత్తరేధాన్యసంజ్ఞకమ్.
దండాఖ్యంతద్విశాలంస్యాదండంకుర్యాపునఃపునః 175

175 పశ్చిమద్వారముగల ఖరనామక పూర్వగృహమును, తదుత్తర మున పూర్వద్వారముమాత్రముగల ధాన్యనామక గేహమును నిర్మించి

నచో నది "దండ"మనుపేరుగల ద్విశాలయగును. అందు నివసించువారికి పదేపదేరాజదండము కలుగును.

దుర్ముఖ్యందక్షిణేకుర్యాదుత్తరేజయసంజ్ఞకం
నాతాఖ్యం తద్విశాలంతుబంధునాశధనక్షయం. 176

176 దుర్ముఖమనుపేరుగలయట్టి దక్షిణగృహము (ఉత్తరద్వారయుతము)ను, 'జయ' యనుపేరుగల ఉత్తరగృహమును (దక్షిణద్వారయుతం) నిర్మించినచో నయ్యది వాతాఖ్యమను ద్విశాలయగును. అందు నివసించినచో బంధునాశము, ధనక్షయము కలుగును.

ఖరంచపూర్వదిగ్భాగే పశ్చిమేధాన్యసంజ్ఞకం
గృహంచుల్లీ ద్విశాలంతత్పశువృద్ధిధనప్రదమ్. 177

177 ఖరమనుపేరుగల పూర్వగృహమును, ధాన్యమనుపేరుగల పశ్చిమగృహమును నిర్మించినచో నయ్యది చుల్లీయను ద్విశాలయగును అందు నివసించినచో పశువృద్ధి, ధనవృద్ధికల్గును.

విపక్షం దక్షిణేభాగేపశ్చిమేక్రూరసంజ్ఞకం
శోభనాంఖ్యంద్విశాలం తద్ధనధాన్యకరంపరం. 178

178 దక్షిణభాగమునందు విపక్షమనుగృహమును (నామాంతరము రిపుగృహమందురు) పశ్చిమమున క్రూరమనుగృహమును నిర్మించగా "శోభన" యనుపేరుగల ద్విశాలయగును. అది ధనధాన్యసిద్ధికలుగ చేయును.

విజయందక్షిణేభాగే విజయంచైన పశ్చిమే
ద్విశాలంచైవకుంభాఖ్యంపుత్రదారాది సంయుతం. 179

179 విజయమనుగేహమును దక్షిణమందును, విజయమను మరొక గేహము పశ్చిమమునను నిర్మించగా కుంభమనుపేరుగల ద్విశాలయగును. అయ్యది దారపుత్రాదిసుఖముల నొసగును.

నందంచపూర్వదిగ్భాగేధాన్యంచైవతుపశ్చిమే
నందాఖ్యం తద్విశాలంచధనదంశోభనంస్మృతం 180

180 తూర్పుదిక్కున నందమనుగృహమును పశ్చిమమున ధాన్యమను గృహమును నిర్మించినచో నది "నంద" యనుపేరుగల ద్విశాలయగును. అదిశుభమును, ధనవృద్ధిని కలుగజేయును.

విజయంసర్వదిగ్భాగేద్విశాలాఖ్యంతదేవహి
శంఖాఖ్యం నామతద్గేహం శుభదంచనృణాంభవేత్ 181

181 సర్వదిక్కులయందును విజయమను గృహముల నిర్మించగానగు ద్విశాలాగృహమునకు శంఖమనుపేరుగల ద్విశాలయగును. అది శుభమును కలుగజేయును.

విపులం సర్వదిగ్భాగే ద్విశాలంతత్ప్రజాయతే
తానిసంపుటసంజ్ఞాని ధనధాన్యప్రదానిచ. 182

182 సర్వదిగ్భాగములందును విపులమను గృహములనిర్మించగానగు ద్విశాలలకు 'సంపుట' మనుపేరు. అట్టిగృహము ధనధాన్యసిద్ధి కలుగజేయును.

ధనదం సర్వదిగ్భాగే సువక్త్రం నామనోరమమ్
కాంతం నామతద్గేహం సర్వేషాంశోభనం స్మృతమ్. 183

183 సర్వదిగ్భాగములందును ధనం-సువక్త్రం - మనోరమమ్ అను గృహములనిర్మించగా కాంతమనుపేరుగల గేహమేర్పడును. అది సర్వశుభములనొసగును.

ద్విశాలానాం తద్గృహాణాం భేదాశ్చైవత్రయోదశ
ఫలపాకార్థమేతేషామ్మయాప్రోక్తం సువిస్తరాత్. 184

184 ద్విశాలాగృహములు పదుమూడు భేదములు గలవై యున్నవి. వీనిని గురించి నేను సువిస్తరముగా ఫలపాకార్థముపైన చెప్పియున్నాను.

పూర్వయామ్య మథయామ్యపశ్చిమం పశ్చిమోత్తరమథోత్తర పూర్వకం।ప్రాక్ ప్రతీచీమధ్యదక్షిణోత్తరం వస్తుషడ్విధమితం ద్విశాలకం

185 ద్విశాలలకు వాస్తు ఆరువిధములగు భేదములు కలిగియున్నది.

అవియేవనగా:— తూర్పు దక్షిణములందును
దక్షిణ పశ్చిమములందును
పశ్చిమోత్తరములందును.
తూర్పు—ఉత్తరములను
తూర్పు —పడమరను
దక్షిణోత్తరములను
} శాలలనునిర్మించుటచే నారు విధలగు వాస్తు భేదము లేర్పడును.

అథత్రిశాలాని - (త్రిశాలాగృహభేదములు)

ఉత్తరద్వారహీనం యత్త్రిశాలం ధనధాన్యదం
హిరణ్యశోభనామానాం రాజ్ఞాంసౌఖ్యవివర్ధనమ్. 186

త్రి శా లా గృ హ ము లు

186 ఉత్తరద్వారహీనమగు త్రిశాలకు హిరణ్యనాభమనిపేరు. అది నృపులకు సౌఖ్యవృద్ధి కలుగజేయును. ఉత్తరద్వారహీనమనగా ఉత్తరద్వారదిక్శాలావిహీనమని భావము స్ఫురించుచున్నది. యీవిషయమై మహర్షి వశిష్ఠ కృతవాస్తువిద్యలోయిందుకు గేవలము వ్యతిరిక్తముగా నుడివియున్నాడు. ఆశ్లోకమిది.

'సర్వదా ధనదాత్రూణాం దుఃఖశోకవినాశదా'
ఉదగ్ద్వారయుతాసాచస్వర్ణ గర్భాహ్వమాక్షతా

అనగా ఉత్తరద్వార గృహయుతమగు త్రిశాలకు స్వర్ణగర్భము అనిపేరును చెప్పియున్నాడు. హిరణ్యగర్భమగును, కాని యిందలి భేదము గమనించవలసియున్నది

ప్రాగ్ద్వారశాలహీనంతు సుక్షేత్రన్నామ తద్గృహం
వృద్ధిదంపుత్రపౌత్రాణాం ధనధాన్యసమృద్ధిదం. 187

187 ప్రాగ్ద్వారశాలాహీనమగు త్రిశాలకు సుక్షేత్రమనిపేరు. అది ధనధాన్యపుత్రపౌత్రాభివృద్ధి కలుగజేయును.

యామ్యశాలావిహీనంతు త్రిశాలంభుల్లిసంజ్ఞకం
వినాశనం ధనస్యాపి పుత్రపౌత్రాదినాశనం. 188

188 దక్షిణశాలా విహీనమగు త్రిశాలకు భుల్లియనిపేరు. అయ్యది ధననాశనము, పుత్రపౌత్రాదినాశనము కలిగించును.

ప్రత్యక్శాలావిహీనంతుపంక్షఘ్నంనామతద్గృహమ్
పుత్రాణాందోషదంచైవపరంచపురవాశినాం. 189

189 ప్రత్యక్శాలా విహీనమగు త్రిశాలకు పక్షఘ్నమనిపేరు. అయ్యది పుత్రులకు కీడుకలిగించును. మరియును పురవాసులకుగూడ హానిచేయును.

చత్వారోమీమయాప్రోక్తాభేదాశ్చైవచతుర్దశ
తస్మాద్విచార్యకుర్వీతగృహకర్మణికోవిదః. 190

190 త్రిశాలాభేదములు పదునాల్గుకలవు. వానిలో నాల్గిటినిమాత్రమే యిందుచెప్పియున్నాను. తక్కినవి వాస్తుశాస్త్రకోవిదులు బుద్ధిబలముచే నూహించవలయును.

## చతుశ్శాలాగృహములు.

అళిందానాంహ్యవచ్ఛేదోనాస్తియత్రసమంతతః
తద్వాస్తుసర్వతోభద్రంచతుర్ద్వారసమన్వితః. 191

191 నాల్గుదిక్కులనుగట్టినగృహము చతుశ్శాలయనబడును. చతుర్ద్వారములును, అన్నివైపులను అళిందములునుగల చతుశ్శాలకు సర్వతోభద్రమనిపేరు.

ఏకగ్రామేచపుశ్శాలేదుర్భిక్షేరాజ్యవిప్లవే
స్వామినానీయమానాయాంప్రతిశుక్రంనదుష్యతి 192

192 ఒకేగ్రామమునందును, చతుశ్శాలా నిర్మాణసందర్భమునను, దుర్భిక్షము, రాజవిప్లవముకలిగినపుడును, అధిపతిచే నియమింపబడినపుడు ప్రతిశుక్రదోషముతో పనిలేదు. మరియును రాజులకును, విబుధులకును సౌఖ్యకరమగుగృహములకు బోవునపుడుకూడ ప్రతిశుక్రదోషములేదు.

నృపాణాంవిభుధానాం నాంచగృహంసౌఖ్యప్రదాయకం
ప్రదక్షిణాంతగైస్సర్వైఃశాలాభిత్తిరళిందకైః.
వినాపశేణద్వారేణనంద్యావర్తమితిస్మృతం 193

193 ప్రదక్షిణముగా నళిందములుకలిగి పశ్చిమదిగ్ద్వారవిహీనమై భిత్త్యాదులతోగూడిన చతుశ్శాలకు నంద్యావర్తమనిపేరు. (ఇది వశిష్ఠ వరాహమతములకు భిన్నమైయున్నది. కృష్ణవాస్తుకారుడుకూడ యిందు లకు వ్యతిరిక్తముగనే చెప్పియున్నాడు. వీరెల్లరును పశ్చిమద్వారసహిత మగు చతుశ్శాలనంద్యావర్తమని చెప్పియున్నారు.)

శ్రేష్ఠంసుతారోగ్యకరం సర్వేషాం శుద్ధజన్మనాం.
ద్వారాళిందోగతస్సోనేత్రయోదక్షిణాగతః 194

194 ఈనంద్యావర్తమను చతుశ్శాలశ్రేష్ఠమైనదియును, సర్వదాశుద్ధ జన్మలకు సుతారోగ్యకరమైనదియునని చెప్పబడినది.

విహాయదక్షిణాద్వారం వర్ధమానమితిస్మృతం
శుభదం సర్వవర్ణానాం వృద్ధిదం పుత్రపౌత్రదం. 195

195 దక్షిణద్వారవిహీనమగు చతుశ్శాలకు వర్ధమానముపేరు. ఇది సర్వ వర్ణములవారికిని పుత్రపౌత్రాభివృద్ధి కలిగించును. (ఇది గూడ వశిష్ఠాదులమతమునకు విరుద్ధమైయున్నది. దక్షిణద్వారము కలచతు శ్శాల వర్ధమానమని వారి యభిప్రాయము.)

పశ్చిమోత్తరతోఽళిందః ప్రాగంతేద్వేతదుస్థితే
అస్యాస్తన్మధ్యవిధ్యతః ప్రాగ్ద్వారం స్వస్తికంశుభం. 196

196 పశ్చిమోత్తరములం దళిందములు కలదియు, మరియు పూర్వ దిక్పర్యంతము రెండళిందములుకలదియు, మరియును తన్మధ్యమందొక అళిందము కలదియు, తూర్పుద్వారముకలదియు నగు చతుశ్శాలకు స్వస్తికమనిపేరు. అది శుభము నొసగును.

ప్రాక్పశ్చిమావళిందౌ యాఽంతగౌతద్భవౌ పరే
సౌమ్యద్వారం వినాతుస్యాద్రుచకాఖ్యంతు తత్స్మృతం. 197

ఇతివాస్తుశాస్త్రే సమయగృహాదినిర్మాణే ద్వితీయోఽధ్యాయః.

197 పూర్వపశ్చిమములందు రెండేసి అళిందములను, మరియును గృహాంతరమున క్రిందళిందమును కలిగి ఉత్తరద్వారహీనమగు చతుశ్శాలకు రుచకమనిపేరు.

విశ్వకర్మవాస్తుశాస్త్రమునందు సమయగృహములదెల్పు
రెండవ అధ్యాయము సమాప్తము.

## గృహనిర్మాణయోగ్యకాలము.

అథాతస్సంప్రవక్ష్యామి గృహకాలవినిర్ణయం
యథాకాలం శుభం జ్ఞాత్వాతథాభవనమారభేత్. 1

1 ఇటుపైన గృహారంభమునకు శుభప్రదమగు కాలమును గురించి చెప్పెదను. గృహనిర్మాణమునకు యోగ్యకాలము తెలుసుకొని గృహారంభము చేయవచ్చును.

## నిర్మాణయోగ్యనక్షత్రములు.

మృదుధ్రువస్వాతిపుష్యధనిష్ఠా ద్వితయోరణౌ
మూలే పునర్వసౌసౌమ్యావారే ప్రారంభణం శుభం. 2

2 సూర్యుడు, మృదునక్షత్రములందును ధ్రువనక్షత్రములందును, స్వాతి, పుష్యమి, ధనిష్ఠ, శతభిషము, మూల పునర్వసులయందు సంచ

రించుకాలమున సౌమ్యవారమునందు గృహప్రారంభము శుభము. మృదునక్షత్రములనగా:—చిత్త-రేవతి - మృగశిర - అనూరాధలు ధృవ నక్షత్రములనగా:—రోహిణి - ఉత్తర - ఉత్తరాషాఢ - ఉత్తరాభాద్రలు

వారములు - తిథులు.

ఆదిత్యభౌమవర్గంతు నారాసర్వేశుభావహాః
ద్వితీయాచ తృతీయాచ షష్ఠీచ పంచమీంతథా 3
సప్తమీ దశమీంచైవ ద్వాదశ్యేకాదశీతథా
త్రయోదశీ పంచదశీతిథయశుః శుభావహాః 4

3-4 ఆదివారము, మంగళవారముతప్ప తక్కినవారములు శుభప్రదములు పిదియ, తదియ, షష్ఠి, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, పూర్ణిమ అను తిథులు గృహనిర్మాణమునకు శుభప్రదమైనవి.

దారిద్ర్యం ప్రతిపత్కూర్యాచ్చతుర్థీధనహారిణీ
అష్టమ్యుచ్చాటనంచైవ నవమీశస్త్రఘాతినీ 5

5 ప్రతిరోజున గృహారంభ మొనర్చిచో దారిద్ర్యమునకల్గును. చవితిరోజునందైన ధననష్టముకల్గును. అష్టమినాడు ఉద్వాసము కలుగును. నవమి శస్త్రఘాతను చేయును.

దర్శేరాజభయంభూతే సుతదారవినాశనమ్
ధనిష్ఠాపంచకేనైవకుర్యాత్ స్తంభ సముచ్ఛ్రియమ్ 6

6 అమావాస్యయైన రాజభయము సంభవించును. చతుర్దశియైన దారాసుతులను నాశనముచేయును. ధనిష్ఠమొదలుగా నైదునక్షత్రములందు స్తంభప్రతిష్ఠచేయరాదు.

సూత్రధారశిలాన్యాసం ప్రాకారాదిసమారభేత్
యామిత్రన్ ద్వివిధం వర్జ్యం వేధోపగ్రహకర్తరీ 7

7 సూత్రప్రస్తారము, శిలాన్యాసము, ప్రాకారారంభము యిత్యాదులగుశుభములు; వేధలు, ఉపగ్రహదోషములు, కర్తరీదోషములుగల కాలమునందు వర్జింపవలెను.

ఏకార్గళం తథా లత్తా యుతిక్రకచసంజ్ఞకః
పాతంతు ద్వివిధం వర్జ్యం వ్యతీపాతశ్చ వైధృతిః 8

8 ఏకార్గళము, లత్త, యుతి, క్రవేచము, పాతలు, వ్యతీపాతవైధృతులు అనువానినిగూడ వర్జింపవలెను.

కుళికంకంటకం కాలం యమఘంటంతథైవచ
జన్మత్రతేయపంజ్ఞ్యంగతారా వర్జ్యానిభానిచ 9

9 మఱియును కుళికం, కంటకం, యమఘంటం అను దుష్కాలములను జన్మతార, విపత్తార, ప్రత్యక్తార, నైధనతారలను దుస్తారలనుకూడ వర్జించవలెను.

కుయోగాశనసంజ్ఞశ్చతథాత్రిస్పృక్ఖలందినమ్
పాపలగ్నానిపాపాంశాః పాపవర్గాస్తథైవచ. 10

10 కుయోగములును,—త్రిద్యుస్పృక్, పాపలగ్నములు, పాపషడ్వర్గముకూడ పైశుభములపట్ల విడువవలెను.

కుయోగాః తిథివారోత్థాస్తిధ్యోత్థాభవారజః
వివాహాదిషుయేవర్జ్యాస్తే వర్జ్యావాస్తుకర్మణి. 11

11 వివాహాదులపట్ల వర్జనీయములుగా చెప్పబడిన తిథివార నక్షత్రజనితములగు కుపయోగములన్నిటిని విడిచిపెట్టవలెను.

## నిర్మాణ వాస్తు చక్ర ఫలము.

వాస్తుచక్రం ప్రవక్ష్యామి యచ్చవ్యాసేసభాషితం
యస్మిన్ నృక్షేస్థితోభానుః తదాదౌత్రిణిమస్తకే. 12
చతుష్కమగ్రపాదేస్యాత్పునశ్చత్వారిపశ్చిమే
పృష్ఠేచత్రీణిబుధైశ్చ దక్షకుక్షేచతుష్కమ్. 13

పుచ్ఛేచత్వారిఋక్షాణికుక్షే చత్వారివామతః
ముఖేచత్రయమ్ వస్యురష్టావింశతితారకాః. 14
శిరస్తారాగ్నిదాహాయ గృహోద్వాసోఽగ్రపాదయోః
స్థైర్యం స్యాత్పశ్చిమేపాదే పృష్ఠేచైవం ధనాగమః. 15
కుక్షేస్యాద్దక్షిణేలాభః పుచ్ఛేచస్వామినాశనం
వామకుక్షౌచదారిద్ర్యమ్ముఖే పీడానిరంతరమ్. 16

12-16 వ్యాసునిచే చెప్పబడిన వాస్తుచక్రమును చెప్పుచున్నారు. సూర్యుడు సంచరించు నక్షత్రము మొదలు చంద్రనక్షత్రమువరకు లెక్కించగా శిరమునందుమూడు, ముందుపాదములందునాల్గు వెనుకపాదములందునాల్గు, పృష్ఠభాగమునమూడు, దక్షిణకుక్షియందునాల్గు పుచ్ఛమునందుమూడు, వామకుక్షియందునాల్గు-ముఖమున 3ను యిటుల యిరువదెనిమిది నక్షత్రములను లిఖించవలెను.

ఇట్లు లిఖించగా గృహారంభకాలనక్షత్రము శిరస్సునందున్న అగ్నిచే గృహముదహింపబడును. ముందుపాదములందున్న గృహమునుండి ఉద్వాసముకల్గును. వెనుకపాదములందున్న స్థిరనివాసమగును. పృష్ఠభాగమందున్న ధనలాభమును, దక్షిణకుక్షియందు లాభమును, పుచ్ఛమునందున్న గృహకర్తకు నాశనమును యెడమకుక్షియందైన నిత్యదారిద్ర్యపీడయును కలుగునని తెలిసి వాస్తుచక్రశుద్ధియగు కులమందు గృహారంభణ లొనర్చవలెను. దీనినే వృషభచక్రమనియును, వృషవాస్తుచక్రమనియును వాడుచున్నారు. రవిహాత్ అని వృషభచక్రము పంచాంగములలో వ్రాయబడుచున్నది వాస్తుశాస్త్రమున చెప్పబడినదిలేదు. అయ్యది దీనికంటె వేరైనది. ఈవిషయమై సవిమర్శకముగా తెలుసుకొనగోరువారు నాచేరచియింపబడిన వాస్తుకల్పద్రుమము చదివిన తెలియగలదు.

పునర్వసీ నృపాదీనాం కర్తవ్యంసూతికాగృహం
శ్రవణాభిజితోర్మధ్యే ప్రవేశం తత్రకారయేత్ 17

17 పునర్వసునక్షత్రమునందు నృపాదులకు సూతికాగృహనిర్మాణము చేయవలెను. అందు శ్రవణాభిజిత్తులమధ్యప్రవేశముచేయవలెను.

చరలగ్నే చరాంశేచ సర్వథాసరివర్జయేత్
జన్మభాభ్యోపచయభేలగ్నే వర్గేత థావచ.
ప్రారంభణం ప్రకుర్వీత నై ధనం పరివర్జయేత్ 18

18 ఎల్లప్పుడు చరలగ్నములు, చరాంశలు విడువవలెను. కర్త స్వజన్మలగ్నాదుపచయస్థానములును తద్వర్గములనుకూడ విడువవలెను. ప్రారంభమునందు నైధనతారకూడదు.

పాపై స్త్రిషష్టాయగతైః సౌమ్యైః కేంద్రత్రికోణగైః
నిర్మాణం కారయేద్ధీమాన్నష్టమస్థైఃఖనైః మృతిః 19

19 పాపగ్రహములగు రవి, కుజ, శని, రాహుకేతువులు, క్షీణచంద్రుడు, పాపయుతబుధుడు, వీరలు లగ్నాత్ 3, 6, 4 స్థానములందును శుభగ్రహములగు బు, శు, గు పూర్ణచంద్రులు 1, 4, 5, 7, 9, 10 స్థానములందును వుండగా బుద్ధిమంతుడైనవాడు నిర్మాణమొనర్చవలెను. అష్టమస్థానమందుగల పాపగ్రహమువలన మృతికల్గునని తెలియవలెను.

మనుష్యలగ్నే సౌమ్యానాం దృగ్యోగే, యోగత స్తథా
కుంభంవిహాయాన్యతరేలగ్నే సౌమ్యగ్రహాన్వితే. 20
జలాశయాదివాస్తూనాంప్రారంభశుభదస్మృతః 21

అథ యోగాః

గుర్లులగ్నే రవిఃషష్టేద్యూనే సౌమ్యేసుఖసితే 22
తృతీయస్థైర్కపుత్రేచ తద్గృహంశతమాయుషం

20-22 మనుష్యలగ్నమందు శుభగ్రహములదృష్టి కలిగియుండగా శుభయోగములందు, కుంభలగ్నమునువిడిచి తక్కినలగ్నములయందు

శుభగ్రహములు లగ్నగతులగు చుండగా జలాశయాదివాస్తుకర్మలు ప్రారంభించుటవలన శుభముకల్గును. గృహనిర్మాణప్రారంభలగ్నమున గురుడు, 6 ట రవి, 7 ట బుధుడు, 4 ట శుక్రుడు, తృతీయమున శని యుండగా నిర్మించినయింటికి నూరేండ్లాయుర్దాయము.

భృగుర్లగ్నేంబరే సౌమ్యేలాభస్థానేచ భాస్కరౌ
గురుః కేంద్రగతో యత్రశతవర్షాణితిష్ఠతి. 23

23 లగ్నమున శుక్రుడు, దశమమునబుధుడు, ఏకాదశమునసూర్యుడు కేంద్రస్థానములలో నొకచో గురుడు (కేంద్రములనగా 1-4-7-10 స్థానములు) ఉండగా నిర్మించినగృహము నూరేండ్లుండును.

హిబుకేజ్యేంబరే చంద్రేలాభేచ కుజభాస్కరౌ
అరంభఃక్రియతేయస్య అసీత్యాయుఃక్రమాభవేత్. 24

24 గృహారంభలగ్నమునకు 4ట గురుడును, 10ట చంద్రుడును, 11ట రవికుజులు నుండగా ప్రారంభింపబడినగృహమునకు 80 సంవత్సరము లాయువు కలిగియుండును.

లగ్నేభృగౌపుత్రగేజ్యే షష్ఠేభౌమే తృతీయగే
రవేయశ్యగృహారంభే సచతిష్ఠేచ్ఛతద్వయమ్. 25

25 లగ్నమున శుక్రుడు, పుత్రస్థానమున గురుడు, 6ట అంగారకుడు తృతీయమున రవి యుండిగా ప్రారంభింపబడినగృహము రెండువందల సంవత్సరము లాయువు కలిగియుండును.

లగ్నస్థౌ గురుశుక్రేచ రిపురాశిగతేకుజే
సూర్యేలాభగతేయస్యద్వి శతాబ్దనితిష్ఠతి. 26

26 లగ్నమున గురుశుక్రులును, 6ట కుజుడును 11ట రవియును ఉండగా నిర్మింపబడిన యిల్లు రెండువందలేండ్లాయువు కలిగియుండును.

స్వోచ్ఛస్థోనాభృగుర్లగ్నే స్వోచ్ఛేవే సుఖస్థితే
స్వోచ్ఛేలాభగతేమందీ సహస్రాణాం సమాస్థితిః. 27

27 శుక్రుడు తనయుచ్చయందుగాని, లగ్నమునందుగాని గురుడు తన ఉచ్ఛస్థానమున (కర్కాటకమున) నాల్గింటను, శని తన ఉచ్ఛరాశియందేకాదశమునను ఉండగా ప్రారంభింపబడిన గృహము సహస్రవర్షములు (వేయేండ్లు) ఆయువు కలిగియుండును.

స్వోచ్చేస్వభవనేసౌమ్యైర్లగ్నస్థైర్వాపికేంద్రగైః
ప్రారంభఃక్రియతేయస్య శతద్వయం సతిష్ఠతి. 28

28 శుభగ్రహములు లగ్నమందుగాని కేంద్రములందుగానివుండి, (1-4-7-10 స్థానములు కేంద్రములు) అవి తమ తమ స్వగృహములుగాని ఉచ్ఛస్థానములుగాని యైనచో అట్టివేళ ప్రారంభింపబడిన గృహము 200 సంవత్సరము లాయువు కల్గియుండును.

కర్కలగ్నగతేచంద్రే కేంద్రస్థానేచవాక్పతిః
మిత్రస్వోచ్చస్థితైః ఖచ్ఛైర్లక్ష్మీ స్తస్యచిరంభవేత్. 29

29 చంద్రుడు కర్కాటకలగ్నమునందును, కేంద్రములందు బృహస్పతియును, తక్కినగృహములు తమతమ మిత్రక్షేత్రములందు ఉచ్ఛకేంద్రములందును ఉండగా గృహప్రారంభ మొనరించినచో అట్టిగృహమున సంపద స్థిరముగానిలుచును.

ఇజ్యోత్తరాత్రయా, హింద్రువిష్ణుధాత్రృ, జలోడషు
వరుణాసహితేష్వేషు కృతం గేహం శ్రియాయుత 30

30 పుష్యమి, ఉత్తరాత్రయం, ఆశ్లేష, మృగశిర, శ్రవణం, రోహిణి, పూర్వాషాఢ, శతభిషం అను నక్షత్రములందు గృహనిర్మాణముచేసిన యెడల ఆగృహము సంపదతో తులదూగుచుండును.

ద్విదైవత్వాష్ట్రివార శరుద్రాదితి వసూడాషు
శుక్రేణ సహితేష్వేషు కృతంధాన్య ప్రదం గృహం 31

31 విశాఖ, చిత్త, శతభిషం, ఆర్ద్ర, పునర్వసు, ధనిష్ఠ యీనక్షత్రములందు శుక్రుడుండగా గృహనిర్మాణముచేసినయెడల అట్టిగృహము

ధాన్యసమృద్ధికలిగియుండును. (కొందరు ఈనక్షత్రములతో కూడిన శుక్ర వారమునాడు గృహమునిర్మించిన నీఫలములు కలుగునెదరు.)

హస్తార్యమత్వాష్ట్రదస్రచాణురాధోడుభేషుచ
బుధేనసహితేష్వేషు ధనపుత్రసుఖప్రదం 32

32 హస్త, ఉత్తర, చిత్త, అశ్విని, అనూరాధనక్షత్రములందు బుధుడుండగా నిర్మించినగృహము ధనపుత్రసుఖముల కలుగజేయును. (కొందరీనక్షత్రములతో కూడిన బుధవారమునాడు గృహనిర్మాణముచేసిన పైఫలములు కలుగునెదరు)

సుయోగాః - (దుర్యోగములు)

శత్రుక్షేత్రగతైః ఖలైర్నీచస్థైర్వాపరాజితైః
ప్రారంభేయస్య భవనే లక్ష్మీర్న, స్య వినశ్యతి 33

దుర్యోగములు.

33 గృహనిర్మాణలగ్నమునందు శత్రుక్షేత్రగతులు, నీచయందున్నవారు, పరాజితులు అగు గ్రహములుండినయెడల ఆయింట నివసించువారలకు లక్ష్మీనశించును.

ఏకోపిపరభాగస్థో దసమే సప్తమేపివా
వర్ణాధిపే బలైహీనేతద్గృహం పరహస్తగం 34

34 ఒకగ్రామమెద్దియైనను (శుభుడుగాని పాపుడుగాని) శత్రునరాంశ మునుపొంది నిర్మాణలగ్నమునకు 7 ట గాని 10 ట గాని యుండగను, వర్ణాధిపతి బలహీనుడై యుండగను గృహనిర్మాణము చేసినయెడల ఆయిల్లు పరహస్తగతమగును.

పాపాంతరగతే లగ్నేనచసౌమ్యయుతేక్షితే
అష్టమస్థైర్కపుత్రేద ఆశీత్యబ్దాద్విహన్యతే 35

35 లగ్నము పాపగ్రహామధ్యమందుండిన శుభగ్రహాములచేకూడ బడక చూడబడకపోయినయెడలను, 8 ట రవియున్నను నిర్మింపబడిన గృహాము 80 సంవత్సరములలోపున నశించును.

మందేలగ్నగతేచైవకుజే సప్తమసంస్థితే
శుభైరవీక్షితేవాపి, శతవర్షాణిహన్యతే 36

36 నిర్మాణలగ్నమున శనియును, 7 ట కుజుడును, యుండి శుభగ్రహాములచే చూడబడకపోయిన యెడల, నిర్మింపబడిన గృహాము 100 సంవత్సరముల లోపున నశించును—

లగ్నగేశశిసక్షీణె మృత్యుస్థానేచ భూసుతే
ప్రారంభః క్రియతే యస్యశీఘ్రం తద్ధివినశ్యతి. 37

37 లగ్నమున క్షీణచంద్రుడును, 8ట కుజుడును ఉండగా ప్రారంభింపబడిన గృహాము శీఘ్రముగా నాశనము పొందును.

దశాపతౌబలైర్హీనేవర్గనాథేతథైవచ
పీడితర్క్షగతేసూర్యేన విదధ్యాత్కదాచన. 38

38 దశానాధుడును, వర్గనాధుడును బలహీనులగుచుండగా పీడిత నక్షత్రమందు సూర్యుడుండగా నెన్నడును గృహారంభము చేయరాదు.

పితృమూలేజ్యభాగ్యార్క పౌష్ణభేషుచయత్కృతం
కుజేనసహితేష్వేషుగృహం సందహ్యతేగ్నినా. 39

39 మఖ-మూల, పుష్యమి-పూర్వఫల్గుని-హస్త-రేవతీ నక్షత్రములందు కుజుడుండగా నిర్మింపబడిన యిల్లు అగ్నిచే దహింపబడును.

మూలంచరేవతీచైవకృత్తికాషాఢమేవచ
పూర్వాఫాల్గుణహస్తాచ మఘాచైవతాసప్తకం. 40

మూల, రేవతీ, కృత్తికా, పూర్వాషాఢ పూర్వఫల్గుని-హస్తా-మఖ అను నీయేడునక్షత్రములలో నొకదానియందు అంగారకుడు వుండగా, మంగళవారమున ప్రారంభింపబడినయిల్లు కాలిపోవును. యజమానుని పుత్రులకు నాశము కలుగును.

ఏషుభౌ మేనయు క్తేషువా రేతస్త్యైవనేశ్మయత్
అగ్నివాదహ్యా తే కృత్స్నంపుత్రనాశః ప్రజాయ తే. 41
అగ్నినక్షత్ర గేసూర్యేచంద్రేవాత్రసంస్థితె
నిర్మితమ్మందిరంనూనమగ్ని నాదహ్యా తేబిగాత్. 42

41-42కృత్తికానక్షత్రమున సూర్యుడుగాని చంద్రుడుగాని యుండగా ప్రారంభింపబడిన గృహము అచిరకాలములో నగ్నిదగ్ధమగును.

జ్యేష్టానురాధ కేచై వభరణి స్వాతీపూర్వభే
ధనిష్ఠాష్వపిబుక్షేషుశని స్త్వష్టేద్దినశ్చ చ. 43

43 అనూరాధ-జ్యేష్ఠ-భరణి-స్వాతి-పూర్వాషాఢా-ధనిష్ఠ అను6నక్షత్రములలో నొకదానియందు శనియుండగా శనివారమున నిర్మింపబడిన యింటికి 'కృష్ణ' అనిపేరు.

కృష్ణోనామతః ప్రోక్తో ధనధాన్యాదికేగృహే 44
పుత్రేజా తేధనాతస్మిన్ గృహ్యా తే యక్షరాక్షః

44 ఆయింట ధనధాన్యాదులున్నను, ఆధనము ననుభవమును యజమానునిపుత్రులు యక్షరాక్షసులచే పీడింపబడెదరు.

ప్రాసాదే ప్వేనమె వంశ్యాద్వాపీకూపేషుచై వహి
తస్మాద్విచార్యకుర్వీతగృహారంభేశుభేప్సునా. 45

45 ఇట్టికాలమునందు ప్రాసాదమునుగాని, వాపీకూపాదులనుగాని నిర్మించినను పైనచెప్పినఫలితమే కలుగునుగాన గృహారంభాదు లొనర్చునపుడు బాగుగాయోచించి మంచివేళప్రారంభింపవలెను. మకర, వృశ్చిక, కర్కాటకలగ్నములందు గృహారంభ మొనర్చిన గృహకర్తకు నాశనమును

నాశందిశంతి మకరాళికుళీరలగ్నే మేషేఘటే ధనుషికర్మసుదీర్ఘసూత్రమ్, కన్యార్ఝషేమిధునగేధ్రువమర్థలాభం జ్యోతిర్విదః కలశంసింహావృషేషుసిథం. 46

మధ్యాహ్నేతుకృతువాస్తుర్విత్తవివాశదం
మహానిశాస్వపితథానం ద్వాయోస్తైనకారయేత్. 47

46-47 మధ్యాహ్నకాలమున గృహారంభము వేరే శంఖుస్థాపన మొనర్చినచో కర్తకు ధనహాని సంభవించును. సంధ్యాకాలములందు అర్ధరాత్రియందునుకూడ యిట్టిఫలమునే యిచ్చును. కావున యెన్నడును పైనచెప్పినకాలములందు గృహారంభణాదులు చేయరాదు.

అథ భావ ఫలాని

(నిర్మాణలగ్నాది ద్వాదశస్థానములందలి గ్రహముల ఫలములు)
లగ్నేర్కేవజ్రపాతస్స్యాత్సోమేశహానిశ్చశీతగా
మృత్యుర్విశ్వంభరావృత్తేదారిద్ర్యం రవినందనా. 48
జీవేధర్మార్థకామాస్స్యుఃపుత్రోత్పత్తిశ్చభార్గవే
చంద్రజేకుశలాశక్తిర్వ్యావదాయుః ప్రవర్తతే. 49

48-49 గృహారంభసమయమందలి గ్రహములఫలములు గృహారంభలగ్నమున రవియున్న వజ్రపాతము, చంద్రుడు ధనహాని, కుజుడు మరణము, శని దరిద్రము, గురుడు ధర్మార్థకామములు, శుక్రుడు పుత్రలాభము; బుధుడు, బుద్ధికుశలత నొసగెదరు.

ద్వితీయస్థేరదాహానిశ్చంద్రే శత్రుక్షయంభవేత్
భూమిజేబంధనంప్రోక్తంనానావిఘ్నానిభానుజే. 50

50 నిర్మాణలగ్నమునకు ద్వితీయమున సూర్యుడును, హాని, చంద్రుడును, శత్రుక్షయము కుజునివలన బంధనము, శనియున్న, అనేకవిఘ్నములును కలుగును.

బుధేద్రవిణసంపత్తిర్గురౌ ధర్మాభివర్ధనం
యథాకామవినోదేన భృగౌకామం ప్రజేత్ఫలమ్. 51

51 బుధుడు నిర్మాణలగ్నమున రెండింటనున్న బోధనలాభమును, గురుడున్న ధర్మాభివృద్ధియును, శుక్రుడున్న కామవినోదములు మొదలుగాగల కోర్కెలనుయిచ్చును.

తృతీయస్థేషుపారేషుసౌమ్యేష్వపి తేషతః
సిద్ధిస్స్యాదచిరాదేవయథాభిలషితంప్రీతి. 52

52 నిర్మాణలగ్నమునకు మూడింట శుభులుగాని, పాపులుగాని యున్నచో యజమానునకు సర్వవిధములగు కోరికలును అచిరకాలముననే సిద్ధింపజేయుదురు.

చతుర్థస్థానగేజేవేపూజా సంపద్యతే నృపాత్
చంద్రజేచార్థలాభస్స్యాద్భూమిలాభశ్చభార్గవే. 53

53 నిర్మాణలగ్నమునకు 4ట గురుడున్న రాజసన్మానమును, బుధుడున్న ధనలాభమును, శుక్రుడున్న భూలాభమును కలుగజేయును.

వియోగస్సుహృదాంభానౌ మంత్రభేదామహీసుతే
బుద్ధినాశోనిశానాథే సర్వనాశోర్కనందనే. 54

54 సూర్యుడున్న మిత్రవియోగమును, కుజుడున్న మంత్రభేదమును, చంద్రుడున్న బుద్ధినాశనమును, శనియున్న సర్వనాశనమును కలుగజేయును.

పంచమేతు సురాచార్యే మిత్రంవసుధనాగమః
శుక్రేపుత్రసుఖావాప్తిరత్నలాభస్తథేందుజే. 55

55 గృహనిర్మాణలగ్నమునకు అయిదవయింట గురుడున్నచో మిత్రపశు ధనములనొసగును, శుక్రుడున్న పుత్రులను సుఖమును కలుగజేయును, బుధుడున్న రత్నలాభమును కలుగజేయును.

సుతదుఃఖం సహస్రాంశౌ శశాంకేకలహః స్మృతః
భౌమేకార్యవిరోధే స్యాత్సౌరేబంధువిమర్దనమ్. 57

57 సూర్యుడున్న పుత్రదుఃఖమును, చంద్రుడున్న కలహమును, కుజుడున్న కార్యవిమోచమును, శనియున్న బంధువర్గము కల్గును.

షష్టస్థానగతె సూర్యేరోగనాశం వినిర్దిశేత్
చంద్రేపుష్టిః కుజేప్రాప్తిః సౌరే శత్రుబలక్షయః 58

గురౌమంత్రోదయః ప్రోక్తో భృగౌవిద్యాగమోభవేత్
సమ్యగ్జ్ఞానార్థకౌశల్యం నక్షత్రపతినందనే 59

58-59 షష్ఠస్థానమున రవియుండిన రోగనాశము, చంద్రునివలన పుష్టి, కుజునిచేప్రాప్తి, శనిచే శత్రునాశము, గురునివలన మంత్రసిద్ధి, శుక్రునివలన విద్యాలాభము, బుధునివలన మంచిజ్ఞానము, ధనము, బుద్ధికుశలతయును కలుగును.

సప్తమస్థానగేజీవేబుధే దైత్యపురోహితే
గజరాజధరిత్రీణాం క్రమాల్లాభం వినిర్దిశేత్ 60
భాస్కరేకీర్తిభంగస్స్యాత్కుజే విపదమాదిశేత్
హిమదౌక్లేశ ఆయాసః పతంగేవ్యంగతాభయా 61

60-61 నిర్మాణలగ్నమునకు సప్తమమునందు గురు, బుధ, శుక్రులున్నచో వరుసను గజాశ్వభూలాభముల కలుగజేయుదురు.

సూర్యుడున్న కీర్తిభంగము కల్గును. అంగారకునివలన ఆపదకల్గును. చంద్రుడున్నచో ఆయాసము, విచారము కలుగును. శనివలన వ్యంగతా భయములు కలుగును.

వైధనేచసహస్రాంశౌ విద్విపోజనితాపతః
హానిశ్శీతమయూఖేచభౌమే సౌరౌచ రుగ్భయం 62
బుధేమన ధనప్రాప్తిర్జీవేచ విజయోభవేత్
శుక్రేస్వజనభేదస్స్యాన్మంత్రజ్ఞస్స్యాన దేహినః 63

62-63 గృహారంభలగ్నమునకు అష్టమమునందు రవియున్నచో ఆపదలును, చంద్రుడున్న హాని, కుజుడుగాని శనిగానియున్నచో రోగభయమును, బుధుడున్న మానధనలాభములును గురుడున్న విజయము, శుక్రుడుండిన స్వజనభేదమును, మంత్రప్రాప్తియు కలుగును.

వాగీశేనవమస్థానేవిద్యాభోగాదినందినమ్
బుధే వివిధభోగానిజీవేచ విజయోభవేత్ 64

64 నిర్మాణలగ్నమునకు తొమ్మిదవయింట బృహస్పతియున్నవిద్యా, భోగములచేత ఆనందమును, బుధుడున్న వివిధములగు భోగములును, శుక్రుడున్న విజయమును కలుగును.

చంద్రేధాతాక్షయః ప్రోక్తోధర్మహానిశ్చభాస్కరే
కుజేబార్థక్షయోవిద్యాద్రవిజేధర్మదూషణం. 65

65 మఱియును భాగ్యస్థానమునందు చంద్రుడున్న ధాతుక్షయమును రవియున్న ధర్మహానియును కుజునిచే ధనక్షయమును, శనివలన ధర్మ దూషణమును కలుగును.

దశమస్థానగే శుక్రేశయనాసనసిద్ధయః
సురాచార్యేమహాత్సౌఖ్యం, విజయః స్త్రీధనంబుధే. 66
మార్తండేసుహృద్వృద్ధిశ్చంద్రేశోకవివర్జనం
భౌమేరత్నాగమః ప్రోక్తః కోణాక్రిర్తివిలోపనం 67

66, 67 గృహారంభలగ్నమునకు పదియవస్థానమున శుక్రుడున్నచో శయ్యాసనాదిసుఖములును, దేవగురుడున్నయెడల గొప్పసౌఖ్యమును, బుధుడున్న స్త్రీ ధనములును, విజయమును, రవియున్న స్నేహితుల వృద్ధియు, చంద్రునివలన శోకనాశనమును, అంగారకుడున్నచో రత్న లాభమును, శనియున్న దుష్కీర్తియుకల్గును.

లాభస్థానేషు సర్వేషు లాభస్థానం నిర్దిశేత్
వ్యయస్థానేషు సర్వేషు వినిర్దిశ్యోవ్యయస్తథా. 68

68 ఏకాదశస్థానమునందు సర్వగ్రహములును లాభమును, వ్యయ స్థానమందున సర్వగ్రహములును ధనవ్యయమును కలుగజేయును.

స్వోచ్ఛేపూర్ణబలః ప్రోక్తఃపాదోనం స్వర్క్షగోగ్రహః
స్వత్రికోణేర్ధఫలదః, పాదమిత్రగృహాశ్రితః. 69
సమక్షేరిపురాశౌచ సమకష్టఫలేగ్రహీ
నీచస్థానిష్ఫలః ప్రోక్తోవర్గేసత్ఫలదఃస్వతః 70

69 70 తమ యుచ్చస్థానమునందున్న గ్రహములు తా మిచ్చుఫలము పూర్ణముగను స్వక్షేత్రమందలి గ్రహములు ముప్పాతికెపాలును, తమ తమత్రికోణములందుండు గ్రహములు సగపాలుఫలమును, మిత్రగృహ గతులగు గ్రహములు పాతికపాలును, సమరాశియందలి గ్రహములు సమఫలమును, శత్రురాశిగతులగు గ్రహములు కష్టమును యిచ్చెదరు. నీచస్థానమందలిగ్రహము ఫలితమునీయజాలదు. స్వవర్గములందలి గ్రహములు మంచిఫలము నొసగును.

ఇతివాస్తుశాస్త్రేతృతీయోఽధ్యాయః 71

ఇది వాస్తుశాస్త్రమునందు తృతీయాధ్యాయము ముగిసెను.

## చ తు ర్ద శ గృ హ భే ద ము లు.

చతుర్దశవిధాఃప్రోక్తాః గృహాశ్చోత్తమమధ్యమాః
నిందితాశ్చప్రమాణాంచ కథయామి సమాతః. 1

1 గృహములు ఉత్తమ-మధ్యమ-అధమనిందితములయినవి పదు నాల్గు విధములుకలవు. వానివివరములు తెలిపెదను.

గృహాంతద్వివిధం ప్రోక్తం శరీరంతు పృథగ్విధమ్
శరీరంతు గృహాన్నామ శయ్యాశయన చక్రకే. 2

2 గృహము రెండువిధములయినదిగా చెప్పబడినది. శరీరమనియొక టియు, దానికంటె వేరైనది రెండవదియు శరీరనామక గృహాశయ్యా శయనచక్రములందు తగినది.

## శ య్యా మా న ల క్ష ణ ం.

శయ్యామానం స్వదాహేన సమంకార్యం సుఖేప్సునా
ఏకాశీత్యంగుళాశయ్యానవత్యంగుళసమ్మితా. 3

3 సుఖమును కాంక్షించు మానవులు తమశరీరముతో సమమగు పొడవుగా శయ్యను (మంచము) నిర్మించవలెను. మంచముపొడవు 81 అంగుళములుగాని 90 అంగుళములుగాని యుండవలెను.

తదర్థేనచవిస్తీర్ణా పాదుకావ్యుద్యతాంగుళా
ఆసనంతుప్రకర్తవ్యం శయ్యావిస్తారమానకం. 4

4 శయ్యావిస్తీర్ణము (వెడల్పు) పొడవునందు సగమైయుండవలెను. పాదుకలు (మంచముకోళ్ళు) వెడల్పునందు సగమువెత్తుకలవై యుండవలెను. శయ్యావిస్తారము మానముచే ఆసనముల నిర్మించవలయును.

విస్తారం పాదహీనంతు తద్విస్తారం ప్రకల్పయేత్
ఉపానవచో ప్రకర్తవ్యా స్వపాదప్రమితౌతథా. 5

5 పాదహీనమగు విస్తారమైనను కల్పించవచ్చును. అనగాయిది వరలో చెప్పబడిన 81—90 అంగుళముల విస్తారములో నాల్గవభాగము తగ్గించియైనను విస్తారమేర్పరచి, తదర్థముగా విస్తీర్ణము కల్పించవలయునని భావము. పాదరక్షలు, స్వపాదప్రమాణముకలవై యుండవలెను.

పాదుకేపితథాకార్యే అన్యథాదుఃఖశోకదా
అష్టాంగుళేనమానేన శయ్యామానం ప్రకల్పయేత్. 6

6 పాదుకలు వేరురీతిగా నిర్మించినచో దుఃఖశోకములు కలుగ జేయును. అష్టాంగుళమానముచేత శయ్యలను కల్పించవలయును. అనగా యభీష్ట గుణితాంగుళమానముచేత శయ్యాదుల కొలువవలయునని గూఢార్థము.

అథవాహ్యపరాప్రోక్త నృపాణాం కామ్యమిశ్చితాం
శతాంగుళాన్నృపాణాంతు మహతీ పరికీర్తితా. 7

7 కోరికలు నెరవేరవలయునను నృపులకు మహతియను నూరంగుళముల పొడవుగలశయ్యను కల్పించవలయును.

కుమారాణాంతునవతిఃస్యా, షడ్నామమంత్రిణాం
సాద్వాదశోనావలయుపర్యంకోపరికల్పితా. 8

8 రాజకుమారులకు 90 అంగుళములును మంత్రులకు 84 అంగుళములును గల శయ్యలను కల్పించవలెను.

మరియును వలయాకారమగు పర్యంతమైనచో 18 అంగుళముల ప్రమాణము కలదై యుండవలెను.

పురోహితానాంచతథాహీనాధృత్యంగుళై స్తతః
అర్ధంతతోష్టాంశహీనం విష్టంభఃపరికీర్తితా. 9

9 పురోహితులకు ధృత్యంగుళములు తక్కువగానుండెడి శయ్యను నిర్మించవలెను. అందు అర్థభాగముకంటె అష్టాంశ 1/8 తక్కువగా విష్టంభముండవలెనని చెప్పబడినది.

ఆయామాత్ర్యంశదూనాంతు పాదోచ్ఛ్రాయంతునిర్దిశేత్
సర్వేషాంచైవవర్ణానామేకాశీతిమితాస్మృతాః 10

10 శయ్యయొక్క ఆయామమునందు త్రిభాగము 1/3 తో సమమగుయెత్తు (మంచముకోళ్ళుయెత్తం) కలిగివుండవలెను. (పొడవునందు మూడవవంతుయెత్తు కలిగివుండవలెను.) సర్వవర్ణములవారికిని 81 అంగుళముల ప్రమాణము గలశయ్య ప్రశస్తమైనది.

సామంతానాంతునవతిః స్యైకాసీతిమితాతథా
స్వదేహాన్నాతిదీర్ఘాసవిస్తారతయైవచ. 11

11 సామంతుల శయ్యాప్రమాణము 90 లేక 81 అంగుళములు కలిగియుండవలెను. తనశరీరముకంటె మిక్కిలి పొడవుగాగాని మిగుల వెడల్పుగాగాని యుండరాదు.

హీనారోగప్రదాదీర్ఘాదుఃఖదాశుఖదాసమా
పాషాణైర్నిర్మితం యత్తుదద్గృహంమందిరం స్మృతం 12

12 పొడవు తక్కువగానున్న రోగమును, హెచ్చుగానున్న దుఃఖమును సమముగానున్న సుఖమును కలుగజేయును. రాతితో కట్టబడిన యింటికి మందిరమని పేరు.

పక్వేష్ట, కం వాస్తువామభవసంల్లిప్తముత్తమా
అనిష్టకైస్సుమనంతుసుధారంకర్దమేనతు. 13

13 పండిటుకలతో కట్టబడిన భవనము 'వాస్తునామకము' అది హితము. ఉత్తమము అయినది. పండిటుకలుగాక పచ్చిటుకలతో కట్టిన యింటికి సుమనమని పేరు. కర్దమముతో కట్టిన యింటికి సుధారమని పేరు.

మానస్యంవర్ధితంకాష్ఠై ర్వేత్రైశ్చచందనంస్మృతం
వస్త్రైశ్చవిజయంప్రోక్తం రాజ్ఞాం శిల్పివికల్పితం. 14

14 కాష్ఠములచే నిర్మింపబడిన యిల్లు మానస్యమనియు నువర్ధితమనియును చెప్పబడును. వేత్రములచేత నిర్మింపబడినది చందనమని చెప్పబడును. వస్త్రములకే నిర్మింపబడినది. విజయమనబడును. యియ్యవి రాజులకు శిల్పులచే నిర్మింపబడుచున్నవి.

కాలమేతిచవిజ్ఞేయమష్టమంతృణ జాతిభిః
ఉత్తమానిచ చత్వారిగృహాణిగృహామేధినాం. 15

15 తృణజాతులచే నిర్మింపబడినయిల్లు యెనిమిదవ విధమైనది దీనికి కాలమనిపేరు. గృహపతికి నాల్గువిధములగు గృహములు ఉత్తమములయినవి.

సౌవర్ణం రాజతంతామ్రమయాయ సంచప్రకీర్తితం
సౌవర్ణంతుకరన్నామరాజతం శ్రీభవంతథా. 16

16 సువర్ణ, రజిత, తామ్ర, ఆయస నిర్మితములు నాల్గువిధములు. సువర్ణముచే నిర్మింపబడిన గృహమునకు కరమనిపేరు. రజితమయిన గేహమునకు శ్రీభవమనిపేరు.

తామ్రేణసూర్య మంత్రంతు చండనామతథాయసం
దేవదానవగంధర్వయక్షసపన్న గాః. 17

17 రాగిచే నిర్మింపబడిన యింటికి సూర్యమంత్రమనిపేరు. ఆయస గృహమునకు (యినుముతో కట్టబడినది) చండమనిపేరు. దేవ దానవ యక్ష రాక్షస గంధర్వ పన్నగు లీనాల్గు విధములగు గృహములందు వరుసను నిర్మింపదగినవారు.

ద్వారస్తైతె ప్రకారాస్తు గృహాణాం నియతాస్మృతాః
జాతుషం, త్వతిలంనామ, ప్రాయువంవారిబంధకమ్. 18

18 ఇదివరలో చెప్పబడిన ఎనిమిదివిధముల గృహములును, యీ నాల్గువిధముల గృహములును కలిసి పండ్రెండువిధములగుచున్నవి. లక్కచే నిర్మింపబడిన యింటికి అనిలమనిపేరు. జలబంధన గృహమునకు ప్రాయువమనిపేర్లు.

ఏవంసర్వాసుజాతీషుగృహాణిచ చతుర్దశ
చత్వారశ్చోత్తమాయేచతే గృహావర్ణపూర్వకాః 19

19 ఈరీతిని అన్నిజాతుల గృహములును పదునాల్గు తెరగులైనవి. అందు నాల్గు ఉత్తమములు. అయ్యవి బ్రాహ్మణాదివర్ణములకు తగినవి.

శుభదాబ్రాహ్మణాదీనాంసర్వేషామపిశోభనాః
ఉత్తమాశ్చర్ధకావేషుస్థాప్యాశుద్ధవిధానతః. 20

20 యీ చెప్పబడినవి బ్రాహ్మణాదులగు సకలవర్ణములవారికిని శుభము కలుగజేయును. మరియును శుభకాలమునందు, శుద్ధవిధానమున నిర్మింపబడిన గృహములు ఉత్తమమైనవి.

నిర్మాణమునకు కాలశుద్ధితోబనిలేని గృహములు.

కాష్ఠాదికృతగేహేషుకాలాపేక్షాంనకారయేత్
తృణదారు గృహారంభేతికల్పంనైన కారయేత్. 21

21 కాష్టాది గృహనిర్మాణమునకు కాలశుద్ధితో పనిలేదు. తృణదారు గృహారంభమునకు కాలశుద్ధితోపనిలేదు.

సావర్ణాదిగృహారంభే మాసదోషోనవిద్యతే
పంచాంగశుద్ధికాలేతు నక్షత్రసింహాపోషకే 22

22 సువర్ణాదిగృహములను నిర్మించుటకు మాసదోషములేదు. పంచాంగశుద్ధికాలమందు అనగా తిథివారనక్షత్రయోగకరణములు శుభమై

నచో నిర్మాణముచేయవచ్చును. చైత్రమాసమును, సింహాపుష్యమును కూడవు.

ప్రవేశనంచకర్తవ్యం మహోత్సవదినేతథా
పక్వేష్టకానిర్మితేత్ శిల్పమానం ప్రవక్ష్యతే 23

23 ఇట్టిగృహములలో ప్రవేశముకూడ మహోత్సవదినమున చేయ వచ్చును. పండిటుకలచే నిర్మింపబడినయింటిని శిల్పిమానముచే నిర్మించ వలెను.

మా న ని ర్ణ య ము.

కాష్టాదినిర్మితేగేహ స్తంచ మానం ప్రచక్ష్యతే
సౌవర్ణాదికేహ స్తమానం యూత్ మాద్యేవ కించన 24

24 కాష్టాదినిర్మితమగు గేహమునకు స్తంభమానము చెప్పబడినది. సువర్ణాదిగృహములకు హ స్తమానము చెప్పబడినది.

పాదుకోపానహాకార్యే అంగుళస్య ప్రమాణతః
మంచాదికంచాసనంచ అంగుళేనై వకారయేత్ 25

25 అంగుళమానముచే పాదుకోపానహములు చేయవలెను. మంచ ములు, ఆసనములుకూడ అంగుళమానముచేతనే చేయవలెను.

ప్రతిమాపీఠికాబాపి లింగంవా స్తంభమేవనా
గవాక్షాణాం ప్రమాణంచ సిలామానం తథైవచ 26

26 ప్రతిమలు, పీఠములు, లింగములు, స్తంభములు, గవాక్షలు మొదలగునవి శిలామానముచేత నిర్మించవలెను.

ఖడ్గచర్మాయుధాదీ ప్రమాణం చాంగుళానిచ
విషమాశ్శుభదాః పుంసాం సమాస్సౌఖ్య వినాశకాః 27

27 ఖడ్గములు, చర్మములు మొదలగు ఆయుధములు అంగుళమాన ముచే చేయవలెను. పురుషులకు విషమాంగుళములను శుభమును కలి గించును. సమాంగుళములయిన సౌఖ్యనాశనము కలిగించును.

## అంగుళభేదములు.

అంగుళస్య ప్రమాణంతు కథయామి సమానతః
నవాష్ట సప్తాషట్ పూర్వా అంగుళాః పరికీర్తితాః 28

28 ఇటుపై సంగ్రహముగా అంగుళప్రమాణమును తెలిపెదను. తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు అను అంగుళములు పూర్వము చెప్పబడినవి.

త్రివిధస్యాపిహ స్తస్య ప్రత్యేకం కర్మదర్శితం
గ్రామఖేటపురాదీనాంవిభాగో యమవి స్తరాత్. 29

పరిఖాద్వారరథ్యాశ్చ స్తంభాః ప్రాసాదవేశ్మనాం
తేషాన్నిర్గమమార్గేచసీమాంతే అంత్రాంతరాణిచ. 30

దిశాంతరవిభాగాశ్చవస్త్రాయో ధనయో స్తథా
అధ్వఃపరిమాణంచ క్రోశగవ్యూతియోజనైః. 31

29, 31 ప్రత్యేకముగా కొన్నికొన్నిపనుల కొకొక్కహ స్తముచొప్పున మూడువిధములగు హ స్తములు చెప్పబడినవి. గ్రామ, ఖేట, పురాది నిర్మాణములును, పరిఖా, ద్వార, రథ్య, సంభప్రాసాద, గృహములు వీసమార్గములు, నిర్గమములు మొదలుగాగల విభాగదిగ్విభాగములు, అంతర్విభాగములు, వస్త్ర, ఆయ, ధనమార్గవిషయములందును క్రోశ, గవ్యూతి, యోజనాదులచే తెలుసుకొనవలెను.

ఖాతక్రకచరాశీచప్రాసాదాయ నమాపనమ్
నవయాహాంగుళేహ స్తే తస్యమానం ప్రచక్షతే. 32

32 ఖాతము, క్రకచము, రాశి, ప్రాసాదములను నవయవాంగుళ హ స్తమానము మాపనమొనర్చవలెను.

అయోధనానిచర్మాణితథాచండాయుధానిచ
వాపీప్రమాణానితథాచ గజవాజినామ్, 33

ఇత్యుయం(త్రారఘుంటాశ్చహలయూప యుగధ్వజమ్
అతోయానిచనాదశ్చ శిల్పినాం వాప్యుపస్కరమ్. 34

33, 34 ఆయోధనములు, చర్మములు, చండాయుధములు, గజములకును, వాపీకూపాదులకును, చెరకుగానుగ, అరఘుంట, నాగలి, యూపము, ధ్వజము, నావ మొదలగువానికి శిల్ప్యుపస్కరముకలిగియుండుట సర్వోత్తమమైనది.

పాదుకేవదశీచ్ఛత్రం ధర్మోద్యానానిచైవహి
మాత్రాష్టయవహస్తేన నచదం దాశ్చమాపయేత్. 35

35 పాదుక, వదశి, ఛత్రము, ధర్మోద్యానములు మొదలగువానిని అష్టయవాంగుళమానమున కొలువవలెనుగాని దండమానముచే మాపన మొనర్పరాదు.

జాలంధరేహస్తసంఖ్యాఽవధేచదండకాస్థధా
మధ్యదేశేక్రోశసంఖ్యాద్వీపాంతరే తయోజనః. 36

36 జాలంపరదేశమాన హస్తమానము, అవధదేశమున దండమానము మధ్యదేశమున క్రోశమానము, ద్వీపాంతరములందు యోజమానమును ప్రశస్తములనియును వాడబడుచున్నదనియును తెలియవలెను.

హ స్త మా న ము.

చతుర్వింశత్యంగుళైస్తుహస్తమానం ప్రచక్షతే
చతుర్హస్తోభవేద్దండః క్రోశస్త ద్విసహస్రకం. 37

37 ఇరువదినాలుగు అంగుళము లొకహస్తమనబడును. అట్టి హస్తములు నాలుగైన ఒకదండము. అట్టి దండములు 2000 లొక క్రోశమగును.

చతుఃక్రోశం యోజన తు వంశోదశకరైర్మితః
నివర్తనం వింశతికరైః క్షేత్రం తచ్చచతుష్కరైః. 38

38 నాల్గుక్రోశము లొక యోజన మనబడును. పదిహస్తములొక వంశమగును. యిరువది హస్తములకు నివర్తనమనిపేరు. నాల్గుహస్తము లొక క్షేత్రమనబడును.

శతవేశ్మనిదేశాంశ్చ గృహాదీనాంనివర్తనం
ఏకాసీతి పదేనైవ సర్వం స్థానంచమాపయేత్. 39

39 గృహాదుల కొరకేర్పరుపబడిన ప్రదేశము నూరు భాగములుగా గాని (శతాంఘ్రికవాస్తు) కేకసర్వస్థానములును 81 విభాగములుగాగాని (ఏకాశీతిపదవాస్తు) మాపితము చేయవలెను.

ప్రాసాదాద్వివిధాఃప్రోక్తాశ్చలాః స్థిరతథాస్తథా
మండపాశ్చచతుష్షష్టిః ప్రాకారాదేవతాశ్రయాః. 40

40 ప్రాసాదములు చలములని స్థిరతరములని రెండుభేదములుకలవి. మండపాదులును దేవతాశ్రయప్రాకారములు (దేవాలయప్రదేశము) చతుష్షష్టి పదవిభాగ మొనర్చవలెను.

విశేషాణాపియే భాత్రాతథాయే చాష్టమండపా
చతుష్షష్టిపదేనైవ సర్వానేతాన్నమాపయేత్. 41

41 భాత్రములు అష్టమండపములును విశేషించి షష్టిపదములవాస్తుచే రూపితమొనర్చవలెను.

నగరగ్రామకోటాదిస్థావరాణిచ భూభృతాం
స్థపతిస్థాపితయతి ప్రవిభాగేనమాపయేత్. 42

42 నగరములు, గ్రామములు, కోటలు, మొదలగునవియును ప్రభువులయొక్క స్థిరనివాసాదులును, స్థపత్యాదేశముననుసరించి విభాగము లొనరించి మాపనముచేయవలెను.

శంకువుకొరకు దారువు గ్రహించవలసిన విధము.

స్నిగ్ధాదిభూభాగసముత్థితానాంన్యగ్రోధబిల్వద్రుమఖాదిరాణాం
శమీవటోదుంబరదేవదారు క్షీరస్వరే శోత్థఫలద్రుమాణాం 43

ఉపోషితశ్శిల్పిజనస్తుయేషాం మధ్యాత్తుతీక్ష్ణకుఠారకేణ
ఛింద్యాతతోదిక్పతితోత్తరస్యా శుభేసలగ్నే పరిగృహ్యశంకుమ్ 44
కరప్రమాణాం పరతశ్చతత్రస్తదర్ధమానేనతతోనుగృహ్య
నీత్వానస్యేత్తానిగృహీచతావద్యా వత్ప్రతిష్ఠాం సమశ్చశంకోః 45

**43-45** స్నిగ్ధమగు భూతలమందు మొలిచిన బిల్వ-ఖదిర-శమీ-వట-ఔదుంబర-దేవదారు-క్షీరవృక్షములు-మరియు తనదేశమందలి యితరములగు ఫలవృక్షముల యొద్దకునుబోయి పూర్వదినమున దుపవాసము కల్పించి తీక్షకుఠారధారియగు శిల్పి ఉత్తరదిక్కునందలి కొమ్మను మయముగా ఛేదించి శుభలగ్నమునందు పరిగ్రహించి శంకువృక్షొరకద్దానిని కరప్రమాణముగానైనను, అందర్ధముగానైనను జక్కజేసి తెచ్చి గృహనిర్మాణ ప్రదేశమునందు శంకుస్థాపన కేర్పరచిన కాలమున ప్రతిష్ఠింపవలెను.

శిలానామములు - స్థానములు.

నందంతి శుక్లాకధితేశకోణే, హుతాశనాస్యే శుభగేతిచాన్యా
సుమంగళీ నైఋతిభాగసంస్థా భద్రంకరీమారుతకోణమూతా 46

**46** ఈశానకోణమునందలి శిలను నందయనియును, ఆగ్నేయకోణమునందలి శిలను శుభగాయనియును నైరుతికోణమునందు సుమంగళియనియును వాయువ్యకోణమందు భద్రంకరి యనియునుపేర్లు.

వృషాశ్చపున్నాగపతాంకితానాం నందాదికానాం క్రమశశ్శిలానాం
అఖండితానాం,సుదృఢీకృతానాం,సులక్షణానాం గ్రహణంనిరుక్తమ్ 47

**47** వృషభ-అశ్వ-గజయిత్యాది పతాకములు నందాది శిలలందుంచవలెను. దృఢమైనట్టియు, విరిగిపోనట్టియు, మంచిలక్షణములు కలట్టియు శిలలను మాత్రమే గ్రహింపవలెను.

కూర్మశ్చ శేషశ్చజనార్దనః శ్రీధ్రువశ్చమధ్యేభవనస్యసంస్థాః
నివేశనీయాః క్రమశశ్శిలానాం ప్రపమాణమ తన్మనిభిః ప్రతిష్ఠాం 48

48 కూర్మము-శేషువు-జనార్దనుడు- శ్రీ-ధృవుడు అనువారలు భవన మధ్యమునందుందురు. కనుక శిలలను క్రమముగా నుంచవలెను. కాని ప్రమాణము మునులచేనిట్లు చెప్పబడినది.

శిలాప్రమాణం క్రమశః ప్రదిష్టం వర్ణానుపూర్వేణతథాంగుళానా
అర్ధైకపింశంఘనవిశ్వే నందావిస్తారకేవ్యాసమితందదర్ధం 49

49 వర్ణానుపూర్వకముగా శిలాప్రమాణము చెప్పబడినది. అదెట్లనగా 21-17-13-9 అంగుళములు పొడవును, పొడవులో సగము వెడల్పును గలశిలలు బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులకు వరుసగా ప్రశస్తములు.

తదర్ధమానంత్వధపిండికాస్యా మూర్ధ్వాధికాన్యూనతరానకార్యా
ప్రమాణహీనాసుతనాశకారిణీ, వ్యయం, భ్రష్ట, వివర్ణదేవ 50

50 వెడల్పు నందర్ధభాగము ఎత్తు కలిగియుండవలెను. అంతకు హెచ్చు ప్రమాణముగాగాని,తక్కువ ప్రమాణముగాగాని యుండరాదు. ప్రమాణము తగ్గినదో సుతనాశనమొసంగును. వ్యంగముగానున్న వ్యయాధిక్యమును, వివర్ణముగానున్న భ్రష్టత్వమును కలుగజేయును.

ధనార్తిదాప్రస్తరగేహమానేవార్యాశిలా, శిల్పిజనాను కూలా
పాషాణగేహేకర్తవ్యా శిలాపాషాణసంభవా
శైలజేశైలజాపీఠశ్చేష్టా, కేచెష్టకంస్మృతః 51

51 గృహవిస్తారము ననుసరించి శిల్పిసమ్మతమగు శిలలను గృహనిర్మాణమునందు వినియోగించవలెను. లేకున్న ధనార్తికలుగును. పాషాణనిర్మిత గృహమునకు శిలలు పాషాణమయములుగను శైలజములకు శైలజములుగను, ఇటుక యింటికి యిటుకలు తోడను పీఠముకల్గి యుండవలెను. (శిలయనుమాట సర్వత్రసామాన్యముగా ప్రయోగింపబడినదని గ్రహించవలెను)

శిలాన్యాసాదివిధానము,

శిలాన్యాసాదికోభద్రేమూలపాదోవిధీయతే
పక్వేష్ట, నిర్మితేచైవయిష్ట, కానా.చకారయేత్. 52

52 భద్రనామకగృహమునకు శిలాస్థాపనము మూలపాదమున శుభము. పండితులచే నిర్మింపబడు యింటికి యిటుకలతోడను శిలాస్థాపనము చేయవలెను.

ఇష్టకానిర్మితేగేహే ప్రమాణమిహలక్షయేత్
అపరేషాణాం గృహాణాంతు శిలామానం నచింతయేత్. 53

53 యిటుకలతో నిర్మింపబడు యింటికి ప్రమాణములక్షణము లిచట చెప్పబడుచున్నది. ఇతరములైనగృహములకు శిలామానము యోచింపనక్కరలేదు.

ఆధారభూతాతు శిలాప్రకల్ప్యాదృఢామనోజ్ఞా పరిమాణయుక్తా
సల్లక్షణాచా పరిమాణమానానబాధి కామ్యావతరానకృష్ణా 54

54 ఆధారభూతమగు శిలలు దృఢముగను, మనోజ్ఞములుగను ప్రమాణయుక్తములుగను, సల్లక్షణయుతములుగను యుండవలెను. కథితమానముకంటె న్యూనాధిక్యతలుండరాదు.

ద్వారాధిపాదీన్వతయోగజాశ్వాన్సంపూజనీయాంబవభిన్నమంత్రైః
స్నానార్థమానీయసుతీర్థతోయంతతోపహారైః ప్రతిపూజ్యకుంభం 55

55 ద్వారాధిపతులను - గజా - శ్వాదులును సంపూజించి సమకంతక బలినొసంగవలెను. మరియును వానిస్నానార్థము పవిత్రతోయములదెచ్చి కుంభమును నిల్పి పూజోపహారముల నొసంగవలెను.

ధ్రువేశిలాయాస్తుతతః ఖనిత్వాకుంభం ప్రతిష్ఠాప్యరతాంగుళీయా
విప్రాదిగవర్ణానుతః ప్రశస్త స్తదర్థమానంతు ఒదర్థమానం. 56

56 శిలలు ధృవముగానుండుటకై ఆయాచోట్లుత్రవ్వి పంచాంగుళప్రమాణమగు కుంభమును ప్రతిష్ఠించవలెను. విప్రాదులకు ఉచితమగు ప్రమాణము నుగ్రహించి ఆయాజాతుల కనువగునటుల యొనర్పవలెను.

జలాక్షతవ్రీహీం సపంచగవ్య మద్యాజ్యజాతం పరిపూర్యసమ్యక్
శిలావిన్యాసకాలేతు సంభారాంశ్చోపకల్పయేత్. 57

57 జలము, అక్షతలు, వ్రీహులు, పంచగవ్యము, మధువు, ఆజ్యము మొదలగువానిచే నాకుంభమును నింపవలెను. శిలావిన్యాసకాలమునందు సర్వసంభారములను జాగ్రతపెట్టవలెను.

సముద్రేయానిరత్నాని సువర్ణారజతంతథా
సర్వబీజాని గంధాశ్చకుశాదర్భాస్తథైవచ 58
శుక్లాసు మనసస్సర్పిః శ్వేతంచమధురోచనాః
ఆమిషంచతథా మద్యంఫలాని వివిధానిచ. 59
నైవేద్యార్థంచ పక్వాన్నం వస్త్రాణ్యాభరణానిచ
శ్వేతంపీతం తథారక్తం కృష్ణంవర్ణక్రమేణచ. 60
గంధాగింశ్చైవవస్త్రంచ పుష్పాణిచతిద్రెంచ
వాస్తువిదో విధానజ్ఞైః కారయేత్సు సమాహితః 61

ఇతివాస్తుశాస్త్రేగృహాదినిర్మాణేచతుర్థోధ్యాయః.

58, 61 సువర్ణము, రజతము, సముద్రోద్భవములగు సర్వరత్నములు, సర్వబీజములు, గంధము, కుశలు, దర్భలు, తెల్లనిపూవులు, గోరోజనము, అమిషము, మద్యము, వివిధములగు ఫలములు, నైవేద్యముకొరకు పక్వాన్నమును, వస్త్రాభరణాదులును, శ్వేత, పీత, రక్త, కృష్ణవర్ణములగు దుకూలములును, గంధము, పుష్పములు యిత్యాదులు వాస్తువిద్యావిధానములు తెలిసినవారిచే సమకూర్చబడవలెను.

ఇది విశ్వకర్మవాస్తుశాస్త్రమునందు గృహనిర్మాణప్రకరణమను
నాల్గవఅధ్యాయము సంపూర్ణము.

## వాస్తుదేహలక్షణము.

ప్రోక్తం యద్భవనాసమ్యక్ప్రాసాదానాం యథాక్రమం
అధునాస్త్రోతు మిచ్ఛామివాస్తుదేహస్యలక్షణం. 1

1 భవనాదులయొక్కయు ప్రాసాదాదులయొక్కయు నిర్మాణవిధానమును క్రమముగ జెప్పితిమి. ఇటుపై వాస్తుపురుషుని దేహలక్షణము

వినవలయునని యభిలాష కలిగినది గావున, ఆవిషయము తెలుప వలసినది.

పురాసభగవాన్వాస్తుపురుషః పరికీర్తితః
పూర్వోత్తరముఖో వాస్తుపురుషః పరికల్పితః. 2

2 పూర్వము భగవానుడగు (బ్రహ్మదేవుడు) వాస్తుపురుషుని పూర్వోత్తరముఖము కలవానిగా సృష్టించెను.

దేవైస్సేంద్రాదిభిస్తస్మిన్ కాయే భూమావాని పాతితః
అవాఙ్ముఖో నిపతిత ఈశాన్యాదిశి సంస్థితః. 3

3 ఇంద్రాదిదేవతలు ఆసమయమునందా వాస్తుపురుషుని శరీరమును భూమిపై తలక్రిందుగ పడవైచిరి. అప్పుడు ఈశాన్యదిక్కునకు ఆతని శిరస్సుపడెను.

శిరోభాగేస్థితో వహ్నిర్ముఖే ఆపస్తనే యమః
ఆపవత్సశ్చోత్తరస్యాంతు సవ్యమార్గసమాశ్రితః. 4
పర్జన్యాద్యాస్తథానాసాదృక్ శ్రవోరస్థలాంసగాః
సప్తాశ్చపంచచభుజేవిన్యస్య పురుషోత్తమే. 5
హస్తే సవితాసావిత్రీ వివస్వోథగృహాక్షతః
పార్శ్వేజఠరేపివస్వాంశ్చ ఆస్థితః పరితస్సదా. 6
ఊరూ జానూ జంఘస్ఫిచో యమాద్యైః పరివేష్టితః
ఏతేదక్షిణపార్శ్వస్థాః వామపార్శ్వే తథైవచ. 7
శేషాదండజయంతౌచమేఢ్రే బ్రహ్మహృదిస్థితః
పాదేసమాశ్రిత ఇతిపితృభిః పరివారితః
చత్వారింశత్పంచయుక్తాః పరితోబ్రహ్మణస్తథా. 8

4-8 ఆవాస్తుపురుషుని శిరోభాగమునందు వహ్నియును, ముఖమునం దాపుడును, స్తనములందు యముడును, ఉత్తరభాగమునం దాపవత్సుడును, పర్జన్యాది దేవతలు నాసిక నేత్రకర్ణ అంసస్థలము ఉరస్థలము

లందును పంద్రెండుగురు దేవతలు భుజములందును,హ స్తములందు సవితా సావిత్రులును, పార్శ్వములందు వివిధ గృహాక్షతులును, జఠరమునందు వివస్వతుడును, ఊరువులు, జానువులు, జంఘులు, స్పిచలువినియందు యమాదులు పరివేష్టించియున్నారు. వీరెల్లరు కుడిపార్శ్వమునందలి దేవతలు యిట్లే యెడమపార్శ్వనందుగూడ నాయీదేవతలు కలరని గ్రహించవలెను. పితృగణము పాదములందును, బ్రహ్మహృదయము నందును జయంతాదులు మేఢ్రమందును యీవిధముగా 45 గురు దేవతలుగలరు. వీరలు బ్రహ్మకు పరిధులవలె చుట్టును పరివేష్టించి యున్నారు.

చతుఃషష్టిపదే వాస్తౌ దేవా బ్రహ్మాదయ స్తథా
కోణేషాం ప్రక ర్తవ్యా స్తిర్యక్కోణాష్టగతాద్విజా 9

9 చతుష్షష్టిపదవాస్తు విన్యాసమునందు బ్రహ్మాదిదేవతలు అట్లే యుందురు అనగా ఆయీపైన చెప్పబడినచోట్లనేయుందురు. కోణము లందు అష్టరేఖలచే కోష్ఠముల కల్పించి బహిర్దేవతలకు స్థాననిర్ణయము చేయవలెను.

చతుఃషష్టి పదోవాస్తుః ప్రాసాదే బ్రహ్మణాంస్మృతః
బ్రహ్మచతుష్పదోహ్యత్ర, కోణాద్యర్ధంపదాస్మృతాః 10

10 64 పదములుగలవాస్తు ప్రాసాదనిర్మాణసందర్భమున చేయవలె నని బ్రహ్మచే చెప్పబడినది. అందు బ్రహ్మకు నాల్గుపదములు మాత్రమే యుండును. కోణస్థదేవతలకు అర్ధపదము మాత్రమే యొసగబడును.

షోడశకోణగా, స్యార్ధపదాశ్చాన్యో భయస్థితాః
వింశతిర్ద్విపరాశ్చైవచతుఃషష్టి పదే స్మృతాః 11

11 అర్థపదదేవతలు కోణములందు పదునారుగురు. వీరల కెనిమిది పదములు. రెండేసిపదముల కధిపతులగు దేవతలు యిరువదిమందికి నలుబదిపదములు సార్ధపదము అనగా ఒకటిన్నర పదమున కధిపులగు దేవ

తలు కోణపార్శ్వగతులు ఎనమండ్రుదు వీరలకు పండ్రెండుపదములు బ్రహ్మకు నాల్గుపదములు ఇట్లు చతుష్షష్ఠిపద విభాగము తెలుసుకొన వలెను.

జీర్ణోద్ధారే తథోద్యానే తథాగ్యవానివేశనే
నవప్రాసాద భవనేప్రసాద పరివర్తతే 12

12 జీర్ణగృహమును పునరుద్ధరణనపుడును, ఉద్యాన నిర్మాణకాల మందును, గృహప్రవేశసమయమందును, నూతనగృహప్రాసాద నిర్మాణ కాలములందును, ప్రాసాదపరివర్తనమునందును, ద్వారాభివర్తనాదికాల ములందును బుద్ధిమంతులు ముందుగా వాస్తుశాంతి చేయుటకర్తవ్యము.

ద్వారాభివర్తనే తద్వత్ప్రాసాదే గృహేషుచ
వాస్తూపశమనం కుర్యాత్పూర్వమేవవిచక్షణః 13

13 వాస్తు మండలకోణములందు, యీశానాదికోణములందు ప్రద క్షిణక్రమమున శంకును నాటుట ప్రశస్తము.

వాస్తుమండలకోణేషు యీశానాదిక్రమేణచ
శంకూనాం రోపణం శస్తం ప్రాదక్షిణ్యేనమార్గతః 14

14 వాస్తుకోణములందు శంకువునునిల్పునపు డీశ్లోకమును పఠించ వలెను. దీనియర్థము:—"ఓలోకపాలులారా! అష్టనాగములారా! నా యింటనిలచి నాకు ఆయుర్బలాదుల నొసగుడు"అని ప్రార్థనము.

'విశంతుభూతలేనాథా లోకపాలాశ్చసర్వశపి
అస్మిన్గృహేవతిష్టంతు ఆయుర్బలకరాస్సదా. 15

ప్రాసాదారామవాపీషుకూపోద్యానేషుచైవహి
తన్నామపూర్వకారోప్యాకోణెశంకుచతుష్టయం. 16

16 ప్రాసాదములు (మేడలు) ఆరామములు (తోటలు) వాపీకూప ఉద్యానములు, నిర్మించుసందర్భమున ఆయానామముల్ల ననుసంధించి

తన్నామపూర్వకముగా పైశ్లోకమును పఠించి ఈశాన్యాదినాల్గువిదిక్కు-లందును అనగా కోణములందు శంకువులనునాటవలెను. "అస్మిన్ గృహే" అనుటకుమారు "అస్మిన్ ఆరామే" "అస్మిన్ ఆలీనే" అని చెప్పవలెను. ఇది ఉదాహరణము.

అగ్నిభ్యోప్యథ సర్వేభ్యో యేచాన్యే తత్సమాశ్రితాః
తేభ్యోబలింప్రయచ్ఛామి పుణ్యామోదనముత్తమం 17

17 అగ్ని మొదలుగాగల సర్వదేవతలకును, ఆక్షేత్రము నాశ్రయించి యుండువారలకెల్లరకును ఓదనము బలియొసగవలెను.

ఏకాశీతి పదవిభాగ విధానము.

ఏకాశీతి పదంకుర్యాద్రేఖాభిః కనకేనచ
పశ్చాత్పిష్టేన చాలిఖ్యసూత్రేణాలోఢ్యసర్వతః 18

18 పిదప బంగారుతో ఏకాశీతిపదవిభాగముచేయవలెను. అటుపిమ్మట ఆరేఖలను పిష్టమునందు (పిండితో) పొదుగబడిన సూత్రముతో ఆలోఢనము చేయవలెను. (అనగా నూలుత్రాడుతో నూళ్ళువేయువిధమున ఏకాశీతిపదవిభాగముచేసిన రేఖలపై వ్యక్తమగునటుల గురుతు వేయవలెను.

దశపూర్వాయతారేఖాదశచైవోత్తరాయతాః
సర్వావాస్తువిభాగేషువిజ్ఞేయానవకానవ 19

19 పూర్వపశ్చిమములకు పదిరేఖలును, దక్షిణోత్తరములకు పది రేఖలును లిఖింపగా యెనుబదియొక్కకోష్టము లేర్పడును. ఇదియే ఏకాశీతిపదవిభాగము.

రేఖానామములు

శాంతాయశోవతీకాంతావిశాలాప్రాణవాహినీ
సతీచసుమనానందా సుభద్రాసుస్థితాతథా. 20

20 పూర్వదిక్కునుండి పశ్చిమదిక్కునకు ఏకాశీతి విభాగమునకై లిఖించబడినదశరేఖలయొక్క పేర్లు, శాంత, యశోవతి, కాంత, విశాల, ప్రాణవాహిని, సతి, సుమనా, నందాసుభద్ర, సుస్థిత.

పూర్వాపరాగతాహ్యేతా దశ్యామ్యా శ్రితాసధి
హిరణ్యాసువ్రతాలక్ష్మీర్విభూతిర్విమలాప్రియా 21
జయాకాలావిశోకాచతథేంద్రాదారశమీాస్మృతా
ఏకాశీతిపదేహ్యేతాః శిరాశ్చ పరికీర్తితాః. 22

21-22 ఉత్తర దక్షిణములకు లిఖింపబడిన పదిరేఖలు హిరణ్యా - సువ్రత - లక్ష్మి - విభూతి - విమలా - ప్రియాజయ - కాలా - విశోక - ఇంద్ర అను పేర్లుకలవై యున్నవి. ఏకాదశీతిపదవిభాగ మిటువలె చేయ వలెను. ఈరేఖలకే శిరలని పేరు.

శ్రియాయశోవతీకాంతా సుప్రియాసిపరోశివా
సుశోభాసదనాజ్ఞేయాతథేభాసమీాస్మృతా. 23

చతుఃషష్టి పదవిన్యాసమున రేఖానామములు.

పూర్వాపరాతథాహ్యేతా చతుష్షష్టి పదేస్థితాః
ధన్యాధరావిశాలాచస్థిరారూపాదదానిశా. 24
విభవా ప్రభవాచాన్యా సౌమ్యాసౌమ్యాశ్రితాశ్శిరాః
సదస్యాష్టాంశమోభాగస్తత్ప్రోక్తం మర్మసంజ్ఞకం. 25

23-24-25 ఇక చతుష్షష్టి పదవిభాగమునందలి పూర్వాపరగతములకు తొమ్మిదిరేఖలకును శ్రీయా-యశోవతి - కాంతా . సుప్రియా, శివ - సుశోభా - సదన - ఇభయ యని పేర్లుకలవు. దక్షిణోత్తరము లందలి తొమ్మిదిరేఖలకును ధన్య - ధర - విశాల - స్థిర - రూప - గద - నిశ విభవ - ప్రభవ - అనియునుపేర్లు. వీనినిగూడ శిరలనెదరు. పదమునందు అష్టాదశము మర్మప్రమాణమని తెలుసుకొనవలెను.

శిరాపదానము.

పదహస్తసంఖ్యయాసమ్మితానివంశోంగుళానిచ
విస్తీర్ణం వంశ, వ్యాసోర్థం శిరోమానం ప్రభకుతే. 26

26 ఒకపదహస్తసంఖ్య ఎన్నియంగుళములో యది యొకవంశము యొక్క విస్తీర్ణమనబడును. (Area) వంశవ్యాసమునం దర్ధము శిరా ప్రమాణమగునని తెలియవలెను.

వాస్తుమర్మములు.

సంపాతాలపివంశానాం మధ్యమానిసమానిచ
పదానాం పాతితాన్విద్యాత్సర్వాణిభయదాన్యపి. 27

27 పూర్వోక్తరీతిని రేఖాకరణమొనర్చి ఆరుసూత్రములను ప్రస్తారము చేయగా ఆయాచోట్లనుండి పదమధ్యమున కలియుచోట్లు (సూత్రసంపాత స్థానములు) భయంకరములగు మర్మస్థానములని ప్రాజ్ఞులు తెలియ వలెను. (ఇచట మూలమునందు విద్యాత్ సర్వాణి అనిన అర్థములేదు. విద్యాత్ మర్మాణి అని యుండవలెను. ఇందుకు ఆగ్నేయసంహితలు ప్రమాణమైయున్నవి) పూర్వోక్తషట్సూత్రములనే వంశములనెదరు.

మర్మస్థానములు పీడించుటచేనగుఫలము.

నతానిపీడ యేత్ప్రాజ్ఞో శుచిభాండైశ్చ కీలకైః
స్తంభైశ్చశల్యదోషైశ్చగృహస్వామిహృవేదనం. 28

28 ప్రాజ్ఞులైనవారు, భాండకీలాదులచేతగాని స్తంభాదులచేగాని వాస్తుమధ్యమము పీడింపరాదు. అట్లొనర్చినచో గృహయజమానునకు వేదనకల్గును.

తస్మిన్నవయవేతస్యచాధాస్తైవశ్యాజాయతే
కండూయతే యదంగంవాగృహ స్వామితద్ధైనచ. 29

29 వాస్తుపురుషుని శరీరమందే అవయవమునకు పీడకలుగునో గృహ యజమానునికి అయవయవమునందు కండూతి జనించును.

హోమకాలేచ యజ్ఞాదేతథాభూమిపరీక్షణే
అగ్నేర్వావికృతిర్యత్ర తత్రశల్యంవినిర్దిశేత్ 30

30 హోమకాలమునగాని, యజ్ఞసమయమందుగాని, భూపరీక్షణ కాలమునందుగాని అగ్నిహోత్రము వికృతిదాల్చినయెడల అచట శల్యము లుండునని గ్రహించవలెను.

ధనహానిర్దారుమయేపశుపీడాస్థిసంభవే
రోగస్యాపి భయంప్రోక్తన్నాగదంతోపదూషకః. 31

31 భూమిలోదారువులున్న ధనహానికల్గును. శల్యములున్న పశుపీడ రోగము భయము మొదలగునవి కల్గును. నాగదంత దూషితమైనను యిట్లు సంభవించునని తెలియవలెను.

వంశానీమాని వక్ష్యామిబహూనపస్పృథక్పృథక్
వాయుంయావత్తుథారోగాత్పితృభ్యః శిష్యతస్తథా 32

వంశవివరణము.

ముఖ్యాద్భృశం స్తథాశోకాద్వితథంయావదైవతు
సుగ్రీవాదదితః యావద్భృంగాత్పర్జన్యలేవచ. 33

32-33 ఇక వంశములనుగూర్చి యిచట చెప్పెదను. అవి పెక్కులైనను వేరువేరుగా చెప్పెదను, రోగమునుండియు వాయుపర్యంతమొక వంశము; పిత్రుమొదలు (శిష్య అనగా తప్పు. అర్థములేదు. శిఖి అని వుండవలెను.) శిఖి వరకొక వంశము; ముఖ్యుడు మొదలు భృశునివరకొకవంశము; శోకము మొదలు వితథమువరకొకవంశము; సుగ్రీవుడు మొదలు అదితివరకొకవంశము; భృంగాత్పర్జన్యః (జయంత అని యుండనగును) ఒకవంశము; యీ ఆరిటిని వంశములని వాడెదరు (పై 26-27 శ్లోకములలోని వంశపదమును చదువరులు గమనింతురుగాక)

ఏతేవంశాఃసమాఖ్యాతః క్వచిద్ధుర్జయఏవతు
ఏతేషాంయస్తు సంపాతఃపదమధ్యేసమంతతః, 34

ఏతత్ప్రదేశమాఖ్యాతంత్రి శూలాకోణకంచయత్
స్తంభంన్యాసు వర్జ్యానితు లాబాధేషుసర్వదా. 35

34-35 ఈవంశముల సంపాతమువలన పదమధ్యమునందగు ప్రదేశము త్రిశూలమనియు కోణకమనియు ననెదరు. స్తంభన్యాస తులాబంధము లందీచోట్లు సర్వదా విడువవలెను.

సర్వత్రవాస్తునిర్దిష్టః పిత్ర్యనైశ్వాసరాయతః
ఏకాశీతిపదేహ్యస్మిన్ దేవతాస్థాపనేశృణు 36

36 సర్వత్రపిత్ర్య, నైశ్వాసహాయతము వాస్తునిర్దిష్టమైనది. అందు ఏకాశీతిపదవిభాగము, దేవతాస్థాపనము వీనిని గూర్చి చెప్పెదను వినుము.

### వాస్తుపూజార్థము రేఖాకరణవిధానము - తత్ఫలము.

రేఖాణాంచఫలంతత్ర కథయామిసమాసతః
వర్ణానుపూర్వేణతథా అంగస్పర్శనకంపరమ్ 37

37 రేఖలయొక్క ఫలములగూర్చి చెప్పెదను. వర్ణానుపూర్వకముగా అంగస్పర్శన మొనర్చిన పిదప రేఖాకరణము చేయవలెను.

విప్రః స్పృష్ట్వా తథా శీర్షంచక్షుః క్షత్రియక స్తథా
విశశ్చోరూచశూద్రాశ్చపాదౌస్పృష్ట్వాసమారభేత్ 38

38 బ్రాహ్మణులు శిరస్సును, క్షత్రియులు కండ్లను, వైశ్యులూరువులను, శూద్రులు పాదములను స్పృశించి రేఖాకరణమారంభింపవలెను.

అంగుష్ఠకేనవాకుర్యాన్మధ్యాంగుళ్యాస్తథైవచ
ప్రదేశిన్యామపితథాస్వర్ణరౌప్యాదిధాతునా 39
మణినాకుసుమైర్వాపితథాదధ్యక్షతైః ఫలైః
శస్త్రేణశత్రుతోమృత్యుర్బంధోలోహేన భస్మనా 40
అగ్నేర్భయంతృణై నాపికాష్ఠాని లిఖితేనచ
నృపాద్భయంతథా వక్రేఖండే శత్రుభయంభవేత్ 41

39-40-41 అంగుష్టముతోగాని, మధ్యమాంగుళితోగాని, తుదకు తర్జనితోగాని, సువర్ణ-రజతాది ధాతువులతోగాని, మణులతోగాని, పుష్పములతోగాని, అక్షతలు ఫలములు మొదలగు వానితోగాని రేఖాకరణము చేయవలెను.

శస్త్రముతో రేఖాకరణముచేసిన శత్రుభయము కల్గును. లోహముచే (ఇనుముచే) బంధుమృతి, భస్మముచే అగ్నిభయము, తృణకాష్టాదులచే రాజభయమును కలుగును, రేఖలు వక్రములైనను, ఖండితములైనను శత్రుభయము కల్గును కావున సరళముగను చక్కగను రేఖాకరణముచేయవలెను.

విరూపాచర్మదంతేనచాంగరేణాస్థినాపితా
నశివాయభవేద్రేఖాస్వామినో మరణంతథా 42

42 రేఖాకరణము అంగారము చేతగాని, ఎముకచేగాని, దంతముచేగాని చర్మముచేగాని, విరూపముగాగాని చేసినచో యజమానునకు శుభము కలుగదు. మరణము కలుగును.

అపసవ్యక్రమే వైరంసత్యేసంపదమాదిశేత్
తస్మిన్ కర్మసమారంభేక్షుతన్నిష్ఠీవితంతథా. 43

43 అపసవ్యక్రమమున రేఖాకరణకమొనర్చిన వైరము కల్గును. సవ్యక్రమమున రేఖాకరణమొనర్చిన సంపదకల్గును. (సవ్యక్రమమున ఎడమనుండి కుడివైపునకు గీయుట) రేఖాకరణము ప్రారంభించునపుడు ఉమియరాదు. తుమ్మరాదు.

వాచస్తు పరుషా స్త్రత్రయేచాన్యేశకునాధమాః
తాన్వివర్జ్యప్రకుర్వీతవాస్తుపూజనకర్మణి. 44

44 వాస్తుపూజాప్రారంభమందు పరుషవాక్కులు చెవినిపడరాదు. దుశ్శకునములు కలుగరాదు. అట్టివానినెల్ల విడచి శుభకాలమున వాస్తుపూజా ప్రారంభింపవలెను.

శల్యస్థాననిరూపణవిధానము.

అకచటతపయశవర్గా ఇత్యష్టదిక్షుచ
ప్రాచీప్రభృతిషువర్ణాస్తత్పరం కారయేత్ఫలం. 45
ఏతేవర్ణాఃప్రశ్నకాలేమధ్యే షడ్వైకమక్షరం
తేనశల్యం విజానీయాద్దిశితస్యాం చ వేశ్మనః 46

45-46 అ క చ ట త ప య శ లను ఎనిమిది వర్గములును తూర్పు మొదలుగా యెనిమిదిదిక్కులను కలవని గ్రహించి ప్రశ్నకాలమందు ప్రశ్నద్యక్షరమే వర్గువునందుండునో దానినిబట్టి ఆయాదిక్కులం దాయా శల్యములు కలవని చెప్పవలెను.

ఏతేభ్యోవాపరం బాహ్యేప్రశ్నం యద్వ్యక్షరంభవేత్
తదాశల్యంనజానీయాద్గృహమధ్యేవినిశ్చయః. 47

47 ఈవర్గాక్షరములుగాక యీవర్గములకు బయటిఅక్షరముల ప్రశ్న ద్యక్షరముగాగాని, ద్వ్యక్షరము ప్రశ్నాదియందుగాని ప్రశ్నించినచో గృహముఖమున శల్యములులేవని నిశ్చయింపవలెను.

వా స్తు పూ జా వి ధా న ము

ఏకాశీతిపదంకుర్యాద్వాస్తువిత్సర్వవాస్తుషు
ఆదౌసంపూజ్యగణపందిక్పాలాన్పూజయేత్తతః. 48

48 వాస్తుశాస్త్రవేత్త సర్వదా వాస్తుపూజకొరకు ఏకాశీతిపద విభాగము చేయవలెను. ప్రప్రథమమున గణపతిని దిక్పాలురను పూజింపవలెను.

ధరిత్రీకలశంస్థాప్యమాతృకాపూజయేత్తతః
నాందీశ్రాద్ధంతతఃకుర్యాత్ పుణ్యానభ్యర్చయేత్తతః. 49

49 ధరిత్రీకలశమును స్థాపించి సప్తమాతృకలనం దావాహనముచేసి పూజింపవలెను. పిదప నాందీశ్రాద్ధము చేయవలెను. బ్రాహ్మణుల నభ్యర్చింపవలెను.

అగ్నిసంస్థాపనార్థంతుమేఖలాత్రయ సంయుతం
కుండం కుర్యాద్విధానే సయోన్యాకారం విశేషతః 50

50 అగ్నిసంస్థాపనకొరకు మేఖలాత్రయముతోకూడినట్టియు యోన్యాకారమైనట్టియు కుండమును శాస్త్రోక్తముగా నిర్మింపవలెను.

స్థంఖిలంవాప్రకుర్వీతమతిమాన్ సర్వకర్మసు
పదస్థాన్పూజయేత్సర్వాన్పంచ త్రింశత్త్రధైవచ 51

51 బుద్ధిమంతుడైనవాడు సర్వకర్మలయందును స్థండిలమునైనను నిర్మింపవలెను. పదస్థులగు యావన్మంది దేవతలను—ముప్పదియైదుగురను—ఆయాచోట్ల పూజయొనర్పవలెను.

వాస్తుదేహస్థిత దేవతానిరూపణము.

శిఖీచైకపదంప్రోక్తః పర్జన్యశ్చతథైవచ
జయంతోద్విపద స్సూర్యః సత్యం భృశౌద్వికోష్టకౌ
పదైకస్త్వంతరిక్షస్తు వాయుశ్చైకపదస్స్మృతః 52

52 శిఖిపర్జన్యులను దేవతల కొక్కొక్కపదమును, జయంతుడు, ఇంద్రుడు, సూర్యుడు, సత్యుడు, భృశుడు అను దేవతలకు రెండేసి కోష్ఠములును, అంతరిక్ష, వాయువులను నిరువురుదేవతలకు చెరియొకపదము నందును ఆధిపత్యముకలదని జెప్పబడినవి.

పూషాచైకపదోహ్యస్మిన్ ద్విపదోవితథ స్తథా
ద్విపదాదక్షిణాచాస్థాగృహక్షతయమావుభౌ 53
గంధర్వ మృగరాజాతు ద్విపదౌ పరికీర్తితౌ
మృగః పితృగణశ్చైవద్వావా కశ్చైకపాదకః 54

53, 54 పూషయను దేవతకొకపదమును, వితథునకు రెండుపదములును, గృహక్షత, యములకు రెండేసిపదములను, గంధర్వ, మృగరాజు

లకుగూడ నటులే చెరి రెండుపదములును, మృగ, పితృదౌవారికుల నొక్కొకపదమునను ఆవాహనము చేయవలెను.

సుగ్రీవపుష్పదంతౌచ ద్విపదావరుణ స్తథా
అసురశ్చతథాశోకో ద్విపదాః పరికీర్తితాః 55

55 సుగ్రీవ, పుష్పదంత, వరణ, అసుర, శోకులనువారలు రెండేసి పదముల కధిపతులు.

పాపరోగ స్తథాసర్వస్త్రయస్త్వేకపదామతాః
ముఖభల్లాటసోమాఖ్యాస్త్రిపదాస్తుత్రయస్స్మృతాః. 56
"ద్విపదాస్తు" అని యుండవలెను.

సర్పశ్చద్విపదంప్రోక్తఅధతిశ్చతథైవచ
దితిస్త్వేకపదాప్రోక్తాద్వాత్రింశద్బాహ్య తస్థితాః. 57

56-57 పాప-రోగ-సర్పము లొక్కొక పదమున కధిపతులు. ముఖ-భల్లాట-సోమ-సర్ప-అదితులు రెండేసిపదముల కధిపతులు- దితియొక్క పదమున కధిపతి. ఈవిధమున బాహ్యకోష్ఠములందు ముప్పది యిద్దరు దేవతలుందురు.

ఈశానాదిచతుష్కోణే సంస్థితాన్పూజయేద్బుధః
ఆపశ్చైనాథసావిత్రోజయోరుద్ర స్తథైవచ. 58
తదంతగాస్త్వేక పదానీశానాదిషు విన్యసేత్
అర్యమాత్రిపదః పూర్వేసవితాచతథైకపాత్. 59
వివస్వాంస్త్రిపదో యామ్యేఇంద్రస్త్వేక పద స్తథా
నైఋతేపశ్చిమే మిత్రస్త్రిపదః పరికీర్తితః. 60
వాయవ్యేరాజయక్ష్మాచ ఏకపాదః ప్రకీర్తితః
ఉత్తరేత్రిపదా పృథ్వీధరాయస్త్వేకపాత్తథా. 61
"పవస్త్వేక" అని యుండవలెను.

58-59-60-61 ఈశానాదిచతుష్కోణములందును అంతస్థమున ఆపడి సావిత్రి, జయ, రుద్ర అనువారలనొక్కొక్కపదములకు అధిపతులుగా

లిఖించవలెను. పూర్వదిక్కునందు 3 పదములకు ఆర్యముడధిపతి, సవిత యొక్కపాదమునకధిపతి. దక్షిణదిశను మూడుపదములకు వివస్వాన్ అనుదేవత అధిపతి. ఇంద్రుడొక పదమున కధిపతి, పశ్చిమమునందు మిత్రుడనువాడు మూడుపదముల కధిపతి. వాయువ్యదిశను రాజయక్ష్మయొక పదమున కధిపతి. ఉత్తరమునందు పృథ్వీధరుడు మూడుపదముల కధిపతి. ఆపవత్సయొక పదమున కధిపతి.

మధ్యే నవపదో బ్రహ్మాపీత శ్వేతశ్చతుర్భుజః
ఆబ్రహ్మన్ బ్రహ్మణ ఇతి మంత్రోయం సముదాహృతః 62

62 వాస్తుమధ్యమమునందు పీతశ్వేతవర్ణములు కలిగి నాల్గుభుజములు గల బ్రహ్మ తొమ్మిదిపదముల కధిపతి, 'ఆబ్రహ్మన్ బ్రాహ్మణ' అను మంత్రముచే బ్రహ్మను పూజింపవలెను.

ఆర్యమాకృష్ణశ్చ అర్యమ్ణాచ బృహస్పతిః
సవితారక్తవర్ణస్తు ఉపయామగృహీతకః. 63

63 అర్యముడు నల్లనిరంగువాడు 'అర్యమ్ణాచబృహస్పతిః' అను మంత్రముచే వతనిని, రక్తవర్ణుడగు సవితుని "ఉపయామగృహీతకం" అను మంత్రముచేతను ఆవాహనముచేసి పూజింపవలెను.

వివస్వాన్ శుక్లవర్ణశ్చవివస్వానాదిత్య మంత్రితః
ఇంద్రోరక్తేంద్ర సుత్రామామంత్రోయం సముదాహృతః 64

64 వివస్వాన్ అను దేవతశుక్లవర్ణము కలవాడు 'వివస్వానాదిత్య' అను మంత్రముతోడను, ఇంద్రుని 'ఇంద్రసుత్రామా' అను మంత్రము చేత ఆవాహనముచేయవలెను.

మిత్రః శ్వేతశ్చతన్మిత్రం వరుస్యాభిచక్షీదేతి
రాజయక్ష్మారక్తవర్ణో అభిగోత్రాణిరక్తమంత్రితః. 65

65 మిత్రుడు తెల్లనివాడు. 'తన్మిత్రవరుణాస్సాభిచక్షే' అను మంత్రము చేతను, రక్తవర్ణముగల రాజయక్షు 'అభిగోత్రాణి'. అను మంత్రము చేతను,ఆవాహనచేసి పూజింపవలెను.

పృథ్వీధరో రక్తవర్ణః పృథివీపదమంత్రితః
ఆపవత్సః శుక్లవర్ణో భవతన్నేచ మంత్రితః. 66

66 పృథ్వీధరుడు యర్రనిరంగువాడు 'పృథివీబంధ' అను మంత్రము తోసతనిని, తెల్లనిరంగుగల ఆపవత్సను 'భవతిన్నేతి' అనుమంత్రము చేతను ఆవాహనాదులొనర్పవలెను.

ఆపఃశుక్లవర్ణశ్చైతద్బాహ్యే ఆపోఅస్మాన్మాతరేతిచ
సావిత్రాగ్నేయ దిగ్భాగేశుక్లవర్ణక పాత్తథా. 67

ఉపయామగృహీతోసి సావిత్రోసితిమంత్రితః
జయంతః శ్వేతో నైఋత్యేమర్మాణిశేతిమంత్రితః. 68

67-68 అప్పుడు తెల్లరంగుగలవాడు 'ఆపోఅస్మాన్' అను మంత్రము చేతను ఆవుని, శుక్లవర్ణము, ఏకపదాధి పత్నియుగల సావిత్రిని ఆగ్నేయ దిగ్భాగమున 'ఉపయామగృహీతోసి సావిత్రో' అను మంత్రము చేతను ఆవాహనాదికము లొనరించవలెను. జయంతుడు తెల్లనివాడు. అతనిని 'మర్మాణితే' అను మంత్రముచే ఆవాహనము చేయువలెను.

రుద్రో రక్తశ్చవాయుర్వేసుత్రామా ఇతిమంత్రితః
ఈశానేరక్తవర్ణశ్చతమీశానేతినైశిఖి. 69

69 రక్తవర్ణముగల రుద్రుని 'వాయుర్వేసుత్రామ' అనుమంత్రము చేతను, ఈశానుడు రక్తముగ్వర్ణమువాడు 'తమీశానేతిత్రైశిఖి' అను మంత్రముచేతను ధ్యానాదులొనరించి పూజింపవలెను.

పర్జన్యఃపీతవర్ణశ్చమహా ఇంద్రేతినైఋతా
జయంతఃపీతవర్ణశ్చభవ్యాంగాత్రితిస్మృతః. 70

88 నల్లనిరంగుగల పాపరాక్షసియను దానిని 'వాయవ్యై' అను మంత్రముచే వాయువ్యమునందావాహన చేయ్యవలెను. మరియును వాస్తు బహిర్భాగమునందే పూర్వాది చతుష్కోణలను యీాదిగున చెప్పబోవు దేవతలను పూజింపవలెను.

రక్తకృష్ణస్కంధఘుటీ ఏహ్యాత్రమయమంత్రితః
అర్యమావక్షిణే కృష్ణ అర్యమాబృహస్పతే. 89
పశ్చిమేరక్తవర్ణస్తుజంభకః పరికీర్తితః
సరోజ్యేభైరవం మంత్రం సముచ్చార్యప్రపూజయేత్. 90
పిలిపిచ్ఛికః పీతవర్ణోకారం భమరేతి మంత్రతః
భీమరూపస్తథేశానే యమాయత్వేతిరక్తకః. 91

89-91 రక్తకృష్ణవర్ణములస్కంధయను దేవతను తూర్పున 'ఏహ్యాత్రమయ' అనుమంత్రముచేతను, కృష్ణవర్ణముగల అర్యమను దక్షిణభాగమున 'అర్యమ్ణాం బృహస్పతిః' అను మంత్రముచేతను, (పశ్చిమభాగమున రక్తవర్ణముగల జంభకుని 'సరోభ్యేభైరవం' అను మంత్రముచేతను, పీతవర్ణముగల పిలిపిచ్ఛయను దేవతను 'కారంభమరేతి' అను మంత్రముతోడను ఆవాహనచేసి పూజింపవలెను.

మరియును, ఈశాన్యమున రక్తవర్ణముగల భీమరూపయను దానిని 'యమాయత్వేతి' అను మంత్రముచే పూజించవలెను.

త్రిపురారిః కృష్ణవర్ణోత్ర్యంబకేత్యగ్నికోణకే
అగ్నిజిహ్వాస్తునైఋత్యే అనుత్వాంత్వేతిపఠితకమ్. 92

92 ఆగ్నేయకోణమునందు త్రిపురారియను దేవతను 'కృష్ణవర్ణత్ర్యంబవే' అను మంత్రముచే పూజించవలెను. నైరుతిదిశను అగ్నిజిహ్వని 'అస్తుత్వాంతేతి' అను మంత్రముచే పూజింపవలెను.

వరాళారక్తవర్ణాతు, వాతోహత్వేహ్నాస్థితః
హేంతుకపూర్వాదికృష్ణో, హేమంతేబుతునాతథా. 93

93 కరాళుడనువాడు రక్తవర్ణుడు 'వాతోహాత్వాహాణాస్థితః' అను మంత్రముతోడ హేతుసుడు కృష్ణవర్ణుడు అను వానిని తూర్పుదిక్కున 'హేమంతోబుతునా' అను మంత్రముతోడను పూజింపవలెను.

అగ్నిభేతాళకేయామ్యే, కృష్ణోగ్నిందూతఇత్యపి
కాలాఖ్యఃపశ్చిమేకృష్ణః వరుణస్యోత్తంభనంతథా. 94
ఏకపదాఃపీతవర్ణః. కువిదాంగేతిచోత్తరే
ఈశానపూర్వయోర్మధ్యే గంధమాల్యశ్చపీతః. 95
గంధద్వారేతిమంత్రేణపూజ్యనూనోంతరిక్షకే
నైఋత్యాంబుది మధ్యస్థో జ్వాలాస్యః శ్వేతరూపధృక్. 96
మహీద్యౌఇతిమంత్రేణపూజనీయోవిధానతః
యేబాహ్యదేవతాఃప్రోక్తాఃప్రాసాదేతాన్ప్రపూజయేత్. 97
దుర్గేదేవాలయే నైవశిలోద్ధారేవచ
విశేషేణైవపూజ్యాశ్చజతుఃషష్టిపదంతథా. 98

94-98 అగ్నిభేతాళుడనువాడు నల్లనివాడు వానిని దక్షిణదిక్కున 'అగ్నిందూత' అను మంత్రముచేతను, పశ్చిమదిశను కాలుడనువానిని (నల్లనిరంగువాడు) 'వరుణస్యోత్తంభనమసి' అను మంత్రముచేతను, ఏకపాలుడను పీతవర్ణుని ఉత్తరదిశను 'కువిదాంగయవవంతో' అనుమంత్రముతోడను, ఈశాన్యపూర్వదిఙ్మధ్యమున పీతవర్ణముగల గంధమాల్యుని 'గంధద్వారేతి' మంత్రముచేతను, నైరుతిదిశను అంబుధిమధ్యను, జ్వాలాస్యుడను శ్వేతరూపమువానిని 'మహీద్యౌ' అను మంత్రముచే నాతనిని విధివిధానముగా పూజించవలెను. ఈచెప్పబడిన బాహ్యదేవతలను ప్రాసాదాదినిర్మాణప్రవేశకాలములందు పూజింపవలెను. దుర్గ, దేవాలయాది నిర్మాణప్రదేశములందును శిలోద్ధారసమయమునను64 పదముచే వాస్తు పురుషుని పూజింపవలెను.

కలశస్థాపనము. - తత్పూజాదికము.

కలశేస్థాపయేద్దేవ వరుణాంవరుణౌతతః
కలశంపూజయేత్తీర్థవారిణా సర్వబీజకైః. 99
సర్వౌషధైస్సర్వ రత్నగంధైశ్చ వివిధైస్తథా
పల్లవైఃపంచకాషాయైర్మృదాశుద్ధోదకేనవా. 100

99-100 కలశమును స్థాపించి అందు వరుణుని ఆవాహనచేసి పూజించవలెను. కలశమునందు పుణ్యతీర్థతోయములను, సర్వబీజములను, సర్వ ఓషధులను, నవరత్నములను, గంధములను, పల్లవములను (పంచపల్లవములు) పంచకషాయములను, పంచమృత్తికలనువేసి శుద్ధోదకముచే నింపవలెను.

గ్రహాణాంపూజకనంత్రకారయే ద్వేదికోపరి
మురామాంసీ చాకుష్ఠంశై కేయం రజనీద్వయం. 101
శుంఠీచంపకముస్తాచ సర్వౌషధి గణాస్మృతాః
అశ్వత్థోదుంబర ప్లక్ష చూతన్యగ్రోధసంభకాః. 102
పంచభంగా ఇమేప్రోక్తాః సర్వకర్మ సుశోభనాః
తులసీ సహదేవీచ విష్ణుక్రాంతాశతావరీ. 103
మూలాన్యేతానిగృహ్ణీయాచ్ఛతాలాభేవి శేషతః
వటీవ్యటోదుంబరస్య వేతసస్య తథైవచ. 104
అశ్వత్థశ్చైవమూలశ్చ పంచకాషాయకాస్మృతాః
అశ్వస్థానాద్గజస్థానాద్వల్మీకాత్సంగమాంహ్రిదాత్. 105
రాజద్వారప్రవేశాచ్చమృదమానీ యనిక్షిపేత్
సర్వేసముద్రాస్సరితః, సురాంఖజలదానదాః 106

101-106 వేదికపై గ్రహములను పూజింపవలెను. మురజటామాంసి వస చంగల్వకోష్టుశై వేయం రజనీద్వయం శుంఠి చంపకం తుంగముస్త యివి సర్వౌషధులనబడును. అశ్వత్థ ఉదుంబర ప్లక్ష చూత

న్యగ్రోధ అనునీ ఐదిటి పల్లవములు పంచపల్లవములు. తులసి సహదేవి విష్ణుక్రాంత శతావరి అనువాని మూలములను, వటాశ్వత్థ ఉదుంబరాదుల యొక్క మూలములు పంచకషాయములనెదరు. అశ్వ గజ శాలలలోని దియు, వల్మీకజనితమైనదియు, నదీసంగమస్థానమందలిదియు, రాజద్వార మందలిదియు, వీనిని పంచమృత్తికలనెదరు. వీని నన్నిటిని కలశమునం దుంచి, పవిత్రములగు సముద్రోదకములను నదీనద జలంబులను అందు పోసి నింపవలెను.

ఆయాంతు యజమానస్య దురితక్షయకారకాః
శిఖ్యాదిపంచచత్వారింశ ద్దేవతాం తత్రపూజయేత్ 107

107 'అయాంతు యజమానస్యదురితక్షయకారకాః' అను మంత్రముచే శిఖ్యాది నలుబదియైదుగురు దేవతలను ఆవాహన మొనరించి పూజింపవలెను.

వేదమంత్రైర్నామమంత్రైః ప్రణవవ్యాహృతిభిస్తథా
హోమస్త్రిమేఖలోకార్యః కుండే హస్తప్రమాణకే 108

108 ప్రణవసమేతమైన నామమంత్రముచేగాని వేదమంత్రములచేగాని పూజింపవలెను.ఒకహస్తప్రమాణముగలట్టియు, మేఖలాత్రయయుతమైనదియునగు కుండమునందు హోమముచేయవలెను.

యథైః కృష్ణతిలైస్తద్వత్సమద్భిఃక్షీరవృక్షజైః
పాలాశైశ్చఖాదిరైర్వాపి మారేడ్వాదుంబర సంభవైః 109
కుశమూర్వాపిమధుసర్పిస మంత్రకైః
కార్యస్తుపంచభిర్చిత్రైర్బిల్వ బీజ్యైరథాపివా 110
హోమాంతేభక్ష్య భోజ్యైశ్చవాస్తు దేశేబలింహరేత్
నమస్కారంత యుక్తేన ప్రణవాద్యేన సర్వతః 111
వేదోక్తేనైవమంత్రేణ సంపూజ్యః దేవతాక్రమాత్
తతోవ్యాహృతి భిర్హోమః స్విష్టకృద్ధోమేవచ 112

109, 112 యవలు, నల్లనితిలలు, క్షీరవృక్షజనితములగు సమిధలు (పాలాశ, ఖాదిర, అపామార్గ, ఉదంబర, కుశ, దూర్వాదులు) మనువు, నేయి, పంచబిల్వములు, బిల్వబీజములు వీనిచే విధ్యుక్తముగను సమంత్రకముగను హోమముచేయవలెను. హోమాంతమందు భక్ష్యభోజ్యములను వాస్తుదేశమున బలినొసగవలెను. పిదప నమస్కారముచేయవలెను. సర్వదేవతలను వేదోక్తమంత్రములచే క్రమముగా పూజింపవలెను. స్విష్టకృత్ హోమమొనర్చి హుతుల నొసగవలెను

పూర్ణాహుతిశ్చ జుహుయాత్సంస్రవప్రాశనం తతః
వాస్తుమండలదేవేభ్యో బలిం దద్యాద్విధానతః. 113

113 అటుపిమ్మట పూర్ణాహుతి, సంసవప్రాశనముల నొసగవలెను. వాస్తుమండలగతదేవతలకు బలినొసగవలెను.

వాస్తుదేవతల బలివిధానము.

ఘృతాన్నం శిఖినే దద్యాత్పర్జన్యాయ చ సోత్పలం
జయంతాదివాస్తుమండలదేవేభ్యో బలింతతః. 114

114 శిఖియను దేవతకు ఘృతాన్నమును, పర్జన్యునకు ఘృతాన్నమును, ఉత్పలమును, బలినొసగవలెను. అటుపిమ్మట జయంతాది దేవతలకుగూడ బలినొసగవలెను.

కులిశాయుధాయ పంచరత్నం పౌష్టికసంభవం
కేశంసూర్యాయ ధూమ్రమరక్తవినాగాపూపసక్తుభిః. 115
సత్యాయ ఘృతగోధూమం మత్స్యాన్నంచభృశాయచ
అంతరిక్షాయశష్కులీమాంసం పూపిచశాకునమ్. 116
వాయుశేసక్తవః ప్రోక్తాః పూష్ణోలాజాం స్మృతాఃబుధైః
వితథాయచణకాన్నమ్మధ్వన్నంచ గృహాక్షతే. 117
యమాయ పిశితాన్నంతు గంధర్వాయగంధోదనం
భృంగరాజాయమేషస్యజిహ్వాయాంశ్చబలిం హరేత్. 118

మృగాయయావకందద్యాద్భవిస్నీలసద స్తథా
పితృభ్యః కృశరాన్నంచతస్నావౌవారికాయచ. 119

115-119 కలిశాయుధునకు పంచరత్నపౌష్టికములును, సూర్యునకు కుశలు, ధూమ్రమరక్తచందోపూపములును సక్తువును, సత్యునకు ఘృతగోధుమాన్నములును, భృశునకు మత్స్యాన్నమును, అంతరిక్షునకు శష్కుడీమాంసమును వాయువునకు సక్తువును, పూషునకు లాజలును, వితథునకు ఛణకాన్నమును, గృహక్షతునకు మధుసహిత అన్నమును, యమునకు పిశితాన్నమును, గంధర్వునకు గంధాన్నమును, భృంగరాజునకు మేషజింహ్వయును బలినొసగవలెను. మృగమునకు యావకమును, పితృదేవతలకును దేవ్యాదికునకు, కృశరాన్నమును, బలినొసగవలెను.

దంతకాష్టకృష్ణపిష్టం దంతధావనమేవచ
శుగ్రీవాయ అపూపంచయావకంతుతథైవచ. 120

120 దంతకాష్టమును, తృష్ణపిష్టమును, అనూప, యావకములును సుగ్రీవునకును.

పుష్పదంతాయసంవరుణాయతథైవచ
కుశస్తభంచయామంచద్దెష్టంహైరణ్మయంతథా. 121
అసురాయసురాప్రోక్తాశోషాయచఘృతోదనమ్
గోధాయావై యక్ష్మణే, చరోగాయఘృతమోదనమ్ 122
అహామెఫలపుష్పాణి నాగకేసరయత్యపి
ముఖ్యాయఘృతగోధూమంభల్లాటేముద్గమోదనమ్ 123
సోమాయపాయసస్యుతం నాగేపౌష్టికశాలకమ్
అదిత్త్యైపోలికా, దిత్త్యైపూరికాయాంబలిస్మృతాః. 124
అధ్భ్యోపిక్షీరంచతథాసవిత్రేచకుశోదన
లడ్డుకంమరిచంద్రై వజయాయఘృతచందనం. 125

రుద్రాయపాయసగుడ, మర్త్యమ్లైశర్కరాన్వితం
పాయసంచసవిత్రేతుగుడాపూపబలిస్మృతః 126

121-126 పుష్పదంత, వరుణులకు పాయసమును కుశ స్తంభమును హిరణ్మయపిష్టమును యమునకును అసురునకు సురయును, శేషునకు నేయి అన్నమును రాజయక్ష్మకు ఆవునేయి అన్నమును రోగునకు ఘృతాన్నమును, అహికి ఫలప్పములు నాగకేసరములును, ముఖ్యునకు ఘృతము గోధుమన్నమును, భల్లాటునకు పులగమును ఘృతపాయసములును, నాగములకు పొస్తికశలకములును, ఆదిత్యకి పోలియును, దితికి పూరికయును బలుల నొసగవలెను. మరియును, అర్యమునకు పాలును, సవితకు కుశోదనమును, లడ్డుకమును, జయునకు ఘృతచందనములును, రుద్రునకు గుడపాయసమును, అత్యమ్లునకు శర్కరీపాయసమును సవిత్రునకుగూడ పూపమును బలులనొసగవలయును.

వివస్వతతేతభాదేయం రక్తచందనపాయసం
ఇంద్రాయ సఘృతేదేయం, హరితాలోదనంతదా 127
ఘృతేధనంచ మిత్రాయ, ఆమమాంసంమధుస్తథా.
రాజయక్ష్మణేచ పృథ్వీధరాయచమితౌజసే 128
మాంసాని కూష్మాండమితి ఆపవత్సాయవై దధీ
బ్రహ్మణే పంచగవ్యంచ, యవంతిలాక్షతందధి 129
వివిధాన్నభక్ష్యభోజ్యాంశ్చ ఫలాని వివిధానిచ
ఏవందత్వాబలిం సమ్యక్ దద్యాతేభ్యోహిరణ్మయం 130

127, 130 వివస్వతునకు రక్త, చందనపాయసములును, యింద్రునకు ఘృతసహితహరితాళీదనము, మిత్రునకు ఘృతాన్నమును, ఆమమాంసములును, రాజయక్ష, పృథ్వీధర, రుతేజసులకు మాంసమును, కూష్మాండమును, ఆపవత్సకు దధియును, బ్రహ్మకు పంచగవ్యమును, యవలు, తిలలు, అక్షతలు, దధియును, వివిధభక్ష్యభోజ్యములును, ఫలములును బ్రహ్మకు బలినొసగవలెను.

ప్రణవాద్యైశ్చతుర్థ్యంతైర్నామ మంత్రేణ మంత్రవిత్
సర్వేభ్యోపిహిరణ్యంచ బ్రాహ్మణేగాం పయస్వినీ 131

131 ఆదియందు ప్రణవముతోడను, చతుర్థీవిభక్త్యంతమునందును గల నామమంత్రములతోడను దేవతలను ఆవాహన చేయవలెను. బ్రాహ్మణులకు బంగారును, పాలయావును దానముచేయవలెను.

అథవాపాయసం దద్యాత్సర్వేభ్యశ్చ సదీపకం
తతోబాహ్యస్థితానాంతు బలిందద్యాద్విధానతః 132

132 లేకున్న యెల్లదేవతలకును పాయసమునే బలినొసగవలెను. ధూపదీపాదుల సమర్పించవలెను. పిదప వాస్తు బహిఃస్థానములందలి దేవతలకు విధ్యుక్తముగా బలినొసగవలెను.

చరక్యై మాషభక్తంచ సఘృతం పద్మకేసరం
హవిష్యైచ్చవ తథాగ్నేయే వితానకవిదారికే 133

133 చరకి కిమాషభక్తమును, ఘృతమును, పద్మకేసరములును, హవిస్సును, విదారికకు ఆగ్నేయమున మాషభక్తము, రుధిరముగాని హారిద్రాభక్తముగాని బలినొసగవలెను.

మాషభక్తంసరుధిరం హారిద్రాభక్తమేవచ
నైఋత్యాంచపూతనాయై మాషభక్తేన సంయుతం. 134
రుధిరాస్థిపీతరక్తం బలిం దైన్యే నివేదయేత్
వాయవ్యేపాపరాక్షస్యై మత్స్యంమాంససురాననం. 135
తతఃప్రాగాదితోదిక్షుస్కంధాయ రుధిరం సురాః
అర్యమ్ణేమాషభక్తంచ దక్షిణే నివేదయేత్. 136
జంభకాయతథామాంసం రుధిరం పశ్చిమేన్యసేత్
పిలిపిచ్ఛికాయోత్తరేచ అస్నగ్యమషు బలిఃస్మృతః. 137
ఇత్యేతేషాం దేవతానాం బలిం దద్యాద్విధానతః
ప్రాసాదాదౌతథైతేషాం బలిం దద్యాత్ప్రియత్నతః. 138

భీమరూపాయ ఈశానేకపోతక సురాబలిః
వసారుధిరమాంసానాం కృశరాయా స్తధ వచ. 139

ఆగ్నేయోదితి సంధారీ త్రిపురాంతక రూపధృక్
అగ్నిజింహ్వాస్తునైఋత్యేదుగ్ధసైంధవ సంయుతం. 140

134-140 నైరుతిదిశను పూతనకు మాషాన్నమును, రుధిరమును, వాయువ్యమున పాపరాక్షసికి మత్స్య-మాంస- సురలును నైవేద్యమిడ వలెను. అటుపై తూర్పుదిశయందలి స్కంధునకు సురారుధిరములును, అర్యమునకు మాషభక్తమును, జంభకునకు మాంసరుధిరములును, పిలిపిచ్ఛునకు మాంసరుధిరములును, పిలిపిచ్ఛునకు అసృగ్యమ బలియునొసగ వలెను. ఈవిధముగా ఆయీ దేవతలకు ప్రాసాదనిర్మాణప్రారంభమున బలులనొసగవలెను. మరియును, భీమరూపునకు కపోతక సురలును, వసా రుధిర మాంసములు కృశానునకును, సైంధవయుత దుగ్ధమును అగ్నిజిం హ్వునకును, నైవేద్యము నిడవలెను.

మాసంచరుధిరందేయం తస్మాద్దిక్పాలినేనమః
కరాళికేవకర్మమాంసంరుధిరంసైంధవయః. 141

హేతుకేపూర్వదిగ్భాగేఽలిసాన్యత్వాయసంఅస్నక్
అగ్నిదైతాళికేయామ్యేరుధిరం మాంసమేవచ. 142

కాలాఖ్యం పశ్చిమేదద్యాద్ధ్యం మాసోదనస్యచ
ఏకపాదే ఉత్తరస్యం కృశరాయాంబలి స్తధా. 143

ఆగ్నేయపూర్వయోర్మధ్యే గంధమాన్యైర్వితానకం
నైఋత్యపశ్చిమాంతస్థో జ్వాలాస్యఃపరికీర్తితః 144

తస్తదధ్యక్షతయుత మోదకావిచదావయేత్
దిక్పాలానాంబలిందద్యాత్క్షేత్రపాలఃబవింతః. 145

ఆగమోక్తేనవేదమంత్రేణవైతధా 146

141, 146 మాంసరుధిరములు ఆయాదిక్పాలినులకును కరాళికకు పక్వమాంస, రుధిర, సైంధవములు, పాలును, పూర్వదిశను హేతువు నకు అసృక్పాయసమును, అగ్నివై దాళికునకు దక్షిణమునకు రుధిరమాం సములును, పశ్చిమదిశను శాలునకు మాంసోదనమును, ఉత్తరమునం దేకపాదునకు కృశరాయమును, గంధమాల్యునకు వితానకమును, జ్వాలా స్యునకు దధిఅక్షతలు మోదకములును, దిక్పాలురకును, క్షేత్రపాలునకు ను బలులను ఆగమమంత్రములచేగాని, వేదోక్తమంత్రములచేగాని సమ ర్పించవలెను. 'నమోభగవతే' అను మంత్రము పఠించవలెను.

దురితదిఙ్ముఖమహాబాహో అద్యకర్తవ్యేవాస్తు కర్మణి అముకంయజ
మానం పాహిపాహి ఆయుఃకర్తక్షేమకర్తాభవ
అముం పశుందీపసహితం ముండంమాషభక్త బలింగృహ్ణాస్వాహా.
ఇతి బలిందత్వానై ఋత్యాందిశభూతే భ్యోసంధ్యాకాలే విశేషతః
బలిందద్య ద్విధానేనమంత్ర విన్నక్తగ్యమీ
పురోహిత స్తథాయాజ్యాంగుడో దనమథాపివా. 148

148 ఈరీతిని బలులనొసగి సంధ్యాకాలమువర కుపవసించి నైరుతి దిశను విశేషించి మంత్రవేత్త బలుల నొసగవలెను. పురోహితుడు ఆజ్య, గుడాన్నములనైన బలినీయవలెను. యవాపూపకుల్మాషములను, బహుపక్వాన్నములనుకూడ బలినొసగవలెను.

కుర్మాషేణతు సమ్మిశ్రైః యావకాపూపనం యుతః
బహుపక్వాన్న సంయుక్తైర్బాలక్రీడనకైస్తథా. 149

149 బలికర్మలయందు దానిమ్మసండ్లు, గింజలు, మనోహరములును తత్కాలతరుసంభవములునగు పుష్పములును అల్పప్రమాణములుగా నుపయోగింపవలెనని విధింపబడినది.

ఫలైశ్చదాడిమీబీజైః కాలపుష్పైర్మనోరమైః
మాత్రానానాశనమితా బలికర్మణి చోదితాః. 150

## ఆవాహనచేయవలసినదేవతలు - తన్మంత్రములు.

మంత్రః

దేవ్యో, దేవా, మునీంద్ర, భువనపతయో, దానవా, సర్వసిద్ధాః
యక్షా, రక్షాంసి, నాగగరుడముఖ ఖగాః గుహ్యకాదేవ దేవాః 151
డాకిన్యో దేవవేశ్యాహరిదధిపతయో మాతరో విఘ్ననాథాః
ప్రేతాభూతాః పిశాచః పిత్రుసగరాద్యాధిపాః క్షేత్రపాలాః 152
గంధర్వాః కిన్నరాస్సర్వేజటిలాః పితరోగ్రగ్రహాః
కూష్మాండాః పూతనారోగాద్వాస్తైతాళికాన్వితాః 153
అసృక్ప్లుతాచపిశునా దాకమాంసాస్యనేకశాః
లంబక్రోడాతథాహ్రస్వాః దీర్ఘాశ్శుక్లాస్తథైవచ 154
ఖంజాస్థూలా స్తథైకాక్షా నానాపక్షిముఖా స్తథా
వ్యాళాస్యా ఉష్ట్రవక్త్రాః క్రోడవక్త్రాః 155
ధనునాభాతమాలా భాద్వాభా మేఘ సన్నిభాః
గవలాభాక్షితినిభా అశనీస్య ససన్నిభాః 156

150-156 దేవేరులను, దేవులను, మునీంద్రులను, భువనాధీశులను, సిద్ధులను, యక్షులను, రాక్షసులను,నాగ గరుడాది ఖగములను,గుహ్యులను, దేవదేవులను, డాకినీలను, దేవవేశ్యలను, మాతృకలను, విఘ్ననాధుని, భూతప్రేతపిశాచ పిత్రువనాదుల నధిపుడయిన క్షేత్రపాలునియును, గంధర్వకిన్నరులను, పితరులను, కుష్మాండపూతనాధులను మాంస భక్షకులు లంబక్రోడులు పక్షిముఖులు, వ్యాళాస్యులు, ఉష్ట్రవక్త్రలు అవక్త్రలు మొదలుగాగల యిత్యాదిప్రమధాదులను.

ద్రుతగాశ్చ మనోగాశ్చ వాయువేగ సమాశ్చయే
బహువక్త్రా బహుశిరా బహుబాహుసమన్వితాః 157
బహుపాదాబహుదృశః సర్వాభరణభూషితాః
వికటామకుటాకేచి త్తథాన్యే రత్నభాంణః 158

సూర్యకోటిప్రతీకాశా విద్యుత్సదృశవర్చసః
కపిలాహుతిభుగ్వర్ణా ప్రమథా బహురూపిణః 159

157-159 అనేకశిరస్సులతోను, అనేకవక్త్రములతోను అనేక బాహువులతోను, పెక్కుపాదములతోను, సర్పాది భూషణములతోను కూడినట్టియును, వికటాకృతులు కలిగినట్టియు, వాయువేగముతో సమమగు వేగముగలట్టియు బహువిధరూపములుగల ప్రమథాదులకును బలినొసగవలయును.

గృహ్ణాంతు బలయస్సర్వే గుప్తాయాంతు బవిర్ణమః
ఆచార్యస్తుతతో సిక్త్వాకలశం మంత్రమంత్రితమ్ 160
స్వయంప్రత్యఙ్ముఖో భూత్వాప్రాఙ్ముఖం యాజమానకం
స్వశాఖోక్తేన మంత్రేణ ఆగమోక్తేనవాపిధా 161
స్నాపయేత్కుంభతోయేన మంత్రైః పౌరాణికైస్తథా
వైదికైర్వాతథామంత్రైః సవస్త్రైః కుటుంబవాన్ 162
దారపుత్రసమేతస్య యజమానస్య ఋత్విజః
సురాస్త్వామభిషించంతుయేచ సిద్ధాః పురాతనాః 163

160-163 పిదప ఆచార్యుడు మంత్రోదకపూరితమగు కలశమును తనచేతితో గ్రహించి, యజమానుని తూర్పుదిక్కునకు మొగమిడి కూర్చుండ జేసి తాను పశ్చిమాభిముఖుడై ఆకలశోదకముచే స్వశాఖోక్తమంత్రములచేగాని ఆగమోక్తమంత్రములచేగాని వేదోక్తమంత్రములచేగాని, పురాణోక్తముగాగానీ యజమానుని స్నానము చేయించవలెను. సురలకు అభిషేకమొనర్చవలెను. కుటుంబీకుడగు ఋత్విజునకు వస్త్రముల నొసగవలెను.

బ్రహ్మావిష్ణుశ్చశంభుశ్చసాధ్యాశ్చసమరుద్గణాః
ఆదిత్యావసవోరుద్రా అశ్వినౌచ భిషగ్వరౌ. 164
అదితిర్దేవమాతాచస్వాహాసిద్ధిస్సరస్వతీ

కీర్తిర్లక్ష్మీర్ధృతి శ్రీశ్చసినీవాలీకుహూస్తథా. 165
దితిశ్చసురసాచైవవినతాకద్రురేవచ
దేవపత్న్యశ్చయాః ప్రోక్తాదేవమాతరేవచ. 166

164, 166 బ్రహ్మ, విష్ణు, శంకరులను, సాధ్యులను, మరుద్గణములను, ఆదిత్యులను, వసువులను, రుద్రులను, వైద్యశిఖామణులగు అశ్వినీ దేవతలను, దేవమాతయగు అదితిని, స్వాహాదేవిని, సిద్ధిదేవిని, సరస్వతిని కీర్తి, లక్ష్మి, ధృతి, శ్రీ, సినీవాలి, కుహూలను, దితిని, సురసను, వినతాకద్రువలను దేవపత్నులను దేవతామాతలను మొదలుగాగల వారలకెల్లరకు అభిషేక మొనరించవలెను.

సర్వాస్త్వామభిషించంతు శుభాశ్చాప్సరసాంగణాః
నక్షత్రాణిముహూర్తాశ్చయాంశ్చాహోరాత్రసంధయః 167
సంవత్సరాదినేశాశ్చకళాకాష్ఠాక్షణాలవాః
సర్వేత్వామభిషించంతుకాలస్యావయవాశ్శుభాః 168

167, 168 మరియును కాలదేవతలకు అవయవములగు నక్షత్రములను, ముహూర్తములను, అహోరాత్రములను, సంవత్సరములను, దినేశులను, కళా, కాష్ఠ, క్షణలవాదులను సర్వమును అభిషేక మొనర్చవలెను.

ఏతేచాన్యేచమునయోవేదక్రతుపరాయణాః
సశిష్యాస్త్వభిషించంతుసదానాశ్చ తపోధనాః 169

169 తపోధనులగు వేదక్రతుపరాయణులును అగు యితరులగు మునిశ్రేష్ఠులకును వారల శిష్యులకును అభిషేకము చేయవలెను.

వైమానికాస్సురగణాః స్సారవస్సాగరైస్సహ
మునయశ్చ మహాభాగానాగాః కింపురుషాఃఖగాః. 170

170 వైమానికులు, సురగణములు, సప్తసాగరములు, మునులు, నాగాదులు, కింపురుషులు, ఖగరూపులు.

వైఖానసామహాభాగాద్విజావైహాయనాశ్చయే
సప్తర్షయస్సదారాశ్చధ్రువసానాయానిచ. 171
మరీచిరత్రిఃపులహః పులస్త్యః క్రతురంగిరాః
భృగుస్సనత్కుమారశ్చసనకోథసనందనః. 172
సనాతనశ్చదక్షశ్చ జైగీషవ్యోభగందనః
ఏకతశ్చ ద్వితశ్చైవ త్రితో జాబాలికశ్యపౌ. 173
దుర్వాసామర్వినీతశ్చ కణ్వఃకాత్యాయనస్తథా
మార్కండేయోదీర్ఘతపాః శునశ్శేఫో విదూరథః. 174
ఔర్వస్సంవర్తకశ్చైవచ్యవనోత్రిః పరాశరః
ద్వైపాయనో యవక్రీతో దేవరాజస్సహానుజః. 175
పర్వతాస్తరవోవల్యః పుణ్యాన్యాయతనానిచ
ప్రజాపతిర్దితిశ్చైవగావో విశ్వస్యమాతరః. 176

171-176 సప్తమహాఋషులు వీరలపత్నులు, ధృవలోకనివాసులగు మరీచి, అత్రి, పులహుడు, పులస్త్యుడు, క్రతుడు, అంగిరసుడు, భృగుడు, సనత్కుమారుడు, సనకుడు, సనాతనుడు, దక్షుడు, జైగీషవ్యుడు, భగందనుడు, జాబాలికశ్యపుడు, దుర్వినీతి అగు దూర్వాసుడు, కణ్వుడు, కాత్యాయనుడు, మార్కండేయుడు, దీర్ఘతపుడు, శునశ్శేపుడు విదూరథుడు, ఔర్వసుడు, సంవర్తకుడు, చ్యవనుడు, అత్రిపరాశరుడు, ద్వైపాయనుడు, యవక్రీతుడు, దేవరాజు యీతని అనుజులు సప్తకుల పర్వతములు, తరువులు ప్రజాపతి, కామధేనువు.

వాహనానిచదివ్యాని సర్వేలోకాశ్చరాచరాః
అగ్నయః పితరస్తా రాశీమూర్తాఖండిశోజలం 177
ఏతేచాన్యేచ బహవోవేద వ్రతపరాయణాః
సేంద్రాదేవగణాస్సర్వే పుణ్యశ్రవణకీర్తనాః 178

తోయైస్త్వామభిషించంతో సర్వోత్పాతనిబర్హణై
యధాభిషిక్తో మఘవానే తైర్ముదితమానసః 179
ఇత్యేతై శ్చార్థ కల్పాభిస్సహితై స్సమరుద్గణైః
అభిషేకం ప్రకుర్వీతమంత్రైః పౌరాణికై స్తథా 180

177-180 దేవతావాహనములు, సర్వలోకములందలి చరాచరభూత సంచయము, అగ్ని దేవుడు, పితృదేవతలు, నక్షత్రములు, మేఘములు, జలాధిదేవత, యిత్యాది యెల్లరును ఈపైన చెప్పబడిన దేవతలుగాక తదితరులకు వేదవ్రతపరాయణులను, దేవతాగణంబులను, దేవేంద్రుని యావన్మందిని పుణ్యశ్రవణాదులచే కీర్తించి సర్వోత్పాతశాంత్యర్థముగా జలముచే నభిషేకమొనరించి అన్యోదేవతల నామోదింపజేసి వారల ప్రసాదము పొందవలెను. ఆయాదేవతలను ఆయామంత్రములచేత పురాణోక్తమంత్రములచేతగాని నభిషేకమొనర్చియజ్ఞాభిషిక్తునివలెముదిత మానసుడు కావలెను.

తతశ్శుద్ధోదకై స్స్నానం యజమానస్యకారయేత్
వాస్తుమండలమధ్యేతు బ్రహ్మస్థానే ప్రపూజయేత్ 181

181 పిమ్మట యజమానుడు శుద్ధోదకముల స్నానమొనర్చవలెను. పిదప వాస్తుమండలమధ్యమమునందు బ్రహ్మస్థానమున పూజచేయవలెను.

సురూపాంపృథివీం దివ్యరూపాభరణ సంయుతం
స్త్రీరూపాం ప్రమదావేశ ధారిణీంసు మనోహరాం 182
మహావ్యాహృతి పూర్వేణ పూజయేత్తాందరాపునః
ధారయేతి చ మంత్రేణ సంప్రార్థ్యచ పునః పునః 183

182-183 స్త్రీరూపధారిణియు, ప్రమదయు, అందమైనదియు, సర్వాభరణసంయుతయు, మనోహరయునగు సురూపిణిగా భూదేవిని ధ్యానించి మహావ్యాహృతి పూర్వకముగా పునఃపునః 'ధారయేతిచ' అను మంత్రముచే ప్రార్థించి పూజయొనర్పవలెను.

సర్వదేవమయోవాస్తువాస్తు దేవమయంపరం
తతస్స్వనామమంత్రేణ ధ్యానాత్రిచ పూజయేత్. 184

184 సర్వదేవతామయముగువాస్తుపురుషుని స్వనామమంత్రాదులచే ధ్యానావాహనాది పూజలొనర్పవలెను.

తతశ్చతుర్ముఖందేవం ప్రజేశం చావాహ్యేత్తతః
గంధాదిభిశ్చతం పూజ్యప్రణమ్యనిచపునః పునః. 185

185 ప్రజాపతియగు చతుర్ముఖుని వాస్తుమధ్యమమున ఆవాహనము చేసి గంధాదులర్పించి పూజించి నమస్కారము చేయవలెను.

వాస్తుపురుషనమస్తేస్తు భూమిశయ్యారతఃప్రభో
మద్గేహేధనధాన్యాది సమృద్ధిం కురుసర్వదా. 186
వాచయిత్వాతతస్స్వస్తి కర్కస్థం పరిగృహ్యచ
సూత్రమార్గేణతోయస్యధారాంప్రాదక్షిణేనచ. 187
పాతయేత్తేన మార్గేణ సర్వబీజాని చైవహి
సర్వబీజేజత్రైరేవతన్మార్గేణాపి సంచరేత్. 188

186 'వాస్తుపురుష' అను మంత్రశ్లోకముచు చెప్పి వాస్తుపురుషుని ప్రార్థింపవలెను. (ఈ శ్లోకార్థము: భూమియేశయ్యగాగలయో వాస్తుపురుషుడా! నమస్కారము. నాయిల్లు సర్వదాధనధాన్యసమృద్ధికరముగా చేయుము). పిమ్మట స్వస్తివాచకముల పలుకవలెను. పిదప కర్కస్థము నుగ్రహించి, సూత్రమార్గముచేత ఉదకదారను ప్రదక్షిణముగా విడవవలెను. ఆ ఉదకము పైచినమార్గమునందు సకలబీజములను వేయవలెను.

ఇతివాస్తు విధానస్తు కృత్వాతాం స్నానమండపాత్
సమానీయసిలాం తత్రిసూత్రిధారోగుణాన్వితః. 189

189 ఇట్లు వాస్తు శాస్త్రోక్తవిధానముగా స్నానమండపమునుండిశిలను దీసుకొనివచ్చి, సర్వసుగుణ సంపన్నుడయినసూత్రధారుడు, దిక్సాధనము చేయవలెను.

తత్రిదిక్సాధనం కుర్యాద్గృహామధ్యేనుసాధితే
ఈశానాదిక్రమేణైవ స్వర్ణకుద్దాలకేనమ. 190

199 సాధింపడిన గృహామధ్యమునందుగాని ఈశానమునగానిస్వర్ణకుద్దాల కము చేత ద్రవ్వవలయును.

ఖవిత్వాకోణభాగేతు మధ్యేవై వవిశేషతః
నాభిమాత్రేతథాగర్తె శిలానాం స్థాపనంశుభమ్. 192

192 ఈశాన్యకోణమునందుగాని, మధ్యభాగమున (గృహామధ్యమున గాని) నాభిలోతునత్రివ్వి దానిలో శిలను స్థాపించగా శుభము కలుగును.

శిలాస్థాపనసమయమున సూత్రభేదనాదులకుఫలము.

సూత్రచ్ఛేదేభవే న్మృత్యుః, కీవేచార్యాదాజ్మ్యఫేగదః
స్కంధాభ్యుతేశిరోరోగః, కరాగ్రహాపతేఃక్షయః 193

193 ఆసమయమున సూత్రము తెగినచో మరణము సంభవించును. స్కంధాచ్యుతివలన రోగముకలుగును. లము అధోముఖమైన రోగ మును, చేతినుండిజారిన గృహపతికి నాశముకల్గును.

గృహేశస్థపతీనాంచస్మృతిలోపేమృత్యుదః
భగ్నేకీర్తివధః కుంభేంలన్యాల్న్నివర్తితే. 194

194 గృహపతి స్థపతీస్మరణమున లోపమొదర్చినచో మృత్యువు కల్గును. కుంభము భిన్నమైన కీర్తి నశించును.

సూత్రప్రస్తారసమయశకునములు.

సూత్రేప్రసార్యమాణేతుగర్దభో యదిరౌతిచేత్
తత్రాస్థిశల్యంజానీయాత్ శ్వస్సృగాలాదిలంఘితమ్ 195

195 సూత్రప్రస్తార మొనర్చునపుడు గాడిదె కూసినచో అచ్చోట గాడెద శల్యములు కలవనియును, కుక్క, నక్క మొదలగుజంతువులా సూత్రమును దాటినచో నచ్చోట ఆయాజంతు శల్యములుండుననియును తెలియును.

రవిర్దీప్తాదిశింయాంతు తత్రచేత్పరుషోరనః
సన్నష్టాంగసమానేచతస్మిన్ శల్యంతినిర్దిశేత్. 196

196 సూర్యుడు ప్రకాశించుచున్న దిక్కున పరషధ్వని విననయ్యేనేని ఆదిక్కున శల్యములు కలవని తెలుసుకొనవలెను.

శిలావిన్యాసకాలేతు వాసంతేద్విరదాదయః
తస్మిన్ తద్దేహసంభూతమస్థిశల్యం వినిర్దిశేత్. 197

197 శిలావిద్యాసకాలమునందు ఏనుగుమొదలగునవి ధ్వనియొనర్చిన అచ్చట ఆయా జంతుశల్యములు భూగర్భమందు కలవని తెలియవలెను.

కంబంవామనకంభిక్షుంవైద్యంరోగాతురానపి
దర్శనంసూత్రకాలేతువర్జతేంచ్ఛ్రియమిచ్ఛతా. 198

198 సూత్రవిన్యాసకాలమునందు, కుబ్జుడు, వామనుడు, భిక్షుడు, వైద్యుడు,రోగాతులుడు,మొదలగువారు కనుపించినచోలక్ష్మీతొలగును. కావున యిట్టివారిసంపర్కము శ్రేయోభిలాషి విడునవలెను.

శ్రుతాహులుహులూనాంచ మేఘానాంగర్జితేనచ
గర్జతామపిసింహానాం స్వనితం ధనదం భవేత్ 199

199 సూత్రప్రస్తార సమయమున హులహులశబ్దము, మేఘగర్జన సింహానాదము వినిపించినచో విశేషముగా ధనము కల్గును.

సూత్రేప్రసార్యమాణేతు దీప్తోగ్నిర్యది దృశ్యతే
పురుషోఘోటకారూఢోభవే ద్రాజ్యమకంటకమ్ 200
శంఖతూర్యాగ్ని నిర్ఘోషేవస్తుభిర్విపులంగృహమ్

200 సూత్రవిన్యాసకాలమున ప్రజ్వలించుచున్న నిప్పుకనుపించినను గుర్రము నెక్కిపోవు పురుషుడు కనుపించినను, నిష్కంటకమగు రాజ్యముకల్గును.

యోషితాం కన్యకానాం చక్రీడసంవిత్త వర్ధనమ్ 201
ప్రారంభేచ శుభాగేహ గోపనేమృత్యురోగదా

201 శంఖతూర్యరములు, అగ్నిరావము సూత్రప్రస్తారకాలమున వినిపించినచో గృహమున సర్వవస్తు సమృద్ధి కలిగియుండుననియును, కన్యయు, యువతులు క్రీడలొనర్చుటచూచిన బోధనవృద్ధి కల్గుననియును తెలియవలెను.

స్తంభాద్యారోపణ మధ్యాప్రవేశ వృష్టిరుత్తమా 202

202 గృహప్రారంభకాలమునందు వర్షము కురిసెనేని శుభము. గృహగోపన సమయమునందైన మృత్యురోగములు కల్గును. స్తంభాద్యారోపణకాలమునందైన మధ్యమప్రదము గృహప్రవేశకాలమున వర్షమువచ్చిన ఉత్తమమునని తెలియవలెను.

దారూణాం భేదనేచైనదః శోకాభయప్రదాః
పరీక్షాసమయేచైవనతు సౌఖ్యప్రదాస్మృతాః 203

203 కలప నరుకునపుడు వర్షమువచ్చిన దుఃఖశోకభయములు కల్గును. పరీక్షాకాలమునందు వర్షపాతమయ్యెనేని సుఖము కలుగదని తెలుసుకొనవలెను.

ఛత్రధ్వజ పతాకానాం దర్శనేసిధి సంభవః
పూర్ణకుంభేతు సంప్రాప్తిః స్థైర్యం కలకలధ్వనౌ 204

204 ఛత్ర, ధ్వజ, పతాకముల దర్శము కలిగినచో సిధిలాభము కల్గును. పూర్ణకుంభము- కలకలధ్వని యగుపించినను, వినిపించినను స్థిరనివాసము కలుగును.

గృహకోణేషు సర్వేషు పూజాం కృత్వావిధానతః
ఈశానమాదితః కృత్వా ప్రాదక్షిణ్యేనవిన్యసేత్ 205

205 యథావిధిగా గృహకోణములందు పూజనొనర్చిన పిదప ఈశాన్యము మొదలు ప్రదక్షిణక్రమముగా సూత్రమును బట్టవలయును.

అనేనైవవిధానేన స్తంభద్వారాదిరోపణమ్
వాస్తువిద్యావిధానంతు కారయేత్సుసమాహితః. 206

206 ఈచెప్పబడినవిధానము ననుసరించి స్తంభారోపణ, ద్వారారోపణము లొనర్పవలెను. సర్వదా వాస్తుశాస్త్రజ్ఞులు చెప్పినవిధానము ప్రకారము ద్వారాద్వారోపణము చేయవలెను.

నందాదిశిలాపూజనము-తన్మంత్రములు

నందాభద్రాజయారిక్తాపూర్ణా నామ్నాయథాక్రమమ్
నందాయాంపద్మద్యమాలిఖ్యభద్రా సింహాసనంతథా. 207
జయాయాంతోరణంఛత్రంరిక్తాయాంకూర్మమేవచ
పూర్ణాయాంచచతుర్బాహుం విష్ణుంసంలేఖయేద్బుధః. 208

207, 208 నంద, భద్ర, జయ, రిక్తా పూర్ణ లను అయిదుశిలలపై క్రమముగా పద్మము, సింహాసనము, తోరణము, ఛత్రము, కూర్మము అనువానిని లిఖించవలెను. పూర్ణ యను శిలపై చతుర్బాహుడగు విష్ణుమూర్తిని లిఖించవలెను.

భూర్భువస్స్వరితితథా సర్వానావాహనం స్మృతమ్
బ్రహ్మావిష్ణుశ్చరుద్రశ్చ ఈశానశ్చసదాశివః. 209

209 బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, ఈశానుడు, సదాశివుడు అను నీ యేవురు దేవతలను 'భూర్భువస్సువః' అను మంత్రముచే ఆవాహనము చేయవలెను.

ఏతేపంచైవపంచేషుభూతానావాహయేత్సునః
స్నపనంచతతఃకుర్యాద్విధిదృష్టేన కర్మణా. 210

210 ఈ యైదిటియందు పృథివి, అప్పు, తేజము, వాయువు, ఆకాశము అను అయిదుభూతములను ఆవాహన చేయవలెను. అటుపిమ్మట విధివిధానముగా స్నపనమొనర్చవలెను.

పంచభిఃకలశైర్యుక్తాస్తాసాన్నామాన్యతశ్శృణు
పద్మంచైవ మహాపద్మంశంఖంచ విజయంతథా. 211

పంచమంసర్వతోభద్రంమంత్రేణా వాహయేత్తుతః
'అగ్నిర్మూర్ధేతిచ' మృదా 'యజ్ఞాయజ్ఞేతి' వారుణైః. 212

211, 212 పద్మము, మహాపద్మము, శంఖము, విజయము, సర్వతోభద్రము అనునవి పంచకలశలు. వానిని మంత్రపూర్వకముగా ఆవాహన చేయవలెను. 'అగ్నిమూర్ధేతి' అను మంత్రముచేత మృత్తును, యజ్ఞం యజ్ఞేతి అను మంత్రముచేతను వారుణముచేతను,

అశ్వత్థేతికషాయేణ పల్లవేన జలేనచ
గాయత్ర్యాచ గవామ్మూత్రై ర్గంధ ద్వారేతిగోమయైః. 213

213 "అశ్వద్ధ" అను మంత్రముచేతను, పల్లవములచేతను, జలములచేతను, గాయత్రీ మంత్రముచేతను, గోమూత్రముచేతను, గోమయముచేతను, 'గంధద్వారేతి' అను మంత్రముచేతను స్నానాదులొనర్పవలెను.

ఆప్యాయస్వేతిక్షీరేణ దధిక్రావ్ణోతినై దధి
ఘృతవర్తీతిఘృతేన మధువాతేతినై మధుః. 214

214 "ఆప్యాయస్య" యను మంత్రముచే క్షీరముతోడను, "దధిక్రావృణ్ణో" అను మంత్రముచే దధితోడను, "ఘృతవర్మేత" అను మంత్రముచే ఘృతముతోడను, "మధువాతా" అను మంత్రముచే మధువుతోడను, "పయఃపృధివ్యాతి" అనే మంత్రముచేతను పంచగవ్యముతోడను స్నానమొనర్చవలెను.

పయఃపృదివ్యామితిచ పంచగవ్యేన సంస్నపేత్
దేవస్యాత్వేతిచకుశైః కాండాత్కాండాశ్చ దూర్వయా. 215
గంధర్వారేతిగంధేన పంచగవ్యే నవై తథాః
యాఓషధీరోషధీ భిర్యాః ఫలినీతిఫలోదకైః. 216

215-216 "దేవస్యా" అనుమంత్రముచే దర్భలచేతను, "కాండాత్కాండా" అనుమంత్రముచే దూర్వాలుచేతను, "గంధద్వార్షా" అను మంత్రముచే గాధముచేతను, పంచగవ్యముచేతను, "యాఓషధీ" అను

మంత్రముచే సర్వౌషధులచేతను, "యాఃఫలినీర్యా" అను మంత్రముచే ఫలోదకములోడను స్నపన మొనర్చవలెను.

నమ స్తేతివృషశృంగమృదాధాన్యమసీతిచ
ధాన్యాదీన్ జుఘుమితిచ కలశేనతథైవచ 217

217 'నమ స్తేతి' అను మంత్రముచే వృషశృంగమృత్తుచేతను, "ధాన్యమసీతి" "ధాన్యాదీన్ జుఘుమితి" అను మంత్రములచేతను కలశోదకములచే స్నపనము చేయువలయును.

ఓషధయఇత్యక్షతైశ్చయవో సీతియవోదకైః
తిలోసీతితిలైః పంచనద్యేతిచ నదీజలైః. 218

218 "ఓషధయః" అనుమంత్రముచే అక్షతలచేతను, "యవో సీతి" అను మంత్రముచే యవోదకములోడను "తిలోసీతి" అను మంత్రముచే తిలలచేతను "పంచనద్యేతి" అను మంత్రముచే పలోనదీజలములచేతను.

ఇమంమేగంగేతిచ తథాతీర్థానాముదకేనచ
నమోస్తు రుద్రేభ్యోమృదాన గదంతి సముద్భవాత్. 219

219 "ఇమంమేగంగేతి" అను మంత్రముచే తీర్థోదకములోడను, "నమోస్తురుద్రేభ్యః" అను మంత్రముచే మృత్తుచేతను స్నపనము చేయవలెను.

స్యోనాపృథివీచమృదా సీతాయాం మధుభిశ్రవా
హిరణ్యగర్భ ఇతివా సువర్ణోదక సంభవైః 220

220 'స్యోనాపృథివీ' అనుమంత్రముచేత మధువుతోడను, 'హిరణ్యగర్భ'అను మంత్రముచే సువర్ణోదకములతోను స్నపనమును చేయువలెను.

రూపేణేవేతి కాష్ఠేణ యదశ్వాయేతివస్త్రజైః
సంస్నాప్యతీర్థపయసాతతశ్శుద్ధోదకేనచ 221

221 'రూపేణేవా' అనుమంత్రముచే కాష్ఠోదకముచేతను, 'యదశ్వాయ'అను మంత్రముచే వస్త్రోదకములచేతనునున్ను, స్నపనముచేయ

వలెను. మరియును తీర్థోదకములచేతనున్ను శుద్ధోదకములచేతను స్నపనముచేయవలెను.

సమ్మార్జ్య శుభ్రవస్త్రేణ గంధేనావిప్యసర్వతః
బ్రహ్మాదీన్ పూజయేత్తత్ర నామమంత్రేణవాతధా 222

222 పైనచెప్పబడిన మంత్రములచే స్నపనము చేసినపిదప శుభ్రవస్త్రములచే దుడిచి గంధము పూయవలెను.

ఉపచారైః షోడశభిర్మూలమధ్య శిరస్స్వపి
స్నపనంచాభిషేకంతు వేదమంత్రైః ప్రకారయేత్ 223

పిమ్మట బ్రహ్మాదులను వారివారి నామమంత్రములతో పూజచేయవలెను.

అటుపిమ్మటషోడశోపచారములచే మూలమున, మధ్యభాగమున, శిరోభాగమున పూజించవలెను. వేదమంత్రములచే స్నపనమును అభిషేకమును చేయవలెను.

అబ్రహ్మన్నితి నందాయాం భద్రం కర్ణేతి వై తథా
జాతవేదసేతి తథా యమాయత్వేతి మంత్రకైః 224

224 నందయను శిలయందు 'అబ్రహ్మన్' అనుమంత్రముతోగాని 'భద్రంకర్ణేభిః' అనుమంత్రముచేగాని, 'జాతవేదసే అనుమంత్రముచేగాని, 'యమాయత్వా' అనుమంత్రముచేగాని శాస్త్రోక్తప్రకారము పూజాదులొనర్పవలెను.

పూర్ణాదర్వేతి పూర్ణాయాంక్రమేణాః సమాచరేత్
మూలమధ్యేపిచ తథానామభిర్మంత్రకైః 225

225 పూర్ణయనుదానియందు 'పూర్ణదర్వా' అనుమంత్రముచేత మూల, మధ్య, శిరోభాగములందు పూజింపవలెను.

బ్రహ్మజిజ్ఞానమితి చ విష్ణోరరాటమేవచ
నమస్తేరుద్ర ఇతి చ ఇమం దేవేతి సంజపేత్ 226

226 'బ్రహ్మజిజ్ఞాసం' అనుమంత్రమును, 'విష్ణోరరాటం' అను మంత్రమును, 'నమస్తే రుద్రఅనుమంత్రమును' 'ఇమంవేదేతి' అనుమంత్రమును జపించవలెను.

శీర్షేచావాహనం కార్యంతద్విష్ణోఃపరమంపదం
ఇదంవిష్ణుర్విచక్రమేత్రేధానిదధేపదమ్. 227

227 'త్వష్ణోః పరమంపదం' 'ఇదంవిష్ణుర్విచక్రమే' 'త్రేధాని దదే పదమ్' అను మంత్రములచే శీర్షమునందావాహనము చేయవలెను.

సముఖ్యేదేవ్యాదియా ఇతి చత్ర్యంబకంయజామహేతిచ
మూర్ధానందవేత్ర్య చయాసంపూజ్యచయథావిధి 228

228 నముఖ్యేదేవ్యాధియా' అను మంత్రముచేతను, 'త్ర్యంబకం యజామయే' అనుమంత్రముచేతను, 'మూర్ధానందవే' అను మంత్రము చేతను శాస్త్రోక్తరీతిని, పూజించవలెను.

తేభ్యోహిరణ్యం దత్వాచవస్త్రాలంకారవాససీ
తతస్తుపుణ్యాఘోషేణ శిలాన్యాసంప్రకల్పయేత్. 229

229 అంతనాదేవతలకు బంగారును వస్త్రాలంకారాదులను అర్పించిన పిదప, మంగళవాద్యములతో శిలాన్యాస మొనర్పవలెను. శిలాన్యాసమన, శిలనుంచుట.

తతస్తులగ్నేసంప్రాప్తేపంచవాద్యానివాదయేత్
నందాంప్రగృహ్యాచశిలాంతత్రాధారశిలాన్న్యసేత్. 230

230 అట్టి శుభలగ్నమున పంచవిధములగు వాద్యములను వాయింపవలెను. నందయును శిలనుగ్రహించిన, పిదప అద్దాని యాధారశిలను గ్రహించవలెను.

తత్రోపరిన్యసేత్పూర్ణకలశం మంత్రమంత్రితమ్
సర్వౌషధీజలోపేతం పారదాజ్యమధుప్లుతమ్. 231

231 అద్దానిపై మంత్రమంత్రితమగు సప్తకలశము నుంచవలెను. ఆసప్తకలశమనునది సర్వౌషధీజలోపేతమును, పారద, ఆజ్య, మధు, ఘృతముల గలిగి యుండవలెను.

పిహితంరత్నగర్భంచ తేజోరాశిభిరన్వితమ్
సదాశివస్వరూపీచద్యాత్వా పంచోపచారకైః. 232

232 పిహితమైనట్టియు, తేజఃపుంజములతో నిండినట్టియు, సదాశివస్వరూపియైనట్టియు రత్నగర్భనుద్భవించి పంచోపచారముల నర్పించవలెను.

సంపూజ్యదీపంవిన్యస్యవామభాగేధగర్తకైః
తత్రోపరిన్యసేన్నందాం సంపూజ్యచయథావిధి. 233

233 అట్లు పూజించిన యాగర్తలో ఎడమవైపున దీపమునుబెట్టి, నందయను శిలను పూజించి విధ్యుక్తముగ, గర్తలో స్థాపింపవలెను.

నాభిర్మేతిచ మంత్రేణస్థిరోభవేతివై తథా
ప్రార్థనంచతతః కుర్యాదాగమోక్తేనమంత్రత్. 234

234 సర్వమంత్రవేత్తయగు బ్రహ్మ ఆగమోక్తవిధానమున 'నాభిర్మేతి' 'స్థిరోభవ' అను మంత్రములచేత ప్రార్థనచేయవలసినది.

నందాదిశిలాస్థాపనము - ప్రార్థనము.

నందేత్వన్నందసీపుంసాంత్వా మప్రస్థాపయామ్యహం
ప్రాసాదేతిష్ఠసంహృష్టాయావచ్చంద్రార్కతారకాః. 235

235 హేనందా! నీవు పురుషులకు ఆనందము నొసగుదానవు. నేను నిన్ను యిచట స్థాపించుచున్నాను. నీవు నే నిర్మించుప్రదమున, హర్షచిత్తముతో, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు వున్నంతవరకు నిలిచి యుందువుగాకయని ప్రార్థింపవలెను.

ఆయుష్కామాన్ శ్రియందేహి దేవవాసినినందినీ
అస్మిన్రక్షాత్వయాకార్యా ప్రాసాదేయత్నతోమమ. 236

236 హే! దేవీ! దేవవాసినీ! నందినీ! ఆయుర్దాయమును, కోరి

కెలను, లక్ష్మిని నాకు ఒసగుము. ఇచ్చట నాప్రసాదమును ప్రయత్న ముచే రక్షింపుచుండుము అని ప్రార్థనచేయవలెను.

మహాపద్మన్న సీత్త్రపూజయేన్నామమంత్రకై ః
తత్రభద్రాంచ సంస్థాప్యపూజయేన్నామమంత్రకై ః 237

237 అచట మహాపద్మమునిచి 'రత్నగర్భిత' యను మంత్రముచే పూజింపవలెను. పిదప భద్రశిలనుస్థాపించి తన్నామమంత్రాదులచే పూజించవలెను.

భద్రంకర్ణేభిఋభయాన్నపయేద్వారుణస్తథా
భద్రేత్వం సర్వదా భద్రంలోకానాం కురుకాశ్యపి. 238

238 'భద్రం కర్ణేభి' యను ఋక్కుచేవారుణ కలశమును స్థాపించ వలెను. హే! భద్రా నీవెల్లపుడును లోకమునకు భద్రము నొసగు మీకాశ్యపీ! యని ప్రార్థించవలెను.

ఆయుర్దా కామదాదేవి సుఖదాచసదాభవ
త్వామత్రస్థాపయామ్య ద్యగృహేస్మిన్ భద్రాయినీ. 239

239 నిన్ను నాగృహమునందు భద్రమునకోరి స్థాపించుచున్నాను. నాకు యెల్లపుడును, ఆయువును, కోరికెలను, సుఖమును నొసగుము అని ప్రార్థింపవలెను.

ఆధారోపరివిన్యస్య కలశంశంఖసంజ్ఞికమ్
కోణేసంపూజ్యవిధి వజ్రయూసంస్థాపయే త్తతః. 240

240 ఆధారముయొక్క పైభాగమున శంఖమును కలశమునిడవలెను. కోణమునందు పూజించి వజ్రశిలను స్థాపించవలెను.

గర్గగోత్ర సముద్భూతాంత్రి నేత్రాంచ చతుర్భుజామ్
ప్రాసాదే స్థాపయా మ్యద్యజయాంచారు విలోచనామ్. 241

241 గర్గగోత్రమునం దుద్భవించినట్టియు, నాల్గుభుజములు మూడు నేత్రములుగల ఓ, జయా! చారులోచనీ! ఇచ్చట నాప్రాసాదమున నిన్ను స్థాపించుచున్నాను.

నిత్యంజయాయభూత్యైచ స్వామినో భవభార్గవి
జాతవేదసేతినామంత్రేణ పూర్వోక్తేనచ మంత్రితః. 242

242 నిత్యమును గృహస్వామికి జయమును, ఐశ్వర్యము నొసగుము అని "జాతవేదసేతి" అను మంత్రముచేతను పూర్వోక్తమంత్రములచేతను ప్రార్థించవలెను.

ఆధారోపరివిన్యస్యవిజయం కలశం తతః
రిక్తాం సంస్థాపయేత్తత్రమంత్రేణానేన మంత్రవిత్. 243

243 అధ్దానిపై విజయమనుకలశము నుంచవలెను. పిదప రిక్తయను శిలను సమంత్రకముగా స్థాపించవలెను.

త్ర్యంబకం యజామహేతితథా వారుణమంత్రకైః
స్థాపయేత్ప్రార్థయేత్తద్వద్రిక్తాంరిక్తార్తిహారిణీమ్. 244

244 అంతనారిక్తయను దానిని "త్ర్యంబకంజామహే" అను మంత్రముచేతను, వారుణమంత్రముచేతను, పూజించి స్థాపించి, సర్వదారిద్ర్యమును, రిక్తత్వమును, ఆర్తిని హరించుమని ప్రార్థించవలెను.

రిక్తేత్వంరిక్తదోషఘ్ని సిద్ధిభుక్తిప్రదేశుభే
సర్వదాసర్వదోషఘ్నితిష్ఠాస్మిన్ తత్రనందినీ. 245

245 హే! నందినీ!నీవు నాగృహమందు నిలిచి శుభముల నొసగుము. అరిష్టముల పరిహరింపుచు ఎల్లవేళలను, ఎల్లదోషములను పరిహరింపుమని ప్రార్థింపవలెను.

ఆధారేవిన్యసేన్మధ్యే సర్వతోభద్ర సంజ్ఞకమ్
పూర్ణరత్నాన్వితం పుష్టిం సర్వమంత్రాభి మంత్రితమ్. 246

246 ఆయాధారముపై పూర్ణరత్నాన్వితమైనట్టియు, సర్వమంత్రమంత్రితమైన సర్వతోభద్రకలశమును పెట్టవలెను.

తాంచసంపూజ్య విధి వద్ధ్యాత్వాతతః సదాశివమ్
తత్రోపరిన్యసేత్ పూర్ణాంపూర్ణానంద ప్రదాయినీమ్. 247

247 దీనిని సాస్త్రోక్తరీతిని పూజించి సదాశివస్వరూపముగా నద్దానిని ధ్యానించి, దానిపై పూర్ణానందసంధాయి యగు పూర్ణయను శిలను స్థాపించవలెను.

పూర్ణేత్వం సర్వదాపూర్ణా లోకానాం కురుకాశ్యపి
ఆయుర్దాశా మదాదేవిధనదాసుతదాతథా 248

248 ఓకాశ్యపీ! పూర్ణా! నీవులోకమునకు సదాపూర్ణత నొసంగుము. ఆయుర్దాయము- కోరికెలు- ధనము-బిడ్డలు మొదలగువానిని సంపూర్ణముగా నొసగుము అని ప్రార్థింపవలెను.

గృహాధారావాస్తు మయీవాస్తుదీపేన సంయుతా
త్వామృతేనాస్తి జగతా మాధారంచ జగత్ప్రియే 249

249 గృహమున కాధారమైనదానవు! వాస్తుస్వరూపురాలవు. జగత్తునకు నీవే ఆధారము! వాస్తుదీపసంయుతవు అని ప్రార్థించవలెను.

పూర్ణాదర్వీతి మంత్రేణ ఇమందేవేతి నైతథా 250
మూర్ధానందివేతి చ తథా శాంతి మంత్రైస్తథైవచ
సహస్రశీర్షేతి షోడశభిరగ్నిమీశేతివై తథా 251
ఇషేత్వోర్జేత్యగ్నా ఆయాహీతితథాపునః పునః
శన్నోదేవీతిమంత్రే స్థాపయేత్ప్రియతశ్శుచిః 252

250-251-252 'పూర్ణాదర్వీతి,' 'ఇమందేవేతి' 'మూర్ధానందివేతి 'సహస్రశీక్షు' 'అగ్నిమీళేపురోహితమ్' ఇషేత్వోర్జ 'అగ్నఆయాహి' 'శంనోదేవి' అనుశాంతి మంత్రాదులచే పలుసార్లు ప్రార్థించి పూజించవలెను.

మృదాదినాదృఢీకృత్య ప్రాదక్షిణ్యేన సర్వతః
ఈశానాదిక్రమేణైవ స్థాపస్యాస్సర్వార్థసిద్ధయే 253

253 మృత్తికాదులచే శిలలనుగట్టిగానుండునటుల నొనర్చి ప్రదక్షిణాక్రమమున ఈశాన్యము మొదలుగా స్థాపించినచో సర్వార్థసిద్ధి కల్గును.

ఆగ్నేయాద్యైవ వర్ణానామాగ్నేయాదిక్రమేణవ
సర్వేషామపివర్ణానాం కేచిదిచ్ఛంతి సూరయః 254

254 కొందరు బుద్ధిమంతులగు పండితులు సర్వవర్ణముల వారికిని ఆగ్నేయము మొదలు శిలాన్యాసము చేయవలెనని చెప్పెదరు (అది ఈగ్రంథకర్తయగు విశ్వకర్మమతము కాదని భావము)

యాన్తుదేవగణాస్సర్వేపూజామాదాయపార్థివీమ్
ఇష్టకామసంసమృద్ధ్యర్థంపునరాగమనాయచ. 255
తతస్తుప్రాఙ్ముఖోభూత్వా ఆచార్యాయనివేదయత్
దక్షిణాంబ్రహ్మణేతద్వద్యథావిత్తానుసారతః 256

255, 256 'యాన్తుదేవగణా'అని ప్రార్థించి పిదప తూర్పుదిఙ్ముఖుడై ఆచార్యునకు దక్షిణనొసగి, ఇతరులకు బ్రాహ్మణులకు స్వశక్త్యానుసారముగా దక్షిణలొసగవలెను.

ఉదఙ్ముఖాయచ తతఃక్షమస్వేతపునః పునః
గాంసవత్సాంసవర్ణయుతాంతథాసోయుగాన్వితామ్. 257

257 ఉదఙ్ముఖుడైన ఆచార్యుని పదేపదే క్షమాపణముకోరి సవత్సకమగు గోవును, బంగారును, వస్త్రయుగ్మమును సమర్పించవలెను.

యజ్ఞాంతే అప్లుతాన్వస్త్రైన్నాచార్యాయనివేదయేత్
దైవజ్ఞంచతతస్స్తోమ్యస్థపతీన్వైష్ణవాన్నపి. 258
దక్షిణాంచతయోర్దద్యాద్ఘృతఛాయాంవిలోకయేత్
రక్షాబంధూమంత్రపాఠస్త్రీయుపంచసమాచరేత్. 359

258, 259 యజ్ఞాంతమునందిట్లు ఆచార్యుని సంతోషింపజేసి పిదప దైవజ్ఞులను, స్థపతులను, విష్ణుభక్తులను దక్షిణలనొసగి సంతృప్తులచేయవలెను. అటుపిమ్మట ఘృతమునందు యనువిలోకించవలెను. (నేతిలో మొగమును చూడవలెను. రక్షాబంధమంత్రమును, త్ర్యాయుషమంత్రములను పఠించవలెను.

ఋత్విగ్భ్యో దక్షిణాం దద్యాచ్ఛిష్టేభ్యశ్చ స్వశక్తితః
దీనాంధకృపణేభ్యశ్చ దద్యాద్విత్తానుసారతః 260
శిల్పివర్గాస్తు సంతోష్య దానమానై స్తథైవచ. 261

260, 261 అటుపై యథాశక్తి విత్తలోపము లేకుండ ఋత్విజులకును శిష్టులకును, దీనులు, అంధులు మొదలగు పేదలకును శిల్పులకును బహుమానములనొసగి సంతోషపెట్టవలెను.

సంప్రాప్నోతి నరోలక్ష్మీ పుత్రపౌత్రధనాన్వితామ్. 262

ఇతి శిలాన్యాసే పంచమోధ్యాయః,

262 ఇటుల నొనర్చినచో నరులకు ధనమును, పుత్రపౌత్రాది సంతతియు లభించును.

శిలాన్యాసవిధియను ఐదవ యధ్యాయము ముగిసెను.

## ప్రాసాదలక్షణము.

అథాతః సంప్రవక్ష్యామి ప్రాసాదానాం విధానకమ్
దేవోరుద్రస్తథా విష్ణుర్బ్రహ్మాద్యా సురసత్తమాః. 1

1 ఇక ప్రాసాదముల (మేడల) నిర్మించు విధానమునుగూర్చి చెప్పెదను వినుము. మరియును బ్రహ్మ విష్ణు మహేశ్వరాది దేవాలయ నిర్మాణక్రమమునుగూడ తెల్పెద.

ప్రతిష్ఠాప్యాః శుభేస్థానే అన్యథా తే భయావహాః
గర్తాదిలక్షణాధాత్రీగంధస్వాదేనయూభవేత్. 2

2 దేవాలయములను గర్తాదిలక్షణములను, గంధరసాదులను పరీక్షించి ఉత్తమమైన భూమియందు నిర్మించవలెను. అయ్యది అశుభస్థానమున నిర్మించుటచే భయమును కలుగజేయునని తెలుసుకొనవలెను.

వర్ణేనచ సురశ్రేష్ఠ సామహీసర్వకామదా
పితామహస్య పురతః కులాన్యష్టౌతు యానివై. 3

3 ఏయేవర్ణములవారికీ యేయే భూములు ప్రశస్తములని చెప్పబడెనో ఆవిషయములనుగూడ గమనించి నిర్మాణము చేయవలెను. పూర్వము బ్రహ్మదేవుడు అష్టకులములను యిట్లొనర్చిన శుభదములనియు భూమిసర్వవిధములగు కోర్కెల నొసగుననియు చెప్పెను.

తారయేదాత్మనాసార్థం విష్ణోర్మందిర కారకః
అపినస్సత్కులేకశ్చిద్విష్ణు భక్తోభవిష్యతి. 4

4 విష్ణాలయము నిర్మించు సత్పురుష తన ఆత్మను తరింపజేయును. మరియును తాను సత్కులమున కష్పుడు విష్ణుభక్తు జన్మించును.

యేధ్యాయంతిసదాభక్త్యా కరిష్యా మోహరేశ్వ్రహం
తేషాంవిలీయతేపాపం పూర్వజన్మశతోద్భవం. 5

5 విష్ణ్వాలయమును నిర్మించవలెననెడి కోరిక యెవ్వరికికల్గునో అట్టి కోరికమాత్రముననే వారలకు శతజన్మలనుండీ చేసిన పాపములన్నియు నశించును.

సురవేశ్మని యావంతో ద్విజేంద్రాః పరమాణతః
తావద్వర్ష సహస్రాణి స్వర్గలోకే మహీయతే 6

6 దేవాలయమునందెన్ని పరమాణువు లుండునో, అన్ని వేంలేడ్లు దేవాలయమును కట్టించిన యాతడు స్వర్గలోకమున నివసించును.

ప్రాసాదేమృన్మయె పుణ్యాం మయైతత్కథితంపురా
తస్మాద్దశగుణం పుణ్యాంకృతే శైలమయేభవేత్ 7

7 మన్నుతో దేవాలయమును కట్టినను అట్టిపుణ్యమును కలదని జెప్పబడినది. రాతితోకట్టినచో అంతకుపదిరెట్లధికమగు పుణ్యముకలుగును.

తతోదశగుణం లోహే, తామ్రేశతగుణంతతః
సహస్రగుణితం రేష్యే, తస్మాద్రా సహస్త్రకః 8

8 లోహముచే దేవాలయము నిర్మించిన రాతితోకట్టినకంటె పదిరెట్లధికమగు పుణ్యమును, రాగితో నిర్మించిన నూరురెట్లధికమగు పుణ్యా

పుమును, వెండితో నిర్మించిన వేయిరెట్లధికమగు పుణ్యమును, బంగార ముతో నిర్మించినచో వెండితో కట్టినదానికంటె వేయిరెట్లధికపుణ్యము కలుగును.

అనంతంఫలమాప్నోతి రత్నచిత్రే మనోహరే
కనిష్టం మధ్యమం శ్రేష్టం కారయిత్వాహరేర్గృహం 9

9. రత్నములచే చిత్రితమగు మనోహరమైన దేవాలయమును నిర్మించిన అనంతమగు ఫలముకల్గును. విష్ణ్వాలయమును కనిష్ఠము, మధ్యమము శ్రేష్ఠము అనువానిచే నిర్మించవలెను. ఇచట కనిష్ఠమధ్యమాదులనగా గ్రంథకర్త అభిప్రాయము అంగుళమానమను, వాస్తుమానమును సూచించుచున్నట్లు గ్రహించవలయును. 'అష్టభిః, సప్తభిః, షడ్భిరంగుళానియవోదరైః జేష్ఠమధ్యకనిష్ఠాని తచ్చతుర్వింశతికరః. అను సమరాంగణ సూత్రాధారా శ్లోకముగ్రాహ్యము. ఈవిషయమై హెచ్చువివరములు తెలియగోరువారు 'వాస్తుకల్పద్రుమ' మను నాచే విరచితమగు విమర్శక గ్రంథము చూడవలయును.

స్వర్గంచ వైష్ణవం లోకం మోక్షంచ లభతేక్రమాత్
బాల్యేచక్రీడ మానాయేపాం సుభిర్భవనంహరేః 10

10 బాల్యమున ఆటలకొరకు విష్ణాలయమును నిర్మించు వారలున్నైతము స్వర్గవైకుంఠమోక్షముల పొందుదురు.

వాసుదేవస్య కుర్వంతితే పితల్లోకగామినః
యాభూమిశ్శస్యతే గేహే సాప్రాసాదవిధౌతథా 11

11 వాసుదేవుడగు విష్ణుదేవునిఆలయమునిర్మించువారువిష్ణులోకమును పొందెదరు. గృహనిర్మాణమునకు ప్రశస్తమని చెప్పబడినభూమి ప్రాసాద నిర్మాణమునకుగూడ తగియుండును.

యోవిధిర్గృహ నిర్మాణే శిలాన్యాసస్యకర్మణి
ప్రాసాదాదిషు సంజ్ఞెయాశ్చతస్రస్తు శిలాస్థథా 12

12 గృహనిర్మాణమునకు శిలాన్యాసాదు లెటుల చేయవలెనని చెప్ప బడినదో ప్రాసాదారంభమునకుగూడ అదేవిధమున చేయవలెను.

నందాభద్రామియా పూర్ణాఆగ్నేయాదిసువిన్యసేత్
చతుషష్టి సదోవాస్తు ప్రాసాదాదిషువిన్యసేత్ 13

13 ప్రాసాదాది నిర్మాణమునకు 64 పదములగల వాస్తుగ్రాహ్యము. నంద- భద్ర-జయ- పూర్ణలను శిలలు ఆగ్నేయాందిగా దిక్కుల నిలుపవలెను.

చతుఃషష్టిపదవాస్తువిన్యాసమునందలిభేదము.

బ్రహ్మచతుష్పదోహ్యత్ర శేషాస్స్వస్వపదేస్థితాః
వాస్తుపూజావిధిశ్చాత్రగృహస్థాపన కర్మవత్. 14

14 చతుష్షష్టపదవాస్తువునందు బ్రహ్మకు నాల్గుపదములు మాత్రమే యొసగనగును. తక్కిన దేవతలందరును పూర్వోక్తరీతిని తమతమస్థానములందుందురు. గృహనిర్మాణకాలమందు చెప్పబడిన విధమునే ప్రాసాదనిర్మాణకాలమున వాస్తుపూజయొనరింపవలెను.

సంపూజ్యవాస్తుంవిధివచ్ఛిలాన్యాసంతతశ్చరేత్
ఆదావేవసమాసేనసిలాలక్షణ ముత్తమమ్. 15

15 పూర్వోక్తరీతిని వాస్తుపూజ జరిపిన పిదప శిలాన్యాసము చేయవలెను. ముందుగా శిలలయొక్క ఉత్తమలక్షణములు తెలుసుకొనవలెను

ప్రసాదారంభకాలమున శిలాన్యాసవిధి.

శిలాన్యాసవిధానంతు ప్రోచ్యతేతు తదనంతరం
శిలావాపీష్టకావాపిచతస్రోలక్షణాన్వితాః. 16

16 అటుపిమ్మట శిలాన్యాసవిధానము చెప్పబడును. శిలలుగాని, ఇటుకలుగాని నాల్గువిధములని తెలియవలెను.

ప్రాసాదాదేవిధానేన్యస్తవ్యాసుమనోహరాః
చతుస్రాస్సమాఃకృత్వాసమంతాత్థస్తసమ్మితాః. 17

17 ప్రాసాదాది నిర్మాణమునందు, మనోహరములయినట్టియు చతు రస్రములైనట్టియు, సమమైనట్టియు, హస్తసమ్మితమైనట్టియు చక్కని శిలల నుపయోగించవలెను.

విస్తారస్య త్రిభాగేన బాహుళ్యేనను సమ్మితాః
శిలానాం మిష్టకానాంచ ప్రమాణాం లక్షణం స్మృతమ్ 18

18 శిలలయొక్కయు, ఇటుకలయొక్కయు, ప్రమాణములును లక్షణములును చెప్పుచున్నాను. చక్కనైనట్టియు విస్తార త్రిభాగ బాహుళ్యము కలట్టియు శిలలు, ఇటుకలు ప్రశస్తములు.

నందాద్యధిష్ఠితా జ్ఞేయా శిలావాప్యధ వేష్టకా
శిలారూపాణ్యథో వింద్యాన్నం దాద్యం శ్చేష్టకాస్వ పితాః. 19

19 ఇటుకలైనను శిలలైనను నందాద్యధిష్ఠితములు కావలెను. ఇష్టకములు,నందాదిరూపములు కలిగియుండవలెను.

సంపూర్ణాసుతలాస్నిగ్ధాసుసమాలక్షణాన్వితాః
కుశదూర్వాంకితాధన్యాః స్వధ్వజఛత్రచామరాః. 20

శి లా చి హ్న ము లు

సకుశాస్తరణోపేతాఃకూర్మమత్స్యకళాస్వితాః
దర్పణం హస్తివజ్రాంకా ప్రశస్తాద్రవ్య లాంఛితాః 21
శస్త పక్షీమృగాంకాశ్చ వృషాంకాస్సర్వదాహితాః
స్వస్తికా వేదికాయుక్తానందావర్తాంకలాంఛితాః 22
పద్మాదిలక్షణోపేతాః శిలాస్సర్వార్థసిద్ధిదాః
తథాగోవాజపాదాంకాః శిలాధన్యాస్సుఖావహాః 23

20, 23 సంపూర్ణమైనట్టియు, చక్కనిసుతలము [Surface] కలట్టియు, స్నిగ్ధములయినట్టియు. కుశ, దూర్వ, ధ్వజ, ఛత్ర, చామరాది చిహ్నములు కలట్టియు ఇటుకలు, శిలలు వృత్తమమైనవి. కుశాదిచిహ్నములతోడను, కూర్మ, మత్స్యాకృతులు గలట్టియు, అద్దము, ఏనుగ,

ద్రవ్యాదిచిహ్నములు కలట్టియు, ప్రశస్తములగు పక్షి, మృగ, వృష, స్వస్తిక, వేదిక, నందావర్త, పద్మాద్యంకితములగు శిలలు సర్వాభీష్టములను కలుగజేయును. మరియు గోపాదాంకితములు, అశ్వపాదాంకితములగు శిలలు ధన్యమైనవి. సుఖమును కలిగించునవియును అగును.

క్రవ్యాదమృగపాదాంకాః నశస్తాపక్షిణ స్తథా
దిఙ్ముఖాబహుహీనాశ్చదీర్ఘహ్రస్వాక్షతాన్వితాః 24
వివర్ణాస్ఫుటితాభగ్నాః సంత్యాజ్యాలక్షణస్యతాః
ప్రశస్తప్రాణిరూపాంకాః ప్రశస్తద్రవ్యలాంఛితాః. 25
యథూక్తలక్షణోపేతాః శిలానిత్యం సుఖావహాః
ఇష్టకానాంసమానేన లక్షణం శృణుప్రాంపశం. 26

24, 26 క్రవ్యాదమృగపాదాంకములు, పక్షిచిహ్నితములు, దిఙ్ముఖములు, బహుహీనములు, అతిదీర్ఘములైనవి, చాలహ్రస్వములైనవి, భగ్నములైనవి, వివర్ణములైనవి, అప్రశస్తములైనవని గ్రహించవలెను. ప్రశస్తములగు ప్రాణిరూపములచేతను, ప్రశస్తములగు ద్రవ్యరూపములచేతను అంకితములయినవి శుభప్రదములు. పైనచెప్పబడిన లక్షణములు కలశిలలు గృహాయజమానునకు సర్వదాసుఖము కలిగించును. ఇక యిటుకల లక్షణములు చెప్పెదవినుము.

ఏకవర్ణా సుపక్వాశ్చ బహుశీర్ణాశ్చ వర్జితాః
అప్యంగారాన్వితానేష్టాకృష్ణవర్ణాస్స శర్కరాః. 27

27 సమానమగు ఒకేరంగుకలట్టియు, బాగుగాపక్వమైనట్టియు యిటుకలు శ్రేష్టమైనవి. మిగుల జీర్ణములైనవి, బొగ్గులుగలవి, నల్లనిరంగుకలవి, గులకరాళ్ళతోకూడినవి. అగు యిటుకలు గృహనిర్మాణమునకు తగవు.

భగ్నాశ్చ విభ్రమాహీనావర్జనీయాః ప్రయత్నతః
సుప్రమాణారక్తవర్ణాశ్చతురస్రామనోరమాః. 28

28 భగ్నములైనవియు, విభ్రమమైనవియు హీనములుగాన తప్పక అట్టివానిని విడువవలెను. మనోహరములయినట్టియు, అందమైనట్టియు, ఎర్రనిరంగుకలట్టియు, చతురస్రమైనట్టియు, మంచిప్రమాణముకలవియు నగు ఇటుకలు శ్రేష్ఠమైనవి.

సందాద్యాగృహమానేన అంగుళైః పరికల్పితాః
శిలాన్యాసః ప్రకర్తవ్యః ప్రాసాదేతు శిలామయే. 29

29 గృహమానము ననుసరించి నందాదుల అంగుళప్రమాణము కల్పింపవలెను. శిలామయమగు ప్రాసాదమునకు శిలాన్యాసము చేయవలెను.

ఇష్టకానాంతు విన్యాసః ప్రాసాదే చేష్టకామయే
తస్యాః పీఠంప్రకుర్వీతతావందేవ ప్రమాణతః. 30

30 ఇటుకలచే నిర్మింపబడు ప్రాసాదమునకు ఇటుకలనే శిలాన్యాసకాలమున శిలలకు ప్రతిగావాడవలెను. అదియే ప్రమాణముగల పీఠమును గూడ నిర్మించవలెను.

ఆధారనామాతు శిలాదృఢాసు మనోహరా
శైలజేశైలజః పీఠశ్చేష్టకే చేష్టక స్మృతః. 31

31 ఆధారనామకమగు శిలదృఢమైనదియు మనోహరమైనదియు, రాతితోనిర్మింపబడినదానికి, రాతితోనే పీఠమును నిర్మించవలెను. ఇటుకమైనచో యిటుకలతోనే పీఠమును నిర్మింపవలెను.

సిలాన్యాసాదికో భద్రేమూలపాదో విధీయతే
గర్తాన్విధాయకోణేషు చతుర్వేది సమన్వితాన్. 32

32 భద్రమనుదానియందు శిలాన్యాసాదికము మూలపాదము వధింపబడినది. కోణములందు చతుర్వేది సమన్వితమగు గర్తము నిర్మింపవలెను.

తత్రోపరిచశుక్లానాం తండులానాంచ పూర్ణంచ
ఆగ్నేయాదిక్రమేణైవతాసాం స్థావానికల్పయేత్. 33

33 దానిమీాఁద తెల్లనిబియ్యముపోసి నిండింపవలెను. ఆగ్నేయాతి క్రమమున అందుస్థానముల కల్పించవలెను.

తత్రాధారశిలాన్యస్య స్థిరోభవతి మంత్రతః
ప్రతిష్ఠాప్యచతుష్కోణేషుచ నిధాయచ 34

34 దానిపై నాధారశిలను 'స్థిరోభవ'యను మంత్రముచే ప్రతిష్ఠించవలెను. మరియు చతుష్కోణము లందును శిలలను స్థాపించవలెను.

తేషాంక్రమేణ తన్మధ్యేకలశం స్థాపయేత్క్రమాత్
పద్మశ్చైవ మహాపద్మః శంఖోమకరక స్తథా 35

35 అటుపిమ్మట వానిమధ్యమునందు క్రమముగా పద్మము - మహాపద్మము - శంఖము - మకరమను నాల్గుకలశములను స్థాపించవలెను.

చత్వారః కలశాహేంతేదివ్యా మంత్రేణ మంత్రితాః
పల్లవై స్సర్వగంధైశ్చసర్వౌషధిభిరన్వితా 36
రత్నైఃసముద్రజై ర్యుక్తాశ్చాష్టధాతుభిరన్వితాః
పుణ్యతీర్థోదకై ర్యుక్తాః కృత్వోదుంబరసంభవాః 37

36-37 అంతట ఆనాల్గు కలశములను దివ్యమగు మంత్రములచే మంత్రించవలెను. అందుపల్లవములు, సర్వగంధములు, సర్వౌషధులు పుణ్యతీర్థోదకములు - సముద్రజనితములగు రత్నములు, అష్టధాతువులు మొదలగువానిచే ఆకశముల నింపవలెను.

తత్రోపరిన్యసేన్నందాంసులగ్నే చశుభేదినే
సంస్నాప్యపూర్ణతోయేనాస్త్రాయఫడితి మంత్రతః 38

38 వానియందు నందయను దానిని శుభదినమున, సులగ్నమున స్థాపించి, పూర్ణమైన ఉదకముచేత అస్త్రాయఫుట్ అను మంత్రముచేత స్నానముచేయవలెను.

పునస్నాత్వాధమంత్రేణ సమార్జపరిపూరయేత్
ఓంనందాయైనమః గంధాదివుపచారాన్ప్రదాపయేత్ 39

39 మరలనామంత్రముతోడనే స్నానమొనరించి, మార్జనముచేసి నింపవలయును. ఓంనందయైనమః అను మంత్రముచేత గంధాద్యుపచారములనుకల్పించవలెను.

సీతవాదిత్రఘోషేణ వేదధ్వనియుతేనచ

ప్రాగుత్తర శిరస్కాంతాంస్థాపయేత్ప్రయతశ్శుచిః 40

40 పిమ్మట గీతవాదిత్రఘోషములతోడను, వేదధ్వనితోడను శుచియై ప్రాగుత్తర శిరస్కముగా స్థాపింపవలెను

తత్రోత్రోయం సంగృహాఫడతిపూజయేత్పునః

దివ్యరూపాం సువర్ణాభాంసర్వాభరణ భూషితాః

సర్వలక్షణసంపూర్ణాం పరితుష్టాంస్మితాననామ్. 41

ధ్యాత్వాస్వమంత్రముచ్చార్యప్రణమ్యచ పునః పునః. 42

41, 42 పిదప అస్త్రతోయముగ్రహించి దివ్యరూపముకలట్టి స్వర్ణకాంతికలట్టియు సర్వాభరణ భూషితమునట్టియు, సర్వలక్షణసంపూర్ణమైనట్టియు, పరితుష్టియైనట్టియు నగు మోముగలట్టియు దేవతను ధ్యానించి స్వమంత్రి ముచ్చరించి పునఃపునః ప్రణామములు చేయవలెను.

ఆవాహమేతతోనందా మ్మంత్రైర్వైదికతాంత్రికైః

సంపూజయేత్పునస్తాంచ వస్త్రగంధాదినాతతః 43

43 క్రింతటివేదోక్తమంత్రములచేతను, నందయను దేవతను ఆవాహనమొనర్చి వస్త్రగంధాదులనర్పించి పూజించవలెను.

ధూపయిత్వాధ సామాన్యముద్రాంబధ్వాధమంత్రవిత్

కల్పయేచ్చైవ నైవేద్యం దధిమాంసాదిసంయుతమ్. 44

44 అంత మంత్రివేత్తయగువాడు ధూపమొసగి, సామాన్యముద్రచే దధిమాంసాదిసంయుతమైన నైవేద్యము నొసగవలెను.

నందాయైనమః ఏహ్యేహిపూజయే చ్ఛుద్ధమానసః

ఓంనందేత్వాంన్నందినిః పుసాంత్వామత్రస్థాపయామ్యహామ్. 45

45 నందను 'ఓం నందాయైనమః - ఏహ్యేహి' అను మంత్రముతో పరిశుద్ధమనస్కుడై పూజింపవలెను. పిదప నందను స్థాపింపవలెను.

ప్రాసాదేతిష్ఠసంహృష్టాయా వద్యైవచంద్రతారకం
ఆయుష్కామంశ్రియన్నందే దదాశిత్వంసదానృణామ్. 46

46 నీవు యీప్రాసాదమందు చంద్రుడు నక్షత్రములు వుండునంత కాలము స్థిరముగానుండి ఆఆయుస్సును, కోర్కెలను, లక్ష్మిని, నరులకు సదాకలుగచేయును.

అస్మిన్ రక్షాత్వయాకార్యాప్రాసాదేయత్నతస్సదా
ఇతిమంత్రంసముచ్చార్యాగ్నేయేతు తతఃపరం. 47

47 యీప్రసాదమును సర్వదా నీవు రక్షింతువుగాక యని ప్రార్థించి పిదప ఆగ్నేయదిక్కునందు

భద్రాం సంపూజయేత్తద్వన్నామమంత్రేణ పూర్వవత్
భద్రేత్వం సర్వదాభద్రం లోకానాంకురుకాశ్యపి. 48

48 భద్రయనుదాని నదేరీతిని పూర్వోక్తవిధముగా నామమంత్రాదులచే పూజించి, సర్వలోకములకు భద్రము కలుగజేయవలసినదని భద్రను ప్రార్థించి నైఋతిదిశను స్థాపనమొనర్పవలెను.

ఆయుష్కామ ప్రదాదేవిలోకానాంచైవ సిద్ధిదా
నైరుత్యేస్థాపయేత్తాంచ జయాంతద్వత్ప్రపూజయేత్. 49

49 భద్రను లోకములకు ఆయుర్దాయము కోర్కెలను, యిష్టసిద్ధి కలుగజేయవలయునని ప్రార్థించి పిదప వాయువ్యదిశను అదేవిధముగా జయయను దానిని పూజింపవలెను.

నామమంత్రేణ పూర్వోక్తమంత్రేణచ తథాపునః
ఓం జయత్వం సర్వదాభద్రేసంతిష్ఠ స్థాపయామ్యహం. 50
నిత్యంజయావహాదివ్యాస్వామినః శీఘ్రదాభవ
వాయవ్యేస్థాపయేత్తాంచ జయాం సర్వార్థసిద్ధయే. 51

ఈశాన్యేస్థాపయే త్పూర్ణాం పూర్వవత్సంప్రపూజ్యచ
ఓంపూర్ణత్వంతు మహావిద్యే సర్వసందోహలక్షణే. 52

50-52 పూర్వోక్త నామమంత్రములచే పునః పునః జయను ప్రార్థించి స్థాపించవలెను. సదాజయము కలుగజేయుమని జయను ప్రార్థించి వాయువ్యమున స్థాపించవలెను. అటుపిమ్మట పూర్ణను పూర్వమువలెనే పూజించి, ఈశాన్యదిశను స్థాపించి సర్వసిద్ధులు సంపూర్ణముగా కలిగించమని ప్రార్థించవలెను.

సంపూర్ణ సర్వమేవాత్ర ప్రాసాదే కురుసర్వదా
శిలానామిష్టకానాంతు వాచనం తదనంతరమ్. 53
నకర్తవ్యంతు మనసాపితుస్తు శుభమిచ్ఛతా
ఆచార్యాయచగాం దద్యాత్సవత్సాం హేమసంయుతామ్. 54

53-54 శిలలకును ఇటుకలకు నివాచదము పితృశుభమును కోణవాదులు చేయరాదు. అటుపిమ్మట ఆచార్యునకు దూడతోకూడినగోవును, బంగారును దానమియ్యవలెను.

ఋత్విగ్భ్యోదక్షిణాంద్యాత్ శిల్పిభ్యశ్చస్వశక్తితః
దైవజ్ఞం పూజయేచ్ఛక్త్యాస్థపతిం నవిశేషతః 55

55 ఋత్విజులకు, యథాశక్తి దక్షిణలనొసగి, దైవజ్ఞుని, స్థపతిని, శిల్పులను విస్తారముగా సన్మానింపవలెను.

బ్రహ్మణాన్భోజయేచ్ఛక్త్యాదీనాంశ్చైవతోషయేత్
ఏవం వాస్తుబలింకృత్వా భజేత్షోడశభాగికామ్ 56

56 పిదప బ్రాహ్మణులకు, దీనులకు అంధులకు మొదలగు వారికి భోజనమిడి సంతోషపెట్టవలెను. ఇట్లువాస్తు బలిపెట్టిన పిమ్మట గృహ నిర్మాణఖండమును పదునాల్గు భాగములుగా విభజించవలెను.

## ప్రాసాదవిభాగవిధి

తస్యమధ్యేచతుర్భాగం తస్మిన్ గర్భంచ కారయేత్
భాగద్వాదశకం సార్థంతతస్తు పరికల్పయేత్ 57

57 వానిలోని మధ్యనాల్గుభాగములు, గర్భమును చేయవలెను. పంద్రెండున్నర భాగములు చతుర్దిక్కులయందును కల్పించవలెను.

చతుర్భాగే నభిత్తీనాముచ్ఛ్రియస్స్యాత్ప్రమాణతః
ద్విగుణశ్శిఖరోచ్ఛ్రాయోభిత్త్యుచ్ఛ్రాయాచ్చమానతః 58

58 గోడలయొక్క ఎత్తుచతుర్భాగ తుల్యముగానుండవలెను. అనగా గర్భతుల్యమని భావము, భిత్త్యుచ్ఛ్రాయముకంటె ద్విగుణముగా శిఖరోచ్ఛ్రాయము కల్పించవలెను.

శిరోర్ధార్ధస్య బార్ధే నవిధేయత్ ప్రదక్షిణా
చతుర్దిక్షు తథాజ్ఞేయో నిర్గమేస్తుతథా బుధైః 59

59 నాల్గుదిక్కులందును నిర్గమము ప్రదక్షిణాక్రమమున శిఖరప్రమాణమున సగము, దానిలోసగము యీరీతినుండవలెను.

గర్భసూత్రద్వయం భాగే విస్తారే మండపస్యతాః
ఆయ స్తస్య విభాగాంశ్చైర్భద్రయుక్తస్సుశోభనః 60

60 గర్భసూత్రమునకు రెట్టింపు మండపముయొక్క విస్తారము కల్పించవలెను. అందుభద్రయును, ఆయసిద్ధభాగమును యేర్పరచుట శుభప్రదము.

పంచభాగేన సంభజ్యగర్భమానం విచక్షణః
భాగమేకం గృహీత్వాతుప్రాక్ జీవంకల్పయేద్బుధః 61

61 గర్భమానమును ఐదువిభాగము లొనర్చి అందొకభాగము ప్రాగ్జీవముగా కల్పించవలెను.

గర్భసూత్రసమోభాగా దగ్రతోముఖమండపః
ఏతత్సామాన్యముద్దిష్టంప్రాసాదస్యేహలక్షణాం. 62

62 గర్భతుల్యమగు భాగము ముఖమండపము కల్పించవలెను. ఇవి సామాన్యగృహలక్షణములు ఇక ప్రాసాదలక్షణములు. చెప్పెదను.

## లింగపీఠికా లక్షణములు

అథాన్యచ్ఛప్రవక్ష్యామి ప్రాసాదంలింగమానతః
లింగపూజాప్రమాణేన కర్తవ్యాపీఠికాబుధైః 63

63 ఇటుపిమ్మట ప్రాసాదలక్షణము లింగలక్షణము చెప్పెదను. లింగ పూజాప్రమాణము ననుసరించి బుద్ధిమంతులు పీఠము కల్పించవలెను.

పీఠికార్ధేనభాదేస్యాత్త న్మానేనతుభిత్తయః
బాహ్యాభిత్తిప్రమాణేన వృత్సేధిస్తుభవేత్తతః. 64

64 పీఠికాప్రమాణ తుల్యముగాగాని, తదర్ధముగాగాని గోడలు నిర్మించవలెను. బాహ్యాభిత్తిప్రమాణమున ఉన్నతము (ఎత్తు) కల్పించ వలెను.

భిత్త్యుచ్ఛ్రాయాత్తు ద్విగుణః శిఖరస్యసముచ్ఛ్రయః
శిఖరస్యచతుర్దిగ్భాగాఃకర్తవ్యాస్సుఃప్రదక్షిణాః. 66

66 శిఖరోన్నతిభిత్తియొక్క యున్నతికి ద్విగుణమైయుండవలెను. నాల్గుదిక్కులను ప్రదక్షిణముగా శిఖరములు కలిగియుండవలెను.

ప్రదక్షిణాయాస్తుసమ స్త్వగ్రతోమండపోభవేత్
తస్యచార్ధేనకర్తవ్య స్త్వగ్రతోముఖమండపః 67

67 అగ్రమునందు ప్రదక్షిణక్రమమున మండపములును అందర్ధ ప్రమాణముగా ముఖమండపమును నిర్మించవలెను.

ప్రాసాదాన్నిర్గతేకార్యేకపోతౌగర్భమానతః
ఊర్ధ్వభిత్త్యుచ్ఛ్రయాస్తస్యమంజరీంతు ప్రకల్పయేత్. 68

68 ప్రాసాదమునుండి కపోతనిర్గమనమునకుగాను భిత్తికి ఊర్ధ్వభాగ మున మంజరులను కల్పించవలెను.

మంజర్యసార్ధమానేనశుకనాసంప్రకల్పయేత్
ఊర్ధ్వంతథార్ధభాగేనవేదీ బంధోభవేదివహా. 69

69 మంజరులలో అర్ధ ప్రమాణముగా శుకనాసకులను నిర్మించవలెను. దాని ఉర్ధ్వభాగమున తదర్ధప్రమాణముగా వేదీబంధము కల్పించవలెను.

వేద్యాశ్చోపరియచ్ఛేషంకంఠమామలసారకం
ఏకంవిభజ్యప్రాసాదంశోభనం కారయేద్బుధః 70

70 వేధియొక్క ఉపరిభాగమున నిలిచినది కంఠమగును. దీనినే ఆమల కసారమనెదరు. బుద్ధిమంతు డీరీతిగా ప్రాసాదవిభాగము చేసినయెడల శుభములుకల్గును.

అథాన్యచ్ఛప్రవక్ష్యామిప్రాసాదస్యేహలక్షణమ్
గర్భప్రమాణేనప్రాసాదప్రమాణం శృణుతద్విజాః. 71

71 యింటిపై ప్రాసాదలక్షణములను చెప్పెదను. గర్భప్రమాణము కలదై ప్రాసాదము నిర్మించవలెను.

విభజ్యనవధాగర్భంమధ్యేలింగస్యపీఠికా
పాదాష్టకంతురుచిరంపార్శ్వతః పరికల్పయేత్ 72

72 గర్భము తొమ్మిదిభాగములుగా విభజింపగా మధ్యభాగము లింగపీఠకయగును. 8 వ భాగము రుచిరమనబడును. పార్శ్వలందు రుచిరము కల్పించవలెను.

మానేనానేనవిస్తారోభి త్తీనాంతుపిధీయతే
పాదేపంచగుణం కృత్వాభిత్తీనాముచ్ఛ్రయోభ దేత్ 73

73 ఈ మానమును (ప్రమాణమును) గమనించి గోడలయొక్క విస్తారాదులు యేర్పరచవలెను. పాదప్రమాణము కంటె ఐదురెట్లు హెచ్చుగా గోడల ఎత్తుకలిగి యుండవలెను.

సయేవశిఖరస్యాపిద్విగుణస్స్యాత్సముచ్ఛ్రయః
చతుర్థాతుశిరోభజ్యఅర్థం భాగద్వయస్యవా. 74
శుకనాసంప్రకుర్వీతతృతీయేవేదికామతా
కంఠమామలసారంతుచతుర్థే పరికల్పయేత్. 75

**74-75** శిఖరము అందుకు ద్విగుణమగు ఉచ్చ్రాయము కలిగి వుండ వలెను. శిరోభాగము తిరుగా నాల్గుభాగములుగా నొనరించి, రెండు భాగములు శుకవాసముగా యేర్పరచి, తృతీయము వేదిక నిర్మించి చతుర్థము కంఠము. (ఆమలసారము) గా నొనర్చవలెను.

కపోలయోస్తుసంహారో ద్విగుణాస్యవిధీయతే
శోచనై ర్వ్యప్రవల్లీభిరండ కైశ్చ విభూషితః. 76

76 'సంహారమ'ను పేరుగల రెండు కపోలములను నిర్మింపవలెను. వప్రవల్లీయుతమును అండయుతమునై విభూషితమైనచో శుభప్రదము.

ప్రాసాదేయ స్తృతీ యస్తుమయోతుభ్యన్ని వేదితః
సామాన్య మపరంతత్వ్రత్సాసాదంశ్రృణుతద్విజాః. 77

77 ప్రాసాదమునందు తృతీయభాగమునుగూర్చి నేను వివరించియున్నాను. యిటుపై సామాన్యప్రాసాదలక్షణములనుగురించి చెప్పెదను వినుము.

త్రిభేదంకాయేక్షేత్రం యత్రతిష్టంతి దేవతాః
రథంకృత్వాతుమానేనబాహ్యాభాగవినిర్గతమ్. 78

78 దేవతానివాసమగు క్షేత్రమును మూడుభాగములుగా చేయవలెను. బాహ్యాభాగము రథనిర్గమనమునకు వీలుగా నొనరించవలెను.

నేమీపాదేనవి స్తీర్ణాప్రాసాదస్యసమంతతః
గర్భంతు ద్విగుణంకుర్యాన్నేమీరూపంభ వేదిహ. 79

79 ప్రాసాదమునకు నలుప్రక్కలను పాదవిస్తీర్ణముగలనేమిని కల్పించవలెను. గర్భము తద్ద్విగుణపరిమితిగా నుండవలెను. అనగా గర్భమునందలి భాగమునేమినికల్పించి అయ్యది సమముగా చతుర్దిశలందును పాదవిస్తీర్ణముగా యేర్పరచవలెను.

సయేవభి త్తిసాముత్సే ధోర్ద్విగుణసిఖరోమతః
పాగ్రేరంపంచభాగేన నిర్గ్వాన స్తస్యచోచ్యతే. 80

కారయేచ్ఛిఖరం తత్వ్రత్ప్రాకారస్యవిధానతః
ప్రాగ్రీవంతస్యయోనేన నిష్కాంగ్రేనవిశేషతః 81
కుర్యాద్వాపంచభాగేన ప్రాగ్రీవంకర్ణమూలతః
కారయేత్కనకం తత్రగర్భాం తేహారచాలతః. 82

80-82 అయ్యదియే భిత్తియొక ఉచ్ఛ్రాయమని తెలియవలెను. భిత్త్యుచ్ఛ్రాయమునకు ద్విగుణమైనది శిఖరోచ్ఛ్రాయము. ప్రాగ్దిశను గ్రీవము 5 భాగములు గలదై యుండవలెను. అద్దానిని నిశ్వాసమని చెప్పెదరు. ప్రాకారవిధానముగనే శిఖరముగూడ నిర్మించవలెను. ప్రాగ్గ్రీవమునుగూడ అదేప్రమాణముగాగాని నిష్కాంశముగాగాని నిర్మించవలెను. కర్ణమూలమున ప్రాగ్గ్రీవము 5 భాగములుగానైన చేయవలెను. గర్భాంతమున హారమూలములందు కనకమును నిర్మించవలెను.

ఏవంతు త్రివిధం కుర్యాజ్జ్యేష్ఠమధ్యకనీయసమ్
లింగమానానుభేదే నరూపభేదేనవాపునః. 83

83 వీనిని జ్యేష్ఠ మధ్యమ కనిష్టములని మూడురీతులుగా చేయవచ్చును. లింగప్రమాణభేదమువలనగాని, రూపభేదమువలనగాని యీ జ్యేష్టాదికములు కలుగుచున్నవి.

వింశతి ప్రాసాద వివరణము.

ఏతేసామాన్యతః ప్రోక్తానామ తశ్శృణుతాధునా
మేరుమందరకైలాసకుంభసింహామృగాస్తథా. 84
విమానచ్ఛ రకస్తద్వచ్చతుర స్తథైవచ
అష్టాస్రశ్శోడశాస్రశ్చవర్తుల స్సర్వభద్రకః. 85
సింహాశ్చనందనశ్చైవనందివర్ధన ఏవచ
సింహోవృషస్సువర్ణ పద్మకోథ సముద్రకః. 86

## మేర్వాది ప్రాసాద లక్షణములు.

ప్రాసాదనామతః ప్రోక్తా విభాగం శృణుతద్విజాః
శతశృంగశ్చతుర్ద్వారో భూమికాష్షోడశోచ్ఛ్రితః. 87

84-87 ఇయ్యవి సామాన్యములైనవి. యిటుపై మేరువు మందరము కైలాసము కుంభము సింహము మృగము విమానము ఛందకము చతురము అష్టాస్రిము షోడసాస్త్రము వర్తులము సర్వభద్రము సింహానందనము నందివర్ధనము సింహము వృషము సువర్ణము పద్మకము సముద్రకము అని 20 ప్రాసాదభేదములు కలవు. వానిలక్షణములనుగూర్చి చెప్పెదను వినుము.

నానావిచిత్రి శిఖరో మేరుప్రాసాద ఉచ్చతే
మందరోద్వాదశప్రోక్తః కైలాసో నవభూమికః. 88

88 నూరుశృంగములు నాల్గుదిక్కులద్వారములు పదునారుఅంతస్తులు నానావిధ చిత్రశిఖరములుకలది మేరుప్రాసాద మనబడును. మందరమనునది 12 అంతస్తులును, కైలాసమనునది 9 అంతస్తులును కలిగియుండును.

విమానం ఛందకం తద్వనేక సిఖరే నతః
సచాష్టభూమిక స్తద్వత్స ప్తభిర్నందివర్ధః. 89

89 విమానఛందకములనువానికిగూడ అటులనే అనేక శిఖరములుండును. మరియు పైవిధముననే 8 అంతస్తులుండును. నందివర్ధనమునకు ఏడుభూమికలు మాత్రమే యుండును.

వింశాండక సమాయుక్తో నందనస్సుమదాహృతః
షోడశాస్రకసంయుక్తో నానారూపసమన్వితః 90

90 వింశాండకములు (20 అండములు) కలదినందనమనబడును. ఇయ్యది పదునారుకోణములు కలది, నానావిధరూపభేదములు కలిదిగానుండును.

అనేక శిఖర స్తద్వత్సర్వతోభద్రచ్యతే
చంద్రశాలాసమోపేతో విజ్ఞేయః పంచభూమికః 91

91 అటులే అనేక శిఖరములతోడను. 5 అంతస్తులతోడను చంద్రశాలలతోడను కూడినది 'సర్వతోభద్రప్రాసాదమనబడును.

బలబీఛందక స్తద్వత్ శుకనాసత్రయాన్వితః
త్రృవస్యోచ్ఛ్రాయతస్తుల్యో మండితశ్చిత్రవర్జితః 92

92 బంఛీ-చంధనకములును అటులే మూడుశుకదాసములతోకూడి యుండును. వృషభమనుదానితో సమమగు ఉచ్ఛ్రాయాదులుకల్గి చిత్ర వర్జితమైయుండును.

సింహా స్సింహాగతిజ్ఞే యోగజోగజసమ స్తథా
శుభః కుంభాకృతి స్తద్వద్భూమికానవకోచ్ఛ్రయః 93

93 సింహాము సింహాగతిగను గజము గజ సమముగను, కుంభము కుంభాకృతిగను తొమ్మిది అంతస్తులు కలిగియుండును.

అంగుళీపుట సంస్థానసంచాండక విభూషితః
షోడశోస్రః సమంతాతువిజ్ఞేయస్స సముద్రకః 94

94 అంగుళీపుట సంస్థానమైనదియు, అయిదండములచే అలంకరింపబడినదియును, పదునారుకోణములు గలదియునగు ప్రాసాదము సముద్రకమనబడును.

పార్శ్వయోశ్చంద్ర శాలాసః ఉచ్ఛ్రాయోభూమికాద్వయం
తద్వైవపద్మకః ప్రోక్తః, ఉచ్ఛ్రాయోభూమికాద్వయమ్ 95

95 రెండుఅంతరువులు కలిగి, పార్శ్వములందు చంద్రశాలలు కలిగి యుండెడిది పద్మకమనబడును.

షోడశాస్రస్సవిజ్ఞేయో, విచిత్రశిఖరశ్శుభః
మృగరాజస్తువిఖ్యాతః చంద్రశాలావిభూషితః 96

96 మరియును రెండుఅంతస్తులుకలది షోడశాస్త్రమనబడును. చంద్రశాలాలంకృతమై విచిత్రశిఖరములుగలది మృగరాజమనబడును.

ప్రాగ్గ్రీవేనవిశాలేనభూమికాషట్కసంయుతా
అనేకచంద్రశాలంస్తుగజప్రాసాద ఉచ్యతే. 97

97 విశాలమగు ప్రాగ్గ్రీవముకలిగి ఆరుఅంతస్తులుకలిగి అనేక చంద్రశాలలతోకూడినది గజప్రాసాద మనబడును.

పర్యంకగృహరాజోన్యె గరుడోనామనామతః
సప్తభూమ్యుచ్ఛ్రయ స్తద్వచ్చంద్రశాలాత్రయాన్వితః 98

98 ఏడుఅంతరువులుకలిగి మూడుచంద్రశాలలతో విభూషితమైన ప్రాసాదములు పర్యంక, గృహరాజము, గరుడము అనునవి.

భూమికాస్తుషడశీతిర్బాహ్యాతఃసర్వతోభవేత్
తథాన్యోగరుడ స్తద్వదుచ్ఛ్రాయోదశభూమికః 99

99 బాహ్యమునందు నాల్గువైపులను షట్ హస్తపరిమాణముగల భూమికలిగి పదిభూమికలు కలిగినదిగరుడప్రాసాదమనబడును.

పద్మకఃషోడశాస్రస్తుభూమిద్వయమథాధికః
పద్మతుల్యప్రమాణేన శ్రీతుష్టక ఇతిస్మృతః. 100

100 పద్మకమను ప్రాసాదమునకు పదునారుకోణములుండును. రెండంతరువులుండును. శ్రీతుష్టమనునదిగూడ పద్మకముతో సమానమగు పరిమాణమునే కలిగియుండును.

పంచాండకస్త్రిభూమిస్తు గర్భేహస్తచతుష్టయం
వృషోభవవిమానాఖ్యాయఃప్రసాదస్సార్వకామకః 101

101 వృషమనుప్రాసాదమునకు మూడుఅంతస్తులును, అయిదండములును, నాల్గుహస్తములు గర్భమును కలిగియుండును. ఇది సర్వకామకమైన ప్రాసాదము.

సప్తకాఃపంచకాశ్చైవప్రాసాదాయేమయోదితాః
సింహాస్యతే సమాఖ్యేచాయేచాన్యేన్యత్ప్రమాణతః. 102

102 సప్తభూమికలు పంచభూమికలు కలవని నాచే చెప్పబడిన ప్రాసాదములు సింహప్రాసాదముతో సమానమైన ప్రమాణముకలవనియు తక్కినవానిప్రమాణములు భిన్నముగా నుండుననియును తెలియవలెను.

చంద్రశాలైస్సమోపేతాస్సర్వేప్రాగ్గ్రీవ సంయుతాః
ఐష్టికాదారధైశ్చైవశైలజాస్సహతోరణాః. 103

103 ప్రాగ్గీవములతోను చంద్రశాలలతోను యిటుకలతోను, శైలజములతోను, తోరణములతోను ప్రాసాదములు కూడియుండవలెను.

మేరుః పంచాశద్ధస్తస్స్యాన్మందారః పంచహీనకః
చత్వారింశత్తుకైలాస చతుస్త్రింశ ద్విమానకః. 104
నందివర్ధనకస్త ద్వద్వాత్రింశత్సముదాహృతః
త్రింశద్భిర్నందనఃప్రోక్తః సర్వతోభద్రస్తథా 105
ఏతేషోడశహస్తాస్స్యుశ్చత్వారో దేవవల్లభాః
కైలాసోమృగరాజస్తు వితానచ్ఛందకోగజః 106
ఏతేద్వాదశహస్తాస్స్యురేతేషాం సింహనాదకః
గరుడోష్టకరోజ్ఞేయః సింహోదశ ఉదాహృతాః. 106
ఏవమేవ ప్రమాణేనకర్తవ్యాశ్శుభలక్షణాః
యక్షరాక్షస నాగానామష్టహస్తః ప్రశస్యతే. 108
తథామేర్వాయస్సప్తజ్యేష్టలింగాశ్శుభవదాః
శ్రీవృక్షకాదయశ్చాష్టౌమధ్యేయస్య ఉదాహృతాః. 109

104-109 మేరువు పంచాశద్ధస్తములును (ఏబదిహస్తములు) మందారము నలుబదైదుహస్తములును కైలాసము—నలుబదిహస్తములు వితనకము—ముప్పదినాలుగు హస్తములును నందివర్ధకము—ముప్పదిరెండుహస్తములును వందనము—సర్వతోభద్రము ముప్పది హాస్తము

లును ఈనాల్గును పదునారుహస్తముల ప్రమాణముగా నిర్మింపవచ్చును. కైలాసము- మృగరాజము- వితానము బాధకము- గజము అనునవి పండ్రెండుహస్తములును, గండము ఎనిమిదికరములు, సింహదశకరములును ప్రమాణములు కలవిగాను శుభలక్షణోపేతములుగాను నిర్మించవలెను. యక్షరాక్షస నాగాదులకు 8 హస్తములు ప్రమాణముగల ప్రాసాదము ప్రశస్తమైనది. మేర్వాదు లేదుప్రాసాదములు జ్యేష్ఠసంజ్ఞ కలవై యున్నవి. శ్రీవృక్షకము మొదలగు నెనిమిది మధ్యమసంజ్ఞగల ప్రాసాదములని తెలియవలెను.

తథాహంసాదయః పంచఉక్తాస్తే శుభదామతాః
అథాతస్సం ప్రవక్ష్యామిశ్యక్త్వా లింగస్యలక్షణమ్ 110

110 హంసాదులగు ఐదుప్రాసాదములు శుభప్రదములైనవని చెప్పబడినవి. యిటుపై యిరువదివిధములగు లింగలక్షణముల వివరించి చెప్పెదను.

### లింగలక్షణము

లింగదైర్ఘ్యాంగుళైర్లింగం విస్తారం గణయేద్బుధః
లింగవిస్తారమానేన త్రిగుణం పీఠవిస్తరమ్ 111

111 లింగముయొక్క దీర్ఘమెన్ని అంగుళములో దాని ననుసరించియే లింగవిస్తారము బుద్ధిమంతులు నిర్ణయించవలెను. లింగవిస్తారమునకు మూడురెట్లు పీఠవిస్తారము కల్గివుండవలెను.

### గర్భగేహలక్షణం

గర్భగేహప్రవిస్తార త్రిభాగం పరికల్పయేత్
తేషుభాగేష్వచైకేన పీఠవిస్తారమాచరేత్ 112

112 గర్భగేహవిస్తారమును మూడుభాగములుగా చేయవలెను. అందొక భాగమునకు తుల్యమగు పీఠమును నిర్మించవలెను.

దీర్ఘంకుర్వంతిపీఠానాంవిష్ణుభాగావసానకమ్
మూలేమధ్యేతథోర్ధ్వే బ్రహ్మవిష్ణుహరాంశకమ్. 113

113 పీఠము విష్ణుభాగము అవసానముండుకల్గి దీర్ఘముగా నుండవలెను. బ్రహ్మ విష్ణు, మహేశ్వరులు తమూలమున, మధ్యమున, ఊర్ధ్వమున వసించియుందురని తెలియవలెను.

పీ ఠి కా ల క్ష ణ ం

పీఠికాలక్షణంవక్ష్యేయథావదనుపూర్వశః
పీఠోచ్ఛ్రాయేయథావచ్ఛభాగష్షోడశకారయేత్. 114

114 పూర్వోక్త పీఠికాలక్షణమును చెప్పెదను. పీఠోచ్ఛ్రాయము పదునారుభాగములు చేయవలెను.

భూమావేకః ప్రవిష్టస్స్యా చతుర్భిర్జగతీమతా
ద్వవృత్తో భాగ స్త్వేకస్స్యాద్వృత్తాదూర్ధ్వస్తుభాగతః 115
భాగైస్త్రిభి స్తథాకంఠంతంఠంపద స్త్రిభాగతః
భాగైకమూర్ధ్వకేయశ్చోపభాగేపట్టికా. 116

115-116 మొదటిభాగము భూమియందుంచవలెను. నాల్గుభాగములు జగతులనబడును. మరియును వృత్తభాగమొకటి వృత్తమునకు ఊర్ధ్వము నందొక భాగముండవలెను. మూడుభాగములు కంఠము.

ప్రవిష్టం భాగమేకస్తు జగతీ యాదేవతు
సిర్గమస్తుపున స్తస్యావద్యపోషకట్టిక 117

117 జగతి యెంతవరకుండునో అంతవరకొక భాగముభూమిలో ప్రవేశింపజేయవలెను. అట్లుపై పోషపట్టిక యెంతవరకుండునో అంతవరకు నిర్గమముండవలెను.

వారినిర్గమనార్ధస్తుతత్ర కార్య ప్రమాణతః
లింగబాణాదికం కుర్యాత్సప్తాంశం మాత్రిభాగితమ్ 118

118 అచట ఉదకనిర్గమనమువరకు ప్రమాణానుసారమైన ఒకభాగము కల్పించవలెను. లింగబాణ దికము ఏడుభాగములుగానైనను, త్రిభాగముగానైనను $\frac{16}{3}$ భాగముచేయునవలెను.

పంచభాగంద్విభాగం వాయుధాయోగ్యం యథాస్థిరమ్
సప్తభాగకృతే లింగేచతుఃంశాన్నివేదయేత్ 119

119 పంచమభాగము $\frac{16}{5}$ గాని, రెండుభాగములుగాని యొట్లు ఉచితమో అట్లు స్థిరమగునట్లుచేసి ఏడుభాగములు లింగము చేయవలెను. అందు నాల్గంశములు నివేదింపవలెను.

పీఠమధ్యగతే గర్తే త్రిభాగంచైక భాగకమ్
పంచభాగేతు భాగం స్త్రీణ్ ద్విభాగేర్ధం యథాక్రమమ్ 120

120 పీఠమధ్యమున గర్త మూడుభాగములుగాగాని, ఒకభాగముగాగాని నిర్మింపవలెను. లేదా 5 భాగములుగాగాని, మూడుగాగాని, రెండుగాగాని, యథాక్రమమున నిర్మింపవలెను.

ఏవంబాణాది లింగానాం ప్రవేశ్శంకరోదితః
స్థూలం శిరఃకృశం మూలం ఉన్నతే తన్ముఖం శిరః 121

121 ఇటుల బాణాదిలింగప్రవేశాదులగూర్చి శంకరునిచే చెప్పబడినది. శిరోభాగము స్థూలముగను, మూలము సన్నముగను, శిరోముఖము న్నతములుగను నిర్మించవలెను.

నిమ్నపృష్టం మితిఖ్యాతం బాలగేహాదిలింగకే
అజ్ఞాతముఖపృష్టానాం కన్యాస్పృష్టముఖం శిరః 122

122 బాలగేహాదిలింగములకు నిమ్నపృష్టమని చెప్పబడును. అజ్ఞాతముఖపృష్టములకు కన్యాపృష్టముఖము, శిరము కల్గియుండవలెను.

జ్యేష్ఠామధ్యాకనిష్టాచ త్రివిధాబ్రహ్మణసిలాః
త్రిగుణవిస్తృతం కుర్యాదన్యథావాప్రకారకః 123

123 బ్రహ్మశిలలు జ్యేష్ఠ మధ్యమ కనిష్ఠములని మూఁడువిధములు. మూఁడురెట్లు విస్తారముకల్పించవలెను. లేదా మరియొకవిధానముగానైన చేయవలెను.

ఉక్తామనాపిపీఠానాం విస్తారాదధికాంగుళైః
త్రిభాగపీఠవిస్తారం కృత్వాతత్త్రైకభాగతః. 124
దీర్ఘంకుర్యాత్ప్రణాలంచ తత్త్రిభాగైకవిస్తరమ్
బ్రహ్మసూత్రచతుష్కేతు స్థాప్యకూర్మశిలాంతతః. 125
తద్గర్భేవిన్యసేత్కూర్మరుసౌవర్ణం ద్వాదశంముఖమ్
తత్రరత్నాదిభిస్సార్ధం భూమించ హ్యాదయేన్యసేత్. 126
తస్యైవహి తద్గర్భం నీరంధ్రం వజ్రలేపకైః
లిప్తోనశాంతిహోమం ప్రోక్ష్యశాస్త్రోక్తవిత్తతః. 127
తతస్తేజోభి (వి) ధాంశక్తిం కలితాసనరూపిణేం
స్థాపయేచ్ఛుభలగ్నేతు దైవజ్ఞోక్తే ముహూర్తకే. 128

124-128 ఈచెప్పబడిన పీఠములు అధికాంగుళవిస్తారము కల్పించిన, పీఠవిస్తారము మూఁడుభాగములు కల్పించవలెను. అందొకభాగము పొడవుగా నొనరించవలెను. అయ్యది ప్రణాలమనబడును. ఆప్రణాలము మూఁడుభాగము లధికముగానుండవలెను. బ్రహ్మసూత్రచతుష్కము నందు కూర్మశిలనుంచవలెను. అచట స్వర్ణమయమైనదియు, పంన్రెండు ముఖములు కలదియునగు కూర్మము నుంచవలెను. అచట భూమిలో రత్నాదులనుంచవలెను. అయ్యదియే దానికి గర్భమనబడును. అది వజ్ర లేపకాదులచే నీరంధ్రమగునట్లు చేయవలెను. అటుపిమ్మట శాంతిహో యాదులు ప్రోక్షించి, శాస్త్రోక్తవిధానముగా నొనరించవలెను. అంతట తేజోరూపమయినదియు, కలితాసనాకారమైనదియునగు శక్తిని దైవజ్ఞుడు నిర్ణయించిన శుభముహూర్తమునందచ్చటపించవలెను.

(ప్రాసాదలక్షణము-దేవగేహలక్షణము- లింగలక్షణము- యిత్యాదు లీగ్రంథమున దృష్టాంతమాత్రముగను స్పష్టముగను చెప్పబడినవి. వివరములు తెలియగోరువారు యితరప్రకటితములగు వాస్తుగ్రంథములు కాశ్యపశిల్పము, మయమతము, సమరాంగణము యిత్యాదులు పరిశీలింపవలెను.)

## మండపలక్షణము.

అథాతస్సంప్రవక్ష్యామి మండపానాంచలక్షణమ్
మండపాన్ప్రవరాన్వక్ష్యే ప్రాసాదస్యానురూపతః. 129
వివిధామండపాః కార్యాః శ్రేష్టమధ్యకనీయసః
నామతస్తాన్ప్రవక్ష్యామిశృణుధ్వం ద్విజసత్తమాః. 130

129-130 యిటుపిమ్మట మండపలక్షణములనుగూర్చి చెప్పెదను. ప్రసాదానురూపములగు మండపాదులగూర్చి చెప్పెదను. శ్రేష్ఠములు మధ్యమములు అధమములు అను వివిధమండపములయొక్క నామములు తెలిపెదను. వినుము.

పుష్పకఃపుష్పభద్రశ్చ సువృత్తోమృతనంధనః
కౌశల్యోవృద్ధిసంకీర్ణోగజ భద్రోజయావహః 131

131 పుష్పకము పుష్పభద్రము సువృత్తము అమృతనందనము కౌశల్యము బుద్ధిసంకీర్ణము గజభద్రము జయావహము.

శ్రీవృక్షోవిజయశ్చైవవాస్తు కీర్ణశ్రుతంధరః
జయభద్రోవిలాసశ్చ సశ్లిష్టఃశత్రుమర్దః 132

132 శ్రీవృక్షము, విజయము, వాస్తుకీర్ణము, శ్రుతంధరము, జయభద్రము, విలాసము, సశ్లిష్టము, శత్రుమర్దనము.

భాగ్యపంచోనందనశ్చభానవోమానభద్రకః
సుగ్రీవోహర్షణశ్చైవ కర్ణికారపదాధికః 133

133 భాగ్యపంచము, నందనము, భానవము, మానభద్రకము, సుగ్రీవము హర్షణము, కర్ణికారము, పదాధికము.

సింహాశ్చయామభద్రశ్చ శత్రుఘ్నశ్చతథైవచ
సప్తవింశతిరాఖ్యాతాలక్షణం శృణుతద్విజాః 134

134 సింహము, యామభద్రకము, శత్రుఘ్నము, అను 27 మండప భేదములు కలవు. వానిలక్షణములు చెప్పెదవినుము.

స్తంభాయత్రచతుష్షష్టిః పుష్పకస్స ఉదాహృతః
ద్వాషష్టిఃపుష్పభద్రస్తుషష్టిస్సువృత్తముచ్యతే. 135
అష్టపంచాశ్యకః స్తంభః కథ్యతేమృతనందనః
కౌశల్యోథద్విపంశాచ్చతుః పంచాశతాన్వనః 136
నామ్నాతువృద్ధిసంకీర్ణోద్వహీనోరాజచంద్రకః
జయావహాస్త్రిపంచాశచ్ఛీవత్సస్తు ద్విహీనకం. 137

135-137 అరువదినాల్గు స్తంభములుగల మండపము పుష్పకమనబడును. అరువదిరెండు స్తంభమున్న పుష్పభద్రమును, అరువది స్తంభములు గలది సువృత్తమనియును అనబడును. 58 స్తంభములుగల మండపము అమృతనందనమనియును, 56 స్తంభములుగలది కౌశల్యమనియును, 54 స్తంభములుగలది బుద్ధిసంకీర్ణమనియును, 52 స్తంభములుగలది రాజభద్రమనియును, 53 స్తంభములు గలది జయావహామనియును, 51 స్తంభములుగలది శ్రీవర్ణమనియును చెప్పబడును.

ద్వాతిశద్ధర్షపోజ్ఞేయః కర్ణికారశ్చవింశతిః
పదద్వికోష్టా వింశతిభిర్వి వ, రష్టాసింహా ఉచ్యతే 138
ద్విహీనోయామ భద్రస్తు, శత్రుఘ్నశ్చ నిగద్యతే
యామభద్రః క్వచిత్ప్రోక్తో ద్వాదశ స్తంభసంయుతః 139
మండపాః కథితాహ్యేతే యథావల్లలక్షణాన్వితాః
త్రికోణవృత్తమత్యేతు అష్టకోణం ద్విరష్టకమ్ 140
చతుష్కోణంచ కర్తవ్యం సస్థానం మండపశ్యేతు
రాజ్యంచ విజయంచైవ ఆయుర్వర్ధనమేవచః 141

పుత్రలాభః స్త్రియః పుష్టిః స్త్రీపుత్రాది క్రమాద్భవేత్
యేవంతు శుభదః ప్రోక్త అన్యథాతు భయావహః 142

138-142 32 స్తంభములుగల మండపము హర్షణనునియును, యిరువది స్తంభములుగలది కర్ణికారమనియును, 28 స్తంభములుగలది పదాధికమనియును, 16 స్తంభములు గలది సింహామనియును చెప్పబడును. 14 స్తంభములుగలది యామభద్రమని, శత్రుఘ్నునిచేచెప్పబడెను. కొందరు యామభద్రమునకు 12 స్తంభముకే ననిచెప్పెదరు. పూర్వోక్త మంటపములలో యోగ్యములగువాని లక్షణములను దెల్పితిని. (తక్కిన మండపలక్షణములీ గ్రంథమునందు చెప్పబడియుండలేదు.) త్రికోణమధ్యమునగాని, వృత్తమధ్యమునగాని, అష్టకోణయుతముగా గాని, షోడశకోణయుతముగాగాని, చతుష్కోణ యుతముగాగాని మండపమును నిర్మించవలయును. ఇట్లునిర్మించినచో జయము - రాజ్యము - ఆయుర్వృద్ధి ధనము, పుత్రలాభము, స్త్రీలాభము - పుష్టి - యిత్యాదిశుభ ఫలముల సిద్ధించును. ఈ రీతినిర్మింపంబడిన మండపములు శుభమునొసగును, యందుకు భిన్నముగా నిర్మింపబడినచో భీతిని కలుగజేయును.

షష్ఠాధ్యాయము సమాప్తము.

పంచదశ ద్వారలక్షణభేదములు.

అథాతశ్శృణువిప్రేంద్రద్వారలక్షణముత్తమమ్
ద్వారాణాంచైవవిన్యాసాః పక్షాఃపంచదశసర్వదాః. 1

1 ఓ భూసురోత్తమా! ఇటుపై ద్వారలక్షణమును తెల్పెదనువినుము ద్వారవిన్యాసము పదునైదువిధములుగలదిగా చెప్పెదరు.

త్రిషుత్రిషు చ మాసేషు నభస్యాదిషువై క్రమాత్
యదిఙ్ముఖోవాస్తు నర స్తన్ముఖం సదనంశుభమ్. 2

2 మొదటివిధము:—వాస్తుపురుషుడు భాద్రపదమాసము మొదలు మూడేసిమాసములు క్రమముగా ప్రాగాదిదిక్కులను తలనిడికొని ఎడమ

ప్రక్కగా శయనించును. వాస్తుపురుషు డేదిక్కుముఖమునిడి పవళించునో ఆదిఙ్ముఖముగా నిల్లుకట్టుట శుభము. అదెట్లనగా:—

వాస్తుపురుష శయనస్థితినిబట్టి గృహద్వారప్ర్రశ్రయము.

| మాసములు | శిరస్సుగల దిక్కు | ముఖముగల దిక్కు | ద్వారముంచవలసిన దిక్కు |
|---|---|---|---|
| భాద్ర, ఆశ్వి, కార్తీక | తూర్పు | దక్షిణము | దక్షిణము |
| మార్గ, పుష్య, మాఖ | దక్షిణం | పశ్చిమము | పశ్చిమము |
| ఫాల్గు, చైత్ర, వైశాఖం | పశ్చిమం | ఉత్తరం | ఉత్తరం |
| జ్యే, ఆషా, శ్రావణ | ఉత్తరం | తూర్పు | తూర్పు |

(ఇచ్చట దక్షిణద్వారమనగా ఉత్తరపుటిల్లు నిర్మించి ముఖద్వారము దక్షిణదిక్కునకు పెట్టవలెను. ఇట్లే తక్కినవిగూడ గ్రహింపవలెను.)

అన్యదిఙ్ముఖగేహంతు దుఃఖశోకభయప్రదమ్
తస్మాత్తద్దిఙ్ముఖంద్వారంప్రశస్తర నాన్యదిఙ్ముఖక్. 3

3 అన్యదిఙ్ముఖముగా యింటిని కట్టినచో దుఃఖశోకభయములను కలుగజేయును. కావున పైన చెప్పబడినరీతిని ఆయామాసములందు ఆయా దిఙ్ముఖములగు ద్వారములుమాత్రమే ప్రశస్తమైనవి.

అథద్వితీయః

త్రిషుత్రిషుచరాశీనాం కన్యాదీనాంస్థితేశారవౌ
పూర్వాదిషునకర్తవ్యంద్వారంచైవ యథాక్రమాత్. 4

4 రెండవవిధము:—సూర్యుడు కన్య, తులా, వృశ్చికరాసులందుండగా తూర్పుద్వారమును,

| | | |
|---|---|---|
| ధ, మ, కుం | ,, | దక్షిణద్వారమును |
| మీ, మేష, వృషభ | ,, | పశ్చిమద్వారమును |
| మిథు, కర్క, సింహ | ,, | ఉత్తరద్వారమును |

చేయరాదు.

అథతృతీయః

కర్కటకుంభగతే సూర్యేముఖంస్యాత్పూర్వపశ్చిమే
మేషకీటగతే వాపిముఖంచె వా త్తరదక్షిణే. 5

ముఖానిచాన్యథా కర్తుర్వ్యాధి శోకభయానిచ
అన్యరాశిగతే సూర్యేనవిద్ధధ్యాత్కదాచన. 6

5-6 మూడవవిధము:—సూర్యుడు కర్కాటమునందుండగా తూర్పు ద్వారమును, కుంభమునందుండగా పశ్చిమద్వారమును, మేషమునందుండగా ఉత్తరద్వారమును, కీటరాశియందుండగా దక్షిణద్వారమును ఉంచవలెను. ఇతర దిఙ్ముఖములగు ద్వారములనుంచినచో గృహకర్తకు వ్యాధి, శోకభయములు కలుగును. సూర్యుడు యితర రాసులయందుండగా ద్వారములనుంచరాదు.

అథ చతుర్థః

సింహేతుపశ్చిమం ద్వారం తులాయాం చోత్తరంతథా
కర్కటేపూర్వదిగ్ద్వారం పశ్చిమ వర్జితమ్. 7

7 నాల్గవవిధము:—సింహమాసమున పశ్చిమద్వారమును, తులామాసమునందు త్తరద్వారమును కర్కాటకమున, తూర్పుద్వారమును, చేయవలెను. పశ్చిమద్వారము చేయరాదు.

కర్కటేర్కేచ సింహస్థే పూర్వద్వారన్నశోభనం
తులాయాం వృశ్చికేచైవద్వారం పశ్చిమ వర్జితమ్. 8

8 కర్కాటక మాసమునను, సింహమాసమునను, తూర్పుద్వారము నుంచరాదు. తులావృశ్చిక మాసములలో పశ్చిమద్వారముంచుట శేయస్కరముకాదు.

కర్కటేర్కేచసింహస్థేయామ్యద్వారం నశోభనమ్
సూర్యేమకర కుంభస్థేసౌమ్యద్వారంచ నిందితమ్.
నృయుక్కన్యాధనుర్మీన సంస్థితేర్కేన కారయేత్
ద్వారస్తంభాంతథాదారు సంచయంచవివర్జయేత్. 9

9 కర్కాటక సింహములందు సూర్యుడుండగా దక్షిణద్వారము నుంచుట శ్రేయస్కరముకాదు. సూర్యుడు కరకుంభరాసులయం దుండగా ఉత్తరదిశని ద్వారముంచుట నింద్యమైనది. మిథున కన్యా ధనుర్మీన మాసములందు ద్వారములను పెట్టరాదు.

మాఘేసింహేచదారూణాంచె దవంనైనకారయేత్
మోహాత్కుర్వంతి ఏమూఢా స్తథేహేఽగ్నిభయంభవేత్. 10

10 మాఘ మాసమునందును, సింహరాశియందు సూర్యుడు సంచరించు కాలమునందున ద్వారములనుంచరాదు. స్తంభముల నెత్తరాదు. యింటికొరకు కలపను నరుకరాదు. ఏమనుష్యులైనను మోహావశమున యీపనుల నొనరించినచో ఆతనియిల్లు అగ్నిదగ్ధమగును.

అథపంచమః

పూర్ణాదిత్వష్టమీ యావత్పూర్వాశ్యం పరివర్జయేత్
ఉత్తరాశ్యం నకుర్వీతనవ మ్యాదిచతుర్దశీ. 11

11 ఐదవవిధము:—పౌర్ణమి మొదలు కృష్ణాష్టమివరకునుగల తిథులలో తూర్పుద్వారమును పెట్టరాదు. బహుళనవమిమొదలు చతుర్దశి పర్యంతమును ఉత్తరద్వారము పెట్టరాదు.

అథషష్టః

ప్రత్యఙ్ముఖంబ్రాహ్మణానాం క్షత్రియాణానాం తథోత్తరే
వైశ్యానాం పూర్వదిగ్ద్వారం శూద్రాణాం దక్షిణేశుభం 12

12ఆరవవిధము:—బ్రాహ్మణులకు పశ్చిమదిగ్ద్వారమును, క్షత్రియులకు ఉత్తరదిగ్ద్వారమును, వైశ్యులకు తూర్పుదిగ్ద్వారమును, శూద్రులకు దక్షిణదిగ్ద్వారమునుగల గృహము శ్రేష్ఠమైనది.

అథసప్తమః

కర్కటో వృశ్చికో మీనోబ్రాహ్మణః పరికీర్తితః
మేషం సింహోధనుర్ధారీశయః క్షత్రియాస్మృతాః
వైశ్యావృషమృగేకన్యా, శూద్రః శేషాః ప్రకీర్తితాః 13

వర్ణ క్రమేణ పూర్వాదిక్ దక్షిణే పశ్చిమేతథాః 14
యోాయస్యరాశిర్మధ్యస్యతస్య ద్వారంతతశ్చరేత్
దిశితద్విపరీతంతు కర్తుర్నేష్టఫలం భవేత్ 15

13-14-15 పదవవిధము:— కర్కాటక - వృశ్చిక - మీనములు బ్రాహ్మణరాసులనియు, మేష, సింహధనుస్సులు- క్షత్రియరాసులనియు వృషభ, మకర-కన్యారాసులు వైశ్యరాసులనియును, తక్కినవి శూద్రరాసులనియును చెప్పబడును. బ్రాహ్మణాది నాల్గుజాతులను పూర్వాదిగా నాయాదిక్కులు ప్రశస్తములు కావున గృహకర్తరాశియెయ్యదియో తెలిసి, అద్దాని జాతిగ్రహించి, విపరీతదిశలయందు ద్వారముంచినచో తదనుకూలమగు దిగ్ద్వారముంచుట శుభము. గృహాయజమానున కనుకూలఫలము లభించదని తెలుసుకొనవలెను.

అథాష్టమః

ధనుర్మేష సింహేయథారాత్రి నాధ స్తథా
పూర్వభాగేన్యసేద్వార మాభ్యాం
దామృగః కన్యకాగోషుద్వారంచయామ్యేతు
తులాం యుగ్మకుంభే తథాపశ్చిమాశ్యాం 16

16 ఎనిమిదవ విధానము:—ధను,మేష,సింహరాసులయందు సంచరించుకాలమునందు తూర్పుద్వారమును, మకర, కన్యా, వృషభ రాసులయందు చంద్రుడు సంచరించుకాలమున దక్షిణద్వారమును, తులామిధునకుంభ రాసులయందు చంద్రుడుండునపుడు పశ్చిమద్వారమును కర్కాటకవృశ్చిక మీనరాసులందు చంద్రుడుండునపుడు ఉత్తరదిగ్ద్వారమును ఎత్తుటకు శుభము.

కర్కటే, వృశ్చికేమీనే రాసిస్థేచో త్తరేన్యసేత్

అథ నవమః

కృత్తికాద్యంస ప్తపూర్వేమఘాద్యంస ప్తదక్షిణే. 17

మైత్రాద్యంపశ్చిమేజ్ఞేయంధనిష్ఠాద్యాంస ప్తఉత్తరే
యదిగ్భసంస్థితేచంద్రేతద్దిగ్ద్వారం ప్రశస్యతే. 18

17-18 తొమ్మిదవ విధము:—కృత్తికాది యేడునక్షత్రములుతూర్పునను, మఘాది యేడునక్షత్రములు దక్షిణదిశయందును, అనూరాధ మొదలు యేడునక్షత్రములు పశ్చిమమందును, , ధనిష్ఠాది యేడునక్షత్రములు ఉత్తరదిశయందును లిఖించి, చంద్రుడే నక్షత్రమందుండు నపుడు ఆదిగ్ద్వారము నిర్మించుట ప్రశస్తము. నామమునకు నష్ట 'దక్షిణ' వామదిక్కుల ద్వార మొకప్పుడును ఉంచరాదు

పృష్ఠదక్షిణవామస్థేనవిద్యాత్కదాచనః
అథదశమః

ప్రాగాదివిన్యసేద్వర్గాన్ సవ్యమార్గేణ వై ద్విజాః 19
సింహేంచోత్తరదిగ్ద్వారం పశ్చిమాశ్యం వివర్జయేత్

అథ ఏకాదశః

ప్రాగ్దక్షిణేష్యజద్వారం, నృపేప్రాచ్యాన్న చాన్యదిక్. 20

19-20 పదియవవిధము:—తూర్పు మొదలుగా సవ్యక్రమమున యెనిమిది దిక్కులను అకచటతపయశలను ఎనిమిది వర్గములను వ్రాయవలెను. సింహము అధిపతియగు 'చ' వర్గము యేగృహకర్తనామ ప్రథమాక్షరమో అతనికి ఉత్తరదిగ్ద్వారమును, పశ్చిమదిగ్ద్వారమునుకూడదు.యిట్లే తక్కినదిక్కులకుకూడనని తెలియవలెను. చవర్గమునకు ఉత్తరదిశ ఐదవది యగుటచే మంత్రస్థానమగును కనుక తద్దిగ్ద్వారము సర్వదావర్జనీయమని తెలియవలెను.

పృష్ఠద్వారస్యకర్తవ్యంకోణేష్వేవలిశేషతః
అథద్వాదశః

త్రిషుత్రిషుచమార్గేషుమార్గసీన్హాదిప క్రమాత్. 21

21 పదునొకండవవిధము:—మేషమాసమున ప్రాగ్దక్షిణద్వారములును, వృషభమాసమున ప్రాచీద్వారమును చేయవలెను. అన్యథాకూడదు. కోణములందు పృష్ఠద్వారము నుంచరాదు.

పంన్డెండవవిధము:—మార్గశీర్ష మాసము మొదలు మూడేసిమాసములు

పూర్వదక్షిణతో యేశపాలస్త్యాశాం క్రమాదగుః
ద్వారేవహ్నిభయం ప్రోక్తంస్తంభేదంశవినాశనమ్. 22

22 పూర్వ,దక్షిణ, పశ్చిమోత్తరములుగా ద్వారములను పెట్టరాదు అనగా మార్గశిర,పుష్య మాఖమాసములందు తూర్పుద్వారమును ఫాల్గుణ, చైత్ర, వైశాఖ మాసములందు దక్షిణద్వారమును జ్యేష్ఠా శ్రావణములందు పశ్చిమద్వారమును భాద్రపద, ఆశ్వీజకార్తీకమాసములందు ఉత్తరద్వారమును ఎత్తరాదు. ద్వారమెత్తినచో అగ్నిభయమును, స్తంభమెత్తినచో వంశనాశనమును కల్గును.

అథత్రయోదశః.

రక్షః, కుబేరాగ్నిజ కేశయామ్యే వ్యాయవ్యకాష్ఠాసుభధానువారం
వసేత్తమశ్చాష్టసుదిక్షుచక్రేముఖేవివర్జ్యోగమనగృహేంచత్ 23

23 పదమూడవ విధము:—నైరుతి; ఉత్తర, ఆగ్నేయ, పశ్చిమ, ఈశాన్య, యామ్య, వాయువ్యదిక్కులను ఆదివారము మొదలు క్రమముగా నొక్కొక దిక్కునం దొక్కొకరోజు రాహువు వసించియుండును. కావున రాహువుండు దిక్కునకు ఆయావారములందు ప్రయాణము చేయరాదు. గృహనిర్మాణ, ద్వారారోపణాదులుకూడ చేయరాదు.

అథచతుర్దశః

ధృవంత్వాద్యంగృహం ప్రోక్తంసర్వద్వార వివర్జితమ్
ధాన్యేపూర్వదిశిద్వారం దక్షిణేజయ సంజ్ఞకం. 24

ప్రాగ్దక్షిణేనం దగ్నృహేపశ్చిమే ఖరమేవచ
ప్రాకేపశ్చిమేతథాకాంతే ప్రత్యగ్యామ్యేమనోరమే. 25

సువక్రేచోత్తరే వర్జందుర్ముఖేచోత్తరపశ్చిమే
ప్రాగుత్తరేక్రూరసంజ్ఞేది పదోదక్షిణేతథా. 26

ధనదేపశ్చిమే వర్జ్యక్షయందిచోత్తరపశ్చిమే
ఆక్రందే దక్షిణంత్యాజ్యం విపులేపూర్వమేవచ. 27

24-27 పదునాల్గవవిధము:—ఏదిక్కునను ద్వారములేనిది ధ్రువమను గృహము మొదటిది, పూర్వద్వారము మాత్రముకల గృహమునకు ధాన్యమనిపేరు. దక్షిణద్వారము మాత్రమే కలిగియున్నచో యమని యును, ప్రాగ్దక్షిణములున్న నందమనియును, పశ్చిమద్వారము మాత్రమే యున్న ఖరమనియును, ప్రాక్పశ్చిమద్వారములున్న కాంతమనియును, ప్రత్యక్యామ్యద్వారములున్న మనోరమమనియును, ఉత్తరద్వారహీన మైన సువక్రమనియును, ఉత్తరద్వారము మాత్రమేయున్న దుర్ముఖమని యును. పూర్వోత్తరద్వారములున్న క్రూరమనియును, దక్షిణోత్తర ద్వారములన విపదమనియును, పశ్చిమద్వార విహీనమైన ధనమనియును, ఉత్తరపశ్చిమముల ద్వారమున్న క్షయమనియును, దక్షిణద్వారహీన మైన ఆక్రంధమనియును పూర్వద్వారహీనమైన విపులమనియును, చతు ర్ద్వారములున్న విజమనియును, యిట్లుషోడగృహనిర్మాణభేదము చెప్ప బడినది.

విజయాఖ్యంచతుద్ద్వారమళిందైస్సర్వతోయుతం
రాజ్ఞాంసిద్ధికరంప్రోక్తం సర్వతోభద్రసంజ్ఞకమ్. 28

28 నాల్గుదిశలను ద్వారములతోడను అళిందములతోడను కూడినది విజయమనుపేరుగలది ఇదిరాజులకు యిష్టసిద్ధికలుగజేయును. దీనినే సర్వ తోభద్రమనెదరు.

### ద్వారచక్ర లక్షణము.

అథపంచదశః

ద్వారచక్రం ప్రవక్ష్యామియదుక్తం బ్రహ్మణాపురా
సూర్యభాత్ చతుష్కంతుద్వారస్యోపరివిన్యసేత్. 29
ద్వేద్వేకోణే ప్రదాతవ్యంశాఖాయుగ్మే ద్వయం ద్వయమ్
అథశ్చత్రీణిదేయాని, వేదామధ్యేప్రతిష్ఠితాః. 30
రాజ్యంస్యాదూర్ధ్వనక్షత్రేకోణేషూద్వాసనంభవేత్
శాఖాయాంలభతేలక్ష్మీమ్హ్యాదా, చైవమృత్యుర్భవేత్. 31

29, 31 పదునైదవవిధము:—పూర్వము బ్రహ్మచే చెప్పబడిన ద్వారచక్రమును చెప్పుచున్నాడు. సూర్యసంచారనక్షత్రమునుండి చాంద్రిసంచారనక్షత్రమువరకు లెక్కించి సూర్యస్థితనక్షత్రముమొదలు నాల్గు నక్షత్రములు ద్వారము పైభాగమందును, నాల్గుకోణములందును కోణమునకు రెండేసినక్షత్రములను, నాల్గుశాఖలందును ఒక్కొకశాఖయందు రెండేసినక్షత్రములను, మధ్యభాగమున నాల్గును, అధోభాగమున మూడును నిలుపవలెను. అట్లు నిలుపగా పైభాగమందలి నాల్గునక్షత్రములలో చంద్రస్థితనక్షత్రమున్నచో రాజ్యలాభమును, కోణములయందున్న ఉద్వాసమును, శాఖలయందున్న ఐశ్వర్యమును, అధోభాగమునందున్న మృత్యువును, మధ్యభాగమునందున్న సుఖమును కలుగునని తెలుసుకొని బుద్ధిమంతులైనవారు చక్కగా ఆలోచించి శుభకాలమున ద్వారారోపణముచేయవలెను.

మధ్యస్థేశుభవేత్సౌఖ్యంచింత నీయంసదాబుధైః
అశ్వనీచోత్తరాహస్తతిష్యశ్రుతిమృగాంశుభాః
స్వాతౌకాష్ణేచరోహిణ్యాంద్వారశాఖావరోపణే 32

32 ద్వారారోపణమునకు అశ్విని, ఉత్తర, హస్త, మృగశిర, పుష్యమి, శ్రవణము, స్వాతి, రేవతి, రోహిణి అను నక్షత్రములును, పంచమి,

సప్తమి, అష్టమి, నవమి అను తిథులును శుభప్రదములు, పంచమీతిథి యందు ద్వారారోపణమొనర్చినచో ధనలాభము కలుగును.

పంచమీధనధాచైవమునినందావసౌశుభం
ప్రతిపత్సునకర్తవ్యం కృతేదుఃఖమవాప్నుయాత్
ద్వితీయాయాం ద్రవ్యహానిః పశుపుత్రవినాశనమ్. 33

ద్వారారోపణము పాడ్యమినాడు చేసినచో దుఃఖమును, విదియ నాడు ద్రవ్యహానియు పశుపుత్రనాశనమును కలుగును.

తృతీయాయోగదాజ్ఞేయా చతుర్థీభంగకారిణే
కులక్షయే తథాషష్ఠీ దశమీధననాశినీ. 34

తృతీయాతిథిని ద్వారమెత్తిన రోగము కలుగును. చవితి భంగము కలిగించును. షష్ఠికులక్షయమును దశమి ధననాశనమును చేయును.

విరోధకృత్యమావాస్యానాస్యాం శాఖావరోపణమ్
క్రేంద్రత్రికోణేషుశుభైః పాపయస్త్ర్యాయారిగైస్తథా. 35

అమావాస్యయైన వైరము కలుగును. కేంద్రత్రికోణములయందు (1-4-5-7-9-10) శుభులును, 3-6-11 స్థానములు పాపులు నుండగా, ద్వారారోపణము చేయుట శుభము నొసగును.

ద్యూనాంబరే శుద్ధియుతేద్వారశాఖావరోపణమ్
శుభం స్యాచ్ఛుభవారేచ పంచకేనత్రిపుష్కరే
ఆగ్నేయదిక్ష్వైసోమేహి నకుర్యాత్కాష్టరోపణమ్ 36
ప్రణమ్యవాస్తుపురుషం దిక్పాలం క్షేత్రనాయకమ్

సప్తమము దశమము శుద్ధికలిగియుండగా, శుభవారమున, ధనిష్ఠాది పంచకమును త్రిపుష్కరాయోగమును, విడచి ద్వారారోపణ మొనర్చ వలెను.

కృత్తికానక్షత్రము నందును, సోమవారమునాడును ద్వారారోపణము కూడదు.

ద్వారశాఖారోపణమ్చ కర్తవ్యం తదనంతరం
శుభం నిరీక్ష్యశకునం అన్యథాపరివర్జయేత్. 37

ద్వారమెత్తుటకు ముందుగా వాస్తుపురుషుని, దిక్పాలురగు క్షేత్ర పాలుని పూజించి నమస్కరించి శుభశకునము కొరకు నిరీక్షించి శకునములు కలుగుచుండగా ద్వారారోపణము చేయవలెను. సుశకునములు కలుగనిచో ద్వారారోపణము కూడదు.

కూడ్యాంభిత్వానకుర్వీతద్వారం తత్రశుభేస్సుభిః
కృత్తికాభగ మైత్రంతు విశాఖాచ పునర్వసుః 38
తిష్యంహస్తం తథార్ద్రాంచ క్రమాత్పూర్వేషు విన్యసేత్
మైత్రం విశాఖాపౌష్ణంచ నైఋత్యయమదైవతమ్ 39
వైశ్వదేవాశ్వనీచిత్రాః క్రమాద్దక్షిణమాస్థితాః
పిత్ర్యం ప్రోష్టపదార్యమ్ణం తథామాంసాన్నదైవతమ్ 40
వారుణాశ్వి నసావిత్ర్యం క్రమాత్పశ్చిమసంస్థితాం
స్వాత్యాశ్లేషాభి జిత్సౌమ్యం వైష్ణవం వాసవతథా 41
యామ్యంబ్రాహ్మం క్రమాత్సౌమ్యం ద్వారేషుచ వినిర్దిశేత్
ద్వారర్క్షే తద్దిశద్వారం స్థాపయేద్వావిచక్షణః 42
స్తంభాజ్యారోపణాం శస్తం తద్దైవవిధినాబుధైః
అధోముఖైశ్చ నక్షత్రైర్గేహాశిఖాతమేవచ. 43

38-43 శుభమును కోరువారు గోడను బ్రద్దలుకొట్టి యెన్నడును ద్వారముంచరాదు. కృత్తిక, పూర్వఫల్గుని, అనూరాధ, విశాఖ, పునర్వసు, పుష్యమి, హస్త, ఆర్ద్ర అను నక్షత్రములు తూర్పుదిక్కునను అనూరాధా, విశాఖా, రేవతి, భరణి, మూల, ఉత్తరాషాఢ అశ్వని, చిత్త అను నీనక్షత్రములు దక్షిణనందును, మఖ, ప్రోష్టపద (పూర్వాభాద్ర)అర్యమా, (ఉత్తర) మాంసాన్నదైవతం (మూల) శతభిషం, అశ్విని హస్త అనునక్షత్రములు పశ్చిమదిశయందును, స్వాతి, ఆశ్లేషా,

అభిజత్, మృగశిర, శ్రవణం, ధనిష్ఠ, భరణి, రోహిణి అను నక్షత్రములు ఉత్తరదిక్కునందును లిఖించి యేదిక్కునందు ద్వారమెత్తవలయునో అదిజ్నక్షత్రములలో ప్రశస్తమని చెప్పబడిన నక్షత్రమునందుద్వారస్థాపనచేయవలెను. స్తంభారోపణము గూడ యిటువలెనే చేయుట ప్రశస్తమని చెప్పబడినది. అధోముఖ నక్షత్రములయందు, అనగా భరణి, కృత్తిక, ఆశ్లేష, మఖ, పుబ్బ, విశాఖ, మూల, పూర్వాషాఢ, పూర్వాభాద్ర అను నక్షత్రములు దేహళీఖాతమునకు శుభప్రదములైనవి.

తిర్యఙ్ముఖేక్ స్తంభద్వారావరోపణమ్
ప్రాసాదేషుచ హార్మ్యేషు గృహేష్వన్యేషు సర్వదా 44

44 తిర్యఙ్ముఖనక్షత్రములగు అశ్విని, మృగశిర, పునర్వసు, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, రేవతులు, గృహములకును ప్రాసాదములకును స్తంభములు ద్వారములు మొదలగువానిని ఎత్తుటకు ప్రశస్తమైనవి.

స్తంభారోపవిధానము.

ఆగ్నేయాంప్రథమం స్తంభం స్థాపయేత్తద్విధానతః
స్తంభోపరియథాపశ్యేత్కాకగృధ్రాదిపక్షిణః 45

45 ఆగ్నేయభాగమున ప్రథమున స్తంభమును యథావిధిగా స్థాపింపవలెను. స్తంభముపైన కాకులు, గ్రద్దలు మొదలగుపక్షులు కనుపించినచో నవి అపశకునములనియును కర్తకు అశుభము కలుగుననియును తెలియవలెను.

దర్నిమిత్తాని సంవీక్ష్యతథాకర్తుర్న శోభనం.
తస్మాత్స్తంభోపరి ఛత్రం శాఖాంఫలతతింతువా. 46

46 దుర్నిమిత్తములు కలుగకుండ స్తంభముపై ఛత్రమునుగాని ఫలయుత తరుశాఖనుగాని యుంచవలెను. లేకున్నచో రత్నయుతమగు వస్త్రమునైనను చుట్టవలెను.

ధారయేతథవావ(స్త్రబుదోగత్సాధినిఃక్షిపేత్
దిక్సాధనంచ కర్తవ్యం శిలాద్వారావరోపణమ్ 47

47 శిలాద్వారావరోపణకాలమున ముందుగా దిక్కులను సాధించుట
అగత్యము.

స్తంభేచవాస్తు థవిన్యాసేతథాచగృహకర్మణీ
ప్రాసాదేవాతథాయజ్ఞేమండపేబలికర్మశు. 48

48 స్తంభారోపణ, వాస్తువిన్యాసము, గృహారంభము, ప్రాసాదారం
భము, యజ్ఞమండపనిర్మాణము, బలికర్మ యిత్యాదులన్నిటికి దిక్సాధన
మావశ్యకము. ఇట్టిదిక్సాధన మెట్లనగా:—

కృత్తికోదయతః ప్రాచీప్రాచీస్యాచ్ఛ్రవణోదయే
చ్చిత్రాస్వాత్యంరే ప్రాచీసదివప్రాచీరవాస్థితా 49

49 కృత్తికోదయమును బట్టియును, శ్రవణోదయమును బట్టియును,
చిత్రాస్వాత్యంతరములబట్టియును ప్రాక్‌దిశను సాధింపవలెను. సూర్యుని
బట్టి పగటివేళ తూర్పుదిశను సాధింపవలెను.

యతివాశ్రవణం పుష్యం చిత్రాస్వాత్యోర్యాదంతరమ్
ఏతత్ప్రాచీదిశారూపందండమాత్రోదితేరవౌ. 50

50 శ్రవణముగాని, పుష్యమిగాని, చిత్రాస్వాతుల అంతరముగాని
పాచీదిశారూపమని తెలియవలెను. దండమాత్రముగా నుదయించిన సూ
ర్యుడుగలది ప్రాచీదిశయని తెలుసుకొనవలెను.

ద్వాదశాంగుళమానేన శంకునాద్యాప్రకల్పయేత్
శిలాతలేసుసంశుద్ధేసు లిప్తేన మతాంగతే. 51

51 సమమైన శిలాతలమున, పరిశుద్ధముచేసి అలికి అందు పంద్రెం
డంగుళముల ప్రమాణముగల శంకువును నాటవలెను.

ఇష్టశంకుప్రమాణేన సమమండలమాలిఖేత్
తస్యమధ్యేస్థాపయేచ్ఛంకుం వృత్తంకృత్వాద్విరేఖకం. 52

ద్యుతిప్రవేశాయగమస్థానే చిహ్నం ప్రకల్పయేత్
అః రేహ్ని చతన్మధ్యేశంకుమారోపయేత్తతః. 53
తత్రిచిహ్నాంచ తన్మానం మానయోర్యదనంతరం
తేనానుమానేః విషువద్దినసాంతంచసాధయేత్. 54
యావంతోద్యవహిర్యాంత్తేతానవృత్తే వినిక్షిపేత్
శోధయేద్యోజయేద్వాపిదక్షిణోత్తరయోర్ద్వయోః
క్రాన్త్యైర్యదవశిష్యేత తత్ప్రాచీ సముదాహృతా. 55

**52-55** ఇష్టశంకు ప్రమాణముచేత సమతలమగు భూమియందు ద్విరేఖకమగు వృత్తమునువ్రాసి వృత్తమధ్యమున శంకువును నాటవలెను. పిదప పూర్వాహ్నమునందా వృత్తమునందు ఆశంకువునీడ పడినచోట నొక గురుతువేయవలెను. అదే విధమున అపరాహ్నమునందు శంకువు నీడపడుచోట తిరుగ నొకగురుతువ్రాయవలెను- ఆరెండు గురుతుల నొక సరళరేఖచే కలిపినచో పూర్వపశ్చిమదిశ లేర్పడును. ఆయాచిహ్నిత ప్రదేశములు మధ్యముగాదీసికొని పునర్వృత్తముల విసరగా నవి పూర్వ వృత్తమును పోకును. ఆరెండిటిని తిరుగ కలుపగా ఉత్తర దక్షిణ దిశ లేర్పడును. దిక్పాలుర విషవస్థానముచేయుట ప్రశస్తము. లటుపిమ్మట యిదేరీతిని అనుభవశీయుడగు దైవజ్ఞుడు దిక్కులనుగూడ సాధింపవలెను. యిది దినప్రాచీసాధన విధానములలో సూక్ష్మపద్ధతియై యున్నది. యితర దిక్సాధనము తెలుసుకొనవలయునను కుతూహలము కలవారు యితర వాస్తుగ్రంధములుగాని కాత్యాయన సులభసూత్రములగాని పఠించి బుద్ధిసూక్ష్మతతో విషయము పరిగ్రహించవలెను.

ద్వాత్రింశద్బహిర్ద్వికోష్టస్థిత ద్వారఫలములు.

అథద్వారఫలాని.

ఈశానమాదితః పూర్వే ఆగ్నేయాద్దక్షిణేస్థితాః
నైరుత్యాత్పశ్చిమేష్వేయా వాయవ్యాత్సౌమ్యదిక్స్థితాః 56

పూర్వాదిక్రమ యోగేనహుతాశేఽగ్నిభయంభవేత్
పర్జన్యే ప్రచురానార్యోయం స్త్రే బహువిత్తదాః 57
మాహేన్ద్రి నృపవాత్సల్య సూర్యే అతిక్రోధతాభవేత్
సత్యే అనృతత్వం విజ్ఞేయం క్రూరత్వంచభృశం భవేత్ 58

56-58 ద్వారఫలములు:— తూర్పుదిగ్ద్వారఫలములు ఈశాన్యకోణమునుండియును దక్షిణదిగ్ద్వారఫలములు ఆగ్నేయకోణమునుండియు, పశ్చిమదిగ్ద్వారఫలములు నైరుతికోణమునుండియుఉత్తరదిగ్ద్వారఫలములు వాయువ్యకోణమునుండియు చెప్పబడుచున్నవి. తూర్పుదిశయందు ఈశాన్యము మొదలు ఆగ్నేయమునరకును క్రమముగ, హుతాశనద్వార మగ్నిభయమును, పర్జన్యభాగమందలి ద్వారము అనేకస్త్రీలను, జయంత ద్వారము ధనమును, మాహేంద్ర ద్వారము నృపవాత్సల్యతయు, సూర్యద్వారము మిక్కిలి క్రోధమును, సత్యద్వారము అనృతాసక్తియును, భృశద్వారము క్రూరత్వమును,

అన్తరిక్షేచ విజ్ఞేయోనిత్యంచోరసమాగమః
దక్షిణేస్యాత్ పుత్రనాశో వాయుశ్యే ప్రేష్యమేవచ 59

59 అంతరిక్షద్వారము చోరభయమును, కలుగజేయును. దక్షిణమునందు పుత్రనాశనమును వాయువ్యమున ప్రేష్యతయును,కల్గును.

నీచత్వంది తథే జ్ఞేయం గృహేతిష్టతి సంతతిః
శూద్రకర్మా భవేత్పూష్ణ నైఋత్యేకర్తృనాశనమ్ 60
అధనం భృంగరాజాఖ్యే మృగేపుత్ర వినాశనమ్
పశ్చిమే పిత్ర్యే స్వల్పాయుర ధనంచ మహద్భయం 61

60-61 వితథుని భాగమందు ధారములున్న గృహమందలి సంతతికి నీచత్వము కల్గును. పూష్ణభాగమునందైన శూద్రకర్మాచరితులగుదురు. నైరుతిదిశను కర్తకు నాశనము కల్గును, భృంగరాజు భాగమందైన దారిద్ర్యమును, మృగాంశమందైన పుత్రనాశమును పశ్చిమమున పితనస్థానమునందు స్వల్పాయువు, అధనము, భయమును కలుగును.

సుగ్రీవేపుత్రనాశఃస్యాత్ పుష్పదం స్తేతువర్ధనమ్
వరుణేక్రోధభోగిత్వం నృపభంగ స్తథాసురే. 62

62 సుగ్రీవభాగయందు పుత్రినాశనమును, పుష్పదంతునిభాగమున వృద్ధియుకలుగును. అసురస్థానమున నృపవిరోధము కల్గును.

నిత్యాతిశోషితాశోకే పాపాఖ్యేపాపసంచయః
ఉత్తరేరోగతఘానిత్యం నాగేరిపుభయంమహత్. 63

63 శోకభాగమున నిత్యముశోకము, పాపునిభాగమందు పాపసంచయము, రోగభాగమునందురోగము, నాగభాగయందు గృహద్ధ్వయము కల్గును.

ముఖ్యేధనసుతోత్పత్తిర్భల్లాటేవిపులాఃశ్రియః
సోమేతుధర్మశీలత్వం భుజంగేబహువైరతా. 64

64 ముఖ్యునిభాగయందు ద్వారముండిన ధనసుతలాభమును, భల్లాటునిభాగమున గొప్పఐశ్వర్యమును, సోమునిభాగయందైన ధర్మశీలతయును, భుజగభాగయందైన గొప్పవైరముకల్గును.

కన్యాదోషః సదాదిత్యే అదితౌధనసంచయః
పదేపదేకృతంశ్రేష్ఠం ద్వారంసత్ఫలదాయకమ్. 65

65 దితిభాగమందలి ద్వారస్థాపనమువలన కన్యాదోషమును అదితిభాగమందు ద్వారములున్న ధనసమృద్ధియుకల్గును. ద్వారనివేశనము సదా సత్ఫలదాయకమగును. ఒక్కొకపదమునందే యుంచవలెను. దానివలన మేలుకలుగును.

పదద్వయం కృతంయచ్చయద్వామిశ్రఫలప్రదా
సూత్రేనవహృతేభాగే వసుభాగంతథైవచ. 66

66 ద్విపదాక్రమణమగుద్వారమువలన మిశ్రఫలములు కలుగగలవు. సూత్రమును తొమ్మిదిభాగములుగాగాని, ఎనిమిదిభాగములుగాగాని చేసి దానితో ప్రస్తరించి పైనజెప్పబడిన శిఖ్యాదిదేవతానీకముల స్థాన

నిర్ణయ మొనర్చి అందు సత్ఫలదాయకములుగా చెప్పబడిన స్థానములందు ద్వారములుంచవలయును.

ప్రాసాదేకారయేద్విద్వాఽనానాసేనవిచారణా
బహుద్వారేష్వపిందేషునద్వారనియమఃస్మృతః 67

67 గృహములందును, ప్రాసాదములందును యీశుభాశుభస్థానములు విమర్శించి ద్వారములుంచవలయును. అళిందములపట్లను, బహుద్వారములుంచవలసిన కట్టడములకును పై ద్వారనియమములతో పనిలేదు.

సద్దైవసదనే జీర్ణోద్ధారే సాధారణేష్వపి
మూలద్వారంప్రకర్తవ్యంవటే స్వస్తికసన్నిభం. 68
యాస్యాతపత్రం ప్రమథాగణాకీర్ణంప్రశస్యతే
వీధిప్రమాణాత్పరతోద్వారం దక్షిణపశ్చిమే. 69

68-69 దేవాలయ - జీర్ణగృహోద్ధారణ - సాధారగృహనిర్మాణాదులపట్ల స్వస్తికసన్నిభమగు మూలద్వారము నిర్మించవలెను.

ఎచట ప్రమథగణములతో కూడిన ఆతపత్రము ప్రసంగింపబడునో అచ్చట వీధిప్రమాణాత్పరమున దక్షిణ పశ్చిమములందు ద్వారమునుంచవలెను.

నకార్యంప్రథమాకీర్ణం సుఖసంతా ప్రకల్పయేత్
ప్రాకారేచ ప్రపాయాంచ ద్వారం ప్రాగుత్తరంన్యసేత్. 70
ద్విశాలాసుచతద్వచ్చద్వారం ప్రాగ్వత్ప్రకల్పయేత్
చతుర్ద్వారమయేమర్గేద్వారదోషోనవిద్యతే. 71

70-71 ప్రాకారాదులకును, ప్రపాదులకున (జలగృహములు)తూర్పు దిశను, ఉత్తరదిశను ద్వారములుంచుట శ్రేష్టము, ద్విశాలలకుగూడ పైరీతిని ద్వారములు కల్పించవలెను. చతుర్ద్వారములుగల చతుశ్శాలకును, మర్గములకును ద్వారదోషములేదు.

### రథ్యావేధలక్షణం.

ప్రధానం యన్మహాద్వారం బాహ్యాభిత్తిషు సంస్థితమ్
రథ్యావిద్ధం నకర్తవ్యం నృపేణభూతిమిచ్ఛతా. 72

72 బయటగోడకుగల ప్రధానద్వారము కలదో అయ్యది రథ్యావిద్ధమగునటుల నిర్మించుట శ్రేయస్కరముకాదు. దీనినే వాడుకలో 'వీధిశూల' యనెదరు. ద్వారమున కెదుటమార్గమున్నచో మార్గవేధమగును.

సరళేనచమార్గేణ ప్రవేశో యత్రవేశ్మని
మార్గవేధం విజానీయాన్నానాశోకఫలప్రదమ్. 73

73 సరళమగు మార్గమున గృహముప్రవేశించుటకగు మార్గముచే వేధింపబడినగృహము నానాశోకములను కలిగించును.

### తరువేధాలక్షణము.

తరువేధం విజానీయాద్యదిద్వారముఖేస్థితమ్
కుమారమారణంజ్ఞేయం నానారోగశ్చజాయతే. 74

74 ద్వారముఖమునందు అనగా గుమ్మమున కెదురుగా వృక్షమున్నచో అది తరు వేధమనబడును, దీనివలన పెక్కువ్యాధులు కలుగుటయేగాక సుతులకు మరణము కలుగును.

### తరువేధాఫలము

అపస్మారభయం విద్యాద్గృహాభ్యంతరవాసినామ్
పంచవేధంతు దుఃఖశోకానుయప్రదమ్. 75

75 ఆగృహమునందు నివసించెడివారికి అపస్మారకభయముకలుగును. మరియు ద్వారమునకు ఎదుటగల అయిదు విధములగు వేధలచే దుఃఖశోకములును నానావిధవ్యాధులును కలుగును.

### ద్వారాగ్రిజలస్రావఫలం

ద్వారాగ్రేజలస్రావస్తదాద్వారే మూలేఽనర్థంచసోభవేత్
ద్వారాగ్రే దేవసదనంబాలోనామార్తిదాయకమ్. 76

76 ద్వారమున కెదుట జలస్రావమున్నచో అనర్థము కలుగును. ద్వారాగ్రమున దేవసదనము (దేవాలయ) మున్నచో బాలురకు పీడ కలుగును.

### దేవాలయ వేధాఫలం

దేవద్వారాం వినాశాయా, శాంకరం ద్వారమేవచ
బ్రహ్మణేంయచ్ఛ సంవిద్ధం తద్భవేత్ కులనాశనం. 77

77 దేవాలయద్వారము గుమ్మమున కెదురుగానున్న నాశనముకలుగ చేయును. శివాలయద్వారమునను యిట్టిఫలితమునే కలుగజేయును. బ్రాహ్మణగృహవేధచే కులనాశనము కల్గును.

గృహమధ్యే కృతంద్వారం ద్రవ్యధాన్యవినాశనమ్
అహితకలహంశోకం నార్యాసంప్రదూషయేత్. 78

78 గృహమధ్యమునందు ద్వారముంచినచో ధనధాన్యముల నశింప చేయును. అహితకలహము, శోకము, నార్యావాగుప్రదూషణములనుండ కలుగజేయును.

### నిషిద్ధద్వార వివరణం

ఉత్తరేపంచమంద్వారం బ్రహ్మణోవిద్ధముచ్ఛ్యతే
తస్మాత్సర్వశిరాహ్యేన మధ్యేష్వవిశేషతః 79
ద్వారం నకారయేద్ధమాన్ ప్రానాదేతు విపర్యయః
దేవతాసన్నిధానే తశ్మశానాభిముఖంతధా. 80

79-80 ఉత్తరదిశను ఐదవద్వారమునకు బ్రహ్మవేధము కలుగునని చెప్పబడును. కావున ఎల్లశిరలును నాళమధ్యమును ద్వారములనుంచు నపుడు విడిచి బుద్ధిమంతుడగువాడు సత్ప్రదేశములందు ద్వారముల నుంచవలయును. దేవతాసన్నిధానమునను, శ్మశానాభిముఖముగను ద్వారముంచరాదు.

సంభవేధాఫలం

స్త్రీనాశం స్తంభవేధే స్యాత్పాషాణేచతథైవచ
దేవతాసన్నిధానస్థగృహపతేఃక్షయః. 81

81 స్తంభవేధవలన స్త్రీనాశనము కలుగును. పాషాణవేధవలన గూడ నిట్టిఫలమే కల్గును. దేవతాసన్నిధానమునందు గృహనిర్మాణముచే గృహపతికి నాశముకలుగును.

శ్మశానాభిముఖేగేహే రాక్షసాద్భయమాదిశేత్
చతుఃషష్టి పదంకృత్వా మధ్యే ద్వారం ప్రకల్పయేత్ 82

82 శ్మశానాభిముఖముగా గృహము నిర్మింపబడినచో రాక్షస భయము కలుగును. చతుష్షష్టిపదవిన్యాసమొనర్చి (64 భాగములుగ విభాగించి) తన్మధ్యమున యోగ్యములగు చోట్లద్వారముల నుంచవలయును.

విస్తారాద్ ద్విగుణోచ్ఛ్రాయ స్త్రిభాగః కటిర్భవేత్
విస్తారార్థం భవేద్గర్భో, విస్తరయోస్సమస్తతః 83

83 ద్వారము వెడల్పునకు రెట్టింపు ఎత్తుండవలెను. అందుమూడవ భాగము కటియగును. విస్తారములో సగము గర్భముండవలెను.

గర్భపాదేనవిస్తీర్ణం ద్వారం ద్విగుణముచ్ఛ్రితమ్
ఉచ్ఛ్రాయాత్పాద విస్తీర్ణాశాఖాతద్వదుదుమ్బరా 84

84 గర్భపాదము విస్తీర్ణతయు, తద్విగుణమున్నతియుగా ద్వారము చేయునగును. ఉచ్ఛ్రాయకంటె నాల్గవభాగము హెచ్చుగా శాఖలును, ఉదుంబరములును యొనర్పవలెను.

విస్తారపాదప్రమితం బాహుళ్యం శాఖయోస్స్మృతమ్
త్రిపంచసప్తనవభిః శాఖాభిర్ద్వారమిష్యతే 85

85 విస్తారపాదబాహుళ్యముగలవిగా శాఖలొనర్పవలెను. ద్వారము లకు 3-5-7-9 శాఖలుంచవచ్చును.

కనిష్ఠమధ్యమం జ్యేష్టం యథాయోగం ప్రకల్పయేత్
విస్తారాద్విగుణోచ్ఛ్రాయశ్చత్వారింశద్భిరుత్తమమ్ 86

86 జ్యేష్ఠమధ్యమ కనిష్ఠములనెడిమూడురంగులలో కర్తకిష్టమగు ప్రమాణముచే ద్వారము నొనర్చవలెను. విస్తారముకంటె ఉచ్ఛ్రాయము ద్విగుణముగా నుండవలెను.

ధన్యముత్తమమాయుష్యం ధనధాన్యకమేవచ
శతచాశీతి సహితం వాతనిర్గమనంభవేత్ 87
అధికం దశభిస్తస్య త్తథా షోడశభిః శతమ్
శతమానం తృతీయంతు భవత్యశీతి భిస్తథా 88

87 ద్వారప్రమాణము 180 అంగుళముల ఎత్తు కలిగియున్నచో ధన్యమను పేరుగల ఉత్తమద్వారమనిపించుకొనను ఇట్టి ద్వారములవలన వాయుప్రసరణము అనుకూలముగానుండును. కర్తకు ఆయుర్ధనధాన్యసిద్ధి కల్గును. అటులకానిచో 116 అంగుళములుగాని 100 అంగుళముగాని లేక 80 అంగుళము లుగాని ద్వారోచ్ఛ్రాయము కల్పించవలెను.

దశద్వారాణిచైతాని క్రమేణోక్తాని సర్వదా
అన్యాని వర్జనీయాని మనసోద్వేగదానితు. 89

89 ఈరీతిగా క్రమముగా చెప్పబడెడిని దశద్వారములు యోగ్యమైనవి. ఇతరములగునవి ప్రశస్తములుకావు. మనస్సున కుద్వేగము కలిగించును.

ద్వారవేధంతుయత్నేన సర్వదా పరివర్జయేత్
గృహోచ్ఛ్రాయాద్ద్విగుణితంత్యక్త్వా భూమింబహిఃస్థితః. 90

90 ఎల్లప్పుడును ప్రయత్నముతో ద్వారవేధమును కనిపెట్టి వర్జించవలెను. గృహోన్నతికంటె రెట్టింపుభూమిని బయటవిడిచిపెట్టినచో తద్గృహమునకుగాని ఆగృహమునందు నివసించువారలకుగాని—

సదోషాయ భవేద్వేధో గృహస్యగృహిణస్తథా
గృహస్థం గృహిణేయూ గృహోత్సాహోత్తరాశుభా. 91

91 వేదాదోషము కలుగనేరదు, గృహముకొరకై నది గృహిణి యని తెలియవలెను. సదాపూర్వోత్తరగృహములు శుభప్రదములని తెలుసుకొనవలెను.

పక్షిణేవాతద్వైతస్యాధన్యగేహానసిద్ధిదాః
పృష్టద్వారంనకర్తవ్యం ముఖద్వారావరోధకమ్. 92

92 పక్షిణిగూడ నిటులనేయని గ్రహింపవలెను. అన్యగేహములు సిద్ధిని కలుగజేయవు. ముఖద్వారమునకు అవరోధము (అడ్డు) కలుగునటుల పృష్ఠద్వారము లుంచరాదు. అనగా ముందుగుమ్మమును కప్పునటుల వెనుకగుమ్మము లుంచరాదని భావము.

పిహితేతుముఖద్వారేకులనాశోభవేత్ ధృవం
పృష్టద్వారేసర్వనాశః స్వయముద్ఘాటితేతథా 93

93 సింహద్వారము పిహితమైన (కప్పబడినచో) తప్పక కులనాశము కల్గును. పృష్ఠద్వారము స్వయముద్ఘాటితమైన (తనంతటతానే భేదింపబడిన) సర్వనాశమగును.

మానోనేర్వ్యసనంకుర్యాదధికే నృపతేర్భయమ్
అర్ధఖండంయదిద్వారం దళవేధంవినిర్దిశేత్. 94

94 మానహీనమగుద్వారము వ్యసనము కలిగించును. అధికప్రమాణముగలద్వారము రాజభయము కలుగజేయును. అర్ధఖండమైనద్వారము దళవేధకలదియగును.

కపాటచ్ఛిద్రవేధంచకపాటేర్వైక్షయోభవేత్
యంత్రవిద్ధంయదాద్వారం, ప్రాసాదేచధనక్షయః. 95

95 కవాటమునకు ఛిద్రవేధకల్గిన కవాటము వెంటనే నాశనమగును. ప్రసాదద్వారమునకు యంత్రవేధకలిగిచో ధనక్షయమగును.

ద్వారముల ఆకృతులు, తత్ఫలములు.

స్తంభంవారవతేయస్య తత్ర్యనంశేక్షయోభవేత్
త్రికోణం శకటాకారం శూర్పవ్యజన సన్నిభం, 96

మురజం వర్తులం ద్వారంమానహీనంచ వర్జయేత్
త్రికోణేపీడ్యతేనారీశకటే స్వామినోభయమ్. 97
శూర్పే ధనవినాశఃస్యా ద్ధనుషికలహోస్మృతః
ధననాశస్తుమురజే వర్తుతేకన్యకోద్భవం. 98
మధ్యహీనంతు యద్ద్వారం నానాశోకఫలప్రదమ్
స్థంభాగ్రేవిన్యసేత్ కాష్ఠం పాషాణం నైవధారయేత్. 99
నృపాలయేదేవగేహే పాషాణానాంచకారయేత్
ద్వాదశాఖాన్నృపాణాంతు ధరోపాషాణనిర్మితా. 100
కర్తవ్యానేతరేషాంచకారయేదుతిమాన్నరః
గృహమధ్యేకృతం స్థంభం బ్రహ్మణోవేధముచ్యతే. 101
భిత్తిశ్చేద్వనకర్తవ్యాన బ్రహ్మస్థానముచ్యతే
తత్థానంయత్నతో రక్షేద్గృహీకీలాదికైస్తథా. 102

96-102 స్థంభము ధ్వనిచేసిన, యజమానునికి వంశక్షయమగును. ముక్కోణాకారము శకటాకారము శూర్పాకారము వ్యజనము రజవర్తులాద్యాకృతులుగల ద్వారములును, మానహీనమగు ద్వారములును పెట్టరాదు. త్రికోణాకారమగు ద్వారము స్త్రీనాశముచేయును. శకటాకృతిగలది యజమానునకు భయముకల్గించును శూర్పాకృతి (చేటవంటి ఆకారము) కలద్వారము ధననాశముచేయును. ధనురాకారమైనది కలహము తెచ్చును, మురజాకృతిగలది ధననాశనము చేయును. గుండ్రని యాకారముగలది స్త్రీసంతానము కలుగజేయును, మధ్యహీనమగు ద్వారము నానాశోకములకలుగజేయును.

స్థంభముపై దారువునుంచవలెనుగాని రాళ్ళను పెట్టరాదు.

రాజగృహములకు, దేవాలయములకు పాషాణములనుంచవచ్చును. రాజగృహమునకు ద్వారశాఖను పాషాణముచే చేయవచ్చును. యితర రీతిని బుద్ధిమంతుడగువాడు చేయరాదు. గృహమధ్యమున స్థంభము నిల్పిన బ్రహ్మవేధ మనబడును.

బ్రహ్మస్థానమునందు గోడ మొదలగునవికూడ పెట్టరాదు. ఆచోటు ప్రయత్నముతో కీలాములులేకుండ యజమానుడు కాపాడవలెను.

భాండేనాశుభనాతద్వచ్ఛల్యేన భస్మనాతథా
రోగానానావిధాః శోకాతాయం స్తేత్రనిద్యశః.
ద్వారశ్యోపరియద్ద్వారం శకటంస్మృతమ్. 103

ద్వార ప్రమాణము

చతుష్షష్ట్యంగులోత్సేధంచతుస్త్రింశచవిస్తరః
ద్వారస్యోపరియత్నేన శివాయశకటంచయత్
అద్మాతేఘ్నుద్రజం ప్రోక్తంకులే కులవినాశనమ్. 104
పీడాకరంపీడితంతు అభావంమధ్యపీడితమ్
బాహ్యోన్నతేప్రవాసః స్యాదిగ్భ్రాంతే దస్యుతోభయమ్
దౌర్భాగ్యం నిధనంరోగాదారిద్ర్యం కలహంతథా. 105
విరోధశ్చార్థం నాశక్యసర్వవేధేక్రమాద్భవేత్
పూర్వేణఫలితావృక్షః క్షీరవృక్షశ్చదక్షిణే
పశ్చిమేనజలంశ్రేష్టం పద్మోత్పలవిభూషితమ్. 106

103, 106 అశుచికరములగు వస్తువులచేతను శల్య, భాండ, భస్మాదులచేతను బ్రహ్మస్థాన మపవిత్రముచేయబడినచో నానావిధరోగములు శోకములు కలుగునని గ్రహించవలెను. ద్వారమునకు పైనద్వారముండినది శకటమనిపించుకొనును. 64 అంగుళములుయెత్తు 34 అంగుళములు వెడల్పుగా ద్వారముచేయవలెను. ఇట్టిద్వారము శుభముకలిగించును. ద్వారము పీడితమైనపీడనుకలుగచేయును. మధ్యపీడితమైనచో అభావము. ద్వారము బాహ్యోన్నతికల్గిన ప్రవాసము కలుగచేయును. దిగ్భ్రమణమైన దస్యులభయము కల్గును. మరియు దౌర్భాగ్యత మరణము, రోగము, దరిద్రము, కలహము యిత్యాదులు సంభవించును. సర్వవిధము

లగుచేతలవలనను విరోధము, ధననాశము యిత్యాదులు కలుగును. తూర్పుదిశను ఫలవృక్షములును, దక్షిణమున క్షీరవృక్షములును, నాటుట మంచిది. పశ్చిమమునందు జలాశ్రయము శ్రేష్ఠము. అయ్యది పద్మోత్పల ధభూషితమైయుండవలెను.

సర్వతశ్చాపి కర్తవ్యం పరిఖావలయాదికమ్
యామ్యాంతపోవనస్థానం ఉత్తరే మాతృగృకాహమ్ 107

107 సర్వత్రపరిఖావలయాదులు నిర్మించవలెను. దక్షిణదిక్కు తపోవనస్థానమును ఉత్తరమున మాతృకాగృహనిర్మాణమును చేయవలెను.

వారుణే శ్రీసిదానస్తు వాయవ్యే గృహమాలికా
ఉత్తరే యజ్ఞశాలాతు నిర్మాల్యస్థానముచ్యతే. 108

108 పశ్చిమదిశను లక్ష్మీమందిరము, వాయువ్యమున గృహపంక్తియును, ఉత్తరమున యజ్ఞశాలయును, నిర్మాల్యస్థానమును యేర్పరచవలయును.

దారుణేసోమదైవత్యే బలినార్వపణంస్మృతమ్
పురతో వృషభస్థానం శేషంస్యాత్కుసుమాయుతమ్. 109

109 వారుణదిశను సోమదైవతమునకు బలినొసగుస్థానము నిర్మింపవలెను. దానివెనుక వృషభశాలయును, శేషభాగము క్రీడామందిరమును నిర్మింపవలెను.

జలవాపీతదైశాన్యే విష్ణుంచ జలశాయనం
ఏవమాయతనం కుర్యాచ్ఛుభమండపసంయుతం. 110

110 ఈశాన్యభాగమునందున వాపీకూపాది జలస్థానమును నిర్మించవలెను. ఇది విష్ణువు జలశయనమొనర్చిన స్థానముగా నెంచవలెను. ఇచట శుభముకలుగుటకు మండపాదులు నిర్మించవలెను.

పుష్పాపితానక సతోరణచిత్రయుక్తం
సితోత్పన ప్రముదితేః జనేసార్థం

యఃకారయే త్సురగృహం భవనం ధ్వజాంకం
శ్రీః స్తం సముఇ్చతి సదా దివిపూజ్యతేచ. 111

111 ఘంటావితానతోరణ చిత్రసమేతమును ధ్వజ చిహ్నితమును నిత్యోత్సవ ప్రముదిత జనసంకల సమేతమును అగు దేవాలయమును గాని, గృహమునుగాని ఎవరునిర్మింతురో వారు సర్వదా ఐశ్వర్యప్రపు లగుటయేగాక, స్వర్గలోకమున సైతము పూజాపాత్రులయ్యెదరు.

ఏవం ద్వారార్చనవిధిం కృత్వాద్వారబలిం తతః
మహాధ్వజం ద్వారముఖే ప్రవేశసమయేకృతం. 112

112 ఈరీతిగా ద్వారార్చనము ద్వారబలిని నిర్వర్తించిన పిదప ప్రవేశ సమయమున, ద్వారముఖమున గొప్పధ్వజమును నాటవలెను.

పుత్రదారధనాదీనాం వృద్ధిదం సర్వకర్మణి
ఇతిద్వారవిధిః ప్రోక్తోయయాబ్రహ్మముఖోదితః
యఃకరోతి విధానేన ససుఖపుత్రవాన్ భవేత్. 113

113 ఇట్లుచేయుటవలన దారపుత్ర ధనవృద్ధికలుగును. ఇయ్యది బ్రహ్మ చెప్పబడిన ద్వారవృద్ధి, ఎవ్వరు విధ్యుక్తముగా దీనిని చేయుదురో వారు పుత్రవంతులై సుఖము నొందెదరు.

వాస్తుశాస్త్రే గృహద్వారనిర్మాణే సప్తమోధ్యాయః.

వా పీ కూ ప క్రి యా వి ధి.

అథవాకథయిష్యామి వాపీకూపక్రియావిధి
తడాగపుష్కరోద్యానకూడపానాం యథా క్రమాత్ 1

వా పీ కూ ప ని ర్మా ణ వి ధి

1 ఇటుపై నవాడీ, కూపతటాక, పుష్కరోద్యానాదుల నిర్మాణ విష యమును చెప్పెదను.

వాపీకూపములకు ఆయవ్యయాది విచారణావశ్యకత.

ఆయవ్యయాది సంశుద్ధితూ సశుద్ధి త్వైవచ
యథాగేహే దేవగేహే తిథై వాత్ర విచారయేత్ 2

2 ఆయవ్యయములు, మాసశుద్ధి మొదలగునవి యిండ్లకును దేవాలయములకును యెట్లు యోచింతురో అదేరీతిని వాపీకూపాదులకుగూడ పరిశీలింపవలయును.

జలాశయాకృతులు.

త్రికోణం చతురస్రం చ వర్తులం చోత్తమంస్మృతం
ధనషంకలశం పద్మం మధ్యమంతజ్జలాశ్రయం 3

3 త్రికోణాకారమైనదియు చతురస్రమైనదియు గుండ్రనైనదియునగు జలాశ్రయములు అనగా చెరువులు, చామలు మొదలగునవి ఉత్తమమైనది. ధనురాకారము, కలశ, పద్మాద్యాకారములుగల జలాశయములు మధ్యమములు.

సర్పోరగంధ్వజాకారం నూనం ప్రోక్తంచ నిందిత

మాసవశమున కూపనిర్మాణఫలము.

కోశోధాన్యం భయంశోకనాశనం సౌఖ్యమేవచ 4
భయంరోగం తథా దుఃఖం కీర్తిం ద్రవ్యాగ్నేయం భయం
శయశ్చక్రమతే చైత్రమాసాదే తత్ఫలం స్మృతం 5

4-5 సర్ప, ధ్వజాద్యాకారములుగల జలాశ్రయములు నిందితమైనవి. చైత్రాదిగా పండ్రెండు మాసములందును వాపీకూపాదులు నిర్మించుటచే యీాదిగువ చెప్పబడిన ఫలములు క్రమముగా నగును. కోశము, ధాన్యము, భయము, శోకనాశము, సౌఖ్యము భయము, రోగము, దుఃఖము, కీర్తి, ధనము, అగ్నిభయం యశస్సు.

కూపనిర్మాణదుర్యోగములు.

రోహిణీచోత్తరాత్రీణి పుష్యమైత్రంచవారుణాం
పిత్ర్యంచవసుదైవత్యంభగణోవారిబంధనే
జలశోగోభవేతూర్నార్యే భౌమేరిక్తంవినిద్దిశేత్

6 రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పుష్యమి, అనూరాధ, శతభిశం, మఖ, ధనిష్ఠ అనునక్షత్రములు బావులు మొదలగు వానిని త్రవ్వుటకు ప్రశస్తమైనవి. రవికుజ వారములును, రిక్తతిథుల యందును వాపీకూపాదులు నిర్మించినచో అందు జలసమృద్ధి యుండనేరదు.

వారఫలములు

మందేచ మలినంపుర్యాచ్ఛేషా వారాశ్శుభావహాః 7

తిథిఫలములు

నన్దాభద్రాజయారిక్తాపూర్ణాదినయథాక్రమాత్
యథానామఫలం తద్వత్కుర్యాదితి గ్రహాః సర్వకృత్.

7 శనివారమునాడు నిర్మింపబడిన వాపీకూపాదులలోని జలము మలినమైయుండును. తక్కిన నాళ్లువారములయందు కూపాదినిర్మాణము నకు శుభప్రదమైనది. నందా - భద్రా - జయా - రిక్తా - పూర్ణాలను తిథులు తమతమ నామానుగుణ్యములయిన ఫలములొసగును

శుభగ్రహయోగములు

లగ్నే శశాంకోథజలోదయేవా పూర్ణశ్శశాంకేంద్రగతోవ్యయేవా
లగ్నేథజీవోచ్ఛగుజేథసౌమ్యేజలం చిరస్థం సురసం, సుగంధమ్ 8

8 జలరాశియందైనను, లగ్నమున చంద్రుడున్నను, పూర్ణచంద్రుడు కేంద్రములందుగాని, వ్యయమందుగాని యున్నను, లగ్నమందు మఖ - గురు-శుక్రులలో నెవరైన నుండినగాని, యిట్టికాలములందు నిర్మింపబడిన వాపీకూపాదులలోని జలమునుంచి రసయుక్తమై సుగంధయుతమైచిరకాలమువరకు నిలిచియుండును.

కుజేతృతీయేభృగుజేస్తగేచ ష్ఠేరవౌలాభగతేంపుత్రే
చంద్రేష్టమస్థోన్యసుమధ్యగతే చ్ఛసియం జలంతవృతీవాచిత్రమ్. 9

9 నిర్మాణలగ్నమునకు 3 ట కుజుడు; 7 ట శుక్రుడు 6 ట సూర్యుడు, 11 శని చంద్రుడు 6, 8, 12 ట నుండక పోయినచో, ఆజలాశ్రయమునందలి జలము మిగుల ప్రియమైనదగును.

సౌరేత్రితీయే మదనేచ చంద్రేమస్టేరవౌలాభగతేచభౌమే
కేంద్రేశుభైశ్చాష్టమవర్జితైశ్చజలంస్థిరం స్యాత్సధనపుత్రదంచ. 10

10 వాపీకూపనిర్మాణలగ్నమునకు 3 ట శనియును, 7 ట చంద్రుడును, 6 ట రవి, 11 ట కుజుడును కేంద్రములందు శుభగ్రహములను అష్టమమున గ్రహారాహిత్యమును కలిగియున్నచో జలము స్థిరముగా నుండుటయేగాక ధనమును పుత్రులను గూడ కలుగచేయును.

కేంద్రత్రికోణేశుభస్థితేషుపాపేషుకేంద్రాష్టమవర్జితేషు
సర్వేషుకార్యేషు శుభంవదంతి ప్రాసాదకూపాదితటాకవాప్యా 11

11 కేంద్రములందును త్రికోణములందును (1, 4, 5, 7, 9, 10) శుభగ్రహములుండగా, పాపగ్రహములు కేంద్రాష్టమములందు లేకుండగా (1, 4, 7, 10, 8) వాపీకూపతటాకనిర్మాణాది సర్వకార్యములకును శుభప్రదమైనదా యని తెలియవలయును.

చంద్రోదయే, తద్దివసురేజ్యే కేంద్రస్థితేవోపచయేఃఖసైశ్చ
ఉద్యానకూపాదితటాకవాపీజలాశయానం కరణంప్రశస్తం 12

12 లగ్నమునందు చంద్రుడుండగా, సోమవారమురోజున గురుడు కేంద్రస్థానములందుండగా పాపులగు రవికుజశనులు ఉపచయస్థానములందుండగాను (ఉపచయములనగా లగ్నాత్ 3, 6, 11 స్థానములు) వాపీకూపతటాకాదిజలాశ్రయములు నిర్మించుట మిగుల ప్రశస్తము.

సర్వేషులగ్నేషు శుభంవదంతిదిహాయసింహాధనుర్ధరాశ్చ
గ్రహేక్షణాలోకనయోగసౌమ్యయోగాత్ప్రకుర్యాజ్జలభాజశస్తే. 13

13 జలాశ్రయనిర్మాణమునకు సింహ, వృశ్చిక, ధనుర్లగ్నములుతప్ప తక్కినలగ్నములు శుభప్రదమైనవి. శుభగ్రహములుచూచుచోటు లేక

లేక కూడియున్నట్టి జలరాసులునంతన్న వాంశలును శుభషడ్వర్గములును శుభప్రదమైనవి.

సర్వాసుదిక్షుసలిలంప్రశస్త్యం వహ్నేయనైఋత్యయమాగ్ని వాయూన్
పూర్వోత్తరేశానజలేశదిక్షుకృతం జలంసౌఖ్యసుతప్రదంచ 14

14 నైఋతి, దక్షిణ, ఆగ్నేయ, వాయువ్యదిక్కుల కూపాదినిర్మాణముకూడదు. తూర్పు, ఉత్తరము, ఈశాన్యము, పశ్చిమము అను 4 దిక్కులను వాపీకూపాదుల నిర్మాణము పుత్రప్రాప్తిని సుఖమును కలుగ చేయును.

నపూర్వకంవారుణదిక్స్థితంచ వివర్జయేన్మధ్య గృహస్థితంచ
క్రమేణగర్గాదివసిష్ఠముఖ్యాదిశాస్థితానాంచ జలాశయానామ్. 15
పుత్రార్తివహ్నేశ్చ భయంవినాశః స్త్రీణాంకలిర్వాథదౌష్ట్యమేవ
నైస్వంధనం పుత్రవివృద్ధిరుక్తా పూర్వాదిదిక్షుఫలంమేతదేవ 16

15, 16 పూర్వపశ్చిమదిశలందు బావిప్రశస్తము. గృహమధ్యమునందు బావి త్రవ్వరాదు. పూర్వదిక్కు మొదలుగా నెనిమిదిదిక్కులను బావిత్రవ్వినచో క్రమముగా పుత్రార్తి, అగ్నిభయం, వినాశము, స్త్రీకలహము లేక దౌష్ట్యము, నైస్వము, ధనము, పుత్రవృద్ధి అను ఫలముల కలుగజేయునని గర్గుడు, వశిష్ఠుడు మొదలుగాగల ముఖ్యులగు మహర్షులు జ్యోతిశ్శాస్త్రవేత్తలు చెప్పియున్నారు.

ద్వాసప్రమాణం ద్విగుణం చ కుణ్యం హారస్యహారోత్తరతోత్తరస్య
మధ్యేష్టహారేష్వపిపిండసాంజ్ఞం ఏకాదిహారావిషమాః ప్రశస్తాః 17
ఏకాంతకంసంధి సమేషితానాం వ్యాధిర్వినాశో భయశోకముగ్రమ్
అద్యంతయోర్మధ్యవియుక్తానే తత్త్వాదావినాశంకురుతే సపక్షో 18
పూర్వాపరౌచోత్తరయామ్యగేషు భిత్తౌషుహారేష్వపిమధ్యభాగే
కుర్వంతిశోకం వధ బంధునాశం వారేషు మధ్యేష్వపిచింత్యమేతత్ 19
ఆద్యంతయోస్త్రీనగతేషుసూత్రం సర్వేషుహారాగ్రగతేషుభాగ్యాత్
భ్రాతుఃక్కళత్రాది యథోత్తరాణిహారన్యహారోత్తరతోత్తరస్యా 20

17-20 వ్యాసప్రమాణమును ద్విగుణితముచేసి, హారముచే 309 హారమును గుణితముచేసి హారోత్తరహారముతో వ్యాసము గుణితము చేయగా మధ్యేష్టహారమగును. దీనిని పిండమనెదరు. ఏకాదివిషమ హారములు ప్రశస్తములు. ఏకాంతరముగా సంధి సవేక్షితములకు వ్యాధి భయము శోకము మొదలగు దుష్ఫలములుకల్గును. ఆద్యంతములందు మధ్య నియుక్తములైన సమేకాదిహారములు ప్రశస్తములు. పూర్వపశ్చిమములు ఉత్తరదక్షిణములును పొందిన ఛిద్రహారములలో మధ్యభాగములు పొంది శోకము ధననాశము బంధునాశముచేయును. మధ్య హారములందే విషయములు విచారింపవలెను. హారగతములగువాని యన్నిటియందును ఆద్యంతములందు హారాగ్రగతమునందు శుభమగును హారమునకు యిరువాదున్న హారమువలన భ్రాంతులు కళత్రము వీరలకు శుభమగును.

దిగ్మధ్యసంస్థాశ్శుభదానరాణాం వ్యంగేషుబాధం పశుపత్తినాశం
యామ్యోత్తరగం హీనధనం కరోతి హీనోదకం హీనధనం కరోతి. 21

21 దిక్కులమధ్యమందున్నచో నరులకు శుభముకల్గును. వ్యంగములయందు బాధయు పశునాశనము కలుగును. దక్షిణోత్తరములందు ధనహీనతయు, జలహీనతచే ధనహీనతయు కలుగును.

చతుర్థాష్టమగైః పాపైర్లగ్నగేవాఖిలగ్రహే
చంద్రాష్టమేతథా కర్తామ్రియతే కూపమధ్యతః. 22

22 పాపగ్రహములు చతుర్థమందును, అష్టమమందున్నను, లగ్నమందు పాపులున్నను, అష్టమమునందు చంద్రుడున్నను వాపీకూపాదుల నిర్మించిన యజమానుడు ఒకనెలలోపున మృతిజెందును.

కేంద్రేపాపగ్రహైర్యుక్తే ఽష్టవే చాష్టయేఽవా
ధర్మస్థానగతైర్వాపితజ్జలంక్షీయతేచితాత్. 23

23 కేంద్రములందుగాని, ద్వాదశాష్టమములందుగాని, ధర్మస్థాన మునగాని పాపులుండగా నిర్మితమైన జలాశయము అనతికాలములో జలవిహీనమగును.

కేంద్రస్థైస్సారిభామార్తై క్రూరష్టమస్థేనిశాకరే
తజ్జలంవర్ష మధ్యేతు నతిష్ఠతి జలాశ్రయే. 24

24 కేంద్రములందు (అనగా 1-4-7-10 స్థానములందు) శని కుజ సూర్యులును, అష్టమమున చంద్రుడును యుండగా నిర్మింపబడిన జలాశ్రయము ఒకస వత్సరములోపున జలశూన్యమగును.

ఏకఃపాపోష్టమస్థః పిచతుర్థే సింహికాశుతః
నవమేభూమి పుత్రస్తుతజ్జబారిషవత్స్మృతమ్. 25

25 అష్టమమునందొక పాపియున్నను, నాల్గింటరాహువున్నను, తొమ్మిదింట కుజుడున్నను, ఆజలము విషతుల్యమైనదిగా నుండును.

నందాద్యాః పూజనీయాశ్చ పూర్వోక్తైనైవమార్గః
ఈశానాదిక్రమేణై వన్యసేదిక్ శోధితేస్థలే 26

26 పూర్వోక్తవిధానముగానే నందాదుల పూజింపతగినది. దిక్శోధి తస్థలమునందు ఈశానాది క్రమముగా వానిని నిలుపవలెను.

మధ్యేపూర్ణోవినిఃక్షిప్య కుంభోపరిశుభేదినే
వరుణస్యవిధానాదే పూజాం మంత్రైశ్చవారుణైః 27

27 మధ్యభాగమునందు పూర్ణకుంభమును నిలుపవలెను. శుభదిన మునందు వారుణమంత్రాదులచే వరుణుని ఆవాహనమొనరించి పూజ యొనరించవలెను.

వటవేతసకీళానాం శిరాస్థానే నివేశనమ్
తతోగ్రహార్చనం వాస్తుపూజావిధిమతః 28

28 శిరోస్థానమున వట, వేతసకీలములనుంచి పిదప నవగ్రహములను పూజించి విధ్యుక్తముగా వాస్తుపూజన చేయవలెను.

జలాశయప్రతిష్టాకాలము.

సౌమ్యాయనే కీటగతే పతంగేమషుం వినాశితకరేసు పూర్ణే
తథావిః క్తే వికృతేచ వారేకార్యే ప్రతిష్టాచ జలాశయానాం 29

29 జలాశయాదులకు ఉత్తరాయణమునను వృశ్చికసౌరమాసము నను, చైత్రరూపమునతప్ప తక్కిన నెలలలో చంద్రుడు పూర్ణుడైయుండగా, రిక్తతిథులు కాకుండచూచి, దుర్వారముల వర్జించి, ప్రతిష్ఠ చేయవలెను.

లగ్నేషు సౌమ్యగ్రహవీక్షితేషు కార్యాత్ప్రతిష్టాఖలు తత్రతేషాం
జలోదయేపూర్ణశశీచకేంద్రే జీవేవిలగ్నే భృగుజేస్తగేవా 30

30 శుభగ్రహములు లగ్నమును చూచుచుండగను, పాపగ్రహదృష్టి లేకుండగను, జలరాశియందు, పూర్ణుడగు చంద్రుడు కేంద్రముల పొంది యుండగా, లేక గురుడు లగ్నగతుడగుచుండగా, లేక శుక్రుడు 7 ట నుండగా జలాశయప్రతిష్ఠ చేయుట శుభకరము.

ఏకోపిచాన్యే భవనేస్వకీయే, కేంద్రస్థితోవా శుభదోనరాణాం
ఏకోపిజీవజ్ఞ సితాఽసితానానోస్వోచ్ఛిస్థితానాం భవతే స్వకీయే 31
కేంద్రత్రికోణోపగతానరాణాం శుభావహాః తత్సలిలంస్థిరంస్యాత్ 32

31,32 ఇతరములగుగ్రహములలో నొకటియైనను తనస్వస్థానమునుగాని కేంద్రమునుగాని పొందియున్నను. బుధ-గురు-శుక్ర-శనులలో నెవ్వరైనను, స్వకీయ, స్వోచ్ఛస్థానములందున్నను కేంద్రత్రికోణములందున్నను శుభము కలుగును. అట్టిజలాశయమున జలసమృద్ధి స్థిరముగా నుండును.

ఏకుర్వంతినరాఃపుణ్యాః పురేపానీయశాలకమ్
విష్ణునాసహమోదంతే యావదూభామండలేజలమ్. 33
ఇతివాస్తుశాస్త్రేజలాశయాదికరణే అష్టమోఽధ్యాయః

33 ఏనరుడు పురమునందు జలశాల (జలివెందల) నిర్మించునో అతడు చాలాపుణ్యాత్ముడు.

## వృ క్ష చ్ఛే ద న వి ధి

### చాతుర్వర్ణములకు అనుకూలవృక్షములు

అథాతఃశృణువిప్రేంద్రదారూణాంఛేదనేవిధిం
సురదారు, చందన, శమీ, మధూకతరవ స్తథా. 1
బ్రాహ్మణాం శుభావృక్షాః సర్వ నాకర్మసంశోభనంః
క్షత్రియాణాంతు ఖదిరమ్, బిల్వార్జునకశింసుపాః. 2
శాలతూనీకసరళాన్నృ వేశ్మనిసిద్ధిదాః
వైశ్యానాంఖాదిరం, సింధుస్యందనాశ్చశుభావహాః. 3
తిందుకార్జునశాఖాశ్చ వైసరాఽమ్రాశ్చకంటకాః
ఏచాన్యేక్షీరవృక్షాశ్చతే శూద్రాణాంశుభావహాః. 4

### వృ క్ష చ్ఛే ద న వి ధి.

1-4 దారువులను ఛేదించువిధమును యింటప్పై చెప్పెదను వినుము బ్రాహ్మణులకు సురదారు, చందన, శమీ, మధూకవృక్షములును సర్వ గృహకర్మలకును శుభప్రదములు. క్షత్రియులకు ఖదిరము, బిల్వము, అర్జునము, శింశుపము శాల తూనీక, సరళములను చెట్లుతగినది. వైశ్యులకుఖాదిరం సింధు, స్యందనములు శుభమైనవి. తిందుక అర్జున శాఖలును, వైసర, ఆమ్రవృక్షములును యితరములగు క్షీరవృక్షములును శూద్రులకు ప్రశస్తములు.

### దారుకాష్ఠసంచయమునకు శుభకాలము

ద్వ్యంగరాశిగతేసూర్యే మాఘేభాద్రపదేతథా
వృక్షాణాంఛేదనం కాష్ఠసంచయార్థంనకారయేత్. 5

5 గృహనిర్మాణమునకు దారువులను సూర్యుడు ద్విస్వభావరాసుల యందుండగను మాఘ భాద్రపదమాసములందును, సేకరించరాదు.

సూర్యర్క్షాత్ వేదగోతర్కదిగ్విశ్వనఖసమ్మితే
చంద్రర్క్షేదారుకాష్ఠానాంఛేదనం శుభదాయకమ్. 6

6 సూర్యనక్షత్రము మొదలు చంద్రనక్షత్రమువరకు లెక్కించగా 4 - 9 - 6 - 10 - 13 సంఖ్యల నక్షత్రములందు దారుకాష్ఠభేదనము శుభప్రదము.

సర్వేషామపివర్ణానాం దారవః కథితాశ్శుభాః
సురదారుచందనశమీశింసుపాః ఖదిర స్తథా. 7

7 సురదారు - చందన - శమీ - శింశుప - ఖదిరవృక్షములు అన్ని వర్ణములవారికిని శుభప్రదములయినవి.

శాలాశ్శాలాం వి స్తృతాశ్చప్రశస్తాసర్వజాతిషు
ఏకజాత్యాద్విజాత్యానాత్రిజాత్యావామహీరుహాః. 8
కారయేత్సర్వగేహేషుతదూర్ధ్వన్నై వకారయేత్
యేకదారుమయాగేహాః సర్వశల్యానివారకాః. 9
ద్విజాత్యామధ్యమాః ప్రోక్తాస్త్రిజాత్యా అధమాస్మృతాః
క్షీరిణంఫలినంచైవకంటకాద్యంచవర్జయేత్. 10

గృహనిర్మాణమునకు కూడని వృక్షములు

శ్మశానేనాగ్నినా చైవదూషితేప్యథవాభువా
వక్రేణమర్దితం చైవవాతభగ్నంతథైవచ. 11
మార్గవృక్షంపురాచ్ఛన్నం చైత్యాంకల్పంచదైవకం
అర్ధభగ్నార్ధదగ్ధాశ్చ అంకురభ్యార్ధస్తథైవచ. 12
వ్యంగ్యాఃకుబ్జాశ్చకాణాశ్చఅతిజీర్ణా స్తథైవచ
త్రిశీర్ణాబహుశీర్ణాశ్చ అన్యవృక్షేణభేతితాః 13
స్త్రీనామ్నాయేచతనస్త్రైవర్జ్యాగృహకర్మణి
క్షేదిణః క్షీరనాశాయఫలినః పుత్రినాశనాశనం 14

8-14 శాలల నిర్మాణమునకును, శాలల వి స్తరించుటకును సర్వజాతుల వారికిని, ఒకటి, రెండు లేక మూడుజాతుల వృక్షముల నుపయోగించ వచ్చును. అందుకుమించిన జాతుల దారువులు సంకీర్ణముచేసి గృహ

నిర్మాణము చేయరాదు. ఒకేజాతి దారువులతో గృహమును నిర్మించినచో సర్వశల్యాదోషములును నివారణమగును. రెండుజాతుల దారువులతో నిర్మించిన మధ్యమము. మూడుజాతులచెట్లచే నిర్మించిన అధమము నగును. క్షీరవృక్షములు, ఫలవృక్షములు మున్నగు చెట్లు గృహనిర్మాణమునకు వినియోగించరాదు. శ్మశానమందలి చెట్లు అగ్నిదగ్ధములు, పిడుగు పడినచెట్లు, గాలికిపడినచెట్లు, మార్గమునందుండుచెట్లు, దేవతావృక్షములు, పురాతనవృక్షములు, అర్ధభగ్నములు, అర్ధదగ్ధములు, అర్ధశుష్కమునునగు చెట్లు, వ్యంగములు, కుబ్జములు, కల్పములు కోణములు మిగుల జీర్ణములు, మూడుతలలుగలవి పెక్కుశాలలుగలవి యిత్యాది వృక్షములును మరియొకచెట్టుచే భేదింపబడినచెట్లును స్త్రీనామాంకిత వృక్షములు వీనిని గృహనిర్మాణమున విడిచిపెట్టవలెను. పాలచెట్లు క్షీరనాశనము ఫలవృక్షములు పుత్రనాశనము కలుగజేయును.

కంటకీ కలహం కుర్యాత్కాకాచ్ఛిన్నం ధనక్షయం
గృధ్రవృక్షమ్మహారోగం శ్మశానస్థం మృతప్రదం 15
వజ్రాంకం వజ్రభయదం వాతదం వాతమాషిత
మార్గవృక్షే కులధ్వస్తం పురచ్ఛిన్నం భయప్రదం 16
కల్పవృక్షే భవేన్మృత్యుర్దేవ వృక్షోభయంభవేత్
చైత్యే గృహపతేర్మృత్యుర్దేవ వృక్షోభయం భవేత్ 17
అర్ధభగ్నం వినాశాయ అర్ధశుష్కం ధనక్షయం
వ్యంగే మృత్యుప్రజాజ్ఞేయాః కుబ్జేకుబ్జాత్వధైవచ 18
కాణేరాజభయం విద్యాదతి జీర్ణగృహక్షయం
త్రిశీర్షే గర్భపాతస్స్యా బహుశీర్షే మృతప్రజాః 19
అన్యభేదే శత్రుభయం ఉద్యానేఖేభయం తథా
వల్లీవృతే దరిద్రత్వం పుష్పవృక్షే కులక్షయః 20
సర్పయుక్తే సర్పభయం దేవాలయగతేక్షయః
కన్యాజన్మాతుకన్యాంకా సచ్ఛిద్రేప్యాధినోభయాః 21

15, 21 ముండ్లచెట్లు కలహప్రదములు, కాకాచ్ఛన్నములు ధనక్షయముచేయును. గృధ్రనివాసముచేయుచెట్లు మహారోగము కలుగచేయును. శ్మశానస్థములగుచెట్లు మరణముకలిగించును. పిడుగుపడినచెట్లు పిడుగువలనిభయమును, గాలికిపడినవి వాతభయమును, మార్గవృక్షములు కులనాశనమును, పురచ్ఛన్నములుభయమును, కల్పవృక్షము మృత్యువును, దేవతావృక్షము దరిద్రమును, చైత్యవృక్షము గృహపతికిమరణమును, సగమువిరిగినచెట్టు వినాశనమును, అర్ధశుష్కమైనది ధనక్షయమును, వ్యంగమైనది సంతాననష్టమును, కుబ్జమైనది, కుబ్జాసంతతియు, కాణము రాజభయమును, అతిజీర్ణమైనది గృహక్షయమును మూడుతలలుగలది గర్భపాతమును, పెక్కుతలలుగలది సంతాననష్టమును, అన్యవృక్షముచే భేదింపబడినది శత్రుభయమును, ఉద్యానవృక్షముచే ఆకాశభయమును, తీగలచే చుట్టబడినచెట్లువలన దరిద్రమును, పుష్పవృక్షములచే కులనాశనమును, సర్పయుతవృక్షములచేసర్పభయము దేవాలయమునందలి వృక్షములచే నాశమును, స్త్రీనామాంకవృక్షములచే కన్యాజన్మమును ఛిద్రవృక్షములచే యజమానునికి భయమును కలుగును. కావున యిట్టివృక్షములు గృహనిర్మాణమునకు వినియోగింపరాదు.

లింగేవా ప్రతిమాయాందా తథాశక్రిధ్వజేపిచ
ఆగ్నేయం పంచకేచంద్రేన విదధ్యాత్కదానిచ. 22

22 లింగము, ప్రతిమ, చక్రము, ధ్వజము మొదలగునవి కృత్తికానక్షత్రమునగాని, ధనిష్ఠాదిపంచనక్షత్రములందుగాని చంద్రుడుండగా నెన్నడును నిలుపరాదు.

గృహే దేవాలయేవాపి పరీక్షేత్రప్రయత్నతః
మాసదగ్ధం వారదగ్ధం తిథిదగ్ధంతథైవచ. 23

23 గృహమునందైనను దేవాలయమునందైనను యీవిషయము గమనించవలెను మాసదగ్ధ, వారదగ్ధతిథిదగ్ధములు విడిచిపెట్టవలెను.

ఏకార్గళంతథాభద్రాం యేచయోగాఃకు సంజ్ఞకాః
ఉత్పాతదూషితంవృక్షం సంక్రాంతేగ్రహణేషుచ
వైధృతౌచవ్యతీపాతేన విదధ్యాత్కదాచన. 24

24 ఏకార్గళము, భద్ర, కుయోగములు, ఉత్పాతాదులచే నిందింపబడిన నక్షత్రము, సంక్రాంతి, గ్రహణనక్షత్రములు వ్యతీపాత, వైధృతులు మొదలగు దుష్కాలములందెన్నడును ప్రతిష్ఠింపరాదు.

సౌమ్యాం పునర్వసుంమైత్రం కరమూలోక త్తరాద్వయే
స్వాతౌచశ్రవణేచైవవృక్షాణాం ఛేదనంశుభం. 25

25 వృక్షఛేదనము పునర్వసు-అనూరాధ, హస్త, మూల; ఉత్తరాద్వయం, స్వాతి, శ్రవణము, మృగశిరఅను నక్షత్రములందు శుభము కలిగించును.

### వృక్షమును ఛేదించవలసిన విధానము.

సమభూమిర్వనే యస్మిన్ తస్మిన్ వృక్షం ప్రపూజయేత్
గంధపుష్పాదినైవేద్యం బలిందద్యా ద్విశేషతః. 26
వస్త్రేణాచ్ఛాదితం కృత్వాదేష్టయేత్తంతునాతథా
శ్వేతవర్ణానువర్ణేనవర్ణాశు క్రమేచ. 27
మంత్రైర్దేవైర్యథాన్యాయ ప్రార్థయేత్తంపునఃపునః
ఆచార్యస్సూత్రధారశ్చరాత్రేతమధివాస్యచ. 28

26-28 సమభూమియందు, వనములో ఛేదింపవలసిన వృక్షమునకు ముందుగా గంధపుష్పాదులు నైవేద్యము, బలిసమర్పించి, వస్త్రముచుట్టి వేదాత్రాడునుకట్టి( తెల్లనిదిగాని వర్ణానుక్రమమందు మంచిరంగుగలట్టిగాని వస్త్రమును చుట్టవలెను) యథాయోగ్యములగు మంత్రములచే వృక్ష ప్రార్థనముచేసి, ఆచార్యుడు సూత్రధారుడును ఆరాత్రి అచట నివసించవలెను. ఆనాటి రాత్రికాలమునందు.

స్వ ప్త్వావృక్షమిమం మంత్రంబ్రూయాద్రాత్రౌవిధానవిత్
యానీహావృక్షేభూతానితేభ్యః స్వస్తినమోస్తునః. 29

29 'యానీహాభూతాని' అనుమంత్రమును విధిపూర్వకముగా మంత్రకోవిదుడు, వృక్షమునుతాకి పఠించవలెను.

ఉపహారంగృహీత్వేవంక్రియతాంవాసపర్యయః
ప్రార్థయిత్వావరయతేస్వస్తితేస్తునగోత్తమ. 30

30 ఉపహారమర్పించి, సపర్యలుచేసి శుభముకలిగించుగాక యని ప్రార్థనచేయనలెను.

గృహార్థం వాన్యకార్యార్థం పూజేయంప్రతిగృహ్యతాం
పరమాన్నమోదకౌదన దధిపల్లోలాదిభిర్భక్ష్యైః. 31

మద్యైఃకుసుమధూపైశ్చ గంధైశ్చైవతదుంపునః
సురపితృపిశాచరాక్షసభుజగాసురవినాయకాశ్చ. 32

గృహ్ణంతుమత్ప్రయుక్తాంవృక్షం సంస్పృశ్యచబ్రూయాత్
యానీహాభూతానివసంతితాని బలింగృహీత్వావిధిత్ప్రయుక్తం 33

అన్యత్రవాసంపరికల్పయంతు క్షమంతుతానద్యనమోస్తతేభ్యవే
వృక్షంప్రభాతేసలిలేన సిక్త్వామధ్యాజ్యలిప్తే నకుఠారకేన. 34

పూర్వోత్తరస్యా దిశిసంతికృత్యం ప్రదక్షిణశేషమతో విహన్యాత్ 35

31, 35 గృహార్థముగాని మరియితరకార్యార్థముగాని వృక్షఛేదనము చేసి దారుగ్రహణము చేయుటకుముందుగా యీరీతిని ఆచరించవలెను. అటుపిమ్మట పరమాన్నము, అన్నము, దధి, మద్యము, గంధధూపములు యిత్యాదులు ఆవృక్షమునకును, సుర, పితృ, పిశాచాదిగణములకును వినాయకునకును సమర్పించి వృక్షమును తాకి 'యానీహాభూతాని' అను మంత్రమును పఠించి, మరియొకతావున నివాసముకల్పించుకొమ్మని ప్రార్థించి ఉదయము నానీటిని చెట్టునకుపోసి; మధ్యభాగమును, పదునైన కత్తితో పూర్వోత్తరదిశలకు పడునట్లుల నేర్పుతో శిల్పిఛేదించవలెను,

చ్ఛేదయేద్వర్తులాకారం పతనంచోపలక్షయేత్
ప్రాగ్దిశఃపతనకుర్యాద్ధనధాన్యసమృద్ధిదమ్. 36

36 చెట్టుచుట్టును గుండ్రముగా నరుకవలెను. పిదపఆచెట్టు యేదిక్కునకు పడునో గమనించవలెను. దూర్పుగాఁ డిన ధనధాన్యవృద్ధి కలుగ జేయును.

ఆగ్నేయామగ్నిదాహశ్స్యాద్దక్షిణేమృత్యుమాదశేత్
నైఋత్యేకలహంకుర్యాత్పశ్చిమే పశువృద్ధిదమ్. 37
వాయువ్యేవైరభీతిశ్స్యా దుత్తరేచధనాగమం
ఈశానేచవ మహాశ్రేష్టం నానాశ్రేష్టంతథైవచ. 38

37-38 ఆగ్నేయమునకు వ్రాలిన అగ్నిభయము, దక్షిణము మృత్యు భయము, నైరుతికలహము, పశ్చిమము పశువృద్ధి, వాయువ్యము విరోధులవలనభయము, ఉత్తరమున ధనలాభము, ఈశాన్యమున మహా శ్రేష్టము అను ఫలములు కలుగునని తెలియవలెను.

భగ్నంవాయద్భవేత్ కాష్టం యచ్చాన్యతరుమధ్యదం
తన్నశస్తం గృహేవర్జ్యం దోషదం కర్మకారయేత్ 39

39 యితర తరు మధ్యమున భగమగుకాష్టము గృహనిర్మాణమునకు యోగ్యముకాదు కావున దానిని విడువవలెను.

భగ్నకాష్టేహతానారీ స్వామినాయుధసంజ్ఞకే
కర్మకర్తారమంతస్థం ధననాశనకరమ్మహత్. 40

40 విరిగినకొమ్మ స్త్రీనాశనమును, శస్త్రహతమైనది స్వామినాశ నమును, అంతచ్ఛేదమైనది కర్మనుచేయించును. మిక్కిలి ధననష్టము కలి గించును.

ఏకభాద్యంమహాశ్రేష్టం ధనధాన్యసమృద్ధిదమ్
పుత్రదారపశూంశ్చైవనానారత్న సమన్వితమ్. 41

41 ఒకటిగా విరిగిన చాలప్రశస్తము. ధనధాన్యసమృద్ధిని కలిగించును. దారపుత్ర రత్న పశులాభముల చేయును.

ద్విభాగం సఫలం ప్రోక్తం త్రిభాగం దుఃఖదం స్మృతం
చతుర్థేబంధనంచ పంచమేమృత్యురాదిశేత్ 42

42 రెండిటిక్రింద తెగిన సత్ఫలము కల్గును. మూడుభాగములుగా విరిగిన దుఃఖము కల్గును. నాల్గయిన బంధనమును, ఐదయిన మృతియు కల్గును

జర్జరే ధననాశస్స్యా మధ్యేచ్ఛిద్రంగద ప్రదమ్
నిష్ఫలేనిష్ఫలం గేహం సఫలేఫలమేవచ 43

43 జర్జరమైన ధననాశము, మధ్యఛిద్రమైన రోగము, నిష్ఫలవృక్షమైన గృహము నిష్ఫలము, సఫలమైన ఫలప్రదమునగును.

విరూపే ధనాశస్స్యా త్సక్షతే రోగమేవచ
హీనాంగే క్షీరనాశంచ వికటేకన్యకోద్భవమ్ 44

44 విరూపమైన వృక్షమువలన ధననాశమును, క్షతక్షుభితముతో కూడినదైనరోగము, హీనాంగమైనదైన క్షీరనాశము, వికటమైన కన్యాజన్మ కలుగజేయును.

కాష్టంనోన్నభజ్యతేకీటై ర్యదిపక్షం ధృతంజలే
కృష్ణపక్షే ఛేదనంచనశుక్లేకార యేద్బుధః 45

45 కీటభజ్యమగు కష్టమును, జలమునందు కొమ్మలుపడినదియు కూడదు. కృష్ణపక్షమున వృక్షచ్ఛేదనము ప్రశస్తము. శుక్లపక్షమున చేయరాదు.

ఉధృత్యకాష్టం శకటైః మనుష్యైర్వాసమంతతః
వైణ్యానా శేతశ్యనాశః, అరభంగే బలక్షయమ్ 46

46 దారువులను బండిపైగాని మనుష్యులపైగాని ఎత్తవలెను. వేణికి తగిలి వెంట్రుకలూడిన యజమానునికి నాశనమును అరభంగమువలన బలక్షయమును కలుగునని తెలియవలెను.

అర్థక్షయోऽక్ష భేధేచ తద్నాభంగేచ వర్ధకే
విజయాయభవేత్ శ్వేతః పీతో రోగప్రదోయతః 47

47 అక్షభేదముచే అర్థక్షయమగును వర్ధకభంగముచే ధననాశము అగును. తెల్లని రంగుగల కాష్టములు విజయప్రదములు. పీతవర్ణముగలవి రోగప్రదములు.

జయదశ్చిత్రస్వరూపశ్చరక్తైః శస్త్రాద్భయం భవేత్
ప్రవేశేచైవ రూపాణాం బాలకాశ్చ్యాపితారుణాః 48
యద్వావాచంకధయంతి తద్ధైవభవిష్యతి
రజ్జుచ్ఛేదేబాలపీడాపంచభేదేతథైవచ. 49

48-49 చిత్రరూపము జయమును కలిగించును. రక్తవర్ణము శస్త్రభయము కలుగజేయును. గృహముకొరకు దారువులు ఆవరణములోనికి తెచ్చునపుడు బాలురును, తరుణవయస్కులును యేమిమాటలాడెదరో అట్టిఫలితము గృహకర్తకు కలుగును. రజ్జువు తెగినచో బాలురకు పీడాకరము.

ఇతిప్రోక్తంమయావృక్షచ్ఛేదనార్థంవిధానతః
శకునానిపరీక్షేతదారుచ్ఛేదనకర్మణి. 50

50 ఇది నాచేచెప్పబడిన వృక్షచ్ఛేదనవిధానము. వృక్షచ్ఛేదన కార్యములయందు శకునముల పరీక్షించి సుశకునములకు ముందుగా వృక్షచ్ఛేదనమొనరించినచో సకల శుభములుకలుగును.

ఇతివాస్తుశాస్త్రేవృక్షచ్ఛేదన విధానవమోధ్యాయః

## నూతనగృహప్రవేశవిధి

అథప్రవేశోనవమందిరస్యసౌమ్యాయనేశీనసితేబలాఢ్యే
శ్యాద్వేశనం జ్యేష్ఠ, తపోంత్యమాధవే మార్గేశుచైమధ్యఫలప్రదం 1

## నూతనగృహప్రవేశవిధి

1 నూతనమగు గృహమును. ఉత్తరాయణమునందు గురుశుక్రులు బలముగానున్నపుడు ప్రవేశించవలెను. గృహప్రవేశము జ్యేష్ఠ, మాఘ, ఫాల్గుణమాసములలో చేయుట శ్రేష్ఠము. మార్గశీర్ష, ఆషాఢ మాసములయందు మధ్యమఫలము నొసగును.

మాఘేర్థలాభః ప్రథమప్రదేశేపుత్రార్థలాభః ఖలుఫాల్గునేచ
చైత్రేర్థహా నిర్ధనధాన్యలాభోవైశాఖమాసే బశుపుత్రలాభః. 2

2 మాఘమాసమునందు నూతనగృహప్రవేశము ధనలాభము కలుగజేయును. ఫాల్గుణమునందు పుత్రలాభమును ధనలాభమును కలుగజేయును. చైత్రమాసమునందు ధనహానియు, వైశాఖమున ధనధాన్యలాభములును, జ్యేష్ఠమాసమున పశుపుత్రలాభమును కలుగచేయును.

జ్యేష్టేచమార్గేచశుచమాసే మధ్యఃప్రథమప్రవేశః
యత్రానివృత్తేమనుజాధిపానాంవాస్త్వర్భనుభూతబలించపూర్ణే 3

3 జ్యేష్ట, అషాఢ, మార్గశీర్షమాసములందు నూతనగృహప్రవేశము మధ్యమము. యాత్రానివృత్తికొరకగు సుపూర్వప్రవేశమైననో నైనను వాస్త్వర్చనము భూతబలి నూతనగృహప్రవేశమునకు వలెనే చేయవలెను.

దినేప్రదద్యాదిక్రమేణమాంసం అసృక్చాప్యయుతంచతుర్షు
ప్రభూతానీతిమంత్రేణచతుర్దిక్షుంబలిహరేత్. 4

4 గృహప్రవేశకాలమునందు పూర్వాదినాల్గుదిక్కులను క్రమముగా 'ప్రభూతాని' అను మంత్రముచే మాంసమును ఘృతసహిత అసృక్చాప్యమును బలినొసగవలెను.

గృహమూలేబలిం తద్వార్ధగృహస్యోర్ధ్వేతదైవచం
దద్యాద్దీపం పూర్వదినేవాస్తుపూజాంతతశ్చరేత్ 5

5 గృహమూలమునందును, గృహమునకు ఊర్ధ్వభాగమునను బలినొసగవలెను. గృహప్రవేశమునకు పూర్వదినమున దీపదానమొసగి వాస్తుపూజ నొసర్చవలెను.

ఘృతందుగ్ధంతథా మాంసం భక్ష్యం మనునం యుకమే
పూర్వాదిక మయో గేసబలిం దద్యాద్ద్విశేతః 6

6 నెయ్యి, పాలు, మాంసము, లడ్డుకము, మధ్యము పీనిని పూర్వాదిదిక్కులయందు బలిని పెట్టవలెను.

స్కంధరాది యక్షాణాం ఈశానాదివిక్రమేణచ
చరో రాదిబలించై నవివిదిక్షు వినివేదయేత్. 7

7 చరకి, స్కంధ, విదారికా, అర్యమణ, పూతమణ, జంభక, పాప, పిలిపిచ్ఛాములగు యక్షులకు ఈశానాదిదిక్క్రమమున చరో రాదిబలి నొసగవలెను.

'విష్ణోరరాతి' మంత్రేణపూజయేద్వాస్తుపూరుషమ్.
నమోస్తుసర్పేభ్యఇతి సర్పరాజం ప్రపూజయేత్. 8

8 'విష్ణోరరాట్' అనుమంత్రముచే వాస్తుపురుషునికి పూజఁగావించవలెను. 'నమోస్తుసర్పేభ్యః' అనుమంత్రముచే సర్పరాజు (భూమిని భరించు ఆదిశేషువును) పూజింపవలెను.

అన్యేషామపిదేవానాం గాయిత్రీమంత్రఈరితః
అపూర్వసాక్షేతు గృహేవిధిరేషవ్యదాహృతః. 9

9 తక్కిన దేవతలను గాయత్రీమంత్రముచే పూజనొనర్పవలయును. ఈరీతిగా నూతనగృహప్రవేశమునందు బలిపూజను లొనర్పవలయును.

కాలశుద్ధివిచారో త్ర కర్తవ్యశుభమిశ్ఛతా
కుంభేర్కే ఫాల్గునే, మార్గేకార్తీకేతు శుభాతథా. 10
నవనేశ్మప్రవేశంతు సర్వథాపరివర్జయేత్
ద్వంద్వసౌపూర్వికగృహేమాన దోషావిద్యతే. 11

10, 11 శుభము నభిలషించుమనుష్యుడు ముఖ్యముగా శుభప్రదమగుకాలమున గృహప్రవేశమొనర్పవలెను. కుంభరాశియందు రవియుండగ ఫాల్గుణమాసమునందును, మార్గశీర్ష మాసమునను, కార్తీకమునను

ఆషాఢమునను, నూతనగృహప్రవేశము చేయరాదు. ద్వంద్వసాపూర్వత గృహప్రవేశములవిషయమై మాసదోషములేదని గ్రహించవలెను.

సుచిరప్రవాసే నృపతేర్దర్శనే గృహనేశనే
భానుశుద్ధిఃప్రకర్తవ్యా చాంద్రమాసే ప్రవేశనం.. 12

12 చిరకాల ప్రవాసమునందును, రాజదర్శనమునందును, గృహప్రవేశమునకును సూర్యబలము ముఖ్యముగా చూడవలెను. ఆయాకాలములందు సూర్యుడు బలుడై శుభస్థానములందుండవలెను. గృహప్రవేశము చాంద్రమాన జనితములగు మాసములం దొనర్చవలెను.

నిర్గమాన్నవమేవర్షే మాసేవాదివ శేపివా
ప్రవేశోనిర్గమశ్చైవనైవ కుర్యాత్కథాచన. 13

13 గృహము విడిచిపోయినపిదప మరలివచ్చువాడు తొమ్మిదవ సంవత్సరమునను, తొమ్మిదవ నెలలోను, తొమ్మిదవ దినమునందును, స్వగృహమును ప్రవేశించరాదు. మరియు నీకాలమందు బయలుదేరుట కూడతగదు.

యద్యేకదివసేరాజ్ఞః ప్రవేశోనిర్గమస్తథా
తదాప్రవేశికం చింత్యంబుధైర్నవతుయాత్రికం. 14

14 ఒక్కదినమందే ప్రవేశనిర్గమముల నొనర్చుతరి, బుద్ధిమంతులు ప్రవేశనిర్గమముల విషయమై శుభాశుభములు యోచింపనక్కరలేదు.

గృహారంభదినేమాసెధిష్ణేవారే విశేద్గృహమ్
విశేత్సౌమ్యాయనేహర్మ్యం తృణాగారంతు సర్వదా. 15

15 గృహారంభమునకు యోగ్యములనిచెప్పబడిన తిథి వార నక్షత్ర మాసములందు గృహప్రవేశము చేయుట శుభము. హర్మ్యప్రవేశము ఉత్తరాయణమున శ్రేష్ఠము. పూరియింట ప్రవేశించుటకు యిట్టినియమములతో పనిలేదు. అనగా ఏమాసమునందైనను శుభకాలమున ప్రవేశింపవచ్చునని తాత్పర్యము.

కుళీరకన్యకాకుంభేదినేశేనవిశేద్గృహం
గ్రామంవానగరంవాపిపత్తనం వా తథైవచ. 16

16 కర్కాటక కన్యా కుంభములందు రవియుండగా, గృహముగాని, గ్రామముగాని, పట్టణముగాని, నగరముగాని ప్రవేశింపరాదు.

మృదుధ్రువక్షేశుభదన్నవవేశ్మప్రవేశనం
పుష్యస్వాతీయుతైస్సైశ్చ జీర్ణేస్యాద్వాసవద్వయే. 17
క్షిప్రైశ్చరైశ్చనక్షత్రైర్నవవేశ్మప్రవేశనం
నకుర్యాదుగ్రనక్షత్రైర్దారుణై ర్వాకదాచన. 18

17-18 మృదు ధ్రువనక్షత్రములందు నూతనగృహప్రవేశము శుభము నొసగును. మృదు నక్షత్రములనగా చిత్త, రేవతి, అనూరాధ, మృగశిరలు ధృవనక్షత్రములనగా:—రోహిణి, ఉత్తరా, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రలు జీర్ణగృహప్రవేశమునందు (పాతయింట ప్రవేశించుట) పైనక్షత్రములేగాక పుష్యమి, స్వాతి, ధనిష్ఠ, శతభిషములుగూడ యోగ్యమైనవి.

ఉగ్ర - క్షిప్ర - దారుణ - చర నక్షత్రములందొకప్పుడును నూతనముగృహప్రవేశముచేయరాదు.

ఉగ్రనక్షత్రములు:—భ - మఖ - పుబ్బ - పూషా - పూభా
క్షిప్రములు:—అశ్వి - హస్త - పుష్యమి
దారుణములు:—మూల - ఆర్ద్ర - జ్యేష్ట - ఆశ్లేషా
చరములు:—స్వాతి - పునర్వసు - శ్రవణం - ధనిష్ఠ - శతభిషం.

ఉగ్రోహంతి గృహస్వామి దారుణేషు కుమారకమ్
ద్విదైవఖేపత్నీ నాశం అగ్నిభే అగ్నిజం భయం 19

19 ఉగ్రనక్షత్రములందు గృహప్రవేశమొనర్చినచో గృహయజమానునకు మరణము కలుగును. దారుణ నక్షత్రమైనచో యీతని కుమారునకు

మృతికల్గును. విశాఖానక్షత్రమైనచో,గృహయజమానుని సతినశించును. కృత్తికానక్షత్రమైనచో అగ్నిభయముకల్గును.

ప్రవేశనం ద్వారభైస్స్యా, దన్యదిక్స్థైర్న కారయేత్
రిక్తాతిథిం భౌమవారం, శనింన్నైవకారయేత్ 20
కేచిచ్ఛనిం ప్రశంసంతిచేర స్థితిస్సుజాయతే

20 గృహప్రవేశము యేదిగ్ద్వారముగలగృహమునకు, ఆదిగ్గతశుభనక్షత్రమునందు చేయరాదు. రిక్తతిథులందుగాని, శని, కుజవారములందుగాని గృహప్రవేశము చేయరాదు.

కుయోగేపాపలగ్నే చ చరలగ్నే చరాశకే
శుభకర్మణియే వర్జ్యాస్తే వర్జ్యాస్మిన్ప్రవేశనే

తిథిద్వారనిర్ణయం

నందాయాం దక్షిణద్వారం భద్రాయాం పశ్చిమేనతు 21
జయాయాముత్తర ద్వారం పూర్ణాయా పూర్వమావిసేత్
వ్యాధిహా ధనహాచ్చైవ విత్తదో, బంధునాశకృత్ 22
పుత్రహా శత్రుహా స్త్రీఘ్నః ప్రాణహాపిటకప్రదః
సిద్ధిదోధనదశ్చైవ భయకృజన్మరాసితః 23

21,23 గృహప్రవేశమునకు,యితరశుభకర్మలపట్లనేయేకాలములు వర్జింపదగినవో ఆయాందుష్కాలములను వధింపవలెను. నందతిథులను దక్షిణద్వారము భద్రతిథులను పశ్చిమద్వారము జయతిథులందుత్తరద్వారము పూర్ణతిథులందు తూర్పుద్వారముకల గృహములందు ప్రవేశించవలెను. గృహకర్తయొక్క జన్మరాశి మొదలు ప్రవేశలగ్నమువరకు లెక్కింపగా నగు ఫలములు చెప్పుచున్నాడు.

(1) నిర్వ్యాధి (2) దారిద్ర్యము (3) ధనము (4) బంధునాశం (5) పుత్రహాని (6) శత్రునాశనము (7) స్త్రీనాశనము (8) మరణం (9) వ్యాధి (10) సిద్ధి (11) ధనము (12) భయకృత్.

లగ్నస్థ క్రమతో రాశిర్జన్మలగ్నాత్ప్రదేశనే
లగ్నం సౌమ్యాన్వితం కార్యం నతు క్రూరైః కదాచన 24

24 ప్రవేశలగ్నమున శుభగ్రహములుండగా గృహములుండగా గృహప్రవేశమొనర్పవలెను.

నిందితా అపిలిగ్నాశ్చరరాశిగతాయది
శుభాంశశయుతాః కార్యాః గృభోపచయుక్షితాః 25

25 ప్రవేశలగ్నము నిందితమైనను చరనవనాంశమైనను, శుభగ్రహనవాంశమై కర్తరాశికి ఉపచయములందు (3-6-4)న్నచో గృహప్రవేశము శుభకరము.

భూయోయాత్రాభవేన్మేషేనాశంకర్కటకేపివా
వ్యాధింతుభాధరేలగ్నే మకరేధాన్యనాశనం. 26

26 మేషమున గృహప్రవేశముచేసిన మాటిమాటికిని మార్పుయాత్ర కల్గును. అనగా చరలగ్నము కనుక స్థైర్యముండదు. కర్కాటకమున నాశము కల్గును. తులయందు వ్యాధి, మకరమున ధాన్యనాశము కల్గును.

ఏతదేవాంశకఫలం యదిసౌమ్యయుతేక్షితా
చరాంశచరలగ్నేచ ప్రవేశన్నైవకారయేత్. 27

27 ఆయాఅంశల ఫలమును యీతీరుననే కల్గును. చరాంశ చరలగ్నములందు ఎన్నడును గృహప్రవేశము చేయరాదు.

వాస్తుపూజనమునకు యోగనక్షత్రములు

చిత్రాశతభిషాస్వాతీహస్తః పుష్యః పునర్వసుః
రోహిణీరేవతిమూలం శ్రవణోత్తరఫాల్గునీ. 28

ధనిష్టాచోత్తరాషాఢ భాద్రపదోత్తరాన్వితాః
అశ్వనీమృగశీర్షంచ అనురాధతథైవచ. 28

వాస్తుపూజనమేతేషు నక్షత్రేషుకరోతియః
సంప్రాప్నోతి నరోలక్ష్మీ మితిశాస్త్రేషు నిశ్చయః. 30

28-30 చిత్త, శతభిషం, స్వాతి, హస్త, పుష్యమి, పునర్వసు రోహిణి రేవతి, మూల, శ్రవణం, ఉత్తరఫల్గుణి ధనిష్ఠ, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అశ్విని, మృగశిర అనూరాధ యీనక్షత్రములందు వాస్తుపూజ యొనరించిన నరునకు ఐశ్వర్యము సంప్రాప్తించునని శాస్త్రమునందు రూఢిగా చెప్పబడినది.

గురుశుక్రమౌఢ్యదోషములేని కార్యములు

నిత్యయానేగృహే జీర్ణేప్రాశనే పరిధానకే
వధూప్రవేశే మాంగళ్యేనమౌఢ్యం గురుశుక్రయోః. 31

31 నిత్యముచేయు ప్రయాణమునకును, జీర్ణగృహప్రవేశమునకును, అన్నప్రాశనమునకును, పరిధానధారణమునకు, నవవధూప్రవేశమునకును గురుశుక్రమూఢదోషములేదు.

త్రికోణకేంద్రగైస్సౌమ్యైః స్థిరేద్వ్యంగే, ఖలగ్రహైః
ద్విక త్రికోణకేంద్రాష్టవర్జితైః ప్రవిశేత్గృహం. 32

32 త్రికోణములందు (అనగా లగ్నాత్ 5, 9 స్థానములందు) కేంద్రములందును (1, 4, 7, 10) శుభగ్రహములునుండి లగ్నము స్థిరలగ్నముగాని, ద్విస్వభావముగానియై 2, 5, 9, 1, 4, 7, 8, 10 స్థానములందు పాపులులేకుండునపుడు గృహప్రవేశము చేయవలెను.

అభిజిచ్ఛ్రవణోర్మధ్యే ప్రవేశేసూతికాగృహే
నృపాదీనాం బ్రాహ్మణానాం నామధేయంకదాచ 33

33 అభిజిత్ శ్రవణానక్షత్రములమధ్య సూతికాగృహమును, బ్రాహ్మణక్షత్రియాదులు ప్రవేశించుట ప్రశస్తము. మరొకప్పుడుకూడదు.

క్రూరయుక్తం క్రూరవిద్ధం, ముక్తం, క్రూరగ్రహేణచ
యద్గంతవ్యం,న్నతచ్ఛస్తంత్రివిధోత్పాతదూషితమ్. 34

34 క్రూరగ్రహముచేకూడినది, విడువబడినది, వేధింపబడినది, పొందనై యున్నవియునగునక్షత్రమును, గ్రహణోత్పాతాదులుకల్గిన నక్షత్రమును గృహప్రవేశమునకు యోగ్యముకాదు.

లత్తయానిహతం, యచ్చక్రాంతిసామ్యేనదూషితమ్
ప్రదేశేత్రివిధేత్యాజ్యగ్రహణేనాభిదూషితమ్. 35

35 లత్తవలన నిహతమైనట్టియు, క్రాంతిసామ్యమున దూషితమైనట్టియు, గ్రహణముకల్గినట్టియు నక్షత్రము మూడువిధములగు గృహప్రవేశములకును విడువవలెను.

యావచ్ఛంద్రేణభుక్తంతదృక్షేనైవశోభనమ్
జన్మభాద్దశమంకర్మ, సాంఘాతర్క్షంతుషోడకమ్. 36

36 చంద్రునిచే భుక్తమగునక్షత్రము గృహప్రవేశమునకు శుభకరము కాదు. మరియు కర్త జన్మనక్షత్రమునకు 10 వ నక్షత్రము కర్మమనబడును. 16 వ నక్షత్రము సంఘాతమనబడును. ఈరెండును గృహప్రవేశమునకు కూడదు.

అష్టాదశంసాముదాయం, త్రయోవింశంవినాశకం
మానసంపంచవింశాఖ్యం, నాచరేదేషుశోభనమ్. 37

37 కర్తనక్షత్రమునకు 18 వ నక్షత్రము సాముదాయక మనబడును. 23 వ నక్షత్రము వినాశకమనబడును. 25 వది మానసమనబడును. ఈ నక్షత్రములందు శుభముచేయరాదు.

గృహప్రవేశమునకు శుభగ్రహయోగములు.

స్వోచ్చసంస్థేగురౌలగ్నే శుక్రేవావేశ్మసంస్థితే
యస్యాత్ర. శోభవతితద్గృహం సౌఖ్యసంయుతం. 38

38 ఉచ్చస్థుడగు గురుడు లగ్నమునందు వుండగాగాని, చతుర్థమున శుక్రుడుండగాగాని గృహప్రవేశము చేసినచో నాయిల్లు సౌఖ్యము నొసగును.

స్వోచ్ఛస్థేలగ్నగేసూర్యే చతుర్థేదేవపూజితే
యస్యాత్రయోగోభవతిసంపదాఢ్యం గృహంభవేత్. 39

39 సూర్యుడు తన ఉచ్ఛయందు లగ్నమందుండగా, నాల్గింట గురుడుండగా గృహప్రవేశముచేసినచో నది సంపత్కరయోగమగును. గృహయజమానునకు ఐశ్వర్యము కలుగును.

గురౌలగ్నాస్తగేశుక్రేషష్ఠేర్కేలాభగేశనౌ
ప్రవేశకాలే యస్యాయంయోగః శత్రువినాశదః. 40

40 లగ్నమున గురుడు, సప్తమమున శుక్రుడు, 6ట రవి, 11ట శని గృహప్రవేశకాలమందున్నచో నట్టి యోగమునకు శత్రునాశన యోగమనిపేరు.

లగ్నేశుక్రే సుఖేజీవేలాభేర్కేరిపుగేకుజే
వేశ్మప్రవేశయోగేస్మిన్ శత్రునాశకరః పరః. 41

41 లగ్నమున శుక్రుడును, 4ట గురుడును, 11ట రవియును, షష్ఠమమున అంగారకుడును గృహప్రవేశకాలమునందుండినచో గృహకర్త శత్రులకు నాశము కల్గును.

గురుశుక్రౌచహింబుకేలాభగౌకుజభాస్కరౌ
ప్రవేశోయస్యాభవతి తద్గృహం భూతిదాయకం. 42

42 గురుశుక్రులు చతుర్థమునను, లాభమున కుజభాస్కరులును, గృహప్రవేశకాలమందుండు నెడల గృహకర్తకు ఐశ్వర్యప్రదము.

ఏకోపిజీవజ్ఞశశిసితానాం స్వోచ్ఛగఃసుఖే
స్వభేదాత్తద్గృహంసౌఖ్యదాయకం లగ్నగేపివా. 43

43 బుధ, గురు, శుక్ర, చంద్రులలో నొక్కరైనను గృహప్రవేశలగ్నమునందుగాని, చతుర్థముసగాని, ఉచ్ఛక్షేత్రగతులు లేక స్వక్షేత్రగతులైయుండగా గృహప్రవేశముచేసినచో ఆయిల్లు సౌఖ్యదాయకమగును.

అష్టమస్థేనిశానాథేయది యోగశతైరపి
తదాతేనిష్ఫలాజ్ఞేయాన్వృక్షావజ్రహతాయుదా. 44

44 గృహప్రవేశకాలమున ప్రవేశలగ్నమునకు అష్టమమున చంద్రుడున్నచో, నూరుసు యోగములున్నను నిష్ఫలమయిపోవునని ఎరుగవలెను అదెట్లనిన పిడుగుపడిన వృక్షమెట్లో అట్లనని గ్రహింపవలెను.

భార్యానాశనయోగము.

క్షీణచంద్రోంత్యషష్టాష్ట సంస్థితోలగ్నత స్తథా
భార్యావినాశనం వర్షాత్సామ్యయుక్తేతివర్షతః. 45

45 గృహప్రవేశలగ్నమునకు 6-8-12 స్థానముల క్షీణచంద్రుడున్నచో గృహకర్తకు పత్నినాశము కల్గును. అదిఒకసంవత్సరములోపునసగును. ఆచంద్రుడు శుభులతోకూడియున్న 3 జేండ్లకు సదప గృహకర్తకు పత్నినాశనమగును.

జన్మభాదష్టమం స్థానం లగ్నాద్వాథతదంశకమ్
త్యజేత్సర్వకర్మాణి మర్ణభం యదిసింగతమ్ 46

46 జన్మరాశినుండియు, జన్మలగ్నమునుండియు, అష్టమస్థానమును, తన్నవాంశమును సర్వశుభకర్మములందును విడిచిపెట్టవలెను. లేనిచో నదిమరణము కలుగజేయును.

ప్రవేశలగ్నా న్నిధనేయః కశ్చిత్పాపఖేచరః
క్రూరక్షేహంతి వర్గార్థాచ్ఛుభక్షే వాష్టవర్షనాత్ 47

47 గృహప్రవేశలగ్నమునకు ఎనిమిదవయింట యే పాపగ్రహమైననున్నయెడల ఆతడు దుష్టనక్షత్రమందున్న వర్షార్థమునను, శుభనక్షత్రమందున్న అష్టవర్షములకును గృహపతి మరణించును.

## వామార్క లక్షణం

రంధ్రాత్పుత్రా ధనాదాయాత్స్వంచ స్వర్కే స్థితేక్రమాత్
పూర్వాశాదిముఖం గేహాద్వి శే ద్వామోభవేద్యతః

48 రంధ్ర - పుత్ర - ధన - ఆయూస్థానముల నుండి క్రమముగా నైదు స్థానములందుండు రవి, పూర్వదక్షిణ - పశ్చిమోత్తర దిఙ్ముఖగృహప్రవేశ కాలమునందు వామరవియనబడును.

గురుదేవాగ్ని గోవిప్ర ఊర్ధ్వపాదై ర్ధనక్షయం
సౌమ్యం ప్రతీక్ శిరోమృత్యుర్వ్యం శాద్వ్యారుక్ సుతార్తిదా 49

49 గురుదేవాగ్ని గోబ్రాహ్మణులు పైపాదమునిడి శయనించిన ధనక్షయమగును. ఉత్తర - పశ్చిమదిశల తలనిడి శయనించిన మరణము, వంశమున వ్యాధి సుతులకు ఆర్తికలుగును.

## శయనదిక్ఫలం

ప్రాక్శిరాశయ నేవిద్యా దక్షిణే సుఖసంపదః
పశ్చిమే ప్రబలాచ్చింతాహానిం మృత్యుతథోత్తరే 50

50 తూర్పున శిరస్సుపెట్టి నిద్రించిన విద్య, దక్షిణమున సుఖసంపదలు, పశ్చిమమున ప్రబలచింత, ఉత్తరమున హాని మృత్యువు కల్గును.

## అస్య విశేషః (అందువిశేషము)

స్వగేహేప్రాక్ శిరాస్సుస్స్యాత్ శ్వాశురే దక్షిణాశిరః
ప్రత్యక్ శిరః ప్రవాసేతునోదక్ సుప్యాత్కదాచనా 51

51 స్వగృహమున తూర్పుదిక్కున తలనిడియును, అత్తింట దక్షిణమున తలనిడియును, ప్రయాణమునందు పొరుగూరును, పశ్చిమపు తలనిడియును నిదురింపవలెను. ఒకప్పుడును ఉత్తరపుతలనిడి నిదురింపరాదు.

అథశయ్యాశయనానాం లక్షణమ్ శయ్యాదిలక్షణం

కథయామి సమాసీన దారుకర్మ క్రమేణచ
ఆయశుద్ధ్యాతథా కార్యాయథా గోహరికుంజరాః. 52

52 దారుకర్మవిధానమునుగూర్చి చెప్పెదవినుము అయ్యాది ఆయశుద్ధముగా నొసరింపవలెను. అందులకు వృషభ — సింహ — గజాయములు ప్రశస్తము.

తద్ధైవదోళికా, యానంయథాశోభం విధీయ్యతే
ప్రమాణం శృణువిప్రేంద్రయత్ప్రోక్తం బృహద్రథాత్. 53

53 అటులనే డోలికాది యానములు (సవారీలు మొదలగునవి) నిర్మాణము చేసినచో శుభముకల్గును. బృహద్రథునిచే నీకు చెప్పబడిన వాని ప్రమాణాదులను వినుము.

కథయామి తథా శయ్యాయేన సౌఖ్యమవాప్నుయాత్
అశనస్పందన చందనహరిద్రసురదారు తిందుకశాలాః
కాశ్మర్యర్జున పద్మకశాకామ్రాఃశింశిపాచ శుభాః. 54

54 శయ్యవలననే సౌఖ్యముకల్గును. కావున శయ్యానిర్మాణమునకు చందనము, హరిద్రవృక్షము, సురదారుంతిందుకము, సాలము, కాశ్మర్యము, అంజనము, పద్మకము, అసని, స్పందన, అర్జున, శాక, ఆమ్రశింశుప అనువృక్షములు శయ్యానిర్మాణమునకు శుభప్రదములగునవి.

అశనిజలానిలహస్తి ప్రపాతితామధుని విహంగకృతనిలయా
చైత్యశ్మశానపథి జాతోర్ధ్వశుష్క-వల్లి నిబద్ధాశ్చ. 55
కంటకినో యేస్యుర్మహానదీసంగమోద్భవాయేచ
సురప్రాసాదగాయేచ, యామ్యాపశ్చిమ దిగ్గతాః. 56

55, 56 పిడుగుపడినట్టిచెట్లు, నీటివలనను, గాలివలనను, ఏనుగుల వలనను పెరకబడిన చెట్లు, పిట్టలు నివాసముచేయుచెట్లు, తేనెతెట్టుగల

చెట్లు, చైత్య, శ్మశానములందును మార్గమందును వుండుచెట్లు, సగము శుష్కించినచెట్లు, ముండ్లచెట్లు, నదీసంగమమందు మొల్చినచెట్లు, దేవాలయపుటావరణలోనిచెట్లు, దక్షిణపశ్చిమ దిగ్గతములగుచెట్లు యివి శయ్యానిర్మాణాదులకు పనికిరావు.

ప్రతిషిద్ధవృక్ష జాయేయేచాన్యేపి అనేకధా
త్యాజ్యాస్తేదారవస్సర్వే శయ్యా కర్మణికర్మఫిత్. 57

57 ఈమొదలగు అనేకములయిన యితరదారువులు, శయ్యానిర్మాణమునకు అప్రశస్తములైనవికలవు. వానిని శయ్యాకర్మములందు విడిచిపెట్టవలెను.

శ య్యా శ య న ల క్ష ణ ం

కృతేకులవినాశస్స్యా ద్వ్యాధి శ్శత్రోర్భయానిచ
పూర్వచ్ఛిన్నం యత్రదారుభవేదారభవేత్తతః. 58
శకునానిపరీక్షేత కుర్యాత్తస్య పరిగ్రహః
శ్వేతపుష్పాణిదంత్యశ్చ దధ్యక్షతఫలానిచ. 59

58-59 దీనితో శయ్యాదినిర్మాణముచేసినచో కులనాశనము, వ్యాధి, శత్రుభయము కలుగును. యిదివరలోనే ఛేదింపబడిన దారువునుగ్రహించినచో యీ వివరములు తెలియనేరవు. కావున అద్దానిని పరిగ్రహించుటకు ముందు శకునములు పరీక్షించి శుభశకునములు కలిగినచో శ్రేష్ఠమైనదని యెంచి గ్రహించవలెను.

పూర్ణకుంభాశ్చ రత్నాశ్చ మంగళ్యాని చయానిచ
తానిదృష్ట్వాప్రకుర్వీత అన్యాని శకునానిచ. 60

60 తెల్లనిపూవులు, ఏనుగ, దధి, అక్షతలు, పండ్లు జలపూరితకుంభములు, రత్నములు, మాంగళ్యములు ఇయ్యవి శుభశకునములు.

యవాష్టకానాముదరే విదుస్త్వరంగుళం స్మృతమ్

తేనమానేనష్టంతః శయనాదీన్ప్రకల్పయేత్
శతాంగుళాతు మహతీశయ్యా స్యాచ్చక్రవర్తినామ్. 61

61 యష్టయవోదర పరిమాణ మొక యంగుళమని విద్వాంసులు చెప్పెదరు. శయనాది పరికరములు అష్టయవోదరాంగుళమానముచే స్థపతియగువాడు మాపితము చేయవలెను. చక్రవర్తులకు నూరంగుళముల పొడవుగల మహతియనుశయ్య శ్రేష్ఠమునది.

అష్టాంశహీనమస్యార్ధం విస్తారం పరికీర్తితమ్
ఆయామత్ర్యంశకో భాగః పాదోచ్ఛ్రాయః సమస్తకః. 62

62 అందు అర్ధభాగమునకు అష్టాంశము తక్కువగా దాని వెడల్పు నుంచవలెను. ఆయామమునందు (పొడవునందు మూడవభాగము) ఎత్తు కల్పించవలెను.

సామంతానాంచభవతిసా షడూనాం తథైవచ
కుమారాణాంచ సాప్రోక్తదశోనాస్తైవ మంత్రిణామ్. 63
త్రిషడ్వూనాబలేశానాం వింశోనా చపురోధసాం
షడంశహీనమస్యార్ధవిస్తారం పరికీర్తితా. 64

63-64 పై ప్రమాణమునకు 6 అంగుళములపొడవును తగ్గించి సామంతులకును, రాజకుమారులకును, 10 అంగుళముల పొడవు తగ్గించి, మంత్రులకును శయ్యానిర్మాణము చేయవలెను. వెడల్పు ఎత్తు పైరీతిస కల్పించవలెను. రాజశయ్యకంటె 18 అంగుళములు తగ్గించి సేనాపతులకును, 20 అంగుళములు తగ్గించి పురోహితులకును నిర్మించవలెను. వెడల్పు పైవిధముగనే కల్పించవలెను.

ఆయామత్ర్యంశకో భాగత్ర్యంశ హీనస్తదైవహి
పాదోచ్ఛ్రాయశ్చ కర్తవ్యశ్చతుస్త్రి ద్వ్యంగులైః క్రమాత్. 65

65 ఆయామమునందు (నిడువుకొల్తలో) మూడవభాగముగాని మూ

డవభాగమున 4, 3, 2 అంగుళములను మూడంశములవిడచి శేషించినది గాని పాదోచ్ఛ్రాయము (అనగా మంచముకోళ్ళయొక్క యెత్తు) కల్పించవలెను.

సర్వేషామేవవర్ణానాం స్యాద్ధస్తత్రయంభవేత్
ఏకాశీత్యంగుళైః కార్యాశయ్యాదేవవినిర్మితా. 66

66 సర్వవర్ణములవారికిని 3న్నర హస్తములపొడవునగాని 81 అంగుళములపొడవునగాని శయ్యను నిర్మించవలెను.

అశనోరోగహర్తాచ, పిత్తకృత్తిందుకోద్భవః
రిపుహాచందనమయో ధర్మాయుర్యశోదాయకః. 67

67 అసనవృక్షపుదారువుచే శయ్యనిర్మించిన రోగములహరించును. తిందుకము పిత్తము కల్గించును. చందనము శత్రువులహరించును. మరియు ధర్మాయుర్యశముల కలిగించును.

శింశిపావృక్షసంభూతః సమృద్ధిం కురుతే మహాన్
యస్తుపద్మకః పర్యంకో దీర్ఘమాయుశ్శ్రియం సుతమ్. 68
విత్తం బహువిధం దద్యాచ్ఛత్రునాశం తథైవచ
శాలః కళ్యాణః ప్రోక్తః శాకేన రవి స్తథా. 69

68, 69 శింశుపావృక్ష సంభూతమగు శయ్య సర్వసమృద్ధి నొసగును. పద్మకపర్యంకము దీర్ఘాయుశ్శ్రీపుత్రుల ప్రసాదించును. మరియును గొప్పధనలాభము శత్రునాశముచేయును. శాలావృక్షము కల్యాణకరము శాకీ, రవివృక్షములుగూడ అట్టిఫలమునే యొసగును.

కేవలం చందనేనైవనిర్మితం రత్నచిత్రితమ్
సువర్ణగుప్తమధ్యాసౌపర్యంకః పూజ్యతే సురైః. 70

70 చందనముచే నిర్మింపబడి రత్నస్థగితమును, సువర్ణగుప్తమధ్యము నగు పర్యంకము దేవతలకుగూడ పూజనీయమైనది.

అనేనై వ విమాయుక్తా శింశిపాతిందు కేనచ
శుభాసనం తథా దేవదారు శ్రీపర్ణ్నా పివ. 71

71 శింశిపా, తిందుక, దేవదారు, శ్రీపర్ణి మొదలగునవిగూడ శుభములకలుగచేయును.

శుభదాశాకశాకాతు పరస్పరయుతౌ పృథక్
తద్వత్పృథి క్పృశాస్తా హికదంబః హారిద్రకౌ. 72

72 కాక - శాలవృక్షములు రెండును - వేర్వేరుగను ప్రశస్తములు. అటులే కదంబ, హారిద్రవృక్షములుగూడ యోగ్యములవి.

సర్వకాష్ఠైన రచితో నశుభః పరికల్పితః
ఆమ్రేణవాప్రాణహరశ్చాసనోదోషనాయకః. 73

73 సర్వకాష్ఠములతో చేయబడిన పర్యంకములు శుభము నొసగ నేరవు. ఆమ్రవృక్షముచే చేయబడిన మంచము మరణము జేయును. ఆసనము దోషదాయకమైనది.

అన్యేనసహితో హ్యేషః కరోతిధననంక్షయం
ఆమ్రోదుంబరవృక్షౌచాంచందన స్పందనాశుభః. 74

74 యితరవృక్షములచే రచియింపబడినదో ధననాశము కల్గును. చందన, ఉదంబరాదివృక్షములు శుభప్రదము.

ఫలినాంతు విశేషేణ ఫలదం శయనాశనం
గజదంతాశ్చసర్వేషాంయోగే శుభఫలాస్మృతాః. 75

75 ఫలవృక్షములతో చేయబడిన శయ్య సర్వాదాఫలప్రదము. గజదంతముతో నిర్మింపబడిన సర్వశుభయోగముల నొసంగును.

ప్రశస్తేన చదంతేన కార్యాలంకారినుతయోః
దంతస్యమూలపరిధిద్వాయతం ప్రోహ్యాకల్పయేత్. 76

76 పర్యంకములకు ప్రశస్తమగు దంతాదులచే అలంకారము చేయవలయును. దంతములచే తమూలపరిధుల నలంకరించిన శుభప్రదము.

శయ్యాఫలకమూలేతు చిహ్నంచాసనకోణకే
న్యాసం కించరాణాంతు కించిత్ కించిత్ప్రశస్యతే. 77

77 శయ్యాఫలక మూలమునందును, ఆసనకోణములందును నరు చిహ్నముల వేయవలెను.

శ్రీవృక్షవర్ధమానైశ్చ ధ్వజంఛత్రంచచామరం
ఛేదేద్దృష్టేతుహ్యారోగ్య విజయం ధనవృద్ధితమ్. 78

78 శ్రీవృక్షము - వర్ధమానము. ధ్వజము - ఛత్రము - చామరము యిత్యాదులు ఆరోగ్య కరములు, విజయపదములు, ధనలాభకరములు నని తెలియవలెను.

ప్రహరణాభే జయోర్థయో నంద్యావర్తలభేన్మహి
లోష్టేతులబ్ధ పూర్వస్య దేశస్యాప్తిర్భవిష్యతి. 79

79 ప్రహరణాభముగ జయము, నంద్యావర్తమున భూలాభము, లోష్ఠమునందు పూర్వలబ్ధభూప్రాప్తియగును.

స్త్రీరూపే అర్ధనాశఃస్యాత్ భృంగరాజేసుతస్వచ
లాభః, కుంభేనిధిప్రాప్తిర్యాత్రావిఘ్నంచదండకే. 80

80 స్త్రీరూపకముగా ధననాశమగును. భృంగరాజైన సుతనాశము కుంభముచే లాభమును నిధిప్రాప్తియు, దండకముచే యాత్రావిఘ్నము నగును.

కృకలాపభుజంగాపేదుర్భిక్షంవానరేణచ
గృధ్రోలూకస్యేన కాకసదృశోమకరోమహాన్. 81
పాశేబాధకబంధే వామృత్యుర్జనవిపద్భవేత్
రక్తస్నుతేచ కృష్ణేచశావేమృగ్గంధివాగ్భవేత్. 82

శుక్లేనస్మైః సుగంధైశ్చ, స్నిగ్ధైశ్ఛేదః శుభావహః
అశుభాచశుభాయేచ ఛేదాస్త్రిశయనే శుభాః. 83
ఈశాదిగోప్రదక్షిణ్యాత్ ప్రశస్త మధవాతథా
అపసవ్యేదిక్ త్రయేచభయంభవవిభూతజం. 84
ఏకేనవావిశరణే వైకల్యం పాదతః శుభమ్
ద్వాభ్యాంసతీర్యతే వాతంత్రిచతుః క్లేశబంధదా. 85

81-85 కృకలాస భుజంగములచే దుర్భిక్షమును, వానరముచేగూడ దుర్భిక్షమును, కాకోలూకగృధ్రస్యేనమకరాదులచేతను మృత్యువు, ఆపదలు కల్గును. శుక్లవర్ణముగలట్టియు, సుగంధయుతమైనట్టియు, స్నిగ్ధమైనట్టియు యరువులు శుభప్రదమైనవి. ఈశాన్యదిశనుండి ప్రదక్షిణ క్రమమున ఛేదింపబడిన శ్రేష్ఠము. అపసవ్యక్రమమున మూడుదిక్కుల భూతజనిత భయముకల్గును. ఏకవిశరణమువలన వైకల్యము, పాదమందైన శుభము. రెండిటివలన వాయువిహీనత. మూడిటిచే క్లేశము. నాల్గిటిచే బంధనము కల్గును.

సుషిరేవా వివర్ణేవాగ్రంథౌ పాదోశకే తథా
వ్యాధిః కుంభేధవాపాదేగ్రంధిర్వదనరోగదా. 86
కుంభాద్యభాగే జంఘాయాం జంఘరోగం తథాభవేత్. 87

86, 87 ఛిద్రమైనను, వివర్ణమైనను, గ్రంధియుతమైనను వ్యాధికల్గును. కుంభమునగాని పాదమునగాని గ్రంధియున్న వదనరోగముకల్గును. కుంభాద్యభాగమగు జంఘయందు గ్రంధియున్న జంఘారోగము కల్గును. అంతకుక్రిందుగాగాని, పాదములక్రిందిభాగమునగాని గ్రంధియున్న ద్రవ్యనాశనమగును.

ఖురదేశే యథాగ్రంథిః ఖురాణాం పీడనం భవేత్
రాశిశీర్షత్రి త్రిభాగ సంస్థేనాపినః శుభప్రదః. 88

88 ఖురదేశమున గ్రంథియున్న ఖురలకు వేదకల్లును. రాశి శీర్ష త్రిభాగ సంస్థమగు గ్రంథిగూడ కీడుకలుగజేయును.

నిష్కుటం చార్ధకోలాఖ్యం ఘృష్టినేతంచ వత్సకం
కోలకం బంధుకంచైవ సంక్షేపః ఛిద్రకస్యతు. 89

89 నిష్కుటము, అర్ధకోలము, ఘృష్టినేత్రము వత్సకము, కోలకము, బంధుకము, అని ఛిద్రములు బహువిధములైనవి.

ఘటవత్సుషిరంచైవ సంకటాఖ్యంచ నిష్కుటం
ఛిద్రన్నిః పావనీలంచ కోలాఖ్యం తద్బుధైః స్మృతం. 90

90 ఘటమువంటి సుషిరము సంకటమనబడును. నిఃపావనియగు ఛిద్రము కోలమనబడును.

విషమంఘృష్టినతానం నైవర్ణ్యం మధ్యదీర్ఘకం
దవామావర్తేచ భిన్నంచ యిదావ ద్వత్సరాభకం. 91

91 మధ్యదీర్ఘతనైవర్ణముకలది ఘృష్టినయినమనబడును. వామావర్తముగలది వత్సరాభకమనబడును.

కోళకం కృష్ణవర్ణంచ బంధుకం యద్భవేద్విధా
దారం సవర్ణఛిద్రంచ తథా పాపం ప్రకీర్తితం. 92

92 నల్లనైనది కోళకమనబడును. బంధుకము, దారమని, సవర్ణఛిద్రమని రెండువిధములు. దీనిని పాపమనిగూడ చెప్పెదరు.

నిష్కుటేద్రవ్యనాశస్స్యాత్కోలాఖ్యేకులనాశనం
శస్త్రాద్భయం శూకరేచ వత్సనాభంగదప్రదం. 93
కాలబంధూకసంజ్ఞశ్చ శైర్వర్ణసశోభనం
సర్వగ్రంధియుతం యచ్చదారు సర్వత్రనోశుభం. 94

93-94 నిష్కుటమువలన ద్రవ్యనాశనము, కోలమువలన కులనాశనము. శూకరమువలన శస్త్రభయము వత్సము భంగప్రదమునుఅగును.

కాల - బంధూకములచే కీటవృద్ధి - శోభనము సర్వగ్రంథయుతమగు దోషసర్వదా అశుభమునే కలిగించును.

ఏకద్రుమేణధాన్యం స్యాద్వ్యృక్షేక్షయవినిర్మితం
ధన్యం త్రిభిశ్చ పుత్రాణాంవృద్ధిదంపరికీర్తితం. 95
అర్థంయశశ్చతుర్భిశ్చ పంచత్వం పంచభిస్మృతం
షట్సప్తరచితే కాష్ఠేకులనాశోభవేధ్రువం. 96

95-96 ఒక్కజాతికఱ్ఱతో చేయబడిన ధాన్యము, రెండుజాతుల కఱ్ఱ యైన ధన్యత్వము, మూడుజాతులైన పుత్రవృద్ధి నాల్గుజాతులైన ధనము యశస్సుఅయి జాతులైన మరణము - ఆరేడుకష్టములయిన కులనాశ మును కలుగును.

శిరోమూలంచ వృక్షాణామగ్రే పాదాప్రకీర్తితాః
అనారణ్యే చందనేతు యంశోమూలం తతశ్శిరః. 97
ఇతిప్రోక్తం మయావిప్రాః శయనాసనలక్షణం
భంగేచదోషాః కథితాః స్వామినాసహితేనచ. 98
పాదభంగేమూలనాశం అరణౌ ధనసంక్షయః
శీర్షేతుమరణం విద్యాత్పాదేహానిర్భవేత్. 99

97-99 వృక్షముయొక్క శిరస్సునకు మూలమునకు క్రమముగా అగ్రముపాదమునని చెప్పెదరు. అనారణ్యము నందు చందనమునకు మూలమెచ్చటనో శిరమును అచ్చటనే నని తెలియవలెను. ఇది నాచేత చెప్పబడిన శయనాలక్షణ భంగమునదోషము. స్వామిసహితముభంగమై నచెప్పవలసినదేమి? దోషాధిక్యమనిభావము. పాదభంగమువలన మూల నాశమును, అరణిభంగమున ధననాశము, శిరోభాగముచే మరణము, పాదభంగముచే హానియుకల్గును

## గృహప్రవేశ ఘటచక్రము

ఘటాకారంలిఖేచ్చక్రంరవిధిష్ణ్యాంక్రమేణచ
శుద్ధేశుభదినేచైవ కృత్వాతానిశివిన్యసేత్ 100
శయీతదక్షిణేగేహేసుస్వప్నం శుభదంభవేత్
ముఖే కండిషు చత్వారిత్రిణీచ గుదకంఠయోః. 101
ఏవంచక్రంసమాలిఖ్యప్రవేశార్థం సదాబుధైః
అగ్నినాశోముఖే ప్రోక్తః ఉద్వాసః పూర్వతోభవేత్. 102
దక్షిణే చార్థలాభస్యపశ్చిమో శ్రీపదోభవేత్
ఉత్తరేకలహైస్తైచవగర్భే గర్భవినాశనం
స్థిరతాచగుదేకంఠేకలసస్య ప్రకీర్తితాస్మృతః 103

100-103 ఘటాకారమగు చక్రమును లిఖించి సూర్యసంచార నక్షత్రము మొదలు ప్రవేశనక్షత్రమువరకు అందు నక్షత్రములను వ్రాసి, ఆచక్రశుద్ధియగు శుభదినమున, రాత్రియందు గృహప్రవేశము చేయవలెను. పిదప దక్షిణపుయింట శయనింపవలెను. సుస్వప్నముకల్గినశుభప్రదము. సూర్యసంచార నక్షత్రము మొదలు ఘటముఖమునం దొకనక్షత్రము - నాల్గుదిక్కులను దిక్కునకు నాల్గు నక్షత్రములు - మధ్యమున నాల్గు, గుదమందు మూడు, కంఠమున మూడు లిఖించగా ప్రవేశనక్షత్రము ముఖమందున్న అగ్నినాశము, తూర్పుదిక్కునందున్న ఉద్వాసము, దక్షిణమున అర్థలాభము, పశ్చిమమున ధనము, ఉత్తరమున కలహము - గర్భమున గర్భపాతము - గుదమున, కంఠమున స్థైర్యము కల్గును.

## గృహప్రవేశయాత్రావిధానము.

శుచిర్నిరాహారోఽలంకారేణ విభూషితః
పుత్రదారసమాయుక్తః సామాత్యః సపురోహితః. 104

గంధపుష్పంచ వస్త్రాంచ పరిధాయా పునర్నవం
పుష్పమాలాన్వితంకార్యం రుచిరం చిత్రచిత్రితం. 105

104-105 సుస్నాతుడును, నిరాహారుడును, అలంకారభూషితుడును పుత్రదారాదులతోడను, అమాత్యపురోహితులతోడను, గంధపుష్ప మాలాలంకృతుడును అగు గృహకర్త ప్రాకారవేష్టితమును, పుష్ప మాలాలంకృతమును

ప్రాకారం వేష్టయు గ్త్రమాలాద్యూపరిశోభితా
వస్త్రేణాచ్ఛాదితం మార్గం కృత్వా రాజాసుఖాసనే. 106
నివేశ్యాగ్రేతథారాజ్ఞం నివేశ్యా విజితేంద్రియః
తోత్సవాదిభిర్యుక్తో గీతవాద్యాదిసంయుతః. 107
అగ్రేసుపూర్ణాన్ కలశాన్ విప్రాన్ వేదవిశారదాన్
గాయకాన్ గాణికాంశ్చాపి సువాసిన్యో విశేషతః. 108
నృత్తైర్యాత్రాది శకునైస్తూర్యారామార్గేణాభూపతిః
వితానైస్తోరణైః పుష్పైః పతాకాభిర్విశేషతః. 109
అలంకృత్వానవంగేహం దేహళీపూజయేత్తతః
దిక్పాలాంశ్చతదాక్షేత్రపాలం గ్రామాదిదేవతాన్. 110
ప్రణమ్యవిధివత్పూజ్య ద్వారమార్గే విశేత్ గృహం
పూజయేద్గణనాథంచ మాతృకాంచ విశేషతః. 111
వసోర్ధారాం పాతయిత్వా గ్రహాన్ సర్వతు పూజయేత్
వాస్తునాథంచ సంపూజ్య బ్రాహ్మణాన్ పూజయేత్తతః. 112

106, 112 అగు నూతనగృహమునకు వస్త్రముచే కప్పబడినమార్గ మున సుఖాసనోపవిష్టుడై రాజు సతీసమేతుడును జితేంద్రియుడును, గీత వాద్యాదులతోడను, మున్ముందిడిన పూర్ణజలకలశములతోడను వేద విశారదులగు బ్రాహ్మణులతోడను సువాసినులతోడను గాయకీగాయకుల

తోడనుకూడి సుశకునములగుచుండగా యాత్రసాగించి పుష్పతోరణాదులచే మిగుల నలంకరింపబడిన నూతనగృహమును సమీపించి దేహళీయందువిడిచి అచట దిక్పాలురను క్షేత్రపాలుని, గ్రామదేవతను పూజించి, నమస్కరించి, ద్వారమును దాటి గృహమును ప్రవేశింపవలెను. గణనాధుని మాతృకలను పూజింపవలెను. నవగ్రహములను, వాస్తునాధునిపూజించి బ్రాహ్మణులను పూజింపవలెను.

దక్షిణాంచతతో దద్యాద్విద్వద్భ్యో విత్తశక్తిత
గోదానం భూమిదానంచ కారయేచ్చ యధావిధిః. 113
పురోహితంచ దైవజ్ఞం స్థపతీన్ పరితోష్యచా
దీనాంధకృపణేభ్యస్య దద్యాద్దానాంచభోజనం. 114
లింగినంచవిశేషేణ బంధువర్గంచ పూజయేత్
దానకున్నైశ్చతాన్ సర్వాన్ పరితోష్యా యధావిధి. 115

113-115 అటుపిమ్మట, స్వశక్త్యాను సారముగావిద్వాంసులకు విత్తమును దక్షిణయొసగవలయును. యధావిధిగా గోదానభూదానముల నర్పవలెను. పురోహితులను, దైవజ్ఞులను, స్థపతులను సంతోషపెట్టవలయును. దీనులకును, అంధులకును, పేదలకును, భోజనమునిడి, దానముల నొసగవలెను. లింగినులకును బంధువులకును విశేషముగ సత్కారముల నొనర్చి దానధర్మములచే వారలనెల్లర మిగుల సంతసింపజేయవలెను.

భోజయద్బంధువర్గాంశ్చ స్వయం భుంచేతవాగ్యతః
రాజాచాంతః పురేశుధ్వాస్త్రీజనైశ్చసమన్వితః. 116

116 బంధుజనులకు భోజనాదులనిడి, గృహయజమానుడును భోజనమొనర్చి, అంతఃపురమున స్వస్త్రీజనముతో స్వేచ్ఛావిహార మొనర్పవలెను.

భోజయేచ్ఛక్తితశ్శాతః పురస్థాః స్వజనా ర్తతః
విహారేచ్చసుఖమాంజావాసీ భార్యాయాన్వితః. 117

177 స్వజనులను, పురనివాసులును ఆర్తులనులగు పేదలను భుజింప జేసి గృహకర్త తనరాణివాసముతో గూడి ఉల్లాసముగా క్రీడింపవలెను.

ఇతి శ్రీవాస్తుశాస్త్రే గృహప్రవేశవిధి ప్రకరణీ దశమోధ్యాయః.

ఇది విశ్వకర్మ వాస్తుశాస్త్రమునందు గృహప్రవేశవిధి ప్రకరణమను పదియవఅధ్యాయము ముగిసెను.

## దు ర్గ వి ధి

అథాతః శృణువిప్రేంద్రదుర్గాణాంకరణంతథా
యేనవిజ్ఞానమాత్రేణ అమిలః సబలోభవేత్. 1

1 ఇటుపై దుర్గముల నిర్మించవలసినరీతి చెప్పెదను ఆకర్ణింపుమోవిప్రేంద్రా ! ఇయ్యదివిసినమాత్రముననే అబలలు సైతముసబలులయ్యెదరు

యస్యాశ్రయబలాదేవరాజ్యం కుర్వంతిభూతలే
విగ్రహంచ్చ వర్గాణ్ణంతు సామాన్యైశ్శత్రుభిఃసహ. 2

2 దుర్గములను ఆశ్రయించుటవలననే రాజులు బలోపేతులై భూతలమున రాజ్యముచేయుచున్నారు. శత్రువులతో విగ్రహమునకుకూడనవియే కారణము.

విషమందుర్గమంఘోరం వక్రంభీరుంభయానవాం
కపిశీర్ష సమంచైవరౌద్రా దలకమందిరం. 3

3 అలకమందిరము (దుర్గము) విషమము, దుర్గమ్యము, భయంకరము ఘోరము, వక్రము, భీరుతుల్యము, రౌద్రము, కపిశీర్ష సమమును అయినది.

స్థానవిషేత్యవిషమం తత్రదుర్గం ప్రకల్పయేత్
ప్రథమం ప్పృన్మయంప్రోక్తం జలకోటం ద్వితీయకం. 4

దుర్గభేదములు

తృతీయం గ్రామకోటంచ, చతుర్థం గిరిగహ్వరం
పంచమంపర్వతారోహంషష్ఠం కోటంచడామరం. 5
సప్తమం వక్రభూమిస్థం విషమాష్ట్యంతథాష్టమా
చతురస్రంచతుర్ద్వారం వర్తులంచతథైవచ. 6

4, 6 మిగులవిషమమైనట్టియు దుర్గమమైనట్టియు కోటదుర్గనిర్మాణముచేయవలయును. ఇక దుర్గభేదములను చెప్పుచున్నాడు. మొదటిది మన్నుతోనిర్మించెడుదుర్గము దీనిని మృణ్మయమనెదరు. రెండవది జలకోటమనిపేరు, మూడవది గ్రామకోటము లేక గ్రామదుర్గము, నాల్గవది గిరిగహ్వరము (కొండగృహ) ఐదవది గిరిదుర్గము లేక పర్వతముపై కట్టినది (పర్వతారోహము) ఆరవది డామరము. సప్తమము, వక్రభూమిష్ఠము, ఎనిమిదవది విషమము, మరియు చతురస్రము (చతుర్ద్వారము కలది) వర్తులము (గుండ్రనైనది)

దీర్ఘద్వారద్వయాకారాంతు త్రికోణమేకమార్గకం
వృత్తదీర్ఘంచతుర్ద్వార మర్ధచంద్రం తథైవచ. 7
గోస్తనంచ చతుర్ద్వారందానుషం మార్గకంటకం
పద్మపత్రనిభంచైవ ఛత్రాకారం తథైవచ. 8
దశప్రకారాణిమయాప్రోక్తానిద్విజపుంగవ
మృన్మయెఖనానాద్భూతిం జలస్థెమోక్షబంధనాత్. 9

7-9 పదివిధములుగల దుర్గములను గురించి చెప్పుచున్నాను: అయ్యావి యెట్టివన, రెండు దీర్ఘము లగుద్వారములు కలిగి త్రికోణాకారమైనదియును, ఏకమార్గకమైనదియును, గోళాకారమైనదియును, దీర్ఘమును చతుర్ద్వారయుతమునైనది, అర్ధచంద్రాకృతిగలది, నాల్గుద్వారములు గోస్తనాధారముగాగలది, ధనురాకారమైనది, మార్గకంటకమైనది, పద్మపత్రతుల్యమైనది, ఛత్రాకారమైనదియునై యున్నది.

గ్రామదుర్గేగ్ని దాహోచ్చ ప్రవేశో గహ్వరస్యచ
పర్వతేస్థానభేదాచ్చడామరేభూబిలాద్భయం. 10
వక్రాఖ్యేకవియోగాదాచ్య విషమేస్థాపినాంతథా
బలాబలాద్యమపదం పునరన్యత్ప్రవచ్మ్యహమ్. 11

10, 11 మృణ్మయ దుర్గమైన శత్రువులవలన త్రవ్వబడునని భీతియును జలదుర్గమైన వారిబంధన, మోక్షణములనభయమును కలిగించునవగుచున్నవి. గ్రామదుర్గమునకు అగ్నిభీతియును, గహ్వరమునకు ప్రవేశమును పర్వతదుర్గమునకు స్థానభేదనమును, డామరదుర్గమునకు భూబిలమువలని భయమును, వక్రమైనవి యోగమువలన భీతియును, విషమమైన నందు నిల్పుటకు భయమును, కల్గును. ఇక పీని బలాబలాదియిరుపదములగూర్చి చెప్పెదను వినుము.

అతిదుర్గం కాలవర్ణంచక్రావర్తంచ డింబరం
నాళవర్తశ్చ పద్మాక్షుంపక్షభేదశ్చ సర్వశః. 12
కారయేత్ప్రథమం రాజాపశ్చాత్తు సమాచరేత్
ప్రాకారైఃస్యభేదాద్యా బాహ్యస్థాన్ పూజయేత్తతః. 13
పరిఖ్యాతతః కృత్వాతన్మధ్యేచతతఃపునః
సవ్యాపసవ్యమార్గేణమార్గం తస్యప్రకల్పయేత్ 14

12-14 రాజు ముందుగా అతిదుర్గమును, కాలవర్ణమును, చక్రావర్తమును, డింబరమును, నాళవర్తమును, పద్మాక్షు, పద్మభేదములను నిర్మాణము చేయవలెను. ఇయ్యవి నాలుగుదిక్కులను వుండెడి పక్షభేదములు. అటుపిమ్మట ముందుగా ప్రాకారములను నిర్మించవలెను. తద్బాహ్యమున పరిఖను నిర్మించి, తన్మధ్యమున తిరుగా సవ్యాపసవ్య మార్గములను కల్పించవలెను.

గృహాణిబాహ్యసంస్థానీ కోణేనునివ్యశేత్
కోణస్థా బాహ్యతో గేహాన్ విషమాంశ్చ కారయేత్తతః. 15

15 పిదప బాహ్యకోణములందు గృహములను నిర్మించవలెను. అయ్యవి విషమములుగా నిర్మించవలెను.

ప్రతాళీం పత్రకాలూఖ్యం పరిఖాకాలరూపిణీం
యంత్రంరమణికం కుర్యాత్ చ్ఛ కురీయంత్రమండితం. 16

16 పరిఖకు కాలరూపిణియగు ప్రతోళిని, పత్రకాళిని నిర్మించి, యందు శకులీయంత్రము (మత్స్యయంత్రము) ను రమణీయకముగా నొనర్చి స్థాపించవలెను.

ముసలైః ముద్గరైః ప్రాశైర్యంత్రైః ఖడ్గైః ర్ధనుర్ధరైః
సంయుతంసుఖవైః శూరైః సంయుతానిచకారయేత్. 17

17 ముసల, ముద్గర, పాశ, ఖడ్గ, యంత్ర, ధనుర్ధరులగు వీరసుభటులకు అందు నివాసము కల్పించి వారలకు అనుకూలమగు వసతుల నేర్పరచవలెను.

తన్మోక్షేత్రపురానోహన్ కోణేకోణేప్రదాపయేత్
తద్బాహ్యేపరికారం కాలరూపాసువేస్తరా. 18

18 కోణములందు, మోక్షదాయకమగు అంతఃపురమును నిర్మించవలెను. తద్బాహ్యమున విస్తారమైనదీ, కాలరూపమైనదియగు పరిఖను నిర్మించవలెను.

సమేప్రదేశేమధ్యేతు మనోగేహానివిన్యసేత్
తత్రసంపూజయేద్వాస్తు కోటపాలందిత్థ్వచ 19

19 మధ్యభాగమున సమభూమియందు మహాగేహమును నిర్మించవలెను. అందు వాస్తుపురుషుని, కోటపాలుని పూజించవలెను.

క్షేత్రపాలంచ విధివత్పూర్వపత్రంప్రపూజయేత్
ఏతద్విధానం సర్వేషుదుర్గేషుచ విధానతః.

20 పూర్వోక్తరీతిని యథావిధిగా క్షేత్రపాలాదుల పూజింపవలెను. దుర్గవిధానమునకూడ పూజాదికము వెనుకటి రీతిగనే చేయవలెను.

కారయే ద్విషవేస్థానే పర్వతేషు విశేషతః
బాహ్యేచ పరిఖాకార్యాప్రాకారాతస్య మధ్యతః. 21

21 దుర్గమమగుస్థానమునగాని, పర్వతముపై గాని దుర్గనిర్మాణమొనరించి బాహ్యమున పరిఖ యేర్పరచి తన్మధ్యమున ప్రాకారము నిర్మించవలెను.

తన్మధ్యేచ పునర్భిత్తిం భిత్తిమధ్యే గృహానపి
గృహాణాం మధ్యభాగేతు పరిఖాన్ని నకారయేత్, 22

22 తన్మధ్యమున తిరుగాభిత్తియు, భిత్తిమధ్యమునందు గృహమును, గృహములమధ్యభాగమునందు పరిఖయు నిర్మించవలెను.

పూర్వవత్కోణభాగేషు గృహాణ్ విన్యస్య పూర్వవత్
త్రిప చసప్తప్రాకారాకారయే న్మధ్య మధ్యతః. 23

23 ఇదివరలోవలెనే కోణములందు గృహముల నిర్మించవలెను. మధ్యమధ్య 3, 5, 7 సంఖ్యలుగల ప్రాకారముల నిర్మించవలెను.

తన్మధ్యేతు మహాపద్మం పూర్వవత్ పరికల్పయేత్
తత్రైవస్థాపయే ద్వాస్తుకోటపాలం తథైవచ. 24

24 ఆమధ్యమున పూర్వమువలెనే మహాపద్మమును నిర్మించవలెను. అచట వాస్తుపురుషుని కోటపాలుని స్థాపించవలెను.

దీర్ఘేదీర్ఘగృహాణ్ కుర్యాద్వృత్తేవృత్తాం త్రికోణకే
త్రికోణాం కారయేన్మార్గాన్ స్వబుధ్యావ తథైవచ. 25
ధనుషేధనుషాకారం గోస్తనేగోస్తనాకృతిమ్
త్రికోణే ఛత్రఖండేవాద్వాలం పాతకతేనాభవేత్. 26

25, 26 దీర్ఘకాలమగు దుర్గమున దీర్ఘములగు గృహములును, త్రికోణాకారదుర్గమునందు త్రికోణాకారగృహములును యీరీతిగ నిర్మించవలెను. యిటులనే ధనురాద్యాకారదుర్గముల అట్టిగృహముల నిర్మించవలెను.

ప్రాకారస్థో ధనుర్ధారి సర్వత్ర అవలోకనే
తథాభిత్తి ప్రకర్తవ్యా సుదృఢా విస్తరాశుభాః. 27

27 ధనుర్బాణాదులధరించి ప్రాకారముపై నిలిచి సర్వమును పరిశీలించుటకు వీలగునటుల విస్తారమైనట్టియు, దృఢమైనట్టియు భిత్తినొకదానిని నిర్మించవలెను.

ఏవంమయావినిర్దిష్టాః కోటాన్కరోతుబుద్ధిమాన్
కోటస్థాన్బాహ్యభాగస్థాన్ యాన్సర్వానవలోకతే. 28

28 ఈరీతిగా నాచేనిర్దిష్టమగు విధమున బుద్ధిమంతుడు కోటను నిర్మించవలెను. కోటయొక్క అంతర్భాగమును బహిఃభాగమును సర్వమును అవలోకింపవలెను.

తాదృశ్యపురాణిసర్వాణికారయేత్ స్థపతిః క్రమాత్
అథాతః సంప్రవక్ష్యామి మమ క్తం బ్రహ్మయామితే. 29

29 స్థపతియగు వాడిటుల పురాదులను సర్వమును నిర్మించవలెను. యిటుపై బ్రహ్మయామిళమున చెప్పబడినదానిని చెప్పెదను.

యదాకోటస్యనక్షత్రే స్వామిబుక్షేతథైవచ
గోచరాష్టకభేదేన స్తంభానాంభేదనేతథా. 30
పాపాక్రాంతేమధ్యకోటే జన్మర్క్షే గ్రహదూషితే
వజ్రాస్త్రాస్యాదిదోషేచ తథాభూకంపదూషితే. 31
కోణభేరాహుణాయుక్తే గృహణోత్పాతదూషితే
తత్రిశాంతిఃప్రకర్తవ్యాయథావద్విధినోదితాః. 32

30-32 కోటనక్షత్రమును, దుర్గాధీశుని నక్షత్రమును గ్రహగోచారమును, అష్టకవర్గువును యిత్యాదులును బట్టియోచించి భేదములగమనించి బ్రహ్మయామిళోక్తరీతిని శుభాశుభముల గమనించవలెను. కోటమధ్య నక్షత్రము పాపగ్రహాక్రాంతమైనను దుష్టగ్రహదూషితమైనను, దుర్గాధీశుని జన్మనక్షత్రబ్రహ్మణ వజ్రాగ్నిభూకంపాది దూషితమైనను, కోణనక్ష

త్రములందు రాహువున్నను, గ్రహములుత్పాతదూషితములైనను విధ్యుక్తరీతిని శాంతినొనరింపవలెను.

తత్పురేమండపం కుర్యాత్పతాకాభిరలంకృతం
అష్టకుంభాన్ తత్రకుర్యాత్సర్వౌషధిభిరన్వితాన్. 33

33 ఆపురమందు పతాకాదులచే అలంకరింపబడిన మండపము నిర్మించవలెను. అందు సర్వౌషధి యుతమగు ఎనిమిది కుంభముల నిలుపవలెను.

సర్వబీజైః పంచరత్నైస్తీర్థతోయైశ్చపూరితాన్
భూమించావాహయేత్పూర్వం ద్వితీయేనాగనాయకమ్. 34

34 సర్వబీజములు పంచరత్నములు, తీర్థజలములు మొదలుగాగల వానితో కుంభములను నింపి అందు భూమిని, శేషువును ఆవాహన చేయవలెను.

తృతీయే కోటపాలంచస్వామినం చ చతుర్థకె
పంచమేవరుణంచైవ షష్ఠేరుద్రంతథైవచ. 35
సప్తమేచండికాన్ దేవిమాతృభిస్సప్తభిర్యుతామ్
అష్టమేసురనాథంచ తత్తన్మంత్రైశ్చ పూజయేత్. 36

35, 36 పిదప కోటపాలుని, ఈశుని, వరుణుని, రుద్రుని, చండికను సప్తమాతృకలను, ఇంద్రుని, ఆవాహనచేసి ఆయామంత్రములచే పూజింపవలెను.

వాస్తుపూజాంతతః కుర్యాద్గ్రహమండలగాన్ గ్రహాన్
గంధైః పుష్పైతథాధూపైర్దీపైకర్పూరసంభవైః. 37
నైవేద్యశ్చాభూయిష్ఠైం ఫేణికెంపూరికాదిభిః
శష్కులీభిఃర్జూరైర్లడ్డుకైర్మోదకైస్తథా. 38
నానాన్నైః స్కవేశ్చాపివివిధైస్తోషయేత్సురాన్
ద్వారాగ్రేభైరవందేవం విధివత్పూజయేత్తతః. 39
దిక్పాలాన్పూజయేద్బాహ్యే క్షేత్రపాలంచమధ్యాతాః
హోమంకుర్యాత్ గ్రహాంతుశ్వశాభోక్తవిధానతః. 40

వాస్తుహోమంతతః కుర్యాత్ భూమ్యాదీవాంతథైనచ
భైరవీ భైరవాస్సిద్ధి గ్రహానాగాఉపగ్రహా. 41

37-41 అటుపిదప వాస్తుపూజనొనర్చి గ్రహమండలమునందలి గ్రహములపూజించి గంధపుష్పాక్షతలను, ధూపదీపాదులనొసగి పేణీలు, పూరీలు, లడ్డుకములు, మోదకములు మొదలగువానినియును అనేక మధుర ఫలమును నైవేద్యమొసగి దేవతల సంతసింపజేయవలెను. ద్వారాగ్రమున భైరవుని విధివిధానముగా పూజించవలెను. బాహ్యమున దిక్పాలురను, మధ్యమమున క్షేత్రపాలుని పూజించి, గ్రహములను స్వశాఖోక్త రీతిని హోమముచేయవలెను. అటుపిమ్మట వాస్తుహోమముచేయవలెను. భూదేవి, భైరవి మొదలగువారికిని సిద్ధిగ్రహములను ఉపగ్రహములకు హోమాదికము చేయవలెను.

భైరవస్యసమీపస్థాన్ తాన్ సంపూజ్యయథావిధిః
క్షేత్రపాలస్య మంత్రేణహోమం కుర్యాద్విధానతః. 42

42 పిమ్మట భైరవసమీపమునందలి దేవతలను, యథావిధిగా పూజించి క్షేత్రపాలమంత్రముచే విధివిధానకముగా హోమము చేయవలెను.

హోమాంతేపంచభిః కిం భిల్వైర్బిల్వ బీజైస్తథాపివా
వాస్తుహోమం ప్రకుర్వీతకోటపాలస్యనామతః. 43

43 హోమము చేసినపిదప అయిదు బిల్వములచేగాని బిల్వబీజముల చేగాని కోట పాలునిపేరిట వాస్తుహోమము చేయవలయును.

స్వామినామస్య మంత్రేణ ప్రణవాద్యేనవై ద్విజా
భూర్భువః స్వరితిపూర్వేణ పూజావాహోమమేవచ. 44

44 ఏదేవతనుగూర్చి పూజాహోమములు చేయుదురో ఆదేవత యొక్క పేరునకు ముందు ఓంకారసమేతమైన 'భూర్భువస్స్వః' అనుపదములనిడి పిదప స్వామినామము నామమంత్రములను సంధించి పూజాహోమములు చేయవలెను.

దుష్టగ్రహాణాం మంత్రేస్స్యు హునేత ష్టోతరశతం
ప్రత్యేకం జుహుయాద్విద్వాన్ తిలై ర్వాథఘృతేనవా. 45

45 దుష్టగ్రహములకు ఆయామంత్రములచే 108 మార్లు హోమము చేయవలెను. తిలలచేగాని, నేతిచేగాని ప్రత్యేకము హోమము చేయవలెను.

ఉష్టిమంత్రం జపేన్మధ్యే సహస్రేణ శతేనవా
అష్టోత్తరం శతం హుత్వా బలిందద్యాతఃపరం. 46

46 మధ్యయందు వేయిమారులుగాని, నూరుమారులుగాని ఉష్టి మంత్రము జపించి, 108 మారులు హోమముచేసి బలిని పెట్టవలెను.

పూరికాయాబలింపూర్వే దక్షిణేకృశరం తతః
పశ్చిమేపాయసం దద్యాదుత్తరే ఘృతపాయసం. 47

47 తూర్పుదిక్కున పూరికాబలియును, దక్షిణమున కృశరంబలియును. పశ్చిమమున పాయసపుబలిని, ఉత్తరమున ఘృతపాయసపు బలిని పెట్టవలెను.

దిక్పాలానాం బలించైవ క్షేత్రపాలం బలిం తతః
కోటపాలంబలించైవ కోటస్వామి బలింతతః. 48

48 పిదప దిక్పాలురకు, క్షేత్రపాలునకు, కోటపాలునకు, కోటస్వామికి బలిని పెట్టవలయును.

పురోపరిపశుందద్యాద్ద్వారాగ్రే మహిషంతతః
యమశ్లోకం జపేతూర్ధ్వం సహస్రస్య ప్రమాణతః. 49

49 పిమ్మట పురోపరిభాగమున పశుబలిని పెట్టవలెను. ద్వారాగ్ర మందు మహిషబలినిడవలెను. తదుపరి వేయిమారులు మహాశ్లోకమును పఠించవలెను.

పూర్ణాందత్వాథ విధివత్ స్వశక్త్యా దక్షిణాంచరేత్
బ్రాహ్మణాన్ భోజయేత్పశ్చాత్తతః సిద్ధిర్భవిష్యతి. 50

50 అటుపిమ్మట పూర్ణాహుతి నొసగి, తనశక్త్యానుసారము దక్షిణల నొసగి, బ్రాహ్మణులకు భోజనమిడవలయును. అటులయిన సిద్ధియగును.

పురకర్మతతఃకృత్వా సంధ్యాకాలేచ నైఋతే
బలిందద్యాద్విధానేనమంత్రాణ్ పూర్వోదితాన్ పఠేత్. 51

51 యీవిధముగా పురకర్మయొనర్చి సంధ్యాకాలమున నైరుతిదిక్కున విధివిధానముగా బలినొసగి పూర్వము చెప్పబడిన మంత్రము పఠించవలెను.

మాంసోదనబలిం చైవమంత్రమేత దుదీరయేత్
ఓం హ్రీం సర్వవిఘ్నానుత్సారయానననననననమోహినీ స్తంభినీ
మమశత్రుం మోహయమోహయ స్తంభ. 52

52 ఓం హ్రీం సర్వవిఘ్నానుత్సారయ నననననన మోహినీ మమ శత్రుం మోహయ మోహయ స్తంభయ స్తంభయ అస్యదుర్గస్యరక్షం కురుకురుస్వాహా అనుమంత్రముచే మాంసోదన బలిని బలిని పెట్టవలెను.

య స్తంభయ అశ్యదుర్గస్వరక్షం కురుకురుస్వాహా బలిందత్వాహ్యనేనా
పిశ్చతశ్చతోభవేన్నర దుష్టఋక్షస్యయస్వామి తన్మంత్రేణ చ
కారయేత్

ఖాదిరస్యచకీలంతుద్వాదశాంగుళమానతః
మృత్యుంజయేనమంత్రేణ అభిమంత్ర్యసహస్రదా. 53

53 అటుపిమ్మట దుష్టనక్షత్రాధిపతులకు ఆయామంత్రములచే పూజ యొనర్పవలెను. ఖాదిరముయొక్క కీలమును (ఖదిలవృక్షపుకొమ్మచే నొకమేకు) 12 అంగుళములుగలదానినిచేసి వేయిమారులు మృత్యుంజయమంత్రముచేత అభిమంత్రించవలెను.

స్థిరలగ్నే స్థిరాం శేచసులగ్నేసుదినేతతః
రోపయేద్దుర్గమధ్యేతుతతస్సిద్ధిర్భవిష్యతి. 54

54 పిదప నద్దానిని స్థిరలగ్నమున స్థిరాంశమున, చంద్రతారాబల యుతమై పంచాంగశుద్ధిగలదినమున, దుర్గమధ్యమున స్థాపించవలెను. దానివలన సర్వసిద్ధులు కలుగును. కోటలు సర్వకాలములయందు శుభమును కలుగజేయునవియగును.

సర్వదాశుభభాగీచకోటయోభవతిధ్రువమ్
ఉష్ట్రిమంత్రః ఓంహ్రీం ఉష్ట్రివికృతదంష్ట్రానేత్రుంఫట్. 55
ఉష్ట్రిమంత్రందశ సహస్రాణిజపితా ఘృతమధు నాపుష్పసహస్రమేకం జపేత్ తతంసిద్ధోభవతి. 56

55, 56 "ఓంహ్రీం. ఉష్ట్రివికృతదంష్ట్రానేత్రుంఫట్" అను ఉష్ట్రిమంత్రమును 10000 జపించి నేతిచేతను, మధువుచేతను, పుష్పములచేతను 1001 మారు హోమమొనర్చినచో సిద్ధయగును.

యమశ్లోకంద్వాత్రింశాక్షరంద్వాత్రింశ
త్సహస్రాణిజపేత్తతఃసిద్ధోభవతి 57
తథాపూర్వవిధినాశశతాని హోమయేత్తతఃసిద్ధోభవతి.
తత్తత్సకలంకర్మకరోతి. 58

57, 58 యమశ్లోకము 32 అక్షరములుకలది. 32000 జపించిన సిద్ధియగును. పూర్వోక్తవిధానముగా 10000 హోమమునుచేసిన సిద్ధికల్గును. ఆవిధముగా యావత్కార్యముచేయవలెను.

ద్వాదశారలిఖేచ్చక్రం వృత్తత్రయవిభూషితమ్
ఉష్ట్రిమంత్రశ్చతద్బాహ్యేయమశ్లోకౌచమధ్యతః
వజ్రార్గళవిధానంతుకర్తవ్యం దుర్గలక్షణే
భజనేయమరాజాఖ్యమిత్యుక్తం బ్రహ్మయామళే. 59

59 ద్వాదశారచక్రమును లిఖించవలెను. (12 రేకలుగలది) పిదప మూడువృత్తములు లిఖించవలెను. దాని బాహ్యమున ఉష్ట్రిమంత్ర

మును, మధ్యమమున యమశ్లోకమును లిఖించిజా వర్గళవిధానముగాచేసి యమరాజాఖ్యభవనమును చేయవలెను అని బ్రాహ్మయామిళమున చెప్ప బడినది. మృత్యుంజయమంత్రము "ఓం జూం సః"

మృత్యుంజయమంత్రః । ఓం జూం సః॥

ఇతి వాస్తుశాస్త్రేకోటవాస్తౌ ఏకాదశోధ్యాయః.

విశ్వకర్మవాస్తుశాస్త్రమున కోటవాస్తుఅను పదునొకండవ

అధ్యాయముముగిసెను.

---

## శ ల్యా జ్ఞా న వి ధి.

అతఃపరంప్రవక్ష్యామి శల్యజ్ఞానవిధిం పునః

యేన విజ్ఞానమాత్రేణ గృహేశస్సుఖ మాప్నుయాత్. 1

## శ ల్యా జ్ఞా న వి ధా న ము.

1 యిటుపై శల్యములుండుతావు తెలుసుకొనువిధము చెప్పెదను. యజ్ఞానమువలన గృహపతికి సర్వసుఖములు చేకూరును.

గృహారంభేచకం మూతిఃస్వాంగేయత్రప్రవర్తతే

శల్యమాసాదయేత్తత్ర ప్రాసాదేభవనేతథా. 2

2 గృహారంభసమయమున యే అవయవమున దురదకలుగునో అచ్చట శల్యములుండును.

సశల్యం భయదం యస్మాదల్పసిద్ధి ప్రదాయకం

కారయిత్వా నమస్కారం యజమానం పరోక్షయేత్. 3

3 శల్యములున్న భయముకలుగును. అల్పసిద్ధి కలుగచేయును. కనుక నమస్కరించి వానిని యజమానుని పరోక్షమునం దుంచవలెను.

యదంగం సంస్పృశేత్కర్తామస్తకం శల్యమద్దిశేత్

అష్టతాళాదధస్తస్మిన్ తత్రశల్యం న సంశయః. 4

4 గృహకర్తయే అవయవమును తాకునో అద్దానినిబట్టి శల్యము లున్నచోటు తెలుసుకొనవలెను. తలను యజమానుడు స్పృశించిన యెడల 8 తాళములలోతున నిస్సంశయముగా శల్యములున్నవని యెరుగవలెను.

నాసికాస్పర్శనేకర్తుర్వాస్తో శ్శల్యం తదల్పకం
స్థితం వినిశ్చితమ్ బ్రూయాత్తల్లక్షణ మథోచ్యతే. 5

5 నాశిక (ముక్కు)ను స్పృశించినచో అల్పములగు శల్యములుండు నని తెలియవలెను. ఆయాలక్షణముల నిక జెప్పుచున్నాడు.

శిరసస్స్పర్శనే వాస్తోస్సార్థహస్తాదధఃస్థితం
మాత్రికంతుకరత్రేణ ముఖస్పర్శేతిదేహినః. 6

6 శిరఃస్పర్శనముచేసినచో వాస్తుభూమిలో $1\frac{1}{2}$ హస్తముల దిగువను శల్యములుండును. ముఖము స్పృశించినచో కరత్రయ ప్రమాణము నవమాత్రిక ముండును.

వాజిదంతం మహాశల్య ముద్ధరేద్వాస్తు తంత్రవిత్
కరస్పర్శే కరేవాస్తోః ఖడ్గాంగేచకరాధధః. 7

7 చేతితో చేతిని స్పృశించినచో వాస్తుపురుషుని కరమునందు గుఱ్ఱపుదంతములుండునని వాస్తుశాస్త్రజ్ఞుడు తెలుసుకొనవలెను. ఆదంతములు చేతెడులోతునం దుండును.

అథాపరమపిజ్ఞానం కథయామి సమాసతః
షడ్గుణీకృతసూత్రేణ శోధయేద్ధరణీతలే. 8

8 యిటుపైన యికనొకవిషయముగూడ సంగ్రహముగా చెప్పెద వినుము. షడ్గుణీకృత సూత్రమునుబట్టి భూమిని శోధించవలెను. అదెట్లనగా ?

సుధృతే సమయే తస్మిన్ సూత్రకేనాపిలంఘితం
తదస్థితత్రిజానీయాత్పురుషస్య ప్రమాణతః. 9

9 సూత్రమును ప్రసరించినపుడు అసూత్రమును యేజంతువు దాటునో అచ్చోట పురుషప్రమాణమునందు ఆజంతువుయొక్క శల్యము లుండునని తెలుసుకొనవలెను.

ఆసన్నోద్భశ్యతే యస్మాద్దిశం శల్యం సమాదిశేత్
తస్యామేవతదస్థీని సప్తత్యంగుళ మానతః. 10

10 ఆసక్తితో యేవైపునకు కర్తచూచునో ఆదిక్కునందు 70 అంగుళములలోతున శల్యములు కలవని వాస్తునేత్త తెలుసుకొనవలెను.

సూత్రితే సమయేయత్ర ఆసకో పరిసంస్థితః
తదస్థితత్ర జానీయాత్ క్షితౌతస్మిన్నసంశయః 11

11 సూత్రముబట్టునపుడు ఎచ్చట ఆసనముపై భాగమునందు ఎయ్యదియుండునో ఆజంతువుయొక్క ఎముకలు అచ్చట కలవని నిస్సంశయముగా వాస్తుశాస్త్రవేత్త తత్క్షణమే గ్రహింపవలెను.

నవకోష్టకృతీ భూమిభాగేప్రాజ్యాదితో లిఖేత్
అకచటతపయశ సమాపయాన్ హపయాన్ క్రమాద్వర్ణాని మానిచ

ప్రశ్నవశమున శల్య నిరూపణము,

ప్రారంభస్యా ద్యదిప్రాచ్యాం నరశల్యం తథా భవేత్
సార్ధహస్తప్రమాణే నతచ్చమానుష్య మృత్యవే 13
అగ్నేర్దిశిచకః ప్రశ్నే నరశల్యం కరద్వయోః
రాజదండోభవేతస్మిన్ భయంచైవ ప్రవర్తతే 14
యామ్యాందిశిక్షతి ప్రశ్నే నరశల్యమథో భవేత్
తద్గృహస్వామినో మృత్యుంకరోత్యాకటి సంస్థితే 15
నైఋత్యాందిశితః ప్రశ్నే సార్ధహస్తా దధస్తవే
శునోస్థిజాయతే తత్రడింభానాం జనయేన్మృతిం 16
ప్రశ్నేచ పశ్చిమాయాంతు శివశల్యం ప్రజాయతే
సార్ధహస్తే ప్రణసాయనసదనం స్వామినః పునః 17

వాయవ్యాం దిశితోప్రశ్నే నరాణాం వాచతుష్కరే
శల్యం సముద్ధరేద్ధీమాన్ కరోతి మిత్రనాశనమ్ 18
ఉత్తరస్యాం దిశప్రశ్నే గర్ధభాస్థి నసంశయః
సార్ధహస్త చతుష్కేచ పశునాచాయ తద్భవేత్ 19
ఈశానాదిశియః ప్రశ్నో గోశల్యం సార్థహస్తతః
తచ్ఛగోధననాసాయ జాయతే గృహమేధినః 20
మధ్యకోష్ఠేచయః ప్రశ్నోవక్షో మాత్రాదధస్తథా
కేశాః కపాలమధ్యాస్థి భస్మలోహేచ మృత్యునే 21

12—21 నవకోష్టములుగా చేయబడిన భూమియందు ప్రాగాది దిక్కులను అకచటతపయశహ లను వర్ణములను వరుసగా లిఖించు వలెను. పిదపగృహయజమానుడు అష్టములలో నొకయక్షరము స్పృశి యనటులచేసి అతడు స్పృశించు అక్షరమును బట్టి శల్యస్థానము తెలుసు కొనవలెను.

| ఈ | తూ | ఆ | |
|---|---|---|---|
| ఉ: శ | అ | క | ద |
| య | హ | చ | క్షి |
| ప | త | ట | |
| వా | పశ్చి | నై | |

అకారము స్పృశించినతూర్పుదిశను, ఒకటిన్నరహస్తములలోతున నర శల్యములు కలవని తెలుసుకొనవలెను. యట్లే సర్వత్రగ్రాహ్యము. మరి యును తూర్పుదిశను దిరిగిగాని, ప్రశ్నాద్యక్షరము అకారముగాగాని ప్రశ్నించినవో నిటులనే ఫలముల చెప్పవలయును. ఆగ్నేయదిశను, కకా రము ప్రశ్నాక్షరముగను ప్రశ్నించిన నరశల్యములు రెండు చేతుల లోతున కలవని చెప్పవలెను. వానివలన రాజదండము భయముకల్గును. దక్షిణ దిక్కునందు ప్రశ్నమయ్యేనేని నరశల్యము జంఘోప్రమాణము

నకు క్రింద కలదని చెప్పవలెను. దాని చేగృహయజమానునకు మృతి కల్గును. నైరుతిదిశను 'త' కారముచే ప్రశ్నించిన 1 1/2 హస్తముల లోతున కుక్కయెముకలు కలవనియును అవి బాలకులకు మృత్యుప్రద ములనియు తెలియవలెను. పశ్చిమదిక్కున ప్రశ్నమయ్యేనేని శివశల్య ములు 1 1/2 హస్తముల లోతున కలవనియు అందువలనగృహస్వామికి పదేపదే ప్రవాసముకల్గునని తెలియవలెను. వాయువ్యదిశను ప్రశ్న మయ్యేనేని 4 హస్తముల లోతున మాత్రనాశనములగు శల్యమున్నదని తెలిసి వానిని తీయవలెను. ఉత్తరదిక్కున ప్రశ్నమయ్యేనేని 4 1/2 హస్తములలోతున గార్ధభముయొక్క అస్థులు కలవని తెలియవలెను. ఈశాన్యమున ప్రశ్నమైన 1 1/2 హస్తములలోతున గోశల్యములున్న వని తెలియవలెను. వానిచే గోధన నాశముకల్గును. మధ్యమమునందు ప్రశ్నించిన వక్షోమాత్రమున మనుష్యకపాలము కేశములు భస్మసంచయ ముకలవని చెప్పవలెను. వానివలన మృత్యువుకలుగును.

### మంత్రాశ్చ

హ్రీంకూష్మాండికె మారిమమహృదయే కథయకథయ హ్రీఃస్వాహా
ఏకవింశతివారమనేన మంత్రేణాభిమంత్ర్యప్రశ్నమానయేత్. 22

అత్రదిశః సూర్యోదయాద్గణనీయాః జలాంతప్రస్తరాంతంవా
పురుషాంత మదాపివా । క్షేత్రంసంశోధ్యచోద్ధృత్యశల్యం
సదనమారభేత్ । శల్యానేకవిధాః ప్రోక్తాః
ధాతుకాష్ఠాస్థి సంభవాః 23

తాన్పరీక్షప్రకర్తవ్యో గృహారంభోద్విజోత్తమ
యథానజ్ఞాయతే శల్యంగృహారంభణకర్మణి. 24

### శల్యోద్ధారవిధి.

ఫలపాకేనశల్యం తత్ జ్ఞాతవ్యం కర్మవేదభిః
సశల్యేవాస్తుసదనే పూర్వేందుస్స్వప్నదర్శనం. 25

హానిర్వారోగమతుంధన నాశ స్తథై వచ
అన్యానివాస్తుశల్యాని కథయామి సమాసతః 26
సప్తాహద్వాసితే రాత్రేగేర్వా గోష్ఠేతలంధః
రోదంతేవారుణాశ్వా వాశ్వానోవాగృహమూర్ధని. 27
నన్యోనాప్రవిశేద్యస్యనిర్విశం కోదవామృగః
శ్యేనోవాథకపో తోవావ్యాఘ్రోగోమాయువాతథా. 28
గృధ్రోవాప్యథవాకృష్ణో సర్పోవాథసుకోపివా
నరాస్థేనిగృహాంతశ్చ చాంశులోవాధకారణాత్. 29
వజ్రదూషితంయచ్ఛయచ్ఛ వాదాగ్నదూషితమ్
యక్షోవారాక్షసోవాపిశాచో వా తథైవచ. 30
కాకోవాతాడ్యతే రాత్రౌభూతోవాపిగృహేథవా
కలహించదివారాత్రౌయోషితాం యుద్ధమేవచ. 31
తతాపిశల్యం జానీయాద్యేచాన్యే గృహదోషకాః
కాష్ఠేపిశల్యంజానీయాద్బాదూనాంవ్యత్యాగయేతథా. 32

**22-32** 'హ్రీంకూష్మాండీ' అనుమంత్రమును 21 మారులు పఠించి పిదవ ప్రశ్నము చెప్పవలెను. దిశలుసూర్యోదయమునుండి గణించవలెను.

భూమిజలాంతముగాని, ప్రస్తరాంతముగాని లేక పురుషప్రమాణముగాని శోధించి, శల్యములదీసి గృహారంభముచేయవలెను. శల్యములు ధాతు, కాష్ఠ, అస్థిసంభవములగు భేదములు కల్గియుండును. గృహారాభకాలమున శల్యముల పరిశీలింపవలెను. శల్యములున్న గృహమున దుస్స్వప్నములు కల్గును. ధననాశము, రోగము, హాని, కల్గును. శ్యానము, గోమాయువు కపోతము వ్యాఘ్రము సర్పము ప్రవేశించిన నరశల్యములుండునని తెలియవలెను.

వారుణమైనను అశ్వమైనరోదనము చేసినను, గృహముపై కుక్కయెక్కి రోదనము చేసినను వన్యమృగములు ప్రవేశించినను శల్యములుం

డును. మరియును వజ్రదూషితము, వాతాగ్నిదూషితము, యక్షరాక్ష సాక్రాంతము లయిన మానవశల్యములుండును. రాత్రులందు కాకము వచ్చి కొట్టినను, దివారాత్రములు స్త్రీలు కలహించుచున్నను అందు శల్యములుగలవని తెలియవలెను.

గోశల్యేవాన్యపశవ్యేషుశల్యోద్ధారంతతశ్చరేత్
వంశాదీనాంచయచ్ఛల్యం యచ్ఛల్యద్వారమార్గతః. 33
బాహ్యం వేధశ్చయశ్చల్య తద్దోషంచవినాశయేత్
తస్మాదనేకశల్యానాంజ్ఞానం నాస్తితథానరైః. 34

33-34 గోశల్యముగాని యితరశల్యములుగాని ఉండిన శల్యోద్ధారము చేయవలెను. వంశాదిశల్యములు మరియు ద్వారమార్గమునందలి యితరశల్యములు, బాహ్యవేధాశల్యములు అను వానిని చక్కగా యోచించి తెలుసుకొనవలెను. అనేక విధములగు శల్యములున్నందున నరులకు వానివిషయము తెలియదు.

అవశ్యమేవకర్తవ్యంశల్యోద్ధారం హితేప్సుభిః
వాస్తుపూజాచ్చవిధినత్కారయేత్ పూర్వవేదినే. 35
శుదినేశుభనక్షత్రేచంద్రతారాబలాన్వితే
శుద్ధకాలేప్రకర్తవ్యంశల్యోద్ధారం ద్విజోత్తమః. 36

35-36 హితముకోరువారు అవశ్యము శల్యోద్ధారము చేయవలెను. పూర్వదినమున విధ్యుక్తముగా వాస్తుపూజచేయవలెను. శుభదినమున మంచినక్షత్రమున, చంద్రతారాబలముగా యోచించి, ప్రశస్తమగు కాలమందు శల్యోద్ధారము చేయవలెను.

సిలాకార్యాం సమాశ్చక్షణాంహస్తమాత్రాంధృఢాంశుభామ్
చతురస్రాం త్రిభాగేనపండికాభిర్వినిర్మితామ్. 37
తావత్ప్రమాణ మాధారసిలాంకృత్వావిధానవిత్
నందాయామ్మస్తకంప్రోక్తం భద్రాయాందక్షిణంకరమ్. 38

రిక్తానామకరేఖ్రో క్త్వాజయాయాంచరణేతథా
నాభిదేశేతథా పూర్ణాసర్వాంగం వాస్తుపూరుషం. 39
సర్వదేవమయంపుంసాంసర్వేషాంశోభసంభవేత్
తస్మాద్మధ్యప్రదేశేతుశివైకాంస్థాపయేన్నృధః 40

37-40 సమమైనదియు, హస్తప్రమాణము గలదియు, దృఢమైనదియు శుభమైనదియు, 4 కోణములుగలదియు, 3 వ భాగము పండితులచే నిర్మింపబడినదియు నగు శిలను చేయవలెను. విధానము తెలిసిననరుడు అదేప్రమాణమున ఆధారశిలను చేయవలెను. శిరస్సున నందశిలను, దక్షిణవాసమున భద్రశిలను, రిక్తను వామకరిమునను, జయశిలను చరణములను, పూర్ణశిలను, వాస్తునాభియందును ప్రతిష్ఠించవలెను. సర్వదేవమయమగు వాస్తువునందు మధ్యభాగమున నొక శిలను స్థాపించినశుభము కల్గును.

గృహమధ్యేనాభిమాత్రం కృత్వాగర్తంసమాహితః
శిలామధ్యేవిభేద్యంత్రం స్వస్తికాఖ్యంశుభంశుభమ్. 41
ఖనిత్వా స్థపతిస్తస్మిన్ త్రిభాగ్ కారయేన్నృపః
తన్మధ్యే స్వస్తికాకారాకార్యేచ్ఛస్సమాహితః. 42

41-42 గృహమధ్యము నాభిలోతుగల ఒక గర్తము త్రవ్వి శిలామధ్యమున యంత్రము లిఖించి 70 అంగుళముల లోతున నద్దానిని ప్రతిష్ఠింపవలెను. ఆయంత్రము స్వస్తికమనుపేరుగలది. అది శుభములను కలిగించును.

ఈశానాది చతుష్కోణే శిలాం సంపూజ్యవేదవిత్
ఈశానకోణే నందాయాః పూజనంచైవ కారయేత్ 43
ఆగ్నేయకోణే భద్రాణాం నైఋత్యేజయాం తథా
రిక్తావాయవ్యదిక్కోణే పూర్ణాస్వస్తిక మధ్యయః 44

పూర్వతత్పూజయేత్తాంతు క్రమేణైవవిధానవిత్
చతురాశిఫలం కుంభం తామ్రేణోద్భూత దృఢశుభమ్ 45
హస్తమాత్రం భవేద్గర్భశుద్ధం శ్చాశ్చతురంగళం
కఠం రసాంగుళంత స్సహితం వశువక్షసమ్ 46
అష్టాకుంభా బహిఃస్తాప్యాః పూరయేద్భోజనైషధై
దిక్ష్వష్టశుక్రమేణైవ దిక్పాలానాంచ మంత్రకైః 47
తీర్థతోయే నసంపూర్ణ్య తథా పంచనదీజలైః
పంచరత్నైర్యుతం తచ్ఛసఫలైర్బీజపూరకైః 48
కుంకుమంచందనంచైవ కస్తూరీరోజనాతథా
కర్పూరం దేవదారుంచ పద్మాఖ్యం సురచిస్తథా 49
అష్టంగంధంతథాన్యాది గంధాన్యస్మిన్ వినిక్షిపేత్
వృషశృంగోద్భావాసి హానద్భూతథైవ 50
వారాహవారణ రదేలగ్నశ్చాప్త మృదస్తథా
దేవాలయద్వారమృధః పంచగవ్యం సమంత్రతం 51
పంచామృతం తథాఽంచ పంచవార్ణ పంచవాత్వచః
కాషాయాన్ పంచవాతస్మిన్ కలశేతువినిక్షిపేత్ 52

43-52 ఈశానాదిచతుష్కోణములందును శిలలను వేదమంత్రములతో పూజింపవలెను. ఈశానకోణమునందు నందను, ఆగ్నేయమున భద్రను, నైఋతిదిక్కున జయను, వాయువ్యమున రిక్తను పూర్ణను స్వస్తికయంత్రమధ్యమునను పూజింపవలెను. ఈపూజాక్రమము పూర్వోక్తరీతి శాస్త్రానుసారముగా చేయవలయును. చతురాశిఫలమైన కుంభమును, తామ్రముచే దృఢముగా నొనరించి హస్తమాత్రముగా గర్భశుద్ధముచేసి నాల్గుఅంగుళములు గర్భము, 6 అంగుళములు కంఠముగలదానినిగా నొనర్చవలెను. బాహ్యప్రదేశమున 8 కుంభములను పూజింపవలెను. ఆకుంభములలో సర్వౌషధాదులనిడి పూజింపవలెను. ఎనిమిది

కుంభములను అష్టదిక్కులనిడి ఆయాదిక్పాలుని ఆయాదిక్కుంభమునందు ఆవాహనచేసి మంత్రితీర్థములచే కలశముల పూరించవలెను. అందు పంచ నదీజలముల నిడవలెను. పంచరత్నములు, కుంకుమ, చందనము, కస్తూరి గోరోచనము, కర్పూరము, దేవదారు, సురభి అను గంధములును ఇతర గంధములును వేయవలెను. మరియును వృషశృంగము, సింహము, వరాహదంతము, గజదంతము అనువానియందు తగులుకొనియున్న మృత్తు చేతను దేవాలయద్వార మృత్తుచేతను పంచగవ్యములచేతను పంచామృత, పంచపల్లవ, పంచకాషాయాదులచే పూజింపవలెను.

త్రిమధుశ్చతథాసప్తధాన్యాణ్ పారదకంమృతాన్
తత్రావాహ్యగణేశాదీన్ లోకపాలాంస్తథైవచ. 53
వరుణంచద్వారేంస్థాప్యదాయకం ర్నాగనాయకం
ఆవాహ్యవేదమంత్రైశ్చ పూర్వోక్తేన విధానతః. 54
ఆగమోక్తశ్చ మంత్రైశ్చ మంత్రైః పురాణసంభవైః
గాయిత్ర్యాప్తస్యైతేనైన ద్వాహ్యత్వ్యాష్టశతేనవా. 55
త్రీణిపదేతి శతదాతద్విప్రాశోయితివాతథా
అతోదేవాయితితథాదివ్యమంత్రైః శతత్రయం. 56
హుత్వాగ్నివిధిన ద్విప్రాదాస్తుహోమం తతశ్చరేత్
అష్టాదికంతథాహోమం గృహహోమం తథైవచ. 57
గణపత్యాదిమం లోకపాలాదీనా హోమమాచరేత్
దిక్పాలానాంతథాక్షేత్రపాలస్యాపి విశేషతః. 58
దీర్యాంతరిక్షభౌమానాం హోమమంత్రించ కారయేత్
శులగ్నే శుముహూర్తేతు శిలాస్థాపన మాచరేత్. 59

53-59 మూడువిధములగు మధువులను, సప్తధాన్యములను ఆకలశములందు ప్రోక్షింపవలెను. అనంతరము గణేశుని లోకపాలురను, వరుణుని, గృహస్థాప్యదాయక నాయకుని, పూర్వోక్తరీతిని వేదమంత్రము

లచే ఆవాహనచేయవలెను. ఆగమమంత్రములచేగాని, పురాణమంత్రము లచేగాని, గాయిత్రీమంత్రముచే 800 సారులును 800 వ్యాహృతుల చేతను, నూరుమారులు 'త్రీణిపద' అనుమంత్రము చేతను, 'అతోదేవాః' అను మంత్రము చేతను శాస్త్రోక్తప్రకారముగా హోమము చేయ వలెను. యథారీతిని హోమముచేసి గణపతిమొదలుగాగల దిక్పాలురను, దిక్పాలురయొక్క లోకపాలురయొక్క అంతరిక్ష దేవతలయొక్క మంత్ర ములచే హోమము చేయవలెను. ఇట్లొనరించిన శుభముహూర్తమున శిలాస్థాపనము చేయవలెను.

తత్పశ్చిమే మహాదీపం మహాకుంభం శిరోపరి
స్థాపయేత్పూర్వ భాగేచశల్యమంత్రానుదీరయేత్. 60
నందేనందయవాసిష్ఠేవసుభిక్షేహితప్రజే
తిష్ఠాంయస్మిన్ గృహాంతేత్వేన్ సర్వదా శుభదాభవా. 61
భద్రేత్వంచభద్రదాపుంసో రాపశ్యనందినీ
ఆయురారోగ్యమతులం సర్వశల్యాన్నిదారయా. 62
జయేభార్గవదాయాదే ప్రజానాంహితమారః
స్థాపయామత్రదేవిత్వాం సర్వాన్ శల్యాన్నివారయా. 63
రిక్తేత్వం రిక్తదోషఘ్నే సిద్ధితేశుభదేశుభ
సర్వదాసర్వదోషఘ్నే తిష్ఠాస్మిన్నత్రినందినీ 64
అవ్యంగేభాభతేపూర్ణేమూనోరమ్ గిరనస్సుతే
ఇష్టకేత్వంప్రయచ్ఛేష్టం శుభంచగృహేణాంకమ. 65
తామ్రమకుంభంచనః క్షీవ్యశిలాందీపంతథైవచ
గీతనాదిత్రణిర్ఘోషా కృత్వాతపూరయేమ్మృదా. 66

60-66 దానికి పశ్చిమభాగమున మహాదీపంపెట్టవలెను. కుంభోపరి భాగమున మహాకుంభముపెట్టవలెను. పిదపశల్య మంత్రములను పఠించ వలెను. 'నందేనందయవాసిష్ఠే' అను మంత్రము మొదలు ఇష్టకేత్వ

ప్రయచ్ఛేష్ట 'శుభంచగృహిణాంకురు' అను మంత్రమువరకుగల మంత్రములచే నాదభద్రజయరిక్తపూర్ణలను శిలలను స్థాపనచేయవలెను. అనంతరముతామ్రకుంభమునుపెట్టిశిలలను, దీపమునుపెట్టిగీతవాదిత్రనిర్ఘోషములను కలిగించుచు ఆశిలలు మొదలగువానిని మృత్స్నలచే పూజింపవలెను.

హృదికృత్యంసిలాంకుంభం మంత్రానేతాను దరయేత్
వాస్తుపురుషనమస్తేస్తు భూమిశయ్యారతప్రభో. 67
మద్గృహం ధనధాన్యాదిసమృద్ధింకురుసర్వదా
నానా ధనమస్తేస్తుశల్యముద్ధరణేక్షణం. 78
వాస్తురూపోవిశ్వధారప్రజానాంహితమారః
పృథ్వీత్వయా ధృతాలోకాదేవిత్వం విష్ణునాధృతాః 79
త్వంచధారయమాందేవిపవిత్రంకురుసాసనం
గణపత్యాదయో లోకాదేవాదిక్పాలకాస్తథా. 70
సాయుదాస్సగణోపేతాః శుద్ధకుర్వంతుమే గృహం
ఇతిమంత్రాణ్ పఠిత్వాతు దద్యాద్బాహ్యబలింతతః 71
రాక్షసానాం పిశాచానాంగుహ్యకోరగపక్షిణమ్
భూతానాంచతథాయక్షగణానాం గ్రామవాసినామ్. 72

67-72 మరియును హృదయమునందు శిలామంత్రములను కుంభమంత్రములను స్మరింపవలెను. పిమ్మట వాస్తుపురుషుని. 'వాస్తుపురుషనమస్తేస్తు అనుమంత్రము మొదలు 'శుద్ధంకుర్వంతుమేగృహమ్' అనువరకుగలమంత్రము పఠించవలెను. ఈరీతిని మంత్రపఠనము చేసినపిదప బాహ్యబలిని పెట్టవలెను. మరియు రాక్షసులకు యక్షులకు, పిశాచములకు, గృహ్యాకోరగ పక్షులకును, భూతములకు, గ్రామవాసులకును పూర్వోక్తములైన ఆగమమంత్రములచేత బలులను పెట్టవలెను. మరియు ఆబలులు పెట్టునపుడు 'గృహ్ణాంతుబలయస్సర్వేత్ర్పాప్తా శల్యంహారంతుమే' అనుమంత్రమును పఠించి, బలినొసగవలెను.

పూర్వోక్తైరాగమైర్మంత్రైర్విధానేనవిధానవిత్
గృహ్ణాంతుబలయస్సర్వేత్రస్తుశల్యం హరంతుమే
॥ భాష్టకానాంతుజలైస్సగృహంచాభిషించయేత్. 73
భేదత్రియంతథోత్పాతాగ్రహపీడాశ్చదారుణాః
తేసర్వేనాశరూయాంతుశల్యోద్ధారేకృతేగృహే. 74

73, 74 పిమ్మట పూర్వోక్త ఆగమమంత్రవిధానముచేత బలుల నొసగి శల్యోద్ధారముచేయవలెను. 8 కుంభములందలిజలముతోడను గృహమునం దభిషేకము చేయవలయును. ఉత్పాతములు, దారుణమగు గ్రహపీడలు, అన్నియు యిందువలన శాంతించును.

ఆచార్యాచయగాందద్యాత్ఋద్విగ్భ్యోదక్షిణాంతథా.
దానమానేన సంతోష్య దైవజ్ఞం స్థపతిం స్తథా. 75
అన్యాంశ్చవిధివత్పూజ్యదక్షిణాభిఃస్వశక్తితః
దీనాంధకృపణేభ్యో పిలింగిభ్యోపివిశేషతః. 76
గాయకేభ్య స్తథానేభ్యన టేభ్యోదక్షిణాంతతః
దద్యాత్స్వవేశ్మనియథాశక్త్యాపిప్రాంశ్చభోజయేత్. 77
భుంజీతబంధుభిస్సార్థం విహరేచ్చసుఖంతతః
ఏవంయఃకురుతేవిప్రాః శల్యోద్ధారంస్వవేశ్మని
సుఖవాన్ దీర్ఘజీవీస్యాత్పుత్రానేత్రాంశ్చనిందతి. 78

75-78 ఆచార్యునకు గోదానముచేయవలెను. ఋత్విజులకు దక్షిణలు నొసగవలెను. స్థపతిని, దైవజ్ఞులను సంభావించి సంతోషింపజేయవలెను. తదన్యులనుకూడ దక్షిణలనొసగి యథాశక్తి పూజించవలెను. లింగిను లకు, దీనులకు, అంధులకు, బధిరులకు, గాయకులకు, నటులకు, యథా శక్తి దక్షిణనొసగి, బ్రాహ్మణులకు భోజనమిడి బంధుసమేతుడై గృహ యజమాని భుజించి సుఖముగా విహరించవలెను. తనగృహమునం దీవిధ ముగా నెవ్వరు శల్యోద్ధారముచేయుదురో వారు దీర్ఘాయురారోగ్యపుత్ర సుఖముల నొందెదరు.

ఇతి వాస్తుశాస్త్రేశల్యోద్ధార నిర్ణయోనామద్వాదశోఽధ్యాయః.

## గృహాణాంవేధ నిర్ణయః (గృహవేధలు)

అతఃపరంప్రవక్ష్యామిగృహాణా వేధనిర్ణయమ్
అంధకం రుధిరంచైవ కుబ్జం కాణంబధిరకమ్. 1
దిగ్వక్రం చిపిటంచైవ వ్యంగజం మురజంతథా
కుటిలం కుటకంచైవ సుప్తంచశంఖపాలకం. 2
వికటంచతథాకం కంకైకరం షోడశస్మృతమ్
అంధకం ఛిద్రహీనంచ విచ్ఛిద్రం దిశికానకమ్. 3

### గృహవేధలు.

1-3 ఇటుపైని గృహవేధలు చెప్పుచున్నారు. అంధకం రుధిరం కుబ్జం కాణం బధిరకమ్, దిగ్వక్రం చిపిటం వ్యంగజం కుటిలం మురజం కుటకం సుప్తం శంఖపాలకం వికటం కంకరం కైకరం అనునవి పదునారువిధము లగు గృహవేధలు కలవు.

హీనాంగంకుబ్జకంచైవ పృథ్వీద్వారం బధిరకమ్
రంధ్రం విశీర్ణకం దిగ్వక్రం రుధిరంచ విషంగతమ్. 4
తుంగహీనంచ చిపిటం వ్యంగంచానష్టదర్శనమ్
పార్శ్వోన్నతంచ మురజం కుటిలం తాలహీనకమ్. 5
శంఖపాలం జంఘాహీనం దిగ్వక్రం వికటం స్మృతమ్
పార్శ్వహీనంతథాకంక కైకరం హస్తచోన్నతం. 6

4-6 ఛిద్రహీనము అంధకమనియు, విచ్ఛిద్రము దిశికానకమనియు, హీనాంగమైనది కుబ్జమనియును, పృథ్వీద్వారమున్న బధిరకమనియు, విశీర్ణములయినరంధ్రములుగలదిదిగ్వక్రమనియును, విషంగతమైనది రుధిరమనియును, తుంగహీనమైనది చిటమనియును, పార్శ్వోన్నతిగలది మురజమనియును తాలహీనకమైనదియును, జంఘావిలాసమైనది శంఖపాలమనియును, వికటమైనది దిగ్వక్రిమనియును, పార్శ్వహీనమైనది కంకమనియును, హస్తోన్నదికలది కైకరమనియును చెప్పబడును.

ఇత్యేతే అధమాః ప్రోక్తావర్జనీయా ప్రయత్నతః
అంధకేరోగమతులం రుధిరేతి సారజం భయం. 7
కుబ్జేకుష్టానిరోగం స్యాత్కాణేంధిత్వం ప్రజాయతే
పృథ్వీద్వారేసర్వదుఃఖం మరణం వా ప్రజాయతే. 8
దిగ్వక్త్రే గర్భనాశస్స్యా చిపిటే నీచసంగతిః
వ్యంగేచవ్యంగతాన్దైఖం మురజేకుటిలేక్షయః. 9
కుట్టకేభూతదోషస్స్యాత్సుప్తే గృహపతేక్షయః
శంఖపాలేకురూపం స్యాద్వికటే సత్యనాశనం. 10
కంకె శూన్యం కైకరేచస్త్రీహానిః ప్రేక్షతాభవేత్
కులిషేనాహతేదారోర్గృహాంతస్థేమృతిర్భవేత్. 11

7-11 ఇవి అధమములైనవి కావున వీనిని తప్పక విడువవలెను. అంధకమను వేధవలన విశేషరోగమును, రుధిరమువలన అతిసారభయమును, కుబ్జమువలన కుష్ఠురోగమును, రేణమువలన అంధత్వమును, పృథ్వీద్వారమువలన విశేషదుఃఖములుకాని, మరణముగానియును, దిగ్వక్త్రమువలన గర్భనాశమును, చిపిటమువలన నీచసంగతియును, వ్యంగమువలన వ్యంగతయును, దారిద్ర్యమును, మురజమువలన కుటిలత నాశములును, కుట్టకమువలన భూతదోషములును, సుప్తముచే గృహపతికి నాశమును, శంఖపాలమువలన కురూపమును వికటమువలన సంతాననాశనమును కంకమువలన శూన్యతయు కైకరమువలన స్త్రీహాని పరప్రేక్ష్యత్వమును కలుగును. గృహమధ్యమునందలి దారువు కులిశముచేత కొట్టబడెనేని మరణమును కలుగును.

వహ్నిదగ్ధే నిర్ధనత్వ మపత్యాది క్షయోభవేత్
విరూపాజర్జరజీర్ణా అగ్రహీనాద్దదగ్ధితాః 12

12 అగ్నిచే కాల్పబడిన చెట్టు దారిద్ర్యము కలిగించును. మరియు సంతానము లేకుండజేయును. విరూపమైనది. జర్జరమైనది, జీర్ణమైనది, అగ్రహీనమైనది, సగము కాలినది వీనిని విడువలెను.

అంగహీనా ఛిద్రహీనా ఛిద్రయుక్తాశ్చవర్జయేత్
వక్త్రేచ పరపరదేశస్స్యా, చ్ఛుష్కార్థేస్వామినోభయః 13

13 అంగహీనమైనది, ఛిద్రహీనమైనది, చిత్రయుక్తమైనది విడువ వలెను. వక్రమైనది పరదేశవాసము గలుగజేయును. శుష్కార్థమైనది యజమానునకు భీతిని కలిగించును.

వ్యంగేరోగభయం ఘోరం సర్వఛిద్రే మరణం భయమ్
పాషాణాంతర్గతం గేహం శుభం సౌఖ్యవివర్ధనమ్ 14

14 వ్యంగమైన రోగము కల్గును. సర్వఛిద్రమైన మరణము కల్గును. పాషాణాంతర్గతమగు గేహము సుఖసౌఖ్యములకలుగుజేయును.

గేహమధ్యే స్థితం యద్వృక్షసర్వదోషకరం భవేత్
విస్తీర్ణమానం యద్గేహం తదూర్ధ్వం పరికీర్తితమ్ 15

15 గృహమధ్యమునందు వృక్షమున్న సర్వదోషములును కల్గును. గృహవిస్తీర్ణమెంతయో అంతటిఎత్తు కలిగియుండవలెను.

శేషాశ్చైవ త్రిభాగంతు వద్గృహంచోత్తమంస్మృతం
తుంగమూనాధికం రోగభయం కరోతి విస్మృతం 16

16 గృహోన్నతిగర్భమున 3/4గా నున్నచో సర్వగృహము ఉత్తమమైనది. ఎత్తు హెచ్చుగానున్నగాని తక్కువగానున్నగాని రోగభయమును కలుగచేయును.

త్రికోణన్నిధనం శీఘ్రం గృహం దీర్ఘన్నిరర్థకమ్
అథాన్యాం దశవేధాంశ్చ కథయామి బహిఃస్థితాన్ 17

17 త్రికోణాకారమైన గృహము మరణము శీఘ్రముగా కలిగించును. నాతిదీర్ఘమైనచో నిరర్థకమగును.

## ద శ వి ధ బ హి ర్వే ధ ము.

కోణదృక్ ఛిద్రదృక్ ఛాయాబుజువంశాగ్ర భూమికాః
సంఘాత దంతదోషైశ్చైవ భేదాశ్చదశధాస్మృతాః 18

యిటుపై దశవిధ బహిర్వేధులనుగురించి చెప్పెదను.

18 1 కోణ 2 దృక్ 3 ఛిద్ర-దృక్ 4 ఛాయ 5 ఋజు 6 వంశ 7 అక్ష 8 భూమిక 9 సంఘాత్రము 10 దంతము) అని వేధలు పదివిధములు.

కోణాగ్రేవాన్యగేహేచ, కోణాత్కోణాంతరం పునః
తథాగృహార్ధం సంలగ్నం కోణన్నశుభదం స్మృతమ్ 19

19 ఇతరులయింటియొక్క కోణము ఎదురుగానున్నగాని, కోణమునకు సమ్ముఖమున మరియొకకోణముగాని యున్నను, లేక ఒకగృహమునకు అర్ధసంలగ్నమగు అన్యగృహకోణమున్నగాని శుభప్రదముకానేరదు.

కోణవేధేభవేద్వ్యాధిర్ధననాశోపిదినిగ్రహం
ఏకం ప్రధానద్వారం స్యాభిముఖేఽన్యత్ప్రిధానకమ్ 20
ద్వారం గృహోచ్చద్విగుణంతాదృగ్వేధం ప్రచక్షతే
దృష్టివేధే భవేన్నాశో ధనస్యమరణం ధృవం 21

20-21 దీనిని కోణవేధమనెదరు. దీనివలన వ్యాధి, ధననాశము, శత్రుత్వము, కల్గును. ఒకగృహముయొక్క ముఖద్వారమున కెదురుగా మరియొకయింటి ముఖద్వారమున్నచో, నయ్యాని గృహోన్నతికి ద్విగుణ పరిమితినిమించని దూరమందున్న యెడల అద్దానిని దృగ్వేధమనెదరు. దృగ్వేధవలన ధననాశమును మరణమును కలుగును.

సమక్షుద్రంక్షుద్రవేధే పశుహానికరం పరం
ద్వితీయే తృతీయే యామేఛ్ఛాయాత్రపతే ద్గృహే 22
చ్ఛాయావేధంతు యద్గేహం రోగదం పశుహానిదః
అదాపూర్వోత్తరం పంక్తిః పృష్ఠదక్షిణపశ్చిమేణ 23

22-23 సమక్షుద్రమైనది క్షుద్రవేధమనబడును. (అనగా సమానహీనోన్నతములగు గృహములకు క్షుద్రవేధకల్గును. క్షుద్రగృహముచే వేధింపబడుటయని అర్థము) దీనివలన పశుహాని కల్గును. ఏగృహమున

రెండవయామమునగాని మూడవయామమునగాని అన్యగృహచ్ఛాయ పడునో అద్దానికి ఛాయావేధ కల్గును. ఛాయావేధనవలన రోగము, పశుహాని సంభవించును.

వా స్వంతరేభి త్తిసమం శుభదం తత్ప్రకీర్తితం
విషమేదోషు హాళమృజువేధం ప్రజాపతే. 24

24 ప్రథమమున పూర్వోత్తరపంక్తులుగను, పిదప దక్షిణపశ్చిమపంక్తులుగను నిర్మింపబడు గృహములకు వాస్వంతర్గతములగు భత్తిసామ్యమున్న శుభప్రదము. లేకున్న మిగుల దోషము. అద్దానినే ఋజువేధమనెదరు.

ఋజువేధేమహాత్రాసోజాయతే నాత్రసంశయః
వంశాగ్రేచాన్యవంశస్స్యా దగ్రేవాభిత్తిబాహ్యగాః. 25

25 ఋజువేధమువలన మహాత్రాస కల్గుననుట నిస్సంశయము. ఒక యింటియొక్క వెదురుకొన మరియొకయింటి వెదురుకొన గోడల బయటనుండివచ్చి వేధించినచోనది వంశవేధయగును. అట్టివేధగల గృహమునందు వసించువారి వంశమునకు హాని కలుగును.

తద్వంశేవేధయోర్ద్వేహాం వంశహానిః ప్రజాయతే
ఊక్షయోర్యత్ర సంయో గోయూపాగ్రేషు ప్రజాయతే. 26

26 యూపాగ్రమునందు ఉక్షా (భుజ) సంయోగ మెచటనగునో దానికి అక్షవేధమనిపేరు. అక్షవేధమువలన కలహము, నాశనము కలుగును.

అక్షవేధం విజానీయాద్వినాశం కలహంభవేత్
పూర్వోత్తరేవాస్తు భూమౌ విపరీతే ధనిమ్నకా. 27

27 ఏగృహమునకు వాస్తుభూమి పూర్వోత్తరదిక్కుల విపరీతముగా నిమ్నమైయుండునో, అద్దానిని ఉచ్ఛవేధ మనెదరు. దానిచే అశుభము కలుగును.

ఉచ్ఛ్రవేదోభ వేన్మ్యానం తద్వేధేన శుభప్రదం
ద్వయోర్గేహాంతరగతం గృహాంతచ్ఛుభదాయకం. 28

28 రెండుగృహాములకు అంతర్గతమగుయిల్లు శుభప్రదమైనది. అది గృహోచ్ఛ్రమునకు అర్థభాగదూరమునం దుండవలెను. మరియు నదిపారాగ్రస్థితముగా నుండిన శుభము.

గృహోచ్చాదర్ధసంలగ్నే తథాపారాగ్రసంస్థితం
సంఘాతమేళనం యత్రగేహయోర్భిత్తిరేకతః. 29
విధివశ్యం శీఘ్రమేవమరణం స్వామినోర్ద్వయోః

29 ఏకభిత్తిచే రెండుగృహములు నిర్మింపబడినచో (అనగా రెండిండ్లకు ఒకేగోడ సామాన్యమైనచో) నది సంఘాతమనెడి వేధయగును. దానిచే రెండిండ్ల యజమానులును శీఘ్రముగా విధివశమున మృతి నొందెదరు.

పర్వతాన్నిసృతంచాశ్మదంతవద్భిత్తి సన్ముఖా, 30
తద్దంతవేధ మిత్యాహుః శోకంరోగంకరోతితత్. 31

30, 31 దంతవేధమువలన శోకరోగములు కలుగును. దంతవేధ మనగా పర్వతమునుండి దంతములవలె నిస్సృతములగు రాళ్ళుయుండి గోడకు సమ్ముఖముగానున్నచో దానిని దంతవేధ మనెదరు. దానివలన శోకరోగములు కల్గును.

అధిత్యకాసుయద్గేహం యద్గేహం పర్వతాదధః
యద్గేహంచాశ్మసంలగ్నంఘోరం పాషాణసంయుతం. 32
ధారాగ్రం సంస్థితం వాపిసంలగ్నాంతరపర్వతే
నదీతీరస్థితం వాపిశృంగాంతరగతంతథా. 33
భిత్తిభిన్నంతుయద్గేహం సదాజలసమీపగం
మనస్తంద్వారశబ్దార్థం కాకోలూకనివాసితమ్. 33

కపాటచ్ఛిద్రహీనంచరాత్రౌచ శశనాదితమ్ 34
స్థూల సర్పనివాసంచయత్రవజ్రాగ్ని దూషితమ్
జలస్రావాన్వితం భీరుకుబ్జం కాణం బధీరకం 35
యచ్చోపఘాతానిభవం బ్రహ్మహత్యాన్వితం తథా
శాలావిహీనం యచ్చాపి శిఖాహీనం తథైవచ 36
భిత్తిబాహ్యగతైర్దారుకాష్ఠై రుధిర సంయుతం
కృతంకంటికి సంయుక్తం చతుష్కోణే తథైవచ 37
శ్మశానదూషితం యచ్చయచ్చ చైత్యనిషితం
వాసహీనం తథామ్లేచ్ఛం చాండాలైశ్చాప్యధివాసితం 38
వివరాంతర్గతం వాప్యశ్చగోధాధివాసితం
తద్గృహేన వశేత్కర్తా వసన్నపినజీవతి 39

32-39 మిగుల నధికమైనగృహమును, పర్వతమునకు క్రిందుగానుండు గృహమును, అశ్మసంలగ్నమగు గృహమును, ఘోరమగునట్టియిల్లును, పాషాణసంయుత గృహమును, ధారాగ్రమున నదీతీరమందును, శృంగార తీరమునందును, ఉన్నట్టియు గృహములును భిత్తిభిన్నమగు గృహమును, జలసమీపమందలి యింద్లు ద్వారముశబ్దముచేయుఇండ్లు, కాకోలూక నివాసితగృహములును, కవాటము హీనముగాను ఛిద్రముగానుయుండు గృహములును, రాత్రులందు శశకము శబ్దముచేయు ఇండ్లును, సర్ప వాసితము, వజ్రదూషితము (పిడుగుపడినది) అగ్నిదూషితము (కాలినది) జలస్రావముకల గృహమును కుబ్జము కాణము బధిరములగు గృహములును, ఉపఘాతానిభము బ్రహ్మహత్యాన్వితమునగు గృహములును, శిఖాహీనము—శాలాహీనమునగు గృహములును, భిత్తిబాహ్యగతకాష్ఠములగు యిండ్లు రుధిరగృహములు, శ్మశానదూషిత మ్లేచ్ఛచండాలాది వాసిత, గోధాదివాసితములగు యిండ్లు, వివరాంతర్గతములగు యిండ్లు,

యిత్యాదులు వాసయోగ్యతములుకావు. అందు నివసింపరాదు. నివ సించిన గృహపతికి మరణము కల్గును.

తస్మాత్సర్వప్రయత్నేన వర్జయేన్మతిమాన్నరః
అన్యవేస్మస్థితం దారూన్నైశాన్యస్మిన్ ప్రయోజయేత్ 40

40 బుద్ధిమంతుడు పైన చెప్పిన వాసయోగ్యములు కాని గృహము లను ప్రయత్నించి తెలుసుకొని విడువవలెను.

నాగృహంకారయేద్ధీమాన్ పురాణైర్నచదారుభిః
కుర్వన్నాప్నోతి మరణం సంపదాం నాశమేవచ 41

41 పాతవగు దారువులతో యిల్లుకట్టరాదు. కట్టినచో సంపన్నాశ నము, మరణముకల్గును. జీర్ణగృహమునకైనను నూతనగృహమునకు పాతకలప కూడదు.

జీర్ణేతు నూతనం శస్తన్నోజీర్ణం నూతనేశుభం
పూర్వోత్తరే నీచగతా ఉచ్ఛ్రస్థా దక్షిణాపరే 42

42 పూర్వోత్తరదిక్కుల పల్లమైనట్టియు, దక్షిణ పశ్చిమముల మెరక మైనట్టియు స్థలము గృహనిర్మాణమునకు శ్రేష్ఠమైనది.

తిర్యగ్గతాస్సర్వదశాగేపీడావగృహాః
దక్షిణేయోజనముచ్ఛం పశ్చిమేచార్థయోజనం 43
దర్ధముత్తరేచైవతస్యార్థంపూర్వకేస్మృతమ్
యేతద్వేధస్య ప్రమాణాంచ గృహాణాంకథితంద్విజాః 44

43-44 తిర్యగ్గతమగు దిక్కులచే గృహము సర్వదిగ్భాగములందును పీడకరమైనది. దక్షిణమునందు యోజనము, పశ్చిమమునందర్ధయోజ నము, తదర్థము పూర్వదిక్కున వేధలని యెరుగవలెను. ఇట్టివేధలు రాజ గృహములకుచాల నిందితములు.

విశేషేణద్విజాతీనాం ప్రమాణంకథయామ్యతః
పూర్వోత్తరేనీచ భాగాశతపాదాన్వితంతథా 45

45 ద్విజులకు ప్రమాణము చెప్పెద వినుడు. పూర్వోత్తరములందు కనీసము శతపాదాన్విత దూరమునగాని నివాసముకూడదు. దక్షిణ పశ్చిమములందు 250 దండములు దూరముండవలెను. ఊర్ధ్వభూతుడగు పురుషుడు గేహమునుండి గేహాంతరమును చూడరాదు. దక్షిణదిగ్గతము నుండి చూచినచో వేధమగును. ఉచ్చస్థమైనను నీచస్థమైనను యామ్య గృహము కూడదు. ఆయుః పుత్రకళత్రాదులు అచట నశించునుగాని వృద్ధినొందవు. గృహము పూర్వోత్తరములు నీచమైనను, జలసమీపము నందున్నను, మధ్యభూమి దోషయుత దృష్టిపథమునందున్నందున దోషము కానేరదు. పూర్వదిక్కు యిరువదిరెండుదండములు దూరము విడువ వలెను.

దండానాం పశ్చిమే యామ్యే ద్విశతం సార్థసంయుతమ్
ఊర్ధ్వభూతః పుమాన్యస్య గేహే గేహాంతరం యది 46
దక్షిణస్థం ప్రపశ్యేతత ద్వేధంచ వినిర్దిశేత్
ఉచ్చస్థో ప్యథనీచస్థః సదాయామ్యగృహాంత్యజేత్. 47
ఆయుఃపుత్రఃకళాత్రాణియత్ర శీఘ్రంనసశ్యతి
పూర్వోత్తరేగృహేనిచే భవేదాగాజలాంతికే.
మధ్యభూమిర్నదోషాయయావదృష్టిపదేనయోః
తుంగస్థేపూర్వదిగ్భాగే దండాణ్ వింశతిసంయుతాన్. 49
నచాన్యజాతీయ్యా నరోన్నృపసద్మేవసేన్నరః
సౌమ్యభాగేతదా త్రింశచ్చత్వారింశచ్చపశ్చిమే 50
యామ్యేపంచాశతు సంఖ్యానీ దండానినీచ సంస్థితః
ప్రాసాదవీథీచశాథాగృహంచ ఆగ్నేయ వాయువ్యతథాశరక్షే
త్రికోణవేధః కథితః క్రమేణసుతార్థినా తత్రవివర్జనీయః. 51

46-51 రాజులయింట్లలో యితరజాతులవారు నివసించరాదు. ఉత్త రమున 30, పశ్చిమమున 40, దక్షిణమున 50 దండములు కలిగియుండ

వలెను. మరియును, ప్రాసాదవీధియును, గృహమును ఆగ్నేయవాయవ్య దిక్కులందుండెనేని త్రికోణవేధయగును. అయ్యది వంశవృద్ధికోరువారు విడువవలెను.

ఆగ్నేయం దృష్టితో వేధంవాయయా ద్విగుణభూమిషు
నైఋత్యేదృక్పథం యావతు ఈశాన్యే త్రిగుణం గృహాత్ 52

52 ఆగ్నేయమున దృష్టిమాత్రమున వేధకల్గును. వాయువ్యమున భూమిద్విగుణమైయుండవలెను. నైరుతిదిశ దృగ్గతముగా నుండవలెను. ఈశాన్యమున త్రిగుణపరిమితి కలిగియుండవలెను. ఇది నృపాదివర్ణముల వారికి వర్ణానుక్రమముగాకల్గియుండవలెను.

యేతన్మృణాం కధితం వర్ణానామనుపూర్వశః
పూర్వాశాదిక్రమేణైవ బ్రాహ్మణాదిక్రమేణచ
పంచాశద్ధనుపాన్నచైర్విధేయం ద్విజమందిరాత్
తథాసౌమ్యజనీచోదండాః సప్తతి సమ్మితాన్ 53
జలాశాసంస్థితోపుచ్ఛేప్రాంతదండాన్ హరేత్పురాత్
యామ్యేచ్ఛతోహరేద్గేహం దండాః వింశతిసమ్మితాః 54

53, 54 పూర్వాదిదిక్కులు క్రమముగా బ్రాహ్మణాదిజాతులకు యేబదిధనువులు (బారలు) దూరమున కవ్వలనివాస్తము విధింపబడ వలెను. అంతకు లోగాకూడదు. యిట్లనే సౌమ్యజనులకు 70 దండ ములదూరములోపున గృహములుండరాదు. పశ్చిమోన్నతగృహము కొలదిదూరముహరించును. యామ్యోచ్ఛ్రతమగుగృహము యిరువదిదం ములహరించును.

శూద్రాణాం పురాదిలక్షణం—శూద్రపురలక్షణం.

శూద్రాణాంతు సమాసేనాకథయామి పురాత్పురామ్
దశదండానిపర్యంతం ప్రయత్నే పూర్వనీచగమ్ 55

ఉత్తరేద్వాదశం దండం నీచస్థానస్థితస్యతు
పశ్చిమేత్రింశద్దండాని యదిచేదుచ్చభూమిషు 56
దక్షిణే శతదండాని గృహాణి పరివర్జయేత్
నైపరీత్యే పాదహీనాన్ దండాన్ సంత్యజబుద్ధిమాన్ 57

శూద్రాదుల పురలక్షణం—

55-57 పల్లమగు తూర్పుదిక్కున 10 దండములమేరను, ఉత్తరమున 12 దండములమేరను, పశ్చిమమున 30 దండములమేరను (ఉన్నతమగు భూమియైనచో) దక్షిణమున 100 దండములదూరమును విడిచిపెట్టవలెను. యిట్లుసాధ్యముకానిచో యందు త్రిభాగ 3/4 పరిమితమగుదూరమున నైనను విడువవలెను.

శతందండాని పర్యంతం పీడ్యతే పురవాసినామ్
సమభూమిషుసంత్యాజ్యో వేధోయం ద్విజపుంగవైః. 58

58 నూరుదండముల పర్యంతము పురవాసులకు పీడాకరము. సమభూములందుగూడ వేధలను యోజింపవలెను.

దక్షిణేంతోదిగ్విషయేభవనస్థేనక్షయో అంగనాదోషాః
సుతమరణం ప్రేక్షత్వేభవతి సదాతత్రవాసినాంపుంసాం. 59
గృహాంఽగృహార్థంచ తథాచతుర్థిభావోభవేద్దిగ్విషయో స్థితోవా
ఊర్ధ్వేచనీచే యమదిక్స్థితస్యగేహంచచాగ్రే ప్రభవేచ్చదోషాః. 60

59-60 దక్షిణ దిగంతమున భవనము ధననాశనము అంగనాహాని కలిగించును. మరియు నచట నివసించు వారికి సుతమరణము ప్రేక్ష్యత్వము కల్గును. గృహము గృహార్థమగుభూమి దక్షిణదిక్కున ఊర్ధ్వమున గాని నశాన్యముగాగాని క్రొనముగాని యున్నచో దోషములు కలిగించును.

అమావాస్యోద్భవాకన్యాపిత్రృహా యోగతః స్మృతః
తథాయామ్యగృహం త్యాజ్యం నరేణభూతిమిచ్ఛతా. 61

61 అమావాస్యనాడు జనించిన కన్యయు సుతుడును యోగతః ఎట్లు పితృహానికరులో, అట్లే శుభముకోరు నరుడు యామ్యగృహమును వర్జింపవలెను.

తత్రకేశీచలంబోష్ఠీ పింగాక్షీకృష్ణతాలుకా
భర్తారంహంతిసాక్షిప్రం తథాయామ్యగృహోత్పురం. 62

62 ఎర్రని కేశములును, లంబములగు పెదవులు పింగళవర్ణముగల నేత్రములు, కృష్ణతాలువులు గలస్త్రీ ఎట్లు భర్తనుచంపునో అట్లే యామ్యగృహము పురమును ధ్వంసము చేయును.

అలస్యేన యథాదేహం కుపుత్రేణయథాకులః
దరిద్రేణయదాజన్మయథాయామ్యద్గృహోత్పురం. 63

63 కుపుత్రునినేకులము, వ్యాధిచే శరీరము, దరిద్రముచే జన్మ, యామ్యగృహముచే పురమును చెడును.

ఉదీచీం విన్యసేదాదౌపశ్చాద్యామ్యాంతు విన్యసేత్
తద్గృహంవిద్యతే తత్రపుత్రదారాది నాశనం. 64

64 ప్రథమమున ఉత్తరమున, పిదప దక్షిణమున గృహము నిర్మించి నచో పుత్రదారాది నాశనముకల్గును.

ఈశానేవిన్యసేచ్ఛాగంనాచ్ఛాగః సింహభక్షకః
ఆగ్నేయస్థం, గృహకాకం, వాయువ్యస్థంచశ్వానకమ్. 65
కాకంచభక్షయేదాదౌ పశ్చాన్నైఋత్యదిక్కృతం
చ్ఛాగసదృశంఈశానే సింహనామ్నాతునైఋతే. 66
సింహోభక్షయతేస్యే ననంకాకఃశ్వైకభక్షకః
ఆగ్నేయాదిక్రమేణైవ అంత్యజావర్ణసంకరాః. 67
జ్ఞాతిభ్రష్టాశ్చవిదిక్ స్థానైవదోషదాః
వైపరీత్యేనవేధః స్యాత్తద్గృహేణాంపరోధతః. 68

ఉత్తరేద్విగుణాభూమిః సమాభూమిశ్చపూర్వకే
పశ్చిమేత్రిగుణాభూమిః క్రోశమేకంతుదక్షిణే. 69
మేఖలాసంస్థితంగేహం ద్వారంస్యాభిముఖం చయత్
తద్గృహంనశుభంప్రోక్తం యదిసౌమ్యేత్తరేస్థితం. 70
దశహస్తామేఖలాస్యాచ్చతుస్థాంశ్యేనవాగృహాత్
నగరాద్ద్విగుణాభూమిః పరిత్యాజ్యాశుభేప్సునా. 71
నగరంకారయేచ్చాన్యత్రత్రవేధంవినిర్దిశేత్
యస్మిన్ మార్గేజనాస్సర్వేమృతాయాంతిపితృక్షయం. 72

65-72 ఈశాన్యమున భాగముంచవలెను. భాగము సింహభక్షకముగాదు. ఆగ్నేయమున కాకమును, వాయువ్యమున శ్వానమును చేయవలెను. ముందుగా కాకము భక్షింపవలెను. అనంతరము నైరుతిదిక్కృతమగును. నైరుతిని సింహము నిడవలెను. సింహము శ్వానమును భక్షించును. కాకమును శ్వేనము భక్షించును. ఆగ్నేయాదిక్రమమున అంత్యజాతులు వర్ణసంకరములు, జాతిభ్రష్టులు మొదలగువారలకు విదిక్కులందు గృహముల నిర్మింపవలెను. విపరీతముగాచేసిన వేధకలుగును. ఉత్తరమున నొకభాగము తత్తుల్యము. తూర్పున, పశ్చిమమున త్రిగుణము దక్షిణమున క్రోశముపై మేఖలయనబడును. మేఖలా ప్రమాణము దశహస్తములు. నగరముచుట్టున ద్విగుణభూమియు, శుభముకోరువారు విడువవలెను. ఇతరస్థానములందు నగరనిర్మాణము చేయవలెను. మృతజనులను తీసుకొనిపోవుమార్గమున గృహనిర్మాణముకూడదు.

మార్గఃసపవవిజ్ఞేయః శేషాదేశాంతరం ప్రతి
గృహభిత్తిషుయేలగ్నాతే గృహాగృహిణాంసధా. 73
భయదాపుత్రసంతాపకారవేస్త్రత్రకారయేత్
యధాయామ్యం తధావాయం యధావాయం తధావుదక్. 74
యధావుదక్ తధాపూర్వం ఫలం సామ్యం ప్రకీర్తితం
ఆకర్షయేద్యధా చాపమారుహ్యాభవనం నరః. 75

విలోకయతిబాణేన లక్షన త్తంభిన త్తినః
మూలాతదీశకాశాంతం జలేనాపూరితంస్థలం. 76
నవిలీనంకృచ్ఛిద్రం భేతదంగ స్తంన దోషకం
కూపోద్యానప్రపావాపితడాగేచ జలాశయే. 77
మందిరేదేవసదనే చైత్యప్రాకారతోరణే
సతతం వసనే వాస్తుతన్మధ్యస్థం గృహేశుభం. 78

73-78 అదియే మార్గమని తెలియవలెను. శేషించిన విదేశాంతర విషయములు గృహ-భిత్తులులగ్నమైన గృహము సదా యజమానునకు పీడ, పుత్రసంతాపకారణము యామ్య- వాయువ్య- ఉత్తర- పూర్వాది దిక్కులయందిట్లేనని ఫలము తెలియవలెను. మరియును భవనముపై నెక్కి చాపమున వర్ణించిన నాల్గుదిక్కులను సరిగాపోవునట్లుండవలెను. బాణముచే సర్వదిక్కులు సమముగా చూడదగియున్నచో నది సర్వమును భేదించును. మరియును మూలము మొదట తదీశకాశాంతము జలపూరితము అవిలీనము కృచ్ఛిద్రముకూడదు.

మందిరములందు దేవసదనములందుకూపోద్యానప్రపావాపీతదాగములందు, ప్రాకారతోరణములందును సదా వాస్తు నివసించును. తన్మధ్యస్థమున గృహము శుభము.

దక్షిణోత్తరయోశ్చైవతదా పశ్చిమపూర్వయోః
మార్గయోర్మేళనం యత్రతచ్చతుష్పథమీరితం. 79

79 దక్షిణోత్తరములకును, పూర్వపశ్చిమములకును పోవుమార్గములు కలియుచోటునకు చతుష్పథమని పేరు.

ఆదౌ గృహదక్షిణభాగ సంస్థంపశ్చాత్తదోత్తరం
మధ్యస్థాన కృతం గేహం న దుష్యతి కదాచన 80

80 ఆదియందు దక్షిణభాగగృహనిర్మాణము చేసినపిదప ఉత్తరభాగ

మున నిర్మించవలెను. మధ్యమమునందు గృహమును నిర్మించుటకు ఎట్టి దోషమునులేదు. అయ్యది ముందుగాని వెనుకగాని నిర్మించవచ్చును.

తథైవపశ్చిమే పూర్వకృతం మధ్యగతం గృహం
తథైవసుఖదం ప్రోక్తం సదనం పశ్చిమేస్థితం 81

81 ఆప్రకారమే పూర్వపశ్చిమములందు నిర్మింపబడిన గృహములు సుఖమును కలిగించును.

విషమేనభవేద్వేధం, నవేధంచ నతోన్నతే
గృహాస్యదక్షిణేభాగే కూపోదోషప్రదోమతః 82

82 విషమమైనచో వేధాదోషములేదు. నతోన్నతములందుగూడ వేధాదోషములేదు. గృహమునకు దక్షిణభాగమునందు కూపమున్నచో దోషముకల్గును.

అపత్యహా నిర్ధ్యాన్యనాశస్స్వధవా రోగమద్భుతం
అదర్శనే నదీపారే దూరే వా సమభూమిషు 83

83 సంతానహీనత, భూనాశములేక అద్భుతమగురోగము కల్గును.

నవేధంతే గృహాః సర్వేయథోక్తాపిదిశిస్థితాః
అశ్వత్థశ్చప్లక్షవటోదుంబరాశ్చ క్రమేణచ 84

84 ఉక్తదిశలందు అశ్వత్థ, ప్లక్ష, వట, ఉదంబరవృక్షములుగల గృహమునకు వేధాదోషములేదు. ఈవృక్షములు పూర్వాదిదిశలందు

పూర్వాదిదిక్షువేధః స్యాత్సర్వేషాం ప్రాక్తనావిధుః
రాజావృక్షం తదానింబం చాంమ్రకం కదళీఫలం 85

85 86 పూర్వాదిదిక్కులందు యీక్రిందచెప్పబడువృక్షములువేధము కలవి యగునని పెద్దలు చెప్పెదరు.

పూర్వాదిక్రమయోగే నవేధంత్యే తద్రుమాస్తథా
ఆగ్నేయాది క్రమేణైవక్షీరిణోథ కదంబకాః 86

రాజావృక్షం, నింబవృక్షము, ఆమ్రము, కదళీ ఆగ్నేయాదిక్రమముచేత క్షీరవృక్షములు కదంబము.

కంటకాః కదళీస్తంభావేధంతేచ ఫలద్రుమాః
వివరం పూర్వదిగ్భాగే దక్షిణేమఠమందిరం. 87

87 కంటకములు కదళీస్తంభములును ఫలవృక్షములను వేధించును. పూర్వదిక్కున వివరమును దక్షిణమున మఠమందిరమును నిర్మించవలెను.

పశ్చిమేపౌష్కరంతోయం ఖాతము త్తరసంజ్ఞకే
పూర్వేణఫలినోవృక్షాః క్షీరవృక్షాశ్చదక్షిణే. 88

88 పశ్చిమదిశను తోయయుతమగు పుష్కరిణి నిర్మించవలెను. ఉత్తరమున ఖాతమును పూర్వదిశను ఫలవృక్షములు దక్షిణమున క్షీరవృక్షములు నాటవలెను.

పశ్చిమేజలజావృక్షారిపుతో భయదాయకాః
క్షీరిణశ్చార్ధనాశాయ ఫలినోదోషదామతాః
దశదండాని పర్యంతంపీడ్యంతేపురవాసినామ్. 89

89 పశ్చిమదిశను జలజావృక్షములున్న శత్రుభయము కలుగును క్షీరవృక్షములు ధననాశముచేయును ఫలవృక్షములు దోషాకరములు. దశదండముల దూరమువరకు పురవాసులను పీడించును.

కలహంచాక్షరోగంచ వ్యాధిశోకం ధనక్షతిః 90

90 కలహము, నేత్రరోగము, వ్యాధి, శోకము, ధననష్టము కలిగించును.

వధ్యాంతరేణదోషః స్యాన్నదోషం మార్గమధ్యగం
బ చతుఃతడ స్త్రిరశాలినః ఫరచాగవిదిక్షంన్నై వవేధంతు నవేధం **దూరతన**

91 వీధ్యాంతరమున దోషము కలుగజేయును. దూరమునందున్న వేధాదోషములేదు. మార్గమధ్యమున, విదిక్కులందున్న వేధింపనేరదు.

నీచస్థానే భవేద్వేధః కోణవేధ స్తథై వచ
చిత్యంతరేణదోషస్యనదోషం చైత్యమధ్యమం. 92

92 నీచస్థానమున వేధాదోషముకలదు. కోణవేధకుకూడ నటులనే దోషము. భిత్త్యంతరమునందైన వేధాదోషముకలదు. చైత్యమధ్యమమున దోషములేదు.

నదోషఃపుష్కరాంతస్థానదోషోబాణఘాత కే
నదోషంతు వికోణేతు నదోషం ఫలవృక్షకే. 93

93 పుష్కరాంతస్థమునందును, బాణఘాతమునందును దోషములేదు. వికోషములందు దోషములేదు. ఫలవృక్షములకు దోషములేదు.

నదోషం నీచజాతేషునదోషం భగ్నమందిరే
చతుష్పథాంతేనభవేద్వేధో జీర్ణగృహాంతరే. 94

94 నీచజాతులకు దోషములేదు. భగ్నమైనయిండ్లకు దోషములేదు. నాల్గువీధులందు వేధములేదు. మరియును జీర్ణగృహాంతరమునందును దోషములేదు.

అత్యుచ్చమతినీచంచ మధ్యే విషమలంఘనం
అంతర్జలాద్రిపతనే వేధదోషోనవిద్యతే. 95

95 అత్యుచ్చముగానున్నను, అతినీచముగానున్నను, మధ్యవిషమమైనను, అంతర్జలాద్రిపతనమైనను వేధాదోషములేదు.

అంతరారోపితావృక్షా బిల్వదాడిమకేసరాః
నక్షత్రవేధదోషస్యాత్సత్యం బ్రహ్మముఖాద్ధుతం. 96

96 అంతరారోపితములగు బిల్వదాడిమకేసరవృక్షములవలన నక్షత్రవేధాదోషముకల్గునని బ్రహ్మదేవుడు శెలవిచ్చియున్నాడు.

వేధదోషే షడ్వర్షేమ్రియతే స్వామీగతశ్రీః నవమేభవేత్
చతుర్థేపుత్రనాశస్స్యా సర్వనాశతథాష్టమే. 97

97 అట్టివేధాదోషమువలన ఆరవయేట గృహయజమానునికి మరణము కల్గును. తొమ్మిదవయేట సంపదనశించును. నాల్గవయేట పుత్రనాశనముకలుగును. ఎనిమిదవయేట సర్వనాశమగును.

పక్షీణమాసేనబుతుత్రయేన సంవత్సరేణాతిఫలం విధత్తే
శుభాశుభం క్షేమమిదం బుధైస్తు నాతఃపరం తత్రవిచారమస్తి. 98

98 బుద్ధిమంతులగు విద్వాంసులచే పక్ష, మాస, షాణ్మాసిక, వర్ష ఫలము లీతీరున చెప్పబడినవి. అంతకుపైన విచారించనక్కరలేదు.

మాతంగోదక్షిణేభాగే పూర్వేపశ్చాత్తథోత్తరే
సింహావిధత్తేమరణం పుత్రాణాం దోషదం మహత్. 99
పూర్వేవృషం తథాతోయేధ్వజం దోషకరంమహత్
ఇతికంఠీరవాగేహాయామ్యపశ్చిమదిక్స్థితౌ. 100

99-100 దక్షిణభాగమున మాతంగములను పూర్వపశ్చిమోత్తరములందు సింహములను నిల్పిన మరణమును పుత్రదోషమును సంభవించును. (అనగా ఆయా శాలలు లేక గృహములు నిర్మించరాదు) మరియును తూర్పున వృషములను, పశ్చిమమున ధ్వజమును నిల్పిన మహత్తరమగు దోషము కల్గును. కంఠీరవగేహముకూడ నిట్టి యామ్యపశ్చిమముల నొనర్పరాదు.

పూర్వోత్తరే ధ్వజోత్థానా మ్మహాపీడాకరామతౌ
జంబీరైఃపుష్పవృక్షైశ్చ పనసైర్దాడిమైస్తథా. 101
జ్యాతీభిర్మల్లికాభిశ్చ శతపత్రైశ్చ కేసరైః
నాళికేరైశ్చపుష్పైశ్చ కర్ణికారైశ్చ కింశుకైః. 102

101-102 జంబీరము, పుష్పవృక్షములు - పనసలు - దాడిమివృక్షములు జాతీ-మల్లిక- శతపత్రము- కేసరము- నారికేళము మొదలుగాగల

వృక్షములతోడను సర్వవిధములగు పుష్పవృక్షములతోడను పరివేష్టిత మగు వనము నరులకు మహత్తరమగు సౌఖ్యమును కలుగజేయును.

వేష్టితంభవనం న్నూణాం సర్వసౌఖ్యప్రదాయకం
ఆదౌవృక్షాణివిన్యస్య పశ్చాద్గృహాణి విన్యసేత్. 103

103 ముందుగా వృక్షములనునాటి అటుపిమ్మట గృహమును నిర్మించ వలెను.

అన్యథాయదికుర్యాత్తు తద్గృహంనైవశోభనం
నగరం విన్యసేదాదౌ పశ్చాద్గేహాని విన్యసేత్. 104

104 ఇందుకు భిన్నముగా నొనరించినచో అట్టిగృహమునకు శుభము కలుగదు. ప్రథమమున నగరమును నిర్మించి, పిదప గృహములు కట్ట వలెను. అందు వ్యత్యస్తముగా నొనరించిన అనగా ముందిండ్లు, పిదప నగరము నిర్మించిన శుభములు కలుగనేరవు.

అన్యథాయదికుర్వీణ స్సదా నశుభమాదిశేత్
పీతాధపూర్వే కపిలాహుతాశేయామ్యేచ కృష్ణానిఋతౌచ శ్యామా
శుక్లాప్రతీచ్యాం హరితాధవాయౌ శ్వేతాధసౌమ్యేధవళాచ ఈశే 105
ఈశానపూర్వయోర్మధ్యే శ్వేతాపశ్చిమనైఋతే
తయోర్మధ్యే రక్తవర్ణాపతాకా పరికీర్తితా 106

105-106 పూర్వదిక్కున పీతవర్ణముకలట్టియు, ఆగ్నేయమున కపిల వర్ణమైనట్టియు, దక్షిణమున నల్లనైనట్టియు, నైఋతిదిక్కున శ్యామల వర్ణము కలట్టియు, పశ్చిమమున తెల్లనైనట్టియు, వాయువ్యమున హరిత వర్ణముకలట్టియు, ఉత్తరమున తెల్లనైనట్టియు, ఈశాన్యమునకూడ ధవళ మైనట్టియు, ఈశానపూర్వభాగముల మధ్య తెల్లనైనట్టియు, పశ్చిమ నైరుతుల నడుమ రక్తవర్ణమైనట్టియు పతాకముల నలంకరింపవలెను.

సర్వవర్ణాతథామధ్యే పతాకాం కింకిణీయ్యుతా
బాహుప్రమాణ క ర్తవ్యా స్తంభం బాహుప్రమాణకం 107

107 సర్వవర్ణములగు పతాకముల నడుమ హికిణినుంచవలెను. బాహుప్రమాణముగా స్తంభము నిర్మింపవలెను. దానికి చిరుగంటలను కట్టవలయును.

యత్ ద్వారమార్గే పూర్వేతుధ్వజః షోడశహ స్తకః
స్తంభోశ్యవిధివత్ స్థాప్యః సఘంటాభరణీకృతః 108

108 ద్వారమార్గమున, తూర్పుదిశను, పదునారుహ స్తముల ప్రమాణముగల ధ్వజ స్తంభమును స్థాపించవలెను. అయ్యది విధ్యు క్తముగా నిలుపవలెను. అందు భరణీసంయుతమగు ఘంటను నిల్పవలెను.

పుష్పమాలాన్వితః స్థాప్యోద్వారమార్గేణదక్షిణే
ఇతిప్రో క్తం వాస్తుశాస్త్రం పూర్వగర్గాయధీమతే 109
గర్గాత్పరాశరః ప్రా ప్త స్తస్మాత్ ప్రా ప్తబృహద్రధః
బృహద్రధాద్విశ్వకర్మాప్రా ప్తవాన్ వాస్తుశాస్త్రకమ్ 110
సవిశ్వకర్మాజగతో హితాయకథయత్పునః
వాసుదేవాదిషు పునర్భూలోకం భ క్తితో బ్రవీత్ 111

109-111 ద్వారమార్గమునకు కుడిప్రక్క పుష్పమాలాదుల నలంకరింపలెను. ఈవాస్తు శాస్త్రము పూర్వము గర్గమహర్షి పరాశరునకు చెప్పెను. పరాశరునివల్ల బృహద్రధునకు ప్రా ప్తించెను. అతడు విశ్వకర్మ కుపదేశించెను. విశ్వకర్మ జగదుపకారమునకై తిరుగా అద్దానిని చెప్పెను. అది వాసుదేవాదులు భ క్తితో భూలోకమునందు వ్యాపింపజేసిరి.

ఇదం పవిత్రం పరమం రహస్యం యః పఠేన్నరః
తస్యాదవితథావాణీసత్యం సత్యం వదమ్యహమ్ 112

112 పవిత్రమైనదియు, పరమరహస్యమైనదియు నగు యీవాస్తు శాస్త్రమును చదివినవరులకు సరస్వతీప్రసాదము లభించును. ఇది ముమ్మాటికిని నిశ్చయము.

అధసువిమలవిద్యో విశ్వకర్మామహాత్మా సకలగుణవరిష్టః
సర్వశాస్త్రార్థవేత్తా సకలసురగణానాంసూత్రధారం కృతాత్మా
భవననివసతాం సచ్ఛాస్త్రమే తచ్చకార. 113

113 సకలసద్గుణ సంపన్నుడును, సర్వశాస్త్రవేత్తయును విమల విద్యారహస్యకోవిదుడును అగు మహాత్ముడైన విశ్వకర్మ, సకలదేవతలకును సూత్రధారుడైన యాతడు ఈసచ్ఛాస్త్రమగు వాస్తుశాస్త్రమును రచియించెను.

ఇతిబ్రహ్మోక్త విశ్వకర్మప్రకాశే విశ్వకర్మణోక్త వాస్తుశాస్త్రే
త్రయోదశోధ్యాయః ఇతివిశ్వకర్మప్రకాశః సంపూర్ణః.

సంపూర్ణము.